



# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక






ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 17 మంగళవారం 17 ఫిబ్రవరి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు 25 :- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్




### అంబటి రాంబాబు కస్టడీ, బెయిల్ పిటిషన్లపై

# తీర్పు రిజర్వ్

**సంక్రాంతి సంబరాల పేరుతో లక్కీడ్రా నిర్వహించిన కేసు**

**అంబటికి బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరిన న్యాయవాది పొన్నవోలు**

**పూర్తి స్థాయి విచారణ కోసం కస్టడీ అవసరమన్న పోలీసుల తరపు న్యాయవాది**

**అమరావతి**

మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌తో పాటు పోలీస్ కస్టడీ కోరుతూ దాఖలైన పిటిషన్లపై గుంటూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును 18వ తేదీకి రిజర్వ్ చేసింది. ఈ కేసు 2023 సంక్రాంతి సంబరాల పేరుతో నిర్వహించిన లక్కీ డ్రా వ్యవహారానికి సంబంధించినది. అంబటి రాంబాబు తరఫున పొన్నవోలు సుధాకరరెడ్డి వాదనలు వినిపించారు. తీవ్ర నేరాలు, జీవితఖైదు శిక్షలు పడే కేసుల్లోనే బెయిల్ నిరాకరించాలని ఈ సందర్భంగా పొన్నవోలు అన్నారు. ఏడేళ్లలోపు శిక్ష పడే కేసుల్లో రిమాండ్ అవసరం లేదని చెప్పారు. ఈ కేసులో రెండేళ్లలోపు శిక్ష విధించే సెక్షన్లు మాత్రమే ఉన్నాయి కాబట్టి కస్టడీ అవసరం లేదని... బెయిల్ - మిగతా3లో

# ఏపీలో టెక్నాలజీ పాలన భేష్

- ఆర్టీజీఎస్ సందర్శన అనంతరం బిల్ గేట్స్ వెల్లడి
- డేటాలేక్, సంజీవని, అమరావతి ప్రాజెక్టుల గురించి గేట్స్‌కు వివరించిన సీఎం చంద్రబాబు
- డేటాలేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్, సంజీవని డిజిటల్ హెల్త్ రికార్డులు, అమరావతి రాజధాని అంశాలపై అధికారులు బిల్ గేట్స్‌కు డిస్ ప్లే వాల్స్ ద్వారా ప్రజెంటేషన్
- రాష్ట్రంలో జీఎస్డీపీ పెరుగుదలను కూడా కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల ద్వారా ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నాం




**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టెక్నాలజీతో అందిస్తున్న పాలన అద్భుతంగా ఉందని గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ వ్యాఖ్యానించారు. సోమవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఉన్న రియల్ టైమ్ గవర్నెన్స్ కేంద్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి సందర్శించిన బిల్ గేట్స్ అక్కడ డిస్ ప్లే వాల్స్‌పై ప్రదర్శించిన ప్రజంటేషన్లను తిలకించారు. ఆర్టీజీఎస్ నుంచి పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని ఆసాంతం పరిశీలించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని వేగంగా అందిస్తున్న తీరు, ఫలితాలను గేట్స్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. ముందుగా రాష్ట్రంలోని డేటా లేక్ వ్యవస్థ ద్వారా అన్ని ప్రభు త్వ విభాగాలనూ అనుసంధానించామని తద్వారా వేగంగా నిర్ణయాలు తీసుకోగలుగుతున్నామని తెలిపారు. డేటాలేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్, సంజీవని డిజిటల్ హెల్త్ రికార్డులు, అమరావతి రాజధాని అంశాలపై అధికారులు బిల్ గేట్స్‌కు డిస్ ప్లే వాల్స్ ద్వారా ప్రజెంటేషన్ ఇచ్చారు. అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్‌లో సమాచారాన్ని సేకరించి దానిని ప్రజలకు వేగంగా అందిస్తున్నట్టు తెలియచేశారు. 42 రకాల సమాచారాన్ని ప్రజలకు, రైతులకు అందించటం ద్వారా తక్షణం స్పందించేందుకు ఆస్కారం కలుగుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరసేవల్ని కూడా సులభతరం చేశామని...ప్రజల చేతుల్లోకి 921 సేవలను తీసుకెళ్లామని సీఎం వివరించారు. వీటిని ఆసక్తిగా పరిశీలించిన బిల్ గేట్స్ - మిగతా3లో

### డిజిటల్ విప్లవంలో చంద్రబాబుది

# కీలక పాత్ర

- బిల్ గేట్స్ కితాబు
- బిల్‌గేట్స్‌తో మంత్రుల ప్రత్యేక సమావేశం
- గేట్స్ ఫౌండేషన్ తో ఏపీకి కొత్త దశ-దిశ
- ప్రజా సాధికారత, సంపద సృష్టి లక్ష్యం
- బిల్ గేట్స్‌తో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంతో రాష్ట్ర అభివృద్ధికి కొత్త దశ-దిశ ఏర్పడుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ అమరావతి రాక చారిత్రాత్మకంగా నిలుస్తుందని, ఆంధ్రప్రదేశ్ ప్రజల సాధికారతకు ఇది దోహదపడు తుందని ముఖ్యమంత్రి అన్నారు. సోమవారం బిల్ గేట్స్ అమరావతి పర్యటనలో భాగంగా సచివాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి... ముందుగా గేట్స్, ఆయన బృందానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిల్ గేట్స్‌తో తన అనుబంధాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. 1997లో మొదటిసారి తాను బిల్ గేట్స్‌ను కలిశానని... హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను వివరించానని... మైక్రోసాఫ్ట్ రాకతో ఇప్పుడు - మిగతా3లో



## ప్రపంచం భారత్‌కు వస్తోంది

- ఇండియా ఏఐ సమ్మిట్‌పై ప్రధాని మోదీ
- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌కు ప్రపంచ దేశాలకు ఆహ్వానం పలికిన ప్రధాని మోదీ
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పోను ప్రారంభించనున్న ప్రధాని
- 'పలు రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు'

### భారత డిజిటల్ విప్లవంలో

# మోదీ, చంద్రబాబు కీలకపాత్రధారులు


- చంద్రబాబుతో ఉంటే బిల్ గేట్స్‌ను కలుస్తారు...
- జగన్‌ను నమ్ముకుంటే గేటు బయటే ఉంటారు
- చంద్రబాబు, జగన్ తీరును పోలుస్తూ రెండు ఫొటోలతో పార్థసారథి సోషల్ మీడియాలో పోస్ట్
- అమరావతిలో చంద్రబాబుతో భేటీ అయిన మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్
- డిజిటల్ పాలనలో చంద్రబాబు కృషి అమోఘమని బిల్ గేట్స్ ప్రశంస

**అమరావతి**

మాజీ ముఖ్యమంత్రి జగన్ ను ఉద్దేశించి ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "చంద్రబాబు గారితో ఉంటే బిల్ గేట్స్‌ను కలుస్తారుడ జగన్‌ను నమ్ముకుంటే గేటు బయటే ఉంటారు" అంటూ సోషల్ మీడియా వేదికగా ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఆయన రెండు ఫొటోలను పోలుస్తూ ఒక పోస్ట్ పెట్టారు. ఒక ఫొటోలో వైసీపీ అధినేత జగన్ తన ఇంటి నుంచి బయటకు వస్తుండగా, పలువురు వైసీపీ నేతలు గేటు బయట వేచి ఉన్న దృశ్యాన్ని మంత్రి పంచుకున్నారు. మరో ఫొటోలో - మిగతా3లో



## దేశవ్యాప్తంగా సీసీటీవీలు ఏర్పాటు



- రాష్ట్రాలను కలుపుతూ భారీ నెట్‌వర్క్
- మాదక ద్రవ్యాల రవాణాకు చెక్
- దేశమంతా సీసీ కెమెరాల అనుసంధానం
- ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు
- సరిహద్దుల్లో అధునాతన టెక్నాలజీ
- ఢిల్లీ పోలీసుల 79వ ఆవిర్భావ దినోత్సవంలో కేంద్ర హోంమంత్రి కీలక వ్యాఖ్యలు

## మతపరమైన ప్రదేశాల్లో మహిళల వివక్ష కేసు

- 9మంది న్యాయమూర్తులతో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు
- మహిళలకు ఆలయ ప్రవేశం అంశంపై సుప్రీం కోర్టు కీలక నిర్ణయం
- తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం ఏర్పాటు



## పార్లమెంట్ సజావుగా సాగడం రాహుల్‌కు ఇష్టం లేదు

- లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు
- పార్లమెంట్ సజావుగా సాగడం రాహుల్‌కు ఇష్టం లేదని ఆరోపణలు
- పార్లమెంట్‌లో చిన్న పార్టీలు మాట్లాడే సమయాన్ని కోల్పోతున్నందున సభను నిలిపివేయవద్దు



# ‘ప్రపంచం భారత్‌కు వస్తోంది‘

దిల్లీ వేదికగా జరగుతున్న ‘ఏఐ-ఇండియా ఇంపాక్ట్ సమ్మిట్ 2026‘ కోసం ప్రపంచవ్యాప్తంగా ప్రతినిధులు హాజరవుతున్న నేపథ్యంలో ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా వారికి స్వాగతం పలికారు. ప్రపంచం ఇప్పుడు ఇండియాకు వస్తోందన్నారు. ఈ మెగా ఈవెంట్‌ను ప్రారంభించడానికి ముందు ఆయన ఎక్స్ లో పోస్టు చేశారు. ఏఐ ఇండియా ఇంపాక్ట్ సమ్మిట్ కోసం దేశ విదేశాల నుంచి ప్రతినిధులు రావడం ఎంతో గర్వకారణమన్నారు. ‘ఏఐపై చర్చకు ప్రపంచాన్ని ఒకే వేదికపై తీసుకువస్తున్నాం. దిల్లీలోని భారత్ మండపంలో జరిగే ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ కోసం ప్రపంచ నలుమూలల వచ్చిన నాయకులు, పారిశ్రామిక వేత్తలు, ఇన్నోవేటర్లు, పాలసీ మేకర్లు, టెక్ నిపుణులను స్వాగతిస్తున్నా. ఇది మా దేశానికి గర్వకారణం. అలాగే భారత యువత సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపిస్తోంది. సైన్స్, టెక్నాలజీ రంగాల్లో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచ అభివృద్ధికి భారత్ సహకారాన్ని అందిస్తోందనడాన్ని ఈ సమ్మిట్ మరింత బలపరుస్తుంది‘ అని ప్రధాని మోదీ రాసుకొచ్చారు. ఏఐ ఇప్పటికే పలు రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ‘ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, పాలన, పరిశ్రమలు వంటి రంగాల్లో మార్పులు వచ్చాయి. ఏఐ వినియోగం బాధ్యతాయుతంగా ఉండాలి. ప్రపంచ స్థాయిలో చర్చలకు ఈ సమ్మిట్ దోహదపడుతుంది. ఈ సమ్మిట్ ఫలితాలు ప్రగతిశీల, వినూత్నమైన, అవకాశాల



ఆధారిత భవిష్యత్తును రూపొందించడంలో సహాయపడతా యని నేను విశ్వసిస్తున్నా. 1.4 బిలియన్ భారతీయుల వల్లే దేశం ఏఐ మార్పులో ముందంజలో ఉంది. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, స్టార్టప్ ఎకోసిస్టమ్, ఆధునిక పరిశోధనలు ఇవన్నీ ఏఐ పట్ల భారత్‌కు ఉన్న ఆశయం, బాధ్యతను ప్రతిబింబిస్తున్నాయి‘ అని ప్రధాని మోదీ తెలిపారు.

**భారత్ మండపం వేదికగా ఏఐ ఎక్స్‌పో**

ఫిబ్రవరి 16 నుంచి 20 వరకు ఏఐ ఇండియా ఇంపాక్ట్ సమ్మిట్ దిల్లీలోని మండపంలో జరగనుంది. ఈ సమ్మిట్‌తో పాటు ‘ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో‘ కూడా జరుగుతుంది. దీనిని సోమవారం ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. ఇది ఏఐ పాలసీ, ఇన్నోవేషన్, అమలు ఇలా అన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చేలా రూపకల్పన చేశారు. 70,000 చదరపు మీటర్లకు పైగా విస్తీర్ణంలో ఈ ఎక్స్‌పో ఉంటుంది. గ్లోబల్ టెక్ కంపెనీలు, స్టార్టప్‌లు, కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాల పాల్గొనున్నాయి. ఈ ఎక్స్‌పోలో ఏఐ ఎకోసిస్టంలో అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని హైలైట్ చేస్తూ 13 దేశాల పెవిలియన్‌లను ఏర్పాటు చేశారు. పీపుల్-ప్లానెట్- ప్రోగ్రెస్ అనే మూడు ప్రధాన థీమ్‌లుగా ఈ ఎక్స్‌పోను విభజించారు. 300కి పైగా ఎగ్జిబిషన్ పెవిలియన్లు, ప్రత్యక్ష డెమో ప్రదర్శనలు ఉంటాయి. వ్యవసాయం నుంచి విద్య, ఆరోగ్యం వరకు వివిధ రంగాల్లో ఏఐ ఎలా ఉపయోగపడుతుందో ప్రత్యక్షంగా చూపించనున్నారు.

**స్టార్టప్‌లకు భారీ వేదిక**

600కి పైగా హై-పొటెన్షియల్ స్టార్టప్‌లు పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నాయి. వీటిలో చాలా వరకు వాస్తవ జీవితంలో ఉపయోగిస్తున్న ా× సొల్యూషన్లు ఉన్నాయి. 2.5 లక్షలకు పైగా సందర్శకులు రావొచ్చని అంచనా వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో 500కు పైగా సెషన్స్, 3,250కి పైగా స్పీకర్లు , ప్యానెలిస్టులతో 500కు పైగా సెషన్లు నిర్వహించనున్నారు. ఏఐ గవర్నెన్స్ నుంచి ఇండస్ట్రీ అప్లికేషన్ల వరకు చర్చలు జరగనున్నాయి. ఏఐ ఇండియా ఇంపాక్ట్ గ్లోబల్ సౌత్‌లో జరగుతున్న తొలి అంతర్జాతీయ సమ్మిట్‌గా గుర్తింపు పొందింది. ఇక ఈ సమ్మిట్‌లో ఇండియా ఏఐ మిషన్ కింద 12 స్వదేశీ ఏఐ ఫౌండేషన్ నమూనాలను ఆవిష్కరించనున్నారు. భారత డేటాసెట్‌లపై శిక్షణ పొంది, దేశంలోని 22 అధికారిక భాషలకు అనుగుణంగా అభివృద్ధి చేశారు.

# పార్లమెంట్ సజావుగా సాగడం రాహుల్‌కు ఇష్టం లేదు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. పార్లమెంట్ సజావుగా సాగడం లోక్‌సభలో విపక్షనేతకు ఇష్టం లేదని ఆరోపించారు. కొన్ని ఎన్జీఓలు కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వస్తాయని రాహుల్‌కు భోదించాయని, అందుకే ఆయన సభను అడ్డుకుంటున్నారని విమర్శించారు. ప్రముఖ వార్తా సంస్థ పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ మేరకు కిరణ్ రిజిజు వ్యాఖ్యానించారు. “రాహుల్ గాంధీకి సభ సజావుగా సాగడం ఇష్టం లేదు. అందుకే ఆయన సభలో సమస్యలను సృష్టించడంపై ఆసక్తి చూపిస్తున్నారు. కాంగ్రెస్‌కు మంచి రోజులు వస్తాయని రాహుల్ గాంధీకి కొన్ని ఎన్జీఓలు బోధించాయి. కానీ వారికి ఎప్పటికీ మంచి రోజులు రావు. తదుపరి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ సీట్ల సంఖ్య మరింత తగ్గుతుంది. ప్రతిపక్షాలు సభను అడ్డుకోవడంపై పాలక కూటమికి (ఎన్డీఏ) ఎటువంటి సమస్య లేదు. ఎందుకంటే సభలో పరిస్థితిని చక్కదిద్దడానికి నేను అనేక ప్రయత్నాలు చేశాను. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేసీ వేణుగోపాల్, మరికొంత మంది నేతలతో సభ సజావుగా జరగడం గురించి మాట్లాడాను.“ అని కిరణ్ రిజిజు తెలిపారు.

**విపక్ష పార్టీలన్నీ కాంగ్రెస్‌తో లేవు : కేంద్రమంత్రి కిరణ్ రిజిజు**

ప్రతిపక్షాల పార్టీలన్నీ కాంగ్రెస్‌తో లేవని కిరణ్ రిజిజు పేర్కొన్నారు. పార్లమెంట్‌లో చిన్న పార్టీలు మాట్లాడే సమయాన్ని కోల్పోతున్నందున సభను నిలిపివేయవద్దని కాంగ్రెస్‌పై ఒత్తిడి ఉందని తెలిపారు. “చిన్న పార్టీలు తమకు కేటాయించిన సమయాన్ని పార్లమెంట్‌లో ఉపయోగించుకోలేకపోతున్నాయి.



అందుకే అవి రాహుల్ గాంధీపై అసంతృప్తిగా ఉన్నాయి. చిన్న పార్టీల్లో కొన్ని స్పీకర్‌పై విపక్షం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై సంతకం కూడా చేయలేదు. ఇతర రాజకీయ పార్టీలకు చెందిన కొందరు ఎంపీలు సభ సజావుగా పనిచేయాలని కోరుకుంటున్నామని నాకు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ వరుసగా ఎన్నికల్లో ఓడిపోవడంతో నిరాశలో కూరుకుపోయింది.“ అని రిజిజు వ్యాఖ్యానించారు.

**వాడీవేడీగా బడ్జెట్ సమావేశాలు**

గత నెల (జనవరి) 28న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు మొదలయ్యాయి. సమావేశాల ప్రారంభమైన రోజే (జనవరి 28న) పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మాట్లాడారు. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. అయితే ఈ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం నుంచి వాడీవేడీగా సాగాయి. సభలో గందరగోళం నెలకొనడంతో లోక్‌సభ, రాజ్యసభ పలుమార్లు వాయిదా పడ్డాయి. ఈ నేపథ్యంలో రాహుల్‌పై కిరణ్ రిజిజు మండిపడ్డారు.

**సభను కుదిపేసిన ఆర్మీ మాజీ చీఫ్ బుక్ అంశం**

ఆర్మీ మాజీ చీఫ్ ఎంఎం నరవణె రాసిన పుస్తకాన్ని సభలోకి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీసుకొచ్చారు. అలాగే సభలో ఈ బుక్‌లోని అంశాలకు ప్రస్తావించారు. ప్రధాని మోదీకి సైతం ఈ పుస్తకాన్ని అందిస్తానని రాహుల్ తెలిపారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం నెలకొంది. ప్రచురితం కాని పుస్తకంలోని అంశాలను సభలో ఎలా ప్రస్తావిస్తారని రాహుల్‌పై బీజేపీ భగ్గుమంది. లోక్‌సభలో రాహుల్ తీరుపై మండిపడింది. దీంతో సభలో గందరగోళం నెలకొంది. రాహుల్‌ను మాట్లాడనివ్వాలని వెల్‌లోకి కాంగ్రెస్ సహా ప్రతిపక్ష సభ్యులు దూసుకెళ్లారు. ఈ క్రమంలో కొందరు స్పీకర్‌పై కాగితాలు విసిరారు. దీంతో ఎనిమిది మంది విపక్ష ఎంపీలను పార్లమెంట్ సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు.

**స్పీకర్ అవిశ్వాస తీర్మానం**

సభలో మాట్లాడేందుకు విపక్ష నేత రాహుల్‌గాంధీకి అవకాశం ఇవ్వకపోవడం, 8 మంది ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం, కాంగ్రెస్ మహిళా ఎంపీలపై నిరాధార ఆరోపణలు చేయడం వంటి కారణాలతో విపక్షాలు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చాయి. సభను నిర్వహించడంలో స్పీకర్ ఓం బిర్లా తీవ్ర పక్షపాత వైఖరితో వ్యవహరిస్తున్నారని, రాజ్యాంగబద్ధ కార్యాలయాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించాయి. కాంగ్రెస్, డీఎంకే, ఎస్పీ తదితర పార్టీలకు చెందిన 118 మంది ఎంపీలు ఈ అవిశ్వాస తీర్మానం నోటీసుపై సంతకాలు చేశారు.

# దేశవ్యాప్తంగా సీసీటీవీలు ఏర్పాటు

డ్రగ్స్ రవాణాను అడ్డుకునేందుకు దేశవ్యాప్తంగా పటిష్ఠమైన ‘సీసీటీవీ కెమెరాల నెట్‌వర్క్‘ను ఏర్పాటు చేయబోతున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. అంతేకాకుండా, దశాబ్దాలుగా దేశాన్ని భయపెడుతున్న నక్సలిజం సమస్యకు ఈ ఏడాది మార్చి 31 నాటికి శాశ్వతంగా చరమగీతం పాడబోతున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు భారతదేశ అంతర్గత భద్రతను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దేశ యువతను పట్టిపీడిస్తున్న మాదక ద్రవ్యాల మహమ్మారిని సమూలంగా అంతం చేసేందుకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఒక భారీ ప్రణాళికను సిద్ధం చేసింది. దిల్లీ పోలీసుల 79వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భవిష్యత్ కార్యాచరణను వివరించారు. “రాబోయే కొద్ది నెలల్లోనే కొత్త ‘జాతీయ భద్రతా నిర్మాణాన్ని‘ ఏర్పాటు చేస్తాం. దీని ప్రధాన లక్ష్యం మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోవడమే. ఇందుకోసం దేశంలోని అన్ని రాష్ట్రాలను కలుపుతూ ఒక భారీ సీసీటీవీ నెట్‌వర్క్‌ను సృష్టిస్తాం. వీటిని పర్యవేక్షించడానికి ‘ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్స్‘ ఏర్పాటు చేస్తాం. ఈ నిఘా వ్యవస్థకు చట్టపరమైన రక్షణ కూడా కల్పిస్తాం. దీనివల్ల డ్రగ్స్ నేరాలను రియల్ టైమ్‌లో పసిగట్టడం సులభమవుతుంది“ అని షా అన్నారు.

**సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రత**

కేవలం అంతర్గత భద్రతే కాదు, సరిహద్దుల రక్షణపైనా కేంద్రం ప్రత్యేక దృష్టి సారించిందని షా తెలిపారు. “దేశంలోని ప్రతి భూ సరిహద్దులో భద్రతా ఏర్పాట్లను ఆధునీకరిస్తాం. నిఘా వ్యవస్థలను అప్‌గ్రేడ్ చేస్తాం. ఫెన్సింగ్ (కంచె), ఇతర మౌలిక సదుపాయాలను బలపరుస్తాం. చొరబాట్లను అడ్డుకునేందుకు సరిహద్దు భద్రతా దళాల మధ్య సమన్వయం పెంచుతాం. అక్రమ ప్రవేశాలకు ఇక ఆస్కారం ఉండదు“ అని తెలిపారు. అమిత్ షా తన ప్రసంగంలో మావోయిస్టుల ఏరివేతపై స్పష్టమైన డెడ్‌లైన్ విధించారు. “నక్సలిజం ఒకప్పుడు దేశంలోని 11 రాష్ట్రాలకు విస్తరించి పెద్ద సవాలుగా ఉండేది. కానీ ఇప్పుడు



ఆ సమస్య దాదాపుగా కొలిక్కి వచ్చింది. ప్రభావిత ప్రాంతాలను మావోయిస్టుల చెర నుంచి విడిపించడానికి మనం చాలా దగ్గరగా ఉన్నాం. మార్చి 31, 2026 నాటికి దేశం నుంచి మావోయిస్టు హింసను పూర్తిగా తుడిచిపెట్టేస్తాం. ఇది మన భద్రతా దళాలకు దక్కే అతిపెద్ద విజయం.“ అని అన్నారు.

**భద్రతకు స్వర్ణయుగం**

గత 12 ఏళ్ల కాలాన్ని (2014 నుంచి 2026 వరకు) భారత అంతర్గత భద్రత చరిత్రలో ‘స్వర్ణయుగం‘గా అమిత్ షా అభివర్ణించారు. “2014కు ముందు దేశాన్ని కశ్మీర్ సమస్య, ఈశాన్య రాష్ట్రాల్లో అలజడి, మావోయిస్టు హింస అనే మూడు ప్రధాన సమస్యలు వేధించేవి. ఈ మూడు సమస్యలు 3-4 దశాబ్దాలుగా దేశాన్ని పట్టిపీడించాయి. కానీ ఆర్టికల్ 370 రద్దు తర్వాత పరిస్థితులు మారాయి. కశ్మీర్, ఈశాన్య భారతం, నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో హింస 80 శాతం తగ్గింది. ఈ మూడు ప్రాంతాలు పూర్తిగా హింస రహితంగా మారే రోజు ఎంతో దూరంలో లేదు“ అని వివరించారు.

**ఈశాన్యంలో శాంతి పవనాలు**

ఈశాన్య రాష్ట్రాల్లో వచ్చిన మార్పులను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రస్తావించారు. “అక్కడ 10,000 మందికి పైగా యువకులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. 20కి పైగా శాంతి ఒప్పందాల ద్వారా ఆ ప్రాంతంలో ప్రశాంతత నెలకొల్పగలిగాం“ అని అన్నారు. బ్రిటీష్ కాలం నాటి చట్టాల స్థానంలో తెచ్చిన మూడు కొత్త క్రిమినల్ చట్టాల గురించి కూడా షా మాట్లాడారు. “రాబోయే కాలంలో ఈ చట్టాలను సంపూర్ణంగా, సమర్థవంతంగా అమలు చేయడం పైనే హోం శాఖ దృష్టి సారిస్తుంది. పోలీసులకు, దర్యాప్తు సంస్థలకు దీనిపై పూర్తి స్థాయి శిక్షణ ఇస్తున్నాం. వారికి కావాల్సిన పరికరాలను సమకూరుస్తున్నాం“ అని చెప్పారు.

**దిల్లీ పోలీసులకు ప్రశంసలు**

దేశ రాజధాని రక్షణలో దిల్లీ పోలీసులు చూపుతున్న తెగువను మంత్రి అమిత్ షా కొనియాడారు. “పార్లమెంట్ దాడి కేసు అయినా, ఎర్రకోట సమీపంలో బాంబు పేలుడు అయినా, దిల్లీ పోలీసులు సమర్థవంతంగా పనిచేశారు. క్లిష్టమైన కేసులను ఛేదించడంలో వారి నైపుణ్యం అద్భుతం. దేశ రక్షణలో వారు చేస్తున్న కృషి వెలకట్టలేనిది. 2029 నాటికి దేశం ఎదుర్కొంటున్న అన్ని భద్రతా సవాళ్లను సమన్వయంతో, నిరంతర కృషితో అధిగమిస్తాం“ అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.

## మతపరమైన ప్రదేశాల్లో మహిళల వివక్ష కేసు

కేరళలోని శబరిమల ఆలయంతో సహా పలు మతపరమైన ప్రదేశాల్లో మహిళల ప్రవేశంపై వివక్షకు సంబంధించిన పిటిషన్లపై దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును విచారించేందుకు తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం ఏర్పాటు చేస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. ఈ విచారణను ధర్మాసనం ఏప్రిల్ 7న ప్రారంభిస్తుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయమల్య బాగ్చి, విపుల్ ఎం పంచోలితో కూడిన ధర్మాసనం చెప్పింది. ఇది ఏప్రిల్ 22 నాటికి ముగిసే అవకాశం ఉందని పేర్కొంది. మహిళల ప్రవేశంపై నిషేధానికి సంబంధించి మార్చి 14లోపు లిఖితపూర్వక వాదనలను సమర్పించాలని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు, ఆలయ నిర్వాహకులకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. శబరిమలతో పాటు మసీదులు, దర్గాలోకి మహిళల ప్రవేశంపై కూడా విచారించనుంది. అలాగే ఇతరులను పెళ్లి చేసుకున్న పార్సీ మహిళలకు మతపరమైన ప్రాంగణాల్లోకి ప్రవేశం లేకపోవండ వంటి అంశాలపై పరిగణనలోకి తీసుకుంది. అయితే నిర్ణయించిన షెడ్యూల్‌కు కట్టుబడి ఉండాలని అన్ని పక్షాలకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సూచించారు. 2019లో అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి ఎస్ఏ బోబ్డే ఏర్పాటు చేసిన 9 మంది న్యాయమూర్తుల ధర్మాసనం సమీక్ష పిటిషన్ల నిర్వహణను ఇప్పటికే నిర్ణయించిందని తెలిపారు. అయితే కొవిడ్ కారణంగా ఈ అంశంపై విచారణలను అకస్మాత్తుగా రద్దు చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. దాదాపు ఐదేళ్ల తర్వాత మరో కొత్త ధర్మాసనంతో దీనిపై విచారణ జరపనున్నట్లు వెల్లడించారు.

**విచారణ పూర్తి షెడ్యూల్**

సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం, ధర్మాసనం ఏప్రిల్ 7న ఉదయం 10:30 గంటలకు విచారణను ప్రారంభిస్తుంది.

ఏప్రిల్ 7 నుంచి 9 వరకు రివ్యూ పిటిషనర్ల వాదనలు

ఏప్రిల్ 14 నుంచి 16: రివ్యూ వ్యతిరేక పక్షాల వాదనలు

ఏప్రిల్ 21: రీజాయిండర్ సమర్పణలు

ఏప్రిల్ 22: అమికస్ కురియే తుది వాదనలు

నోడల్ కౌన్సిల్లు అండ్ అమికస్ నియామకాలు

2018 శబరిమల తీర్పు సమీక్షించాలనే మద్దతుదారుల తరపున నోడల్ న్యాయవాదిగా కృష్ణ కుమార్ సింగ్‌ను, వ్యతిరేక పక్షాల తరపున శాశ్వతి పారిని ధర్మాసనం నియమించింది. అమికస్ కురియేగా సీనియర్ అడ్వకేట్ కే పరమేశ్వర్, సహాయకుడిగా శివం సింగ్ నియమితులయ్యారు. 2018 శబరిమల తీర్పును సమీక్షించాలనే పటిషన్లకు కేంద్ర ప్రభుత్వ తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మద్దతు తెలిపారు. అన్ని వయస్సుల మహిళలకు ప్రవేశం అనుమతించిన తీర్పును మళ్లీ పరిశీలించాలని సూచించారు. 2018లో శబరిమలలో 10 నుంచి 50 ఏళ్ల మధ్య మహిళల ప్రవేశంపై ఉన్న నిషేధాన్ని రద్దు చేస్తూ ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం తీర్పునిచ్చింది. ఈ ఆచారం లింగ వివక్షగా పేర్కొంది. అయితే ఈ తీర్పుపై భారీ నిరసనలు జరిగాయి. తీర్పును సమీక్షించాలంటూ పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ కేసును 2019లో 9మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనానికి రిఫర్ చేసింది. 2020 మే 11న రివ్యూ పిటిషన్ల దశలో కూడా న్యాయపరమైన ప్రశ్నలను ప్రధాన ధర్మాసనానికి పంపించే అధికారం కోర్టుకు ఉంటుందని స్పష్టం చేసింది.

**ధర్మాసనం ముందున్న కీలక ప్రశ్నలు**

ఇక 2020లో రూపొందించిన ఏడు ప్రధాన న్యాయపరమైన ప్రశ్నల ఆధారంగానే ప్రస్తుత విచారణ సాగనుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రకారం మత స్వేచ్ఛ హక్కు పరిధి ఎంత? ఆర్టికల్ 25 వ్యక్తిగత హక్కులు, ఆర్టికల్ 26 మత సంస్థల హక్కులు మధ్య సంబంధం ఏంటి? వంటి ప్రశ్నలను ధర్మాసనం పరిశీలించనుంది. అలాగే మత సమూహానికి చెందని వ్యక్తి పిల్ ద్వారా ఆచారాలను ప్రశ్నించవచ్చా అనే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది.

## యక్షగానంలో దుమ్మురేపిన దివ్యాంగ బాలలు

ఆంధ్రప్రదేశ్‌లో కూచిపూడి, తెలంగాణలో చిందు భాగవతం లాగే కర్ణాటకలో యక్షగానం ఫేమస్. విశేషం ఏమిటంటే, యక్షగానం ప్రదర్శనలో పురుషులే భాగమవుతారు. స్టేజీపైకి వచ్చి యక్షగానం ప్రదర్శన ఇచ్చేందుకు ఒక్కో కళాకారుడు ఏళ్ల తరబడి శ్రమిస్తుంటాడు. కానీ కొందరు దివ్యాంగ బాలురు కేవలం 6 నెలల శిక్షణతో స్టేజీపై దుమ్మురేపారు. నటన, భావోద్వేగం, పాత్రలకు తగిన ముఖ కవళికలు, ఆకట్టుకునే ఆహార్యంతో భళా అనిపించారు. శిక్షణ, అవకాశం లభిస్తే ఏ కళారూపంలోనైనా తాము రాణించగలరని చాటి చెప్పారు. మంగళూరుకు చెందిన దివ్యాంగ బాలల కళా నైపుణ్యంపై కథనమిది. మంగళూరు నగరంలోని శక్తినగర్‌లో సానిధ్య స్పెషల్ చిల్డ్రన్స్ స్కూల్ అండ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఉంది. ఇందులో ఎంతోమంది దివ్యాంగ బాల, బాలికలు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ విద్యాసంస్థలో విద్యార్థులకు చదువుతో పాటు డ్యాన్సింగ్, సింగింగ్, పెయింటింగ్ లాంటి కళలు, స్వయం ఉపాధి పనులనూ నేర్పిస్తుంటారు. సానిధ్య ఇన్‌స్టిట్యూట్ వార్షికోత్సవం సందర్భంగా ఏటా మంగళూరు నగరంలోని అతిపెద్ద కద్రి పార్కులో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. వీటిని చూసేందుకు యావత్ నగరం నుంచి ప్రజలు తరలి వస్తుంటారు. ఈసారి వార్షికోత్సవం కోసం కొన్ని నెలలు ముందు నుంచే పిల్లలకు వివిధ కళారూపాలలో ట్రైనింగ్ ఇచ్చారు. పిల్లలు యక్షగానం నేర్చుకోవడం చాలా టఫ్. అందుకే ఆరు నెలల ముందు నుంచే ఈవిభాగంలో 15 మంది బాలురకు ట్రైనింగ్‌ను మొదలుపెట్టారు. ఈసారి కద్రి పార్కులో నిర్వహించిన సానిధ్య ఇన్‌స్టిట్యూట్ వార్షికోత్సవంలో దివ్యాంగ బాలురు ప్రదర్శించిన యక్షగానం అందరినీ ఆకట్టుకుంది. ‘వరాహ అవతారం‘ అనే పురాణ గాథపై బాలురు ఇచ్చిన యక్షగానం ప్రదర్శన అందరి మన్ననలు అందుకుంది. భూదేవిని రక్షించేందుకు విష్ణుమూర్తి ధరించే వరాహ అవతారమే ఈ పురాణ గాథలోని ముఖ్యాంశం. శ్రీమహావిష్ణువు ధరించిన పది ప్రధాన అవతారాలలో వరాహ అవతారం మూడోది. దీనిపై యక్షగానం ప్రదర్శన కోసం ముందుగానే సానిధ్య ఇన్‌స్టిట్యూట్ నిర్వాహకులు డైలాగ్‌లను కళాకారులతో చెప్పించి, ప్రత్యేక స్టూడియోలో వాటిని రికార్డు చేయించారు. ఆ రికార్డెడ్ డైలాగ్‌లను కద్రి పార్కులో ఏర్పాటు చేసిన స్టేజీపై ప్రదర్శించారు. ఈ డైలాగ్‌లకు అనుగుణంగా దివ్యాంగ బాలలు అద్భుతంగా జీవకళ ఉట్టిపడేలా భావ వ్యక్తీకరణ చేశారు. వారి ముఖ కవళికలు, కాళ్ల కదలికలు, ఆహార్యం, భావోద్వేగాలను వ్యక్తం చేసిన తీరు వీక్షకుల మనసులను హత్తుకుంది. యక్షగానంలో తమకు కేటాయించిన పాత్రల్లో ఆ బాలలు జీవించిపోయారు. రికార్డెడ్ సౌండ్‌లను వింటూ ఆ పిల్లలు నటిస్తున్నారు అంటే వీక్షకులు ఎవరూ నమ్మలేకపోయారు. అంతగా పాత్రల్లో దివ్యాంగ బాలలు ఇమిడిపోయారు. ఈ యక్షగాన కళారూపం ప్రదర్శనకు కద్రి ఏరియాకు చెందిన కళాకారుడు శరత్ కుమార్ కద్రి దర్శకత్వం వహించారు. సహాయ దర్శకుడిగా సుజీత్ కుమార్ వ్యవహరించారు.

**ఇదే తొలిసారేం కాదు**

సానిధ్య ఇన్‌స్టిట్యూట్ దివ్యాంగ బాలలు యక్షగాన ప్రదర్శన ఇవ్వడం ఇదే తొలిసారేం కాదు. గత 12 ఏళ్లుగా వాళ్లు ఈ క్లిష్టమైన నృత్య కళా విభాగంలో ప్రదర్శనలు ఇస్తున్నారు. ఇంతకుముందు గురుదక్షిణ, దేవీ మహత్యం, భక్త ప్రహ్లాద, జాంబవతీ కళ్యాణం, భస్మాసుర మోహిని, లంకా దహనం, శ్రీకృష్ణ జన్మ – కంస వధ, శ్వేతకుమార చరిత్ర, జటాయు మోక్షం, మహిషి మోక్షం, నాగాస్త్ర కుంభకర్ణ కలగ వంటి పురాణ గాథలపై ఈ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన బాలలు ప్రదర్శనలిచ్చారు. సానిధ్య ఇన్‌స్టిట్యూట్ దివ్యాంగ బాలల యక్షగాన ప్రదర్శనలు కద్రి పార్కుకే పరిమితం కాలేదు. వారు రాష్ట్ర రాజధాని బెంగళూరులోని విధాన సౌధ, సుత్తూరు మఠంలలోనూ ప్రదర్శనలిచ్చి ప్రశంసలను అందుకున్నారు. కేవలం 3 నుంచి ఆరు నెలల్లోనే ఏ అంశంపై అయినా యక్షగానాన్ని ప్రదర్శించేలా సిద్ధం కావడం ఈ ఇన్‌స్టిట్యూట్ దివ్యాంగ బాలల ప్రతిభ, అంకితభావాలకు నిదర్శనం.

**‘డైలాగ్స్‌ను వింటూ అద్భుతంగా ప్రదర్శన‘**

‘మేం చాలా ఏళ్లుగా కద్రి పార్క్‌లో సానిధ్య ఇన్‌స్టిట్యూట్ వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నాం. మా కల్చరల్ కార్యక్రమాల్లో యక్షగానం అనేది ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంటుంది. ఈ సంవత్సరం మా ఇన్‌స్టిట్యూట్ పిల్లలు ‘వరాహావతారం‘ అనే అంశంపై యక్షగానాన్ని ప్రదర్శించారు. కళాకారులతో రికార్డ్ చేయించిన డైలాగ్స్‌ను వింటూ, బాలలు స్టేజీపై ప్రదర్శన ఇచ్చారు. ఆ డైలాగ్స్‌ను మా పిల్లలే స్టేజీపై లైవ్‌గా చెప్పారని చాలామంది అనుకున్నారు. అంత అద్భుతంగా మా వాళ్లు నటించారు. ఆరు నెలల శిక్షణ వల్లే పిల్లలు ఇంత అద్భుతంగా ప్రదర్శన ఇవ్వగలిగారు‘

# సైలెంట్ మోడ్‌లోకి కొట్టు సత్యనారాయణ




**ఏలూరు :** పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో సీనియర్ నేత అలకపాన్పు వైసీపీలో చర్చనీయాంశంగా మారింది. తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతల నుంచి తప్పించడంతో..మాజీ డిప్యూటీ సీఎం, కొట్టు సత్యనారాయణ పూర్తిగా సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. పార్టీ పొలిటికల్ అడ్వయిజరీ కమిటీ మెంబర్ పోస్ట్ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకూ ప్రజాపక్షంగా గానీ, పార్టీ పరంగా గానీ ఆయన గొంతు వినిపించకపోవడంతో, కొట్టు అలకపాన్పు ఎక్కినట్లు చర్చే జరుగుతోంది.వడ్డీ రఘురామ్ నాయుడుకు వైసీపీ అధిష్టానం తాడేపల్లిగూడెం అసెంబ్లీ కోఆర్డినేటర్‌గా నియమించడంతో ఒక్కసారిగా సీన్ మారిపోయింది. అయితే కొట్టు మద్దతు ఇస్తారా, లేదా అన్న డైలమా కొనసాగింది. కానీ క్యాడర్ ఆయన మద్దతు ఉన్నా, లేకున్నా, ముందుకు వెళ్లడం తప్పదంటూ కొత్త రథసారథికి స్వాగతం పలకడం, నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశాన్ని సక్సెస్ చేయడంతో..కొట్టు డైలమాలో పడిపోయారట.ఈ సమావేశానికి ఇదే తాడేపల్లిగూడెంలో ఉండి కూడా కొట్టు సత్యనారాయణ హాజరుకాకపోవడం హాట్ టాపిక్‌గా మారింది. జిల్లా పార్టీ అధ్యక్షుడితో కలిపి వడ్డీ రఘురామ్ స్వయంగా కొట్టు సత్యనారాయణ నివాసానికి వెళ్లి మరీ, పార్టీ సమావేశానికి రావాలని ఆహ్వానించినా, ఆయన గైర్హాజరు కావడంపై అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారట. తాడేపల్లిగూడెం, పెంటపాడు మండల అధ్యక్షులు కూడా సమావేశానికి రాకపోవడంతో, వారిపై వేటు తప్పదేమోనన్న చర్చ మొదలైంది.తాడేపల్లిగూడెంలో క్యాడర్‌ను బలోపేతం చేసే పనిలో పడ్డారట వడ్డీ రఘురామ్. పార్టీ ఇంచార్జ్ బాధ్యతలు నుంచి తొలగించిన తర్వాత ఎక్కడా కనపడని కొట్టు సత్యనారాయణ..భీమవరం పర్యటనకు వెళ్లిన వైసీపీ అధినేత జగన్‌కు స్వాగతం పలికారు. ఆ సమయంలో కొట్టు సత్యనారాయణతో జగన్ కాస్త సీరియస్‌గానే వ్యవహరించినట్లు టాక్. అధిష్టానం నిర్ణయానికి ఎవరైనా కట్టుబడి ఉండాల్సిందేనని చెప్పినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో, ఆ తర్వాత టీడీపీలో, ఆ తర్వాత వైసీపీలో చేరి ఎమ్మెల్యేగా, మంత్రిగా, డిప్యూటీ సీఎంగా కూడా పనిచేసిన కొట్టు సత్యనారాయణ నెక్స్ట్ స్టెప్ ఏంటనేది ఆసక్తికరంగా మారింది. ఓవైపు నియోజకవర్గంలో జనసేన ఎమ్మెల్యే ఉండటంతో ఆ పార్టీలోకి వెళ్లే ఛాన్స్ లేదంటున్నారు. ఇక టీడీపీలోకి వెళ్ళాలనుకున్నా..కొట్టు సత్యనారాయణను అంత తేలికగా పార్టీలోకి చేర్చుకోరని, పసుపు కండువా కప్పే అవకాశమే ఉండదని ప్రచారం జరుగుతోంది. దీంతో కొట్టు రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్ధకంగా మారిందన్న టాక్ వినిపిస్తోంది.తాడేపల్లిగూడెం వైసీపీలో రెండు వర్గాలు ఉండగా..కొట్టు సత్యనారాయణకు వైసీపీ అధిష్టానం చెక్ పెట్టడంతో..ఇక నియోజకవర్గంలో పార్టీ దూకుడుకు ఎలాంటి అడ్డంకులు ఉండబోవని క్యాడర్ హ్యాపీగా ఫీల్ అవుతోందట. గత ఎన్నికలకు ముందే కొట్టును తప్పించి ఉంటే.. తాడేపల్లిగూడెంలో గెలిచే వాళ్లమంటూ పార్టీ పెద్దలకు చెప్పారట పలువురు ఫ్యాన్ పార్టీ లీడర్లు. దీంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ ప్రతాపం చూపించండంటూ, నాయకులకు హితవు పలుకుతున్నారట వైసీపీ ముఖ్యనేతలు. కొత్త రథసారథి వడ్డీ రఘురామ్ అయినా అందర్నీ కలుపుకుని ముందుకెళ్తారో లేదో అన్నది కూడా చర్చనీయాంశంగా మారింది. అలక మీదున్న కొట్టు సత్యనారాయణ యాక్టీవ్ అవుతారా? లేక తనదారి తన చూసుకుంటారా అనేది క్యాడర్‌ను వెంటాడుతున్న ప్రశ్న. కొట్టుకు మద్దతుగా వైసీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి గైర్హాజరైన మండల అధ్యక్షులపైనా వేటు వేస్తారా? వాళ్లిద్దరు కూడా వడ్డీ రఘురామ్‌తో కలిసి వస్తారా అనేది చూడాలి. ఇప్పటికైతే కొట్టు పొలిటికల్ ఫ్యూచర్‌లో డైలమాలో పడిందన్న చర్చ అయితే జరుగుతోంది.

# స్థానిక పోరు, మున్సిపల్ ఎన్నికలపై ఏపీలో రాజకీయ వేడి

**విజయవాడ :** స్థానిక పోరు, మున్సిపల్ ఎన్నికలపై ఏపీలో ఇప్పటినుంచే రాజకీయ వేడి రాజుకుంటోంది. లోకల్ బాడీస్, మున్సిపాలిటీల గడువు దగ్గర పడుతుంది. దీంతో స్థానిక ఎన్నికలకు ఈసీ రెడీ అవుతోంది. ఏపీలో ప్రస్తుత సర్పంచుల పదవీకాలం ఏప్రిల్‌లో ముగుస్తుంది.మార్చిలో..కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవీకాలం ముగియనుంది. అందుకు తగ్గట్లుగానే స్టేట్ ఎలక్షన్ కమిషన్ అరేంజ్‌మెంట్స్‌ను స్పీడప్ చేసింది. మార్చిలో టెన్త్ ఎగ్జామ్స్ అయిపోయాక మొదట మున్సిపల్ ఎన్నికలకు..ఆ తర్వాత కొంత సమయం తీసుకుని సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని ప్లాన్ చేస్తున్నారట. దీంతో ఏపీ రాజకీయ వేడి రాజుకుంటోంది. గ్రామాల్లో ఎలక్షన్ హీట్ స్టార్ట్ అయింది.రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల కోసం కసరత్తు మొదలెట్టింది. గత ఏడాది నుంచే ఏర్పాట్లలో బిజీ అయిపోయింది. అయితే జనగణన అడ్డంకిగా ఒకటి ఉందని ఆ మధ్య ప్రచారం జరిగింది. దాంతో ఎన్నికలు ఈ ఏడాది ఉండవేమో అని అనుకున్నారు. అయితే 2027 ఫిబ్రవరి 9 నుంచి 28 దాకా జనగణన ఉంటుందని అధికారులు ప్రకటించారు.స్థానిక ఎన్నికలు ముందుకు వచ్చాయి. యథావిధిగా షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరిపించాలని చూస్తున్నారట. మార్చి 9లోగా కార్పొరేషన్లు మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు చెందిన ఓటర్ల తుది జాబితాను ఫోటోలతో సహా రిలీజ్ చేయాలని ఎన్నికల సంఘం జిల్లాల అధికారులను ఆదేశించింది. ఆ తర్వాత ఓటర్ల జనాభా ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికల తేదీని ప్రకటిస్తారన్న టాక్ వినిపిస్తోంది.టీడీపీ 2014 నుంచి 2019 మధ్య అధికారంలో ఉన్నప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించలేదు. అనేక కారణాలతో జాప్యం జరిగింది. చివరికి ఎన్నికల ముందు ఎందుకు అనుకుని వాయిదా వేశారు. అయితే ఈ సారి అధికారంలో కూటమి మాత్రమే లేదు, జనసేన బీజేపీ కూడా ఉన్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపించాలని వారంతా కోరుతున్నారు.ఎన్నికలు జరిగితే ద్వితీయ తృతీయ శ్రేణి నేతలకు స్థానికంగా పదవులు దక్కుతాయని అంటున్నారు. దాంతో చాలాకాలంగా ఈ ఎన్నికల కోసం అంతా వేచి చూస్తున్నారు. ఈ క్రమంలో ఎన్నికలు పెట్టి తీరాలన్న భావన కూటమి పెద్దల్లో వ్యక్తం అవుతోందట. అయితే ముందుగా కార్పొరేషన్లు, మున్సిపాలిటీల ఎన్నికలు పెట్టి..ఆ తర్వాత స్థానిక ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో సర్కార్ ఉందంటున్నారు. ఆ నిర్ణయం వెనక కూటమి పెద్దల వ్యూహం ఉందని కూడా చర్చ జరుగుతోంది.పట్టణాలలో మొదటి నుంచి వైసీపీకి కొంత బలం తక్కువగా ఉంటుంది. పైగా కూటమి పార్టీలకు అనుకూలంగా ఓటర్లు ఉంటారని అంటుంటారు. దాంతో పట్టణాల నుంచే పల్లెల వైపుగా స్థానిక ఎన్నికల యుద్ధాన్ని తీసుకెళ్లాలని కూటమి పెద్దలు ఆలోచన చేస్తున్నారట. కూటమి పటిష్టంగా ఉంది. పైగా విద్యావంతులు తటస్థులు ఇలా విభిన్న వర్గాలు పట్టణాల్లో తమకు అనుకూలంగా ఉంటారని భావిస్తున్నారట. అయితే స్థానిక ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలు పెడితే వైసీపీకి అసలైన రాజకీయ యుద్ధంగానే ఉంటుందని అంటున్నారు.కూటమి పార్టీలు ఉమ్మడిగా వస్తే వారిని తట్టుకుని నిలవాల్సిన అవసరం వైసీపీకి ఎంతైనా ఉంది. వైసీపీ ధీటైన వ్యూహాలను రచించి..బలమైన అభ్యర్థులను బరిలోకి నిలబెట్టకపోతే ఇబ్బంది తప్పదన్న చర్చ జరుగుతోందట. అయితే అధికారంలో ఏ పార్టీ ఉంటే..స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీకే అనుకూలంగా ఫలితాలు వస్తుంటాయి. అయినా సరే తమ ఉనికి కోసం పోరాటం చేయాల్సిన బాధ్యత విపక్షంపైన ఉంటుంది. ఎంతో కొంత తమ సత్తా చాటి తమ బలం పెంచుకోవాల్సి ఉంటుంది.

# పోటీ చేయాలంటున్న కేడర్...



**నెల్లూరు :** తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రధాన ప్రతిపక్షాల తీరు మాత్రం భిన్నంగా కనిపిస్తోంది. తెలంగాణలో అధికారాన్ని కోల్పోయినప్పటికీ, బీఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో గట్టి పోటీనిస్తోంది. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనం. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ, అనేక మున్సిపాలిటీలు , వార్డుల్లో గులాబీ జెండా రెపరెపలాడింది. రాజకీయాల్లో అధికారం కోల్పోయిన వెంటనే చేతులెత్తేయకుండా, ఉనికిని చాటుకోవడంలో బీఆర్ఎస్ విజయవంతమైందని విశ్లేషకులు భావిస్తున్నారు.తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. సుమారు 730కి పైగా వార్డులను కైవసం చేసుకోవడమే కాకుండా, 15 మున్సిపాలిటీల్లో స్పష్టమైన మెజారిటీ సాధించి, మరో 30 చోట్ల అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించింది. కేటీఆర్ , హరీష్ రావు వంటి నేతలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ క్యాడర్‌ను ఉత్తేజపరచడం పార్టీకి ప్లస్ పాయింట్ అయింది. అధికార పక్షం ప్రలోభాలను ఒత్తిళ్లను తట్టుకుని బీఆర్ఎస్ నిలబడటం చూస్తుంటే, ఆ పార్టీ ఇంకా తన పట్టును పూర్తిగా కోల్పోలేదని అర్థమవుతోంది.మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ఇందుకు భిన్నంగా కనిపిస్తోంది. వచ్చే నెలలో సర్పంచ్ , మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయన్న ప్రచారం ఉన్నప్పటికీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఆ స్థాయి సన్నాహాలు కనిపించడం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత అనేక మంది కీలక నేతలు పార్టీని వీడటం , మౌనంగా ఉండిపోవడం జగన్ మోహన్ రెడ్డికి అతిపెద్ద సవాల్‌గా మారింది. ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తోందని, ఓట్ల తొలగింపు జరుగుతోందని ఆరోపిస్తున్న వైసీపీ నేతలు.. ఎన్నికలను బహిష్కరించాలనే ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే కొన్ని ఎన్నికలను బహిష్కరించిన వైసీపీ, ఇప్పుడు స్థానిక పోరుకు కూడా దూరంగా ఉంటే అది ఆత్మహత్య సదృశమే అవుతుందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. ఈ విషయంలో వైసీపీ కూడా బీఆర్ఎస్ నుండి స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఉంది. ఎన్నికల నుంచి తప్పుకోవడం వల్ల ప్రత్యర్థులకు ఏకగ్రీవ విజయాలను కట్టబెట్టినట్లవుతుంది. మిగిలి ఉన్న కేడర్ కూడా ఇతర పార్టీల వైపు చూసే అవకాశం ఉంది. ఏపీలో వైసీపీ నేతల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. మాజీ మంత్రులు , ఎమ్మెల్యేలు స్థానిక ఎన్నికల బాధ్యతను తీసుకోవడానికి వెనుకంజ వేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఎదురయ్యే ఇబ్బందులను ఎదుర్కోలేమనే భయం కొందరిలో ఉంటే, భవిష్యత్తుపై నమ్మకం లేక మరికొందరు మౌనంగా ఉన్నారు. ఇదే సమయంలో తెలంగాణలో బీఆర్ఎస్ నాయకత్వం తమ అభ్యర్థులకు అండగా నిలబడి, చట్టపరమైన , రాజకీయ పోరాటాలు చేస్తోంది. ఈ విధమైన ధైర్యం వైసీపీ అధినాయకత్వం ప్రదర్శించకపోతే, స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పార్టీ మరింత బలహీనపడే ప్రమాదం ఉంది.ప్రజాస్వామ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి పునాదుల వంటివి. అక్కడ బలపడితేనే వచ్చే సార్వత్రిక ఎన్నికలకు దారులు సుగమం అవుతాయి. బీఆర్ఎస్ పార్టీ ఈ సత్యాన్ని గ్రహించి పోరాడుతోంది. వైసీపీ కూడా బహిష్కరణలు, ఆరోపణలకే పరిమితం కాకుండా, తమకున్న 40 శాతం ఓటు బ్యాంకును కాపాడుకోవాలంటే ఎన్నికల బరిలో నిలవక తప్పదన్న అంచనా

# గీతం యూనివర్సిటీకి సుప్రీంకోర్టులో చుక్కెదురు

**రూ.15 కోట్లు డిపాజిట్ చేయాలని ఆదేశం**

**విశాఖపట్టణం/న్యూఢిల్లీ: (మనసులో మాట ):**

విద్యుత్ బకాయిల వివాదంలో చిక్కుకున్న గీతం యూనివర్సిటీకి సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. నాలుగు వారాల వ్యవధిలో రూ.15 కోట్లు డిపాజిట్ చేయాలని అత్యున్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. గీతం యూనివర్సిటీ సుమారు రూ.118 కోట్ల విద్యుత్ బకాయిలు చెల్లించాల్సి ఉందని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ గతంలో నోటీసులు జారీ చేసింది. బకాయిలు చెల్లించని యెడల విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని హెచ్చరించింది. ఈ నోటీసులపై గీతం యాజమాన్యం తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా, అక్కడ డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. విచారణ సందర్భంగా విద్యుత్ సంస్థ తరపు న్యాయవాదులు కీలక వాదనలు వినిపించారు. వీబీసీ, గీతం యూనివర్సిటీ రెండూ ఒకటేనని, అందుకే బకాయిల చెల్లింపు బాధ్యత వారిపైనే ఉంటుందని కోర్టుకు తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుంటూ.. తక్షణమే 4 వారాల లోపు రూ.15 కోట్లు డిపాజిట్ చేయాలని గీతం యూనివర్సిటీని ఆదేశించింది. ఈ డిపాజిట్ ప్రక్రియ పూర్తయిన తర్వాతే తదుపరి విచారణ కొనసాగే అవకాశం ఉంది. ఈ ఆదేశాలతో గీతం యూనివర్సిటీ యాజమాన్యం ఇప్పుడు భారీ మొత్తాన్ని చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## ఏపీలో టెక్నాలజీ పాలన భేష్

-మొదటిపేజీ తరువాయి

పౌరసేవలను సులభతరం చేయటం బాగుందని కితాబిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పాలసీల అమలుపై ప్రజాభిప్రాయాన్ని కూడా సేకరిస్తున్న తీరును తెలుసుకున్నారు. రాష్ట్రంలో జీఎస్డీపీ పెరుగుదలను కూడా కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల ద్వారా ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నామని బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి వివరించారు. జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత దేశంలో పన్నుల వసూళ్ల ప్రక్రియ బాగా సులభతరమైందని, వసూళ్లు కూడా పెరిగాయని ముఖ్యమంత్రి వివరించారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పం, చిత్తూరు జిల్లాలో నడుస్తున్న సంజీవని ప్రాజెక్టు అమలును గేట్స్ అత్యంత ఆసక్తిగా పరిశీలించారు. బ్లడ్ ప్రెషర్, డయాబెటీస్ లాంటి వైద్య పరీక్షల అనంతరం ఏం చర్యలు చేపడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొంటే వారికి ఎలాంటి సేవలు అందుతున్నాయని గేట్స్ ఆరా తీశారు. కుప్పంలో అమలు చేస్తున్న సంజీవని డిజిటల్ హెల్త్ రికార్డుల ప్రాజెక్టు చక్కగా ఉందని కితాబు ఇస్తూ... దట్స్ వెరీ నైస్ అంటూ గేట్స్ వ్యాఖ్యానించారు. ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను అనుసరించి వారి లైఫ్ స్టైల్ మార్పు, ఆహారం తీసుకునే అంశాల్లో సలహాలు ఇస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. అనంతరం ప్రజా రాజధాని అమరావతి నిర్మాణాలపై ఇచ్చిన ప్రజంటేషన్‌ను కూడా బిల్ గేట్స్ ఆసక్తిగా పరిశీలించారు. రాజధాని నిర్మాణంలో 30 శాతం మేర నీటి వనరులు, పచ్చదనం కోసం కేటాయించిన ప్రణాళిక బాగుందని అన్నారు. రాజధాని నిర్మాణం జరుగుతున్న తీరును గేట్స్‌కు సీఎం చంద్రబాబు వివరించారు. దీనిపై స్పందించిన బిల్ గేట్స్ గ్రేట్ వర్క్ అంటూ వ్యాఖ్యానించారు. అంతకుముందు ఆర్టీజీఎస్ కేంద్రంలోకి వచ్చిన బిల్ గేట్స్‌కు వీడియో డిస్ ప్లే వాల్‌పై యువ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ప్రజంటేషన్లు ఇచ్చారు. ఆర్టీజీఎస్ ప్రత్యేక అధికారులు ధాత్రిరెడ్డి, మలికా గార్గ్, ప్రఖర్ జైన్, సౌరబ్ గౌర్, సురేశ్ కుమార్‌లు ప్రజంటేషన్ల ద్వారా డేటా లేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్సు, పీపుల్స్ పర్సెప్షన్, ఏజెంట్ స్పేస్ ఏఐ సెర్చ్ బార్, సంజీవని, అమరావతి ప్రాజెక్టుల గురించి వివరించారు. ఆర్టీజీఎస్ కేంద్రంలో జరిగిన ప్రజంటేషన్ల కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, సీఎస్ కె.విజయానంద్ సహా తదితర అధికారులు పాల్గొన్నారు.

## డిజిటల్ విప్లవంలో చంద్రబాబుది కీలక పాత్ర

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ ఐటీ రంగంలో మేటిగా నిలబడిందన్నారు. రాష్ట్ర విభజన అనంతరం తాను ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం పనిచేస్తున్నానని ముఖ్యమంత్రి చెప్పారు. ఏపీలో వనరులకు లోటు లేదని, సంపద సృష్టి జరగాల్సి ఉందన్నారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో 2047 నాటికి రాష్ట్రాన్నినెంబర్‌వన్ చేస్తామనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. సమావేశంలో మాట్లాడిన బిల్ గేట్స్...డిజిటల్ విప్లవానికి భారత్‌లో బలమైన పునాదులు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. భారతదేశ డిజిటల్ విప్లవంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు కీలక పాత్ర పోషిస్తున్నారని కితాబిచ్చారు. తాను మొదటిసారి చంద్రబాబును కలిసినప్పుడు ఆయన ఆలోచనల్లో ముందుచూపు ఉందనే విషయాన్ని ఆనాడే గ్రహించినట్టు వెల్లడించారు. ఈ విషయంలో నాటి సింగపూర్ ప్రధాని మాత్రమే చంద్రబాబుకు కొంత దగ్గరగా ఉన్నారని చెప్పారు. గేట్స్ ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాల్లో ఆరోగ్య రంగానికి చెందిన ప్రాజెక్టులే మెజార్టీ ప్రాజెక్టులని తెలిపారు. ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలన్నది తన ఆశయమన్నారు. కుప్పంలో అమలు చేస్తున్న సంజీవని కార్యక్రమం అద్భుతంగా ఉందని అభినందించారు. విద్యార్థుల సమస్యలను అర్థం చేసుకోవడానికి, వారికి సరైన రీతిలో... తగిన స్థాయిలో విద్యా బోధన చేయడానికి ఏఐ సహాయపడుతుందన్నారు. విద్యారంగంలో మార్పు తీసుకురావడానికి ఏఐ-టెక్నాలజీ ఉపయోగపడుతుందని చెప్పిన బిల్ గేట్స్, వ్యవసాయం రంగం చాలా ముఖ్యమైనదిగా అభిప్రాయపడ్డారు. టెక్నాలజీ సాయంతో ఏపీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం...టెక్నాలజీని రైతులకు అందించేందుకు... ఏఐను వ్యవసాయంతో ఇంటిగ్రేట్ చేస్తూ కృషి చేయడాన్ని అభినందించారు. అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా వ్యవసాయంలో ఏఐని ఇంతలా వినియోగంచడం లేదని... కానీ ఆంధ్రప్రదేశ్ ఈ విషయంలో ముందుండటం మంచి పరిణామమని చెప్పారు. విపత్తుల నిర్వహణ కోసం టెక్నాలజీతో ముందస్తు అంచనాలు వేసి... ప్రాణ నష్టం జరగ్గకుండా జాగ్రత్తలు తీసుకునే వ్యవస్థ ఏర్పాటు చేయడం బాగుందన్నారు. చంద్రబాబు తనకు గుడ్ ఓల్డ్ ఫ్రెండ్ అని సమావేశంలో బిల్ గేట్స్ సరదాగా వ్యాఖ్యానించారు. స్వర్ణాంధ్ర-2047 నాటికి ముఖ్య లక్ష్యాలు నిర్దేశించుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. 'ప్రస్తుతం 180 బిలియన్ డాలర్లుగా ఉన్న రాష్ట్ర ఎకానమీని 2.4 ట్రిలియన్ డాలర్ల జీఎస్డీపీగా తీర్చిదిద్దడం, తలసరి ఆదాయం ప్రస్తుతం 3,400 డాలర్లు ఉండగా 2047 నాటికి దీనిని 42,000 డాలర్లకు పెంచడం, ఎగుమతులు 20.7 బిలియన్ డాలర్ల నుంచి 450 బిలియన్ డాలర్లకు పెంచడం, నిరుద్యోగితను 4.1 శాతం నుంచి 2 శాతం కన్నా తగ్గించడం, మహిళా కార్మికుల సంఖ్యను 45.8 శాతం 80 శాతానికి పెంచడం, ప్రస్తుతం 72 శాతంగా ఉన్న అక్షరాస్యతను 100 శాతానికి తీసుకువెళ్లడం, 95 శాతం నైపుణ్యం కలిగిన మానవ వనరులు ఉండేలా చూడటం, సగటు ఆయుర్దాయం 85 ఏళ్లు, ఎంఎంఆర్ ప్రతీ లక్ష జననాలకు 5, ఐఎంఆర్ ప్రతీ వెయ్యి జననాలకు 2 కన్నా తగ్గించగలగడం, గర్భిణులలో రక్తహీనత సమస్య, వైద్యంపై వ్యక్తిగత ఖర్చు 5 శాతానికి తగ్గించడమే లక్ష్యం'గా సీఎం చెప్పారు.

**సీనియర్ ఐఏఎస్ అధికారి బాబు ఏ అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా... ఏఐ** రాకతో ఉద్యోగాలను పునర్నిర్వచించాల్సిన అవసరం ఉందని బిల్ గేట్స్ అభిప్రాయపడ్డారు. అలాగే ఈ వారం ఢిల్లీలో జరుగుతున్న ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో కూడా ఏఐ వల్ల వచ్చే అవకాశాలు, ఎదురయ్యే సవాళ్ల గురించి ప్రపంచంలోని ఏఐ నిపుణులంతా చర్చిస్తారని గేట్స్ వివరించారు.ఖ


## భారత డిజిటల్ విప్లవంలో మోదీ, చంద్రబాబు కీలకపాత్రధారులు

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌తో పాటు తాను, ఇతర మంత్రులు కలిసి ఉన్న చిత్రాన్ని జతచేశారు. ఈ రెండు చిత్రాలను పోలుస్తూ ఆయన పైవిధంగా వ్యాఖ్యానించారు. సోమవారం అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో బిల్ గేట్స్ సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులతో పాటు మంత్రి పార్థసారథి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిల్ గేట్స్ మాట్లాడుతూ, భారతదేశ డిజిటల్ విప్లవంలో ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. ముఖ్యంగా డిజిటల్ గవర్నెన్స్, విపత్తుల నిర్వహణలో టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించడంలో చంద్రబాబు చేస్తున్న కృషిని బిల్ గేట్స్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కీలక సమావేశం జరిగిన నేపథ్యంలోనే మంత్రి పార్థసారథి చేసిన పోస్ట్ రాజకీయంగా చర్చనీయాంశమైంది.

## అంబటి రాంబాబు కస్టడీ, బెయిల్ పిటిషన్లపై తీర్పు రిజర్వ్

-మొదటిపేజీ తరువాయి



మంజూరు చేయాలని కోర్టును కోరారు. పోలీసుల తరఫున న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ... అంబటి రాంబాబు లాటరీ పేరుతో డబ్బులు వసూలు చేసి మోసం చేశారని... పూర్తి స్థాయి విచారణ కోసం పోలీస్ కస్టడీ అవసరమని కోర్టును కోరారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి బెయిల్, పోలీస్ కస్టడీ పిటిషన్లపై తీర్పును రిజర్వ్ చేశారు. ఈ కేసులో కోర్టు ఏ నిర్ణయం తీసుకుంటుందన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## సంపాదకీయం

# పక్కా నీటి ప్రణాళికలే రాష్ట్రాలకు మేలు!

పోలవరం సహా అనేక ప్రాజెక్టులు ఇంకా పూర్తికాలేదు. పోలవరం పన్నెండేళ్లుగా నానుతోంది. నాలుగైదే ళ్లలో పూర్తి చేయాల్సిన ప్రాజెక్ట్ ఇంకా పూర్తి కాలేదు. ఏయేటి కాయేడు నిర్మణ ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. రాయలసీమతో సహా అనేక ప్రాజెక్టులు పూర్తి కావాల్సి ఉంది. వాటి గురించి పట్టించుకోకుండా కొత్తగా నల్లమలసాగర్ పేరుతో చంద్రబాబు ఇరు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టడం వెనక పెద్ద వ్యూహం ఉండివుంటుంది. తెలంగాణలో కూడా కాళేశ్వరంను తిడుతూ రెండేళ్లుగా కాలయాపన చేస్తూ వస్తున్నారు. ఎన్నికల్లో గెలవడంతో తమకు ప్రజల మద్దతు ఉందని చెప్పుకోవడం ద్వారా ప్రజల దృష్టిని మరల్చలేరు. ఇక్కడా అనేక ప్రాజెక్టులు పూర్తి కావాల్సి ఉంది. వాటిని పూర్తి చేసేందుకు రేవంత్ ప్రభుత్వం సంకల్పం ప్రకటించాలి. అంతే తప్ప ఎంతసేపు ఎన్నికలు, ఫలితాలు వంటివాటితో పొంగిపోరాదు. నీటిని వాడుకోవడం ఎలా అన్న దానిపై ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు కసరత్తు చేయాలి. వ్యవసాయరంగంలో విప్లవం సాధించా లంటే నీటి యాజమాన్యం కూడా ముఖ్యం. ఇకపోతే రెండేళ్ల యినా చేయాల్సిన పనులు చేయకుండా ఎంతసేపు జగన్‌ను ఆడిపోసుకోవడంతోనే కలం గడిపేస్తున్నారు. అలాగే 2027 జూన్ కంటే ముందే పోలవరం జాతికి అంకితం చేస్తామన్నది తొలి కార్యాచరణ కావాలి. ఆ ప్రాజెక్టు పూర్తి చేశాక నదుల అనుసంధానం చేపడతా మని, పోలవరం నుంచి నీటిని నల్లమల సాగర్‌కు తీసుకెళ్తామని పేర్కొన్నారు. పెండింగ్ ప్రాజెక్టులపై ప్రాధాన్యత ఇవ్వకుండా లేని ప్రాజెక్టుతో వివదాలు సృష్టించడం, కేంద్రంపై ఒత్తిడి తేవడం వంటివన్నీ అనవసర విన్యాసాలు తప్ప మరోటికాదు. ఇరు రాష్ట్రాల మధ్య సయోధ్యతో ముందుకు సాగాల్సిన అసవరం ఉంది. ఒకప్పుడు తాను ఉమ్మడి ఎపికి సిఎంగా చేశానని గుర్తించి చంద్రబాబు నడవాల్సి ఉంది. అంతేగాక వివాదాస్పదంగావున్న నల్లమల సాగర్ మాట ఇప్పుడు చెప్పడం ద్వారా తెలుగు రాష్ట్రాల మధ్య సఖ్యత, సౌభ్రాతృత్వానికి ఇబ్బందులు తెచ్చుకోవడమే అవుతుంది. అంతేగాక తక్కువ ఖర్చుతో సత్వర ఫలితాలి చ్చే పెండింగ్ ప్రాజెక్టుల్ని పూర్తి చేయడం అవసరం. కానీ అలా జరగడం లేదు. ఇకపోతే ÷ూష్ట్రంలో నీటి వినియోగానికి సంబంధించి కొత్త పాలసీ తీసుకువస్తున్నట్టు కథనాలొచ్చాయి. ప్రస్తుతం విద్యుత్ రంగంలో అమల్లో ఉన్న రెగ్యులేటరీ కమిషన్‌లా నీటి వినియోగానికి కూడా ఒక కమిష–న్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కూడా వచ్చింది. గతంలోనే ప్రపంచబ్యాంకు సాగు నీటికి రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేయాలని ఆదేశించడం, అందులో భాగంగా సాగునీటి మీటర్ల ఏర్పాటుకు ఆనాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విఫలయత్నం చేసిన విషయాలు ప్రజల స్మృతి పథం నుండి ఇంకా తొలగిపోలేదు. మళ్లీ అలాంటి ప్రయత్నం చేయడం అన్నదాతలతో సర్కారు కయ్యం తెచ్చుకోవడమే అవుతుంది. నీటి సరఫరాకు చేస్తున్న ఖర్చుకు తగ్గట్టుగా ప్రజల నుండి వసూలు చేసే పన్నులు ఉండేలా చూడటం కూడా పాలసీలో భాగమంటు న్నారు. యూజర్ ఛార్జీలు వసూలు చేయకపోతే భవిష్యత్ నిర్వహణ కష్టం అవుతుందని తొలుత పరిశ్రమల తో ప్రారంభించి, ఆ త–రువాత అందరికీ దీనిని విస్తరించే అవకాశం ఉందని సమాచారం. అంతకన్నా ముఖ్యం గా నీటి వినియోగ ప్రాధాన్యతల్లోనూ సర్కారు మార్పులు చేయ–ıబోతున్నదని వస్తున్న వార్తలు ఆందోళన కరం. ప్రతి ఎకరాకు సాగునీరందేలా సాగునీటి సంఘాలు కృషి చేయాలని అమరావతిలో నిర్వహించిన నీరు–ప్రగతి, జలహారతి సాగునీటి సంఘాల భాగస్వామ్యం కార్యక్రమంలో సిఎం చంద్రబాబు సూచించడం మంచిదే! అలాగే ఈ ఏడాది నుంచి ఖరీఫ్ సాగును ముందస్తుగా ప్రారంభించాలని తుపానుల వల్ల పంటలు దెబ్బతినకుండా రైతులను సన్నద్ధం చేయాలని, కాల్వలకు మే 15 కల్లా నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించడం స్వాగతించదగినది. 'వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చుకోవాలని, పరిగెత్తే నీటిని నడిపించాలి, నడిచే నీటిని నిలబెట్టాలి, నిలిచిన నీటిని భూగర్భ జలాలుగా మార్చి భూమినే జలాశయంగా మార్చాలి?' అని చెప్పడం బాగానే వుంది. రాష్ట్రంలో గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార, నాగావళి వంటి 40 నదులు, 38 వేల చెర–ıవులు ఉన్నాయని, వీటన్నిటిలో 1,300 టిఎంసిలకు పైగా నీటిని నిల్వ చేసుకోగలమనీ, ఈ ఏడాది 862 టిఎంసిల నీళ్లు మన జలాశయాల్లో నిల్వ ఉన్నాయని వాస్తవాలు వివరించారు. వరిసాగు తగ్గించి ఎక్కువ మంది రైతులు ఉద్యాన పంటలు, తృణ ధాన్యాల వైపు దృష్టి సారించాలనడం పంటల సరళిని ఏకపక్షంగా మార్చడం మంచిదే అయినా భూములు, నీటి అనుకూలత వంటి విషయలను రైతులతో చర్చిస్తే మంచిది. పంటల సరళిలో మార్పు ఎంతో ప్రణాళికాబద్ధంగా జరగాలే తప్ప హడావుడిగా చేయరాదు. ఆయా పంటల సాగుకు భూసార అనుకూలతలు, నీటిపారుదల సౌకర్యాల లభ్యత లేదా కొరత, పంటల ఉత్పత్తుల వినియోగం, నిల్వ అవకాశాలు, మార్కెట్ పరిస్థితులు వగైరా అనేక అంశాలను శాస్త్రీయంగా అధ్యయనం చేశాకనే నిర్ధారించుకొని, అవసరమైన ప్రోత్సాహకాలిచ్చి అన్నదాతలను అటువైపు మళ్లించవలసి వుంటుంది. కానీ ఆ తరహా ఆలోచనలు, తగిన సన్నాహాలు చేయకుండా ఇటువంటి సలహాలివ్వడం రాష్ట్రానికి శ్రేయస్కరం కాదు. ఇప్పటికే ప్రభుత్వం పంటలకంటే పరిశ్రమలకు, జెన్‌కో అధ్వర్యంలోని జల విద్యుత్ కన్నా కార్పొరేట్లు తెస్తున్న పంప్డ్ హైడ్రో ప్రాజెక్టులకూ మొగ్గు చూపుతున్న వైనం ద్యోతకమవుతోంది. ఈ నేపథ్యంలో కొత్తగా తెచ్చే జల విధానం పై ఎవరికైనా సందేహాలు కలగడం సహజం. ఏదిఏమైనా అంతర్జాతీయ జల సూత్రాల ప్రకారం ప్రజలకు తాగు నీరు, పంటలకు సాగు నీరు, జల విద్యుత్, ఆ తరువాతనే పరిశ్రమలు, ఇతర అవసరాలనే ప్రాధాన్యత క్రమానికి లోబడి ప్రభుత్వం వ్యవహరించడం సబబుగా ఉంటుంది. ఉన్ననీటి వనరులను వాడుకోవడం, అసవరమైన పంటలను పండించడం, రైతులకు లాభాలు చేకూర్చడం అన్నది ఓ ప్రణాళికా బద్ధంగా సాగాల్సిన విషయం. ఇందకు ప్రణాళికలు రచించి ముందుకు సాగితే మంచిది. అది వ్యవసాయపరంగా విప్లవాత్మకంగా మారుతుందనడంలో సందేహం లేదు.



**కంచర్ల అచ్యుత్ రావు**
ఎడిటర్

# ఏఐ సమ్మిట్‌కు భారత్ వేదిక కావడం గర్వకారణం

- ప్రపంచ దేశాలకు ప్రధాని మోడీ ఆహ్వానం




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** దేశ రాజధాని ఢిల్లీలోని భారత్ మండపంలో ఏఐ ఇంపాక్ట్ సమిట్ ను నిర్వహిస్తుండడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తంచేశారు. ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో పాల్గొనాల్సిందిగా ప్రపంచ దేశాలకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచ దేశాలకు భారత యువత ప్రతిభ, సామర్థ్యం తెలుస్తాయని.. ప్రపంచ అభివృద్ధిలో భారత్ తన సహకారాన్ని మరింత పెంచుకునేందుకు ముందడుగు వేస్తోందన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో భారత్ వేగంగా వృద్ధి చెందుతుందనడానికి ఈ కార్యక్రమం నిదర్శనమన్నారు. గ్లోబల్ సౌత్‌లో నిర్వహిస్తున్న ఈ మొదటి ప్రధాన అంతర్జాతీయ ఏఐ సమిట్ మన దేశంలో జరుగుతుండడం గర్వకారణమన్నారు. సర్వజన హితాయ, సర్వజన సుఖాయ‘ అనే ఈ సదస్సు థీమ్‌పై మోదీ మాట్లాడుతూ.. ప్రపంచదేశాల పురోగతి కోసం కృత్రిమ మేధస్సును ఉపయోగించుకోవడంలో మన ఉమ్మడి నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. ఈ సమిట్ వల్ల డిజిటల్ సదుపాయాల కల్పన, శక్తిమంతమైన స్టార్టప్‌ల ఏర్పాటు, అత్యాధునిక పరిశోధనలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భారత్ బాధ్యత మరింత పెరగనుందన్నారు. ఇప్పటికే ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, పాలన వంటి అనేక రంగాల్లో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. నేటినుంచి 20వ తేదీ వరకు ఢిల్లీలో జరగనున్న ఈ సదస్సుకు 45కు పైగా దేశాల ప్రతినిధులు హాజరుకానున్నారు. ఆయా దేశాలు తమ ఏఐ అజెండాలను నిర్వచించుకోనున్నాయి. మన ప్రతిభను ప్రదర్శించడం, డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాలను విస్తరించడం, విస్తృతం అవుతున్న అంకుర సంస్థల ఎకోసిస్టమ్‌ను ప్రపంచానికి పరిచయం చేయడం ఈ సదస్సు ఉద్దేశం.

# అన్నిరంగాల్లో కృత్రిమ మేధ వినియోగం

- సానుకూల దిశగా ఆలోచిస్తేనూ మేలు
- దుర్వినియోగం చేస్తే దుష్ఫలితాలు తప్పవు
- కేంద్రమంత్రి జితిన్ ప్రసాద్ వెల్లడి
- ఏఐ సదస్సుకు భారీగా భద్రతా ఏర్పాట్లు




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** అన్ని రంగాల్లో కృత్రిమ మేధ వినియోగం రోజు రోజుకూ పెరుగుతోంది. దీనివల్ల అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ ఏఐను దుర్వినియోగం చేయడం వల్ల తీవ్ర పరిస్థితులు ఏర్పడుతాయని ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సహాయ మంత్రి జితిన్ ప్రసాద హెచ్చరించారు. ఏఐ వాడకంలో అప్రమత్తత అవసర మని..దీనిని తప్పుడు సమాచార వ్యాప్తి కోసం వాడితే దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థ దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. ఢిల్లీలో ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ప్రారంభం కానున్న నేపథ్యంలో.. నిర్వహించిన ఓ కార్యక్రమంలో కేంద్రమంత్రి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఏఐ ద్వారా విద్య, వైద్య, వ్యవసాయం, పరిపాలన వంటి అన్ని రంగాల్లో పనులు సులభమవుతు న్నాయని కేంద్రమంత్రి పేర్కొన్నారు. కాబట్టి దేశప్రజలందరూ కృత్రిమ మేధపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారత్ వంటి అధిక జనాభా గల దేశాల్లోని ప్రజలకు డిజిటల్ అక్షరాస్యత లేకపోతే సైబర్ నేరాలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి కృత్రిమ మేధ వినియోగంపై పాఠశాల స్థాయి నుంచే పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. పాఠ్యాంశాల్లో ఈ సమాచారాన్ని పొందుపరచాలన్నారు. ఇదిలావుంటే దేశ రాజధాని ఢిల్లీ వేదికగా 'ఇండియా– ఏఐ ఇంపాక్ట్ సమిట్' ప్రారంభమైంది. 20వ తేదీ వరకు కొనసాగనుంది. ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు బ్రెజిల్, ఫ్రాన్స్, స్పెయిన్, స్విట్జర్లాండ్, యూఏఈ తదితర దేశాల నేతలు హాజరుకానున్నారు. 45కుపైగా దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేశారు. సదస్సు వేదిక 'భారత్ మండపాన్ని' కృత్రిమ మేధ ఆధారిత నిఘా, ఆధునిక రక్షణ వ్యవస్థలతో శత్రుదుర్భేద్యంగా మార్చారు. వైమానిక దాడులను అడ్డుకునేందుకు భారత్ మండపం కాంప్లెక్స్‌లో అయిదు యాంటీ డ్రోన్ వ్యవస్థలు, నాలుగు ఎయిర్ డిఫెన్స్ గన్‌లను మోహరించారు. ఉగ్రదాడుల వంటి ఘటనలను తిప్పికొట్టేందుకు ఎన్ఎస్‌జీ సహా పలు భద్రతా సంస్థలను రంగంలోకి దించారు. మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. ప్రధాని మోదీ, అంతర్జాతీయ వీవీఐపీల భద్రతా బాధ్యతలను ఎస్పీజీకి అప్పగించారు. సీఐఎస్ఎఫ్, బీఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్, ఐటీబీపీ బృందాలు భారత మండపం పరిసరాల్లో భద్రతను పర్యవేక్షిస్తున్నాయి. ఢిల్లీ వీధుల్లో 10 వేలమందికిపైగా పోలీసులను మోహరించారు. సదస్సు జరుగుతున్న ప్రాంతాన్ని 10 జోన్‌లు, 22 సెక్టార్లుగా విభజించారు. వీటిని కమాండ్, కంట్రోల్, కమ్యూనికేషన్, ఇంటెలిజెన్స్ సిస్టమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నారు. ఏఐ కెమెరాల ద్వారా రద్దీ నిర్వహణ, అనుమానాస్పద కదలికలు, గుర్తుతెలియని వస్తువుల విశ్లేషణ చేపడుతున్నారు. డిజిటల్ పాసులు, క్యూఆర్ కోడ్‌ల ద్వారానే అతిథులను లోపలికి అనుమతిస్తున్నారు. వీవీఐపీల రాకపోకల సమ–యంలో ట్రాఫిక్, సెక్యూరిటీ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. విదేశీ అతిథుల కోసం కేంద్రం బుల్లెట్ ప్రూఫ్ కార్లను సమకూర్చింది. వారు బస చేస్తున్న హోటళ్లలో రెండు వారాల నుంచే భద్రతా ప్రొటోకాల్‌లు అమలులో ఉన్నాయి.

# మూడో పెళ్లి చేసుకున్న ఐఏఎస్ అధికారి

- 'ఆమె' కూడా ఐఏఎస్ ఆఫీసర్- మాజీ భార్యలిద్దరూ కలెక్టర్లే!
- మరోసారి వార్తల్లో నిలిచిన మధ్యప్రదేశ్ క్యాడర్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి
- ఇటీవలే మూడో పెళ్లి చేసుకున్న అవీ ప్రసాద్

మధ్యప్రదేశ్ క్యాడర్‌కు చెందిన 2014 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అవీ ప్రసాద్ మరోసారి వార్తల్లో నిలిచారు. అందుకు ప్రధాన కారణం ఆయన మూడో వివాహం చేసుకోవడమే. ఫిబ్రవరి 11న కునో నేషనల్ పార్క్‌లో అవీ ప్రసాద్ 2017 బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి అంకితా థాకరేను పెళ్లాడారు. ఈ వివాహ వేడుకకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాగా, అవీ ప్రసాద్ మాజీ భార్యలిద్దరూ కూడా ఐఏఎస్‌లే కావడం గమనార్హం.

### UPSC ఆల్‌ఇండియా 13వ ర్యాంకు

అవీ ప్రసాద్ స్వస్థలం ఉత్తర్‌ప్రదేశ్‌లోని సీతాపుర్. ఆయన 2013లో ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. ఆ మరుసటి ఏడాదే అంటే 2014లో యూపీఎస్సీలో ఆల్ ఇండియా 13వ ర్యాంకు సాధించి ఐఏఎస్ అధికారి అయ్యారు. ఆ తర్వాత ఐఏఎస్ అధికారిణి రిజు బాఫ్నాను పెళ్లాడారు. ఢిల్లీలో సివిల్స్ కోచింగ్ తీసుకున్న సమయంలో అవీ ప్రసాద్, రిజు బాఫ్నా మధ్య పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత కాలంలో ఆ పరిచయం కాస్త మూడు ముళ్ల బంధానికి దారితీసింది. అయితే కొన్నాళ్ల తర్వాత అవీ ప్రసాద్, రిజు వివాహ బంధం ముగిసింది. వీరిద్దరూ విడాకులు తీసుకున్నారు. ప్రస్తుతం రిజు బాఫ్నా మధ్యప్రదేశ్‌లోని షాజాపుర్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

### నాలుగేళ్లకు ముగిసిన రెండో పెళ్లి

మొదటి భార్య రిజు బాఫ్నాతో విడిపోయిన అనంతరం అవీ ప్రసాద్ మరో (రెండో) పెళ్లి చేసుకున్నారు. 2016 బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి మిషా సింగ్‌ను వివాహమాడారు. అవీ ప్రసాద్‌తో పెళ్లైన అనంతరం మిషా సింగ్ మధ్యప్రదేశ్ క్యాడర్‌కు బదిలీ అయ్యారు. అయితే దాదాపు నాలుగేళ్ల వైవాహిక జీవితం తర్వాత వీరిద్దరి బంధం కూడా ముగిసింది. పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకున్నారు. ప్రస్తుతం మిషా సింగ్ మధ్యప్రదేశ్‌లోని రత్లాం జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్నారు.

### IAS మూడో పెళ్లి

అయితే ఇద్దరు భార్యలతో విడాకులు తీసుకున్న తర్వాత మధ్యప్రదేశ్‌లోని అశోక్‌నగర్‌కు చెందిన అంకితా థాకరేను ఫిబ్రవరి 11న అవీ ప్రసాద్ పెళ్లి చేసుకున్నారు. కొద్ది మంది సన్నిహితుల సమక్షంలో కునో నేషనల్ పార్క్‌లో అంకితను వివాహం చేసుకున్నారు. కాగా, అంకిత తండ్రి రవీంద్ర సింగ్ థాకరే రిటైర్డ్ ఫుడ్ ఆఫీసర్. అంకిత 2017 బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి. అనేక జిల్లాల్లో ఆమె కలెక్టర్‌గా పనిచేశారు. ప్రస్తుతం రాష్ట్ర మంత్రిత్వ శాఖలో డిప్యూటీ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్నారు. కాగా, అవీ ప్రసాద్, అంకితా థాకరే పెళ్లి ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# రాజస్థాన్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

## ఏడుగురు వ్యక్తుల సజీవ దహనం

**జయపుర, ఫిబ్రవరి 16:** రాజస్థాన్‌లో భివాడీలోని ఓ రసాయన ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఏడుగురు సజీవ దహనమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం తెల్లవారుజామున భివాడీలోని ఓ రసాయన ఫ్యాక్టరీలో ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. అనంతరం భారీ పేలుళ్లు సంభవించడంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ముందుజాగ్రత్త చర్యగా, సమీపంలోని కర్మాగారాల్లో పని చేస్తున్నవారిని ఖాళీ చేయించామన్నారు. ఈ ప్రమాదంలో సజీవదహనమైన ఏడుగురి మృతదేహాలను బయటకు తీసినట్లు అధికారులు పేర్కొన్నారు. మరికొందరు కార్మికులు మంటల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఎంతమంది ఉన్నారనే విషయంపై స్పష్టత రావాల్సిఉంది. ప్రమాదంలో రూ.లక్షలు విలువ చేసే వస్తువులు, యంత్రాలు బూడిదయ్యాయన్నారు. ఫ్యాక్టరీలో నిల్వ చేసిన గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు అనుమానం వ్యక్తంచేశారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. అగ్ని ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడంపై ప్రధాని నరేంద్ర మోదీ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ప్రమాదంపై ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ దిగ్భ్రాం÷–రతి వ్యక్తంచేశారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
మంగళవారం 17 ఫిబ్రవరి 2026


# యువతలో ప్రతిభను గుర్తించుట కొరకు శాప్ లీగ్ సెలక్షన్ నిర్వహణ


**- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**

**అనకాపల్లి (మనసు లో మాట) ఫిబ్రవరి16 :** జిల్లాలో క్రీడలను ప్రోత్సహించి, మంచి క్రీడాకారులను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ క్రీడా అబివృద్ధి అధికారిని ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి జిల్లా క్రీడా అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించి వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే అద్భుతంగా రాణిస్తారన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ నిర్వహించే శాప్ లీగ్ పోటీలలో ఎక్కువ క్రీడాకారులు పాల్గొనేలా చూడాలని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శ్రీమతి పూజారి శైలజ గారిని ఆదేశించటం జరిగింది అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ వారిచే నిర్వహించే క్రీడా గోడ పత్రికలను ఆవిష్కరణ చేయటం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా క్రీడాల అభివృద్ధి అధికారి పూజారి శైలజ, జెడ్పి సిఇఒ నారాయణ మూర్తి, డి పి ఒ. సందీప్, జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి మంజుల వాణి, డ్వామా పీడీ పూర్ణిమా దేవి, యలమంచిలి, అనకాపల్లి, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ నరసింహా, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




# వైద్యుల నిర్లక్ష్యమే ప్రాణం తీసింది

**- కాలు బాగు చేస్తామని ప్రాణం తీశారు**
**- బెహరా ఆస్పత్రిపై మృతుడి కుటుంబ సభ్యుల ఆరోపణ**




**గోపాలపట్నం (మనసులో మాట):** కాలు బాగు చేస్తారని నమ్మి ఆస్పత్రికి వస్తే, ప్రాణాలనే బలి తీసుకున్నారంటూ ఒక కుటుంబం రోడ్డున పడింది. గోపాలపట్నంలోని బెహరా ఆస్పత్రిలో శస్త్రచికిత్స వికటించి వి.ఎన్.ఎస్. పేపర్ డిస్ట్రిబ్యూటర్ వెంకటరావు మృతి చెందడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.

**అసలేం జరిగింది?**
వివరాల్లోకి వెళ్తే.. ప్రముఖ పేపర్ డిస్ట్రిబ్యూటర్ అయిన వెంకటరావు కాలు విరగడంతో చికిత్స నిమిత్తం గోపాలపట్నంలోని బెహరా ఆస్పత్రిలో చేరారు. కాలికి శస్త్రచికిత్స చేయాలని వైద్యులు సూచించడంతో కుటుంబ సభ్యులు అందుకు అంగీకరించారు. అయితే, ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లి, శస్త్రచికిత్స కోసం మత్తు మందు ఇచ్చిన కొద్దిసేపటికే ఆయన ప్రాణాలు కోల్పోయారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

**కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న కుటుంబం:**
కుటుంబానికి పెద్ద దిక్కుగా, ఆధారంగా ఉన్న వెంకటరావు అకాల మరణంతో ఆయన భార్యాపిల్లలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. "కాలు బాగు చేసి పంపిస్తారనుకుంటే, శవంగా మార్చి పంపారు. ఇప్పుడు మేము అనాథలమయ్యాం" అంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే ఈ ఘోరం జరిగిందని, మత్తు మందు మోతాదులో తేడా రావడం వల్లే ఆయన మృతి చెందారని వారు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ జరపాలని మృతుడి బంధువులు డిమాండ్ చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆస్పత్రి వద్ద నిరసన వ్యక్తం చేశారు.

# విశాఖలో నౌకాదళ విన్యాసాల కోలాహలం

**- వాహనాల రాకపోకలపై ఆంక్షలు - ప్రజలకు విశాఖ పోలీసుల విజ్ఞప్తి**




**విశాఖపట్నం: (మనసులో మాట) :** విశాఖ నగరం మరో అంతర్జాతీయ వేడుకకు వేదిక కానుంది. భారత నౌకాదళం ఆధ్వర్యంలో నిర్వహించే 'మిలాన్', 'అంతర్జాతీయ నగర కవాతు' (ఐసిపి-2026) వేడుకలు ఈ నెల 16 నుండి 19 వరకు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ కార్యక్రమాలకు భారత రాష్ట్రపతి, కేంద్ర రక్షణ మంత్రి, రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సహా పలువురు విదేశీ ప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో వాహనాల మళ్లింపులు, నిలుపుదల ఆంక్షలను పోలీసులు విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

**కార్యక్రమాల వివరాలు:**
- ఫిబ్రవరి 16 & 17: మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 6 గంటల వరకు సాధన విన్యాసాలు
- ఫిబ్రవరి 18: పూర్తిస్థాయి తుది విన్యాసాల సాధన.
- ఫిబ్రవరి 19:ప్రధాన ఘట్టం - అంతర్జాతీయ నగర కవాతు.

**ముఖ్యమైన రాకపోకల ఆంక్షలు:**
18, 19 తేదీల్లో మధ్యాహ్నం 1 గంట నుండి రాత్రి 9 గంటల వరకు సముద్ర తీర రహదారిలో అనుమతి పత్రాలు లేని వాహనాలను అనుమతించరు.
- మళ్లింపు ప్రాంతాలు: జిల్లా కలెక్టర్ కార్యాలయ కూడలి, సీఆర్ రెడ్డి సర్కిల్, ఆకాశవాణి కేంద్రం కూడలి, పాండురంగాపురం, నౌకాదళ విక్రయశాల కూడలి, పందిమెట్ట మరియు పార్క్ వసతి గృహ కూడలి వద్ద వాహనాలను మళ్లిస్తారు.

సాధన సమయం: 16, 17 తేదీల్లో మధ్యాహ్నం 1 నుండి సాయంత్రం 6 వరకు రామకృష్ణ తీరం, ఎన్టీఆర్ సర్కిల్ ప్రాంతాల్లో మళ్లింపు ఉంటుంది. ప్రజలు సాయంత్రం 6 గంటల తర్వాతే సముద్ర తీరానికి రావాలని సూచించారు.





**వాహన పార్కింగ్ వివరాలు :**
- ప్రముఖుల వాహనాలు: కాళీమాత ఆలయం లేదా సీ పర్ల్ నిలుపుదల ప్రదేశం.
- ఏపీఐఐసీ మైదానం: నిర్ణీత రంగుల అనుమతి పత్రాలు కలిగిన వారు సీఆర్ రెడ్డి కూడలి మీదుగా ఇక్కడ వాహనాలను నిలుపుకోవాలి.
- ఆంధ్ర విశ్వవిద్యాలయ మైదానాలు: నీలం మరియు బంగారు రంగు అనుమతి పత్రాలు కలిగిన వారు విశ్వవిద్యాలయ పాఠశాల మరియు వ్యాయామశాల మైదానాల్లో వాహనాలను నిలుపుకోవాలి.

**సాధారణ ప్రజలకు వాహన నిలుపుదల స్థలాలు:**
అనుమతి పత్రాలు లేని సాధారణ వాహనదారులు తమ వాహనాలను క్రింది ప్రదేశాల్లో నిలుపుకోవాలి:
1. ఎంజీఎం మైదానం: రుషికొండ, ఎంవీపీ వైపు నుండి వచ్చే వారు ఇక్కడ వాహనాలు నిలిపి కాలినడకన రావాలి.
2. సమత వసతి గృహ మైదానం: పైన పేర్కొన్న మైదానం నిండిన పక్షంలో ఇక్కడ నిలుపుకోవాలి.
3. జిల్లా పరిషత్/ఏఎంసీ మైదానం: జగదాంబ వైపు నుండి వచ్చే వారు ఇక్కడ వాహనాలు నిలిపి గోకుల్ ఉద్యానవనం ద్వారా తీరానికి చేరుకోవాలి.

**భారీ వాహనాలపై నిషేధం:**
ఫిబ్రవరి 17 నుండి 19 వరకు ఉదయం 7 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు కాన్వెంట్ కూడలి నుండి షీలా నగర్, సింధియా వైపు భారీ వాహనాల రాకపోకలను పూర్తిగా నిషేధించారు.

**ప్రజలకు ముఖ్య గమనిక:**
- నగర కవాతు వీక్షించేందుకు వచ్చే వారు తమ వెంట మొబైల్ మినహా ఇతర వస్తువులేవీ తీసుకురాకూడదు.
- తీరంలో గ్యాలరీలు నిండిన తర్వాత ప్రజలను సమత వసతి గృహం, ఎంజీఎం మైదానం, గురజాడ కళాక్షేత్రం వంటి ప్రాంతాలకు మళ్లిస్తారు. అక్కడ ఏర్పాటు చేసిన భారీ తెరల ద్వారా విన్యాసాలను వీక్షించవచ్చు. స్థానిక నివాసితులు అత్యవసర సమయాల్లో తమ గుర్తింపు కార్డు ఆధార్ చూపి పోలీసులకు సహకరించాలని కోరడమైనది.

నగరంలో రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా, ఈ అంతర్జాతీయ వేడుకను విజయవంతం చేసేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని నగర పోలీస్ విభాగం విజ్ఞప్తి చేసింది.





# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

**- స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**

**నర్సీపట్నం ,ఫిబ్రవరి 16 (మనసులో మాట)..** ఆపదలో ఉన్న పేద ప్రజలను, ప్రమాదాలకు గురైన బాధితులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడూ ముందుంటారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు కొనియాడారు.

సోమవారం నర్సీపట్నంలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ ఎఫ్) కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్పీకర్ మాట్లాడుతూ, కేవలం ఈ ఒక్కరోజే నియోజకవర్గానికి చెందిన నర్సీపట్నం మున్సిపాలిటీ 4, నర్సీపట్నం రూరల్ 2, నాతవరం మండలం 5, మాకవరపాలెం మండలం 2 మొత్తం కలిపి 13 మంది లబ్ధిదారులకు 17 లక్షల 36 వేల రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు వెల్లడించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఎనిమిది తొమ్మిది నెలల స్వల్ప కాలంలోనే నర్సీపట్నం నియోజకవర్గంలో ఇప్పటివరకు 160 మంది బాధితులకు సుమారు ఒక కోటి 55 లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

ఆకస్మిక ప్రమాదాలు జరిగినప్పుడు లేదా అనారోగ్య కారణాల వల్ల భారీ ఖర్చుతో కూడిన ఆపరేషన్లు చేయించుకోవాల్సి వచ్చినప్పుడు, పేద కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించాలనే మానవీయ కోణంలో ప్రభుత్వం ఈ సాయాన్ని అందిస్తోందని తెలిపారు. పార్టీ కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజలందరికీ ఈ పథకం భరోసానిస్తుందని చెప్పారు.

నర్సీపట్నం తరహాలోనే రాష్ట్రంలోని మొత్తం 175 నియోజకవర్గాల్లోనూ ముఖ్యమంత్రి ఈ సహాయాన్ని నిరంతరాయంగా అందిస్తున్నారని, ఇది ఎంతో మంది పేదలకు వరమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకం ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా కొనసాగి, భవిష్యత్తులో మరింత మంది అర్హులైన పేదలకు న్యాయం జరగాలని స్పీకర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి రమణమ్మ, మండల పార్టీ ప్రెసిడెంట్లు అప్పలనాయుడు, ఆర్ వై పాత్రుడు, నందిపల్లి వెంకటరమణ, మున్సిపాలిటీ నాయకులు పైల గోవిందు, రాజ్ కుమార్, శ్రీకాంత్, రూరల్ సీనియర్ నాయకులు శ్రీరంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక విభాగంలో ప్రక్షాళన జరిగేనా...!!!

**- పర్యవేక్షణ లేక బరితెగిస్తున్న వార్డు సెక్రెటరీలు**
**- ఇంచార్జ్ ఏసిపి జాడే లేదు..!!!**
**- చక్రం తిప్పుతున్న టిపిఓ వరప్రసాద్**
**- అడ్డగోలు నిర్మాణాలుబిఅడ్డంగా దోచుకుంటున్నా వైనం...!!!**

**అనకాపల్లి రూరల్, ఫిబ్రవరి 16 (మనసులో మాట):** అనకాపల్లి జోన్ ప్రణాళిక విభాగంలో ప్రక్షాళన జరిగే నా... అనే ప్రశ్న అన్ని వర్గాల నుంచి వ్యక్తం అవుతుంది. అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసీపీ) పోస్ట్ గత కొంతకాలంగా ఖాళీగా ఉంది. గాజువాక ఏసిపి వెంకట్రావుకు ఇక్కడ ఇంచార్జ్ ఏసిపి గా అదనపు బాధ్యతలు అప్పగించారు. గాజువాక జోల్లోనే అనేక అవినీతి ఆరోపణలు మూట కట్టుకున్న వెంకటరావు అప్పుడప్పుడు చుట్టపు చూపుగా అనకాపల్లి వచ్చి వెళ్ళిపోవడం తప్ప ఇక్కడ పర్యవేక్షణ పట్టించుకోలేదు. ఇదే అదునుగా భావించిన గత టిపిఓ కనకారావు వసూళ్లను పరుగులెత్తించారు. ఒక నిర్మాణదారుడుతో బేరం మాట్లాడుకుంటున్న వీడియో సోషల్ మీడియాలో హల్చల్ చేయడంతో అతన్ని జీఎంసీ కమిషనర్ సస్పెండ్ చేశారు. అతని స్థానంలో వచ్చిన వరప్రసాద్ కూడా అక్రమ నిర్మాణాలు అండగా నిలుస్తూ అడ్డగోలుగా దోచుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని భవనాలకు కన్నం పెట్టి కొంతమంది వార్డు సెక్రటరీ ద్వారా రాయబారం పంపి వసూలు చేస్తున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. బిపిఎస్ ముసుగులో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ, బిపిఎస్ వర్తించని నిర్మాణాలకు సైతం వర్తిస్తుందంటూ అబద్ధాలు వల్లిస్తూ నిర్మాణదారుల దగ్గర భారీగా ముడుపులు తీసుకుంటున్నారని ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. కేవలం వసూళ్లు చేసుకోవాలని ఆలోచన తప్ప అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించలేదు. ఇంచార్జ్ ఏసిపి పర్యవేక్షణ లోపం, లోపించిన వార్డు సెక్రటరీల పనితీరు వెరసి క్షేత్రస్థాయిలో వస్తున్న దరఖాస్తులు ఎక్కువ కాలం పెండింగ్ లోనే కొనసాగించడం విశేషం. సచివాలయం ప్రణాళిక సెక్రటరీలు జోన్ కార్యాలయంలో డబ్బులు ఇవ్వాల్సి ఉందని బహిరంగంగానే దరఖాస్తుదారులతో బేరం కుదుర్చుకోవడం బహిరంగ రహస్యమే. అనకాపల్లి జోన్ పరిధిలోఅనుమతి లేకుండా, లేదా అనుమతించిన నమూనాలకు విరుద్ధంగా పలు నిర్మాణాలుకొనసాగుతున్నప్పటికీ సమర్థవంతమైన నియంత్రణ చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు, పౌర హక్కుల కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.



అనకాపల్లి జోన్‌లోని అనేక ప్రాంతాల్లో వేగంగా బహుళ అంతస్తుల నివాస, వాణిజ్య భవనాలునిర్మితమవుతున్నాయని, అనుమతించిన ప్లాన్‌కు విరుద్ధంగా అదనపు అంతస్తులు నిర్మించడం, తప్పనిసరి సెట్‌బ్యాక్‌లనుపాటించకపోవడం, సెల్లార్లు వదలకు పోవడం,
సరైన బిల్డింగ్ అనుమతులు లేకుండానే పనులు కొనసాగించడం వంటి ఆరోపణలువెలువెత్తుతున్నాయి. నిబంధనలు ప్రకారం అక్రమ నిర్మాణాలపై స్టాప్-వర్క్ నోటీసులు జారీ చేయడం, అవసరమైతే కూల్చివేత చర్యలు చేపట్టడం వంటి అధికారాలు ఉన్నప్పటికీ అమలుబలహీనంగా ఉందని స్థానికులు అంటున్నారు. అనేక సందర్భాల్లో అధికారులు తనిఖీలు చేపట్టేలోపే నిర్మాణాలు పూర్తిస్థాయికి చేరుతున్నాయని గట్టి ఆరోపణలున్నాయి. తనిఖీలు సక్రమంగా జరగడం లేదు. క్షేత్రస్థాయి పర్యవేక్షణ లేకపోవడం వల్ల నియమాలు ఉల్లంఘించేవారికి ధైర్యం పెరుగుతోందని విమర్శకుల మాట, ఉన్న సిబ్బంది లంచావతారాలుగా వ్యవహరించడం, కారణంగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెలల తరబడి ఫైళ్ళు క్లియర్ కావడం లేదని గోగ్గోలు పెడుతుండగా, ఇదే అదనుగా చేసుకుని గ్రామా సచివాలయం సెక్రెటరీలు ప్రజలకు చుక్కలు చూపిస్తూ అడపా దడపా చేతివాటం ప్రదర్శించి దండుకుంటున్నారు. ఈ విధమైన అక్రమ నిర్మాణాలు భవిష్యత్తులో ట్రాఫిక్ రద్దీ, డ్రైనేజ్ సమస్యలు, అగ్ని ప్రమాదాల సమయంలో రక్షణలో ఆటంకాలు వంటి తీవ్రమైన సమస్యలకు దారి తీసే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ దశలో నియంత్రణ వైఫల్యం భవిష్యత్తులో పట్టణ అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది" అని ఒక పౌర కార్యకర్త వ్యాఖ్యానించారు. పట్టణ పరిధిలో పెరుగు బజార్ రోడ్డు విస్తరణ, సుంకర మెట్ట రోడ్డు, అండర్ బ్రిడ్జి నుంచి రైల్వే స్టేషన్ రోడ్డు, ముఖ్యంగా నూకాంబిక అమ్మవారు ఆలయం మీదుగా బైపాస్ కువెళ్ళు రోడ్డు విస్తరణ అభివృద్ధి మధ్యలోనే ఆగిపోయాయి. అనకాపల్లి జోన్‌లో నిర్మాణ కార్యకలాపాలు వేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో, పట్టణ ప్రణాళిక ప్రమాణాలను కాపాడడంలో జీవీఎంసీ పరిపాలనా వ్యవస్థ ఎంతవరకు సమర్థంగా వ్యవహరిస్తుందో అన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. అనకాపల్లి జోన్ పరిధిలో 27 సచివాలయాలు ద్వారా ప్రజలకు సేవలు అందుతున్నాయి. ముఖ్యంగా అనకాపల్లి జోన్ పరిధిలో ఇద్దరు ప్లానింగ్ సెక్రటరీలు చక్రం తిప్పుతున్నారని, భారీ అవినీతికి పాల్పడుతున్నారని



బహిరంగంగానే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. వచ్చిన దరఖాస్తులు 15 రోజులలోగా పరిష్కరించాల్సి ఉండగా ఇక్కడ అలా జరగలేదు. డబ్బులు అందని దరఖాస్తులు దీర్ఘకాలం కొనసాగడం, కొర్రీలు పెట్టడం అనకాపల్లి జోన్ లో పరిపాటిగా మారింది. స్థానిక రింగ్ రోడ్ సమీపంలో ఇంటి స్థలానికి పన్నులు వేయమని లింకు డాక్యుమెంట్స్ తో సహా దరఖాస్తు చేసి నెలలు గడుస్తున్న సర్వే చేసి, సర్వే రిపోర్టును అందించకపోవడంతో బాధితుడు లబోదిబోమంటున్నాడు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను సైతం తూతూ మంత్రంగా నిర్వహించడంతో పేదలకు అన్యాయం జరుగుతుంది. అందిన కాడకు దోచుకుంటున్నారనే ఆరోపణలు ప్రణాళిక విభాగంలోనే ఎక్కువగా వినిపించడం విశేషం. జోన్ పరిధిలో ఏసీపీతోపాటు టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్, టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ సూపర్వైజర్ పోస్ట్ లు భర్తీ చేసి ప్రజలు ఇబ్బందులను తొలగించాలి. కీలకమైన పట్టణ ప్రణాళిక అధికారి (అసిస్టెంట్ సిటీ ప్లానర్) పోస్ట్ భర్తీ కాక ఖాళీగా ఉండడంతో సమస్యలు పేరుకు పేరుకు పోతున్నాయి. భవన అనుమతుల నియంత్రణ,అక్రమ నిర్మాణాల అడ్డుకట్ట, లేఅవుట్ & మాస్టర్ ప్లాన్ అమలు, ప్రభుత్వ భూముల రక్షణ, ఖాళీ స్థలాలకు, భవనాలకు సర్వే రిపోర్టులు అందించడం, ప్రజల ఫిర్యాదుల పరిష్కారం, అనకాపల్లి జోన్ పరిధిలో అనుమతి లేకుండా నిర్మాణాలు జరిగితే నోటీసులు ఇవ్వడం, శిథిలావ్యవస్థలో ఉండి, కూలడానికి సిద్ధంగా ఉన్న పురాతన భవనాలను తొలగించడం,అక్రమనిర్మాణాలపై డిమాలిషన్, సీజ్ నోటీసులు జారీ చేయడం కోర్టు కేసులలో జీవీఎంసీ తరపున నివేదికలు సిద్ధం చేయడం.పబ్లిక్ రోడ్ల, ఫుట్ పాత్, డ్రైనేజీ, ప్రభుత్వ ఖాళీ స్థలాలపై ఆక్రమణలను తొలగించడం, జోన్‌లోని టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై పర్యవేక్షణ ముఖ్యంగా సచివాలయాల
నివేదికలు, రికార్డులు, డేటా నిర్వహణ పర్యవేక్షించడం వంటి ఏసిపి విధులు బాధ్యతలు పర్యవేక్షించేవారు లేక జోన్ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## బిల్ గేట్స్ తో ముఖ్యమంత్రి భేటీ

**విసిలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్**



**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి , ఫిబ్రవరి 16 :** అమరావతి పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో సోమవారం రాష్ట్ర మంత్రులు, కార్యదర్శులు మరియు గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్, అతని బృందంతో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కీలక సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో సాంకేతికత, ఆరోగ్యం మరియు వ్యవసాయ రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ సహకారంతో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై ఈ చర్చ సాగింది. ఈ సమావేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా నుంచి జాయింట్ కలెక్టర్ ఎస్ సేధు మాధవన్, జిల్లా అధికారులు తిలకించారు.

## సమ్మె బాట పట్టిన సహకార సంఘ ఉద్యోగులు

**- మండలంలో మూతపడ్డ పిఏసిఎస్ లు**



దేవరాపల్లి, ఫిబ్రవరి 16, (మనసుల మాట) : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఏసిఎస్)ల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సొసైటీ ఉద్యోగులు సోమవారం నుంచి సమ్మెబాట పట్టారు. గత 18 నెలలుగా ఎన్నోసార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్న ఫలితం దక్కకపోవడంతో సహకార ఉద్యోగులు ఆందోళనకు దిగారు. దీంతో మండలంలోని ఉన్న పిఎసిఎస్ లన్ని మూతపడ్డాయి. అనకాపల్లి జిల్లా కోపరేటివ్ సొసైటీ యూనియన్ అధ్యక్షుడు బొడ్డేటి లక్ష్మణరావు పిలుపు మేరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగులు సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా దేవరాపల్లి పిఎసిఎస్ సీఈవో ఎన్. కనకారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని 23 జిల్లాల ఉద్యోగులు 13 రోజులు పాటు నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సహకార సంఘం ఉద్యోగులతో కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపడతామన్నారు. రాష్ట్ర జేఏసీ నిర్ణయం మేరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. 36 జీవోను అమలు చేయాలని, 2019- 2024 పిఆర్ సి ఇవ్వాలని, లేనిపక్షంలో 50% తగ్గకుండా మధ్యంతర భృతి ఇవ్వాలని, రెండు లక్షల గ్రాడ్ డ్యూటీ సీలింగ్ ఎత్తివేసి యాక్ట్ ప్రకారం గ్రాడ్యుటీ చెల్లించాలన్నారు. అలాగే 2019 తర్వాత జాయిన్ అయిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పదవి విరమణ వయసు 60 నుంచి 62 ఏళ్లకు పెంచాలని, సంఘాల లాభనష్టాలతో సంబంధం లేకుండా ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని, ఐదు లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించాలని, తదితర డిమాండ్లను ప్రభుత్వం వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని సహకార ఉద్యోగులు కోరుతున్నారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

## భక్తిశ్రద్ధలతో బ్రహ్మలింగేశ్వర స్వామిని దర్శించుకున్న స్పీకర్ అయన్నపాత్రుడు





**నర్సీపట్నం ,ఫిబ్రవరి 16 (మనసులో మాట)..** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నర్సీపట్నం నియోజకవర్గంలోని బలిఘట్టం క్షేత్రం భక్తులతో పోటెత్తింది. సోమవారం గౌరవ స్పీకర్ చింతకాయల అయన్నపాత్రుడు గారు తన సతీమణి పద్మావతితో కలిసి బ్రహ్మలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. అయన్నపాత్రుడితో పాటు అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, విశాఖ మేయర్ పీల శ్రీనివాస్ కూడా స్వామివారిని దర్శించుకున్నారు . వీరికి ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికి, దర్శనానంతరం స్వామివారి తీర్థప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం అయన్నపాత్రుడు ఉత్తరవాహిని స్నాన ఘట్టాల వద్ద భక్తుల కోసం ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న అల్పాహార వితరణ కార్యక్రమాలను పర్యవేక్షించి, నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని, నిత్యం భగవన్నామ స్మరణ చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. పురాతన ఆలయాల చరిత్రను, విశిష్టతను నేటి తరం పిల్లలకు వివరించాల్సిన బాధ్యత పెద్దలపై ఉందన్నారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన బలిఘట్టం ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ,ఆర్డిఓ వివి రమణ, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, ఆలయ కమిటీ పాలక చైర్మన్, సభ్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

### సబ్బవరంలో ప్రధాన రహదారి ఇరువైపుల

# ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించండి

### డ్రైన్స్ నిర్మిస్తాం - ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు స్పష్టం



**సబ్బవరం , ఫిబ్రవరి 16, మనసులో మాట:** మండల కేంద్రమైన సబ్బవరం లో ప్రధాన మురుగునీటి పారుదల సమస్యను పరిష్కరించేందుకు అడ్డుగా ఉన్న ఆక్రమణలు తొలగించాలని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం పినగాడి బి వేపగుంట రోడ్డు, పినగాడి బి మొగలిపురం రోడ్, సబ్బవరం ప్రధాన రహదారి, ఆసకపల్లి బి లంకెళపాలెం రోడ్లను ఆయన స్వయంగా పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్బవరంలో ఆయన మీడియా తో మాట్లాడుతూ సబ్బవరంలో ప్రధాన రహదారికి ఇరువైపుల గల దుకాణాల నుంచి రోడ్డు పై ప్రవహిస్తున్న మురుగు నీరు పరిశీలించి స్పందించిన ఎమ్మెల్యే పంచకర్ల తహసిల్దార్ బి. చిన్ని కృష్ణ, సర్కిల్ ఇన్స్పెక్టర్ జి రామచంద్రరావు ల ను ఆదేశిస్తూ ఎంత నిధులు ఖర్చయినా తాను తెస్తానని, రాజకీయ సిఫారసులు, వత్తిడులు కు లొంగకుండా రోడ్డు కిరువైపుల ఆక్రమణలను తొలగి చాలని ఆదేశించారు. వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసే సమయంలో వరదనీటి డైవర్షన్ పనులను ఆర్ అండ్ బి అధికారులకు అప్పగించారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద కల్వర్టు, ఆదివారం సంత వద్ద మదుము, ఎన్టీఆర్ సర్కిల్ వద్ద కల్వర్టులు తెరిచే పనులను రోడ్లు, భవనాల శాఖ అధికారులకు అప్పగించారు. ఈ పర్యటనలో టిడిపి, జనసేన ,ఎం. మహాలక్ష్మి నాయుడు, కర్రి కనకరాజు, కోటాన అప్పారావు ,కోరాడ శ్రీనివాస్, పళ్ళ తాతారావు, ఇందలి వెంకటరమణ, బంతికోళ్ల పద్మ, రేసుపూడి రమణ, గవర అప్పారావు, తాటిపాముల శేఖర్,దుర్గా ప్రసాద్, ఆర్ అండ్ బి డిప్యూటీ ఇంజినీర్ ప్రభు, ఏఈ బాలరాజు లు పాల్గొన్నారు .

# మాడుగుల మామిడి వారు కల్లాలుదగ్గర శివరాత్రి వేడుకలు



**వి మాడుగుల ఫిబ్రవరి 16 (మనసులో మాట)..** మండల కేంద్రమైన మాడుగుల సాగరం రూట్లో గల మామిడి వారి కల్లాల దగ్గర ఆదివారం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పోతురాజు బాబు తీర్థం అతి వైభవంగా భక్తులు నిర్వహించారు ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు బండార సత్యనారాయణ హాజరవడంతో కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు పోతురాజు బాబు గుడి కి కొంత దూరంలో ఉన్నందున దానికి రోడ్డు శాంక్షన్ చేశారు అలాగే పోతురాజు బాబు గుడి పది సెంట్లు ఉండడంతో అక్కడ 30 లక్షలతో గుడి ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే బండారు హామీ ఇచ్చారు కమిటీ సభ్యులు ఆనంద వ్యక్తం చేశారు 12 గంటల నుండి ఆలయం దగ్గర భారీ ఎత్తున అన్నసంతర్పణ జరిగింది సుమారు ఐదు వేల మంది ఈ అన్న సమారాధనలో పాల్గొన్నారు. అలాగే తాటిపర్తి గ్రామం వద్ద అసంపూర్తిగా ఉన్న తారకరామా రిజర్వాయర్ని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని ఎమ్మెల్యే బండారు రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు. టిడిపి పట్టణ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీనారాయణ. కోపరేటివ్ సొసైటీ చైర్ పర్సన్ కోట్నాల త్రినాధరావు అలాగే మండల వాసు జనసేన అభ్యర్థులు టిడిపి నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





### ఈ నెల 22న శ్రీ మరిడిమాంబ

# అమ్మవారి ఆలయం ప్రారంభోత్సవం



**మునగపాక, ఫిబ్రవరి 16, మనసులో మాట..** మండలంలో గల తోటాడ పంచాయతీ పరిధిలో శ్రీ మరిడి మాంబ ఆలయం ప్రారంభోత్సవం తేదీ 22-2-2026 ఆదివారం నాడు ప్రారంభం అవుతుంది. అలాగే ఆ రోజే శ్రీ సత్తమ్మ తల్లి వారి ఆలయం ప్రారంభోత్సవం కార్యక్రమం కూడా జరుగును. శ్రీ మరిడిమాంబ అమ్మవారి గ్రామ దేవత పండగ 05-03-2026 లక్ష్మి వారం నాడు చేయడానికి గ్రామ పెద్దలు తీర్మానం చేయడం జరిగింది. దీనికి నూతన కమిటీ ఏర్పాటు చేయడం కూడా జరిగింది. కావున గ్రామ ప్రజలందరూ కూడా ఈ యొక్క కార్యక్రమంలో పాలుపంచుకొని అమ్మవారి యొక్క కృపకు పాత్రులు అవుతారని కోరుచున్నాము. ఈ మేరకు ఆదివారం తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు పి ఆనందరావు, షేక్ ఇస్మాయిల్, మల్ల ఈశ్వరరావు, ఎం వి ఆర్ నాయుడు, దాడి లతా శ్రీనివాసరావు, పి.భాగేశ్వరరావు, రాపేటి పరమేశ్వరరావు పలువురు పెద్దలు పాల్గొన్నారు

# అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన జాజుల రమేష్



**అనకాపల్లి రూరల్, ఫిబ్రవరి 16 (మనసులో మాట):** అనకాపల్లి రైల్వే స్టేషన్ సమీపం లో ఆదివారం రాత్రి సంబంధించిన అగ్నిప్రమాదంలో మృతి చెందిన బాధ్యత కుటుంబాన్ని వైసిపి నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు 83వ వార్డు ఇన్చార్జ్ జాజుల రమేష్ సోమవారం పరామర్శించారు. 83వ వార్డ్ పరిధిలో ఉన్న గూడ్స్ రోడ్ వద్ద నివాస ఉంటున్న లింగాల తలుపులమ్మ నిన్న రాత్రి అగ్ని ప్రమాదానికి గురై మరణించడం జరిగింది. మృతురాలి కుమార్తెలు, ఆమె తల్లీ రాఘవమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. తదుపరి జరగవలసిన సహన సంస్కార కార్యక్రమం ఖర్చులు తాను చూసుకుంటానని జాజుల రమేష్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సమ్మంగి సురేష్, దొంక సత్తిబాబు, బోనేల సాయి, కందలాడ దివాకర్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర జన వనరుల మంత్రిని కలిసిన ప్రగడ

**అచ్యుతాపురం ఫిబ్రవరి 16 మనసులో మాట..** అమరావతి సచివాలయంలో రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మరియు యలమంచిలి మున్సిపాలిటీ కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి యలమంచిలి పరిధిలో గల యడ్లగెడ్డ రిజర్వాయర్ , నూకాలమ్మ చెరువు మరియు చోడ , చిడత చెరువుల పునరుద్ధరణ మరియు అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది.

### అనకాపల్లి లో ఘనంగా శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి

# ఆరాధన

### సంఘ ప్రతినిధులు మన్మధరావు, వెంకటరావు లచే భారీ అన్నసమారాధన కార్యక్రమం ప్రారంభం



**అనకాపల్లి, ఫిబ్రవరి 16 (మనసు లో మాట):** అనకాపల్లి పట్టణం లోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 32 వ ఆరాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గోవిందమాంబ కళ్యాణాన్ని పురష్కరించుకొని ఏర్పాటు చేసిన భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని కార్పెంటర్ సంఘం శాశ్వత గౌరవ అధ్యక్షులు కోసూరి మన్మధరావు, ఆలయ కమిటీ అధ్యక్షులు కోరుకొండ వెంకటరావు తదితరులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి సింహాద్రి కోటేశ్వరరావు, కోశాధికారి తుంపాల సతీష్, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి కొమ్మోజు గోవిందరాజు, ఆధిక సంఖ్యలో కామాక్షి కార్పెంటర్స్ సభ్యులు, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు

### ప్రధాన ఉజ్వల పథకంలో

# ఉచిత గ్యాస్ కనెక్షన్ పంపిణీ

### - ఎమ్మెల్యే బండారు




వి మాడుగుల ఫిబ్రవరి 16 (మనసులో మాట)మాడుగుల మండల కేంద్రంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన 3.0 పథకంలో భాగంగా గ్యాస్ కనెక్షన్ పంపిణీ కార్యక్రమంలో మాడుగుల లో సోమవారం నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ బండారు సత్యనారాయణమూర్తి గారు పాల్గొని గ్యాస్ కనెక్షన్స్ పంపిణీ చేయడం జరిగింది. మాడుగుల మండలంలో 700 భారత్ గ్యాస్ కనెక్షన్లు చీడికాడ మండలం 50 ఇండియన్ గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమాదేవి .మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు. పెద్దేరు జలాశయం చైర్మన్ అద్దిపల్లి జగ్గారావు .పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉండూరు దేవుడు. టిడిపి మండల కార్యదర్శి పుప్పాల రమేష్.బిజెపి సీనియర్ నాయకులు పుట్ట గంగయ్య. టిడిపి పట్టణ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీనారాయణ , మండల అధికారులు మరియు మండల ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

## కాశి విశ్వేశ్వర స్వామి వారిని దర్శించుకున్న కార్పొరేటర్ మందపాటి సునీత జానకి రామరాజు



అనకాపల్లి రూరల్, ఫిబ్రవరి 16 (మనసులో మాట): మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని 82వ డివిజన్ కార్పొరేటర్ మందపాటి సునీత, వైసిపి పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకి రామరాజు కుటుంబ సభ్యులతో కలిసి కాశి విశ్వేశ్వర స్వాముల వారి ని దర్శించుకుని, పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చిరు సత్కారం చేసి అనంతరం తీర్థ, ప్రసాదములు అందజేశారు. అనంతరం పట్టణంలో ఉన్న అన్ని శివాలయాలను దర్శించి పూజలు చేశారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## విశాఖ డెయిరీ పెంచిన పాల ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి

**జిల్లా సిపిఎం కార్యదర్శి జి. కోటీశ్వరరావు**

**అనకాపల్లి, ఫిబ్రవరి 16 (మనసు లో మాట):** విశాఖ డెయిరీ పాల ధరల పెంపు ప్రజలపై పెనుభారం అవుతుందని, వెంటనే పెంచిన పాల ధరలను ఉపసంహరించుకోవాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి జి. కోటీశ్వరరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల్, విద్యుత్ ఛార్జీలు, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ఇప్పుడు పాల ధరల పెంపు మరింత ఆర్థిక భారంగా మారుతుందన్నారు. విశాఖ డెయిరీ యాజమాన్యం అర లీటర్ హోమోజినైజ్డ్ డబుల్ టోన్డ్ పాలను 26 నుంచి 27 రూపాయలకు, టోన్డ్ మరియు హోమోజినైజ్డ్ టోన్డ్ పాలను 28 నుంచి 29 రూపాయలుకి, స్టాండర్డైజ్డ్ పాలను 31 నుంచి 32 రూపాయలు కి పెంచడం జరిగిందన్నారు. లీటర్ ప్యాకెట్ ధరను 56 నుంచి 58 రూపాయలు కి పెంచడం ప్రజల దైనందిన ఖర్చులను మరింత పెంచుతుందన్నారు. పాల ధరల పెంపు వల్ల మధ్యతరగతి, కార్మికులు, చిన్న ఉద్యోగులు, పెన్షన్ దారులు తీవ్రంగా ప్రభావితమవుతారన్నారు. పాల ధరలు వినియోగదారులకు పెరిగినా, పాలు సరఫరా చేస్తున్న పాడి రైతులకు సరైన గిట్టుబాటు ధరలు అందుతున్నాయా అన్నది ప్రశ్నార్థకంగా ఉందన్నారు. పశువులకు మేత, మందులు, విద్యుత్ చార్జీలు పెరిగిన నేపథ్యంలో రైతులకు సరైన మద్దతుధర లభించడం లేదన్నారు. ధరల పెంపు పేరుతో డెయిరీ యాజమాన్యాలు లాభాలు పొందుతూ రైతులను నిర్లక్ష్యం చేయడం అన్యాయమని కోటీశ్వరరావు అన్నారు.

## 22 న విజయవాడ లో జరగనున్న బిసి సింహగర్జన సభ ను సక్సెస్ చేయండి

**ఉత్తరాంధ్ర బిసి సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మొల్లి రమణబాబు పిలుపు**



**అనకాపల్లి, ఫిబ్రవరి 16 (మనసు లో మాట):** విజయవాడ పూలే, అంబేద్కర్ ప్రాంగణంలో ఈనెల 22 న మధ్యాహ్నం జరగనున్న బీసీ సింహ గర్జన సభ ను విజయవంతం చేయాలని ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మొల్లి రమణబాబు ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. బీసీ రక్షణ చట్టం అమలు, బీసీ కులాల కార్పొరేషన్ల కు నిధులు, సమగ్ర కుల గణన, విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలు, చట్టసభల్లో బీసీలకు 44 శాతం రిజర్వేషన్లు కేటాయించాలన్న తదితర డిమాండ్ లతో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

60 శాతం ఉన్న బీసీలు చట్టసభల్లో కేవలం 20 శాతం మాత్రమే ఉన్నారన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న ఇంత వరకు బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు లేకపోవడం శోచనీయమన్నారు. ఏదేమైనా రాష్ట్రం లో బీసీలు అందరు ఐకమత్యం గా తోడ్పాటు సమకూర్చి ఆత్మగౌరవాన్ని పెంపొందించు కోవాలని రమణబాబు కోరారు.

# రాష్ట్ర బడ్జెట్ అభివృద్ధి, సంక్షేమం - భవిష్యత్ కు ఒక బ్లూ ప్రింటే

- విశాఖ రీజియన్ కు 28 వేల కోట్ల కేటాయింపుతో ఉత్తరాంధ్ర ప్రాంతం పారిశ్రామిక పరుగులు
- అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా 3,32,205 కోట్లతో రాష్ట్ర బడ్జెట్
- కూటమి ప్రభుత్వంకి రైతుల పట్ల చిత్తశుద్ధికి వ్యవసాయ అనుబంధ రంగాలకు 13,598 కోట్ల కేటాయింపే నిదర్శనం
- పేదవారి సొంత ఇంటి కళ నేరవేర్చాలనే బడ్జెట్ లో 6 వేల 400 కోట్లు కేటాయింపు
- ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు కోసం 628 కోట్లు కేటాయించడం పై నారా చంద్రబాబునాయుడు,పవన్ కళ్యాణ్ నారా లోకేష్ లకు ధన్యవాదాలు
- రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ



**అనకాపల్లి, ఫిబ్రవరి 16 (మనసు లో మాట):** అనకాపల్లి పట్టణం లోని టీడీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో రాష్ట్ర బడ్జెట్ పై రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్, అనకాపల్లి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ హర్షం వ్యక్తం చేసారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం-భవిష్యత్ కు ఒక బ్లూ ప్రింట్ లా ఉందన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు బడ్జెట్ లో కేటాయింపు లో నిధులు లేక వెనుకబడ్డారని అన్నారు.

ఈ సందర్భంగా విశాఖ రీజియన్ కు 28 వేల కోట్ల కేటాయింపు తో ఉత్తరాంధ్ర ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందన్నారు. బీసీల సమాగ్రాభివృద్ధికి బడ్జెట్ లో 51 వేల కోట్లు కేటాయించడం ద్వారా కూటమి పార్టీలు, కూటమి ప్రభుత్వం బీసీల పక్షపతిగా మరొకసారి రుజువు అయ్యిందన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఒక్క ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసమే 27,719 కోట్ల కేటాయించడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కే చెందిందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అరకు సమస్యల పరిష్కారమే లక్ష్యం

**- కేంద్ర మంత్రి పెమ్మసానికి విన్నవించిన సియ్యారి దొన్ను దొర**



**హుకుంపేట ఫిబ్రవరి 16 మనసులో మాట..** అరకు నియోజకవర్గంలోని మారుమూల గిరిజన ప్రాంతాల్లో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే దిశగా కీలక అడుగు పడింది. తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇంచార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర సోమవారం అమరావతిలో కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ను మర్యాదపూర్వకంగా కలుసుకుని అరకు లోయ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వివరించడం జరిగిందని ఆయన మీడియా ద్వారా అయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా హుకుంపేట, డుంబ్రిగూడ, ముంచంగిపుట్టు, పెదబయలు, అరకువేలి, అనంతగిరి మండలాల్లోని గిరిజన గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై దొన్ను దొర సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా తాగునీటి కొరత, డిజిటల్ కనెక్టివిటీ లోపం, మౌలిక వసతుల అభావం వల్ల గిరిజనులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు గడిచినా, ఇప్పటికీ అనేక గిరిజన గ్రామాల్లో ప్రజలు తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం నడవాల్సిన దయనీయ పరిస్థితి నెలకొని ఉందని దొన్ను దొర ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా గ్రామాల వివరాలతో కూడిన నివేదికను మంత్రికి అందజేస్తూ, తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించే చర్యలు తీసుకోవాలని కోరారు.

అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో మొబైల్ నెట్వర్క్ లేకపోవడం వల్ల విద్యార్థులు, యువత, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ప్రభుత్వ పథకాలకు ఆన్లైన్ దరఖాస్తులు చేసుకునే అవకాశం లేక గిరిజనులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, కొత్త సెల్ టవర్ల ఏర్పాటు చేసి డిజిటల్ కనెక్టివిటీ బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

దొన్ను దొర విన్నపంపై కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ సానుకూలంగా స్పందించారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి గిరిజన ఇంటికి కుళాయి కనెక్షన్ అందించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. దొన్ను దొర సూచించిన గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి తక్షణమే నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే నెట్వర్క్ సమస్య పరిష్కారానికి టెలికాం అధికారులతో సమీక్ష నిర్వహించి, ఏజెన్సీ ప్రాంతాల్లో సిగ్నల్ బలోపేతానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కేంద్ర మంత్రి సానుకూల స్పందనకు కృతజ్ఞతలు తెలుపుతూ, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అరకు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని సియ్యారి దొన్ను దొర ధీమా వ్యక్తం చేశారు.

ఈ భేటీలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్ అలీమ్, స్పైసెస్ ఎక్స్ప్లోర్టర్ శ్రావణ్, హుకుంపేట మండల టీడీపీ క్లస్టర్ ఇంచార్జి కూడేలి నూకరాజు, మాడగడ టీడీపీ నాయకులు వంతల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ లో 28 వేల కోట్ల కేటాయింపుతో

# విశాఖ కు మహార్దశే

**- మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్ తదితరులు హర్షం**



**అనకాపల్లి, ఫిబ్రవరి 16 (మనసులో మాట):** రాష్ట్ర బడ్జెట్ లో 28 వేల కోట్లు కేటాయించడం తో విశాఖ కు మహార్దశ పట్టనుందని టిడిపి రాష్ట్రకార్యానిర్వహక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక రింగ్ రోడ్డు లోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాజీ ఎమ్మెల్సీ నాగజగదీష్ మాట్లాడారు విశాఖపట్నం ను ఆర్థిక రాజధాని గా, హైటీ హబ్ గా కూటమి ప్రభుత్వం మార్చనుందనడానికి ఇదే తార్కణమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బడ్జెట్ లో అత్యధిక నిధులు కేటాయించడం హర్షనీయమని నాగ జగదీశ్వరరావు అన్నారు.ఇప్పటికే విశాఖ ఆర్థిక కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు భారీ కేటాయింపులు చేయడం ద్వారా ఏ స్థాయిలో విశాఖకు ప్రాధాన్యత కల్పిస్తున్నారో అర్థమవుతుందన్నారు. విజన్ 2047 లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ వ్యవసాయం, సాగునీటి రంగం, విద్య వైద్యం రంగాలను బలోపేతం చేస్తూ యువతకు 20 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఇచ్చే విధంగా పెట్టుబడులను ఆకర్షిస్తుందన్నారు.

అన్ని వర్గాల సమగ్ర అభివృద్దే లక్ష్యంగా 3,32,205 కోట్లతో బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఆర్థిక శాఖ మంత్రి కేశవ ను అభినందిస్తున్నా మన్నారు. కాగా బీసీలు సమగ్రాభివృద్ధి కి 51,021 కోట్లు ఎస్సీ సంక్షేమం కోసం 20,644, ఎస్టీ సంక్షేమం కోసం 9,190, మహిళా శిశు వికలాంగుల సంక్షేమానికి 4,582 కోట్లు,మైనారిటీ సంక్షేమం కోసం 6090 కోట్లు మొత్తం సంక్షేమానికి బడ్జెట్ లో 91,527 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇంత భారీ సంక్షేమ నిధులు కేటాయించిన దాఖలాలు లేవని నాగ జగదీష్ తెలియజేశారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు బోడి వెంకటరావు, కోట్ని రామకృష్ణ, గుడాల సత్యనారాయణ, సారిపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పేరంటాలమ్మవార్ల తీర్థ మహోత్సవాలు



**దేవరాపల్లి, ఫిబ్రవరి 16 (మనసులో మాట) :** మండలంలోని ఒడ్డు చింతల కల్లాలలో దేముళ్లమ్మ పేరంటాలు, మిడతాడా వారి కల్లాలలో నాగమణి పేరంటాలమ్మల తీర్థ మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని, జిల్లా స్థాయి ఎడ్ల పరుగుల పందెం పోటీలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రోత్సాహక నగదు బహుమతులను అందజేశారు. ఈ పేరంటాలమ్మలను దర్శించుకున్న వారిలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ, రైవాడ జలాశయం ప్రాజెక్ట్ చైర్మన్ పోతల పాత్రునాయుడు, బంధం అప్పలరాజు, గవిరెడ్డి దేముడునాయుడు, కొల్లి సురేష్ తదితరులు పేరంటాలను దర్శించుకుని ఎడ్ల పరుగులు పందెం ప్రదర్శనలో గెలుపొందిన వారికి నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ తీర్థ మహోత్సవాలను పురస్కరించుకొని మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. రాత్రికి పలు సంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు.



# ఆర్టీజీఎస్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు

- గేట్స్ పాండేషన్ ఛైర్మెన్ బిల్ గేట్స్ తో కలిసి సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చర్చ
- జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి వర్చువల్ గా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్

**అనకాపల్లి , ఫిబ్రవరి 16 (మనసు లో మాట):** గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ అమరావతి పర్యటనలో భాగంగా సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర మంత్రులు, కార్యదర్సులతో గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ బృందంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లు స్వర్ణాంధ్రప్2047 విజన్ లో భాగంగా సంజీవని ప్రాజెక్ట్, కృత్రిమ మేధస్సు (ఏ.ఐ ) ఆధారిత వ్యవసాయం, విద్యా, ఆరోగ్య రంగాలలో చేపట్టిన ప్రాజెక్టులపై మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకులు, గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ బిల్ గేట్స్ తో కలిసి చర్చించారు, వివిధ శాఖల అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని వివిధ జిల్లాల కలెక్టర్లు ఈ చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను గురించి ముఖ్యమంత్రి బిల్ గేట్స్ కు తెలియజేసారు. ప్రాజెక్ట్ సంజీవని అమలుకు గేట్స్ ఫౌండేషన్ కృత్రిమ మేధస్సు (ఏ.ఐ) సాంకేతిక సహాయం అందించనున్నట్లు గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి వర్చువల్ గా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి. రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి సోషల్ సర్వీస్ గ్రూప్ సేవలు భేష్

**అచ్చుతాపురం వికలాంగుల ఆశ్రమ పాఠశాల కు నిత్యవసర సరుకులు అందజేత**



**అనకాపల్లి, ఫిబ్రవరి 16 (మనసు లో మాట):** అచ్యుతాపురం లోని వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో అనాథ, పేద బాల బాలికలకు అవసరమైన నిత్యావసర సరుకులు అనకాపల్లి సోషల్ సర్వీస్ గ్రూప్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సోషల్ సర్వీస్ గ్రూప్ సేవలను పలువురు ప్రసంశిస్తున్నారు. కాగా రెండు బియ్యం బస్తాలు, పది కేజీల కందిపప్పు, 5 కేజీల శనగపప్పు, 5 కేజీల ఉప్మా నూక, 5 కేజీల గోదుమపిండి, 16 లీటర్లు సన్ ఫ్లవర్ ఆయిల్, 2 లీటర్ల కొబ్బరి నూనె, 2 కేజిల పెసరపప్పు, కేజి వేరుశనగపిక్కలు, 3 కేజీల చింతపండు, కేజీ ఎండుమిర్చి, మినపప్పు, ధనియాలు వంటి పప్పుదినుసులు, ఎండుమిర్చి, సబ్బులు, సర్ఫ్ ఎక్సెల్, విమ్ లోషన్, మసాలా సరుకులు తదితర వాటితో పాటు 5 కేజీల పచ్చడ్లు స్కూల్ నిర్వాహకులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సోషల్ సర్వీస్ గ్రూప్ ప్రతినిధులు రిటైర్డ్ డిఇఓ కె. వి గౌరీపతి మాష్టారు, బుద్ద కాశీ విశ్వేశ్వరరావు మాస్టారు, డాక్టర్ ఎం.బి. వి. స్వామి మాస్టారు, రిటైర్డ్ తహసీల్దార్ పగడాల వీరభద్రరావు పాల్గొన్నారు.

# జీడి పిక్కలకు మద్దతు ధర ప్రకటించాలి

- ఆర్ బి కెల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి
- వాలాబులో గిరిజనులు ఆందోళన



**దేవరాపల్లి, ఫిబ్రవరి 16 (మనసులో మాట) :** కేజీ జీడీ పిక్కలకు ప్రభుత్వ మద్దతు ధర 200 రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వమే రైతు సేవా కేంద్రాలు ద్వారా కోనుగోలు చేయాలని, దీనిపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం దేవరాపల్లి మండలం వాలాబు పంచాయతీలో గిరిజనులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. గిరిజన రైతులకు మద్దతుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి. వెంకన్న, మండల కార్యదర్శి బి.టి దొర పాల్గొని మాట్లాడారు. జీడి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని తెలిపారు. ప్రభుత్వం వరి, చెరకు, పత్తి తదితర పంటలకు మద్దతు ధర ప్రకటిస్తుందని కాని జీడి పంటకు మాత్రం ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించక పోవడం అన్యాయమన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో జీడీ మద్దతు ధర మార్కెట్ సౌకర్యం కోసం చర్చించాలని కోరారు. జీడీ పంటకు నిలకడగా ధర ఉండక పోవడంతో జీడిపిక్కల పంట సమయంలో వ్యాపారులు రైతులకు ధర తగ్గించి రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారుల చేతికి జీడి పిక్కలు చేరిన తరువాత అమాంతంగా జీడి పప్పు ధర పెరుగు పోతుందని అన్నాడు.రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా రాక నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు జీడి పిక్కల ధర ప్రభుత్వం శాస్త్రీయంగ నిర్ణయించి అమలు చేయక పోవడంతో వ్యాపారులు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి జీడి పిక్కలకు గిట్టుబాటు ధర, మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సూకూరి రామాక్రిష్ణ, మామిడి రవికుమార్, తమార్ల కొండబాబు, సూకూరి నూకరాజు, ఎస్. సింహాచలం తమార్ల బుజ్జిబాబు, ఇరట దేముడు తదితరులు పాల్గొన్నారు.



## తాగునీటి సమస్యను పరిష్కరించాలి

**కోటవురట్ల (మనసులో మాట) ఫిబ్రవరి 16:** మండల కేంద్రమైన కోటవురట్ల శివారు రాట్నాలపాలెం కుంచావారి,బోడపాటి వారి వీధిల్లో తాగునీటి ఎద్దడి నెలకొంది. చుట్టుపక్కల అన్ని వీధులకు కుళాయి సౌకర్యం ఉన్నా ఈ రెండు వీధులకు లేదని మహిళలు సోమవారం తెలిపారు. ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు చేస్తామని ఆరు నెలల కిందట జల్ జీవన్ మిషన్ పథకం కింద గోతులు తీసి మర్చిపోయారన్నారు.ఆ గోతులు పూడికపోయాయన్నారు. దూరంగా వెళ్లి మంచినీరు తెచ్చుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు వీధిలో కుళాయిలు ఏర్పాటుచేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. మంచినీటి సమస్యను పరిష్కరించాలని పంచాయితీ అధికారులకు పలు పర్యాయాలు చెప్పినా స్పందన లేదన్నారు.దీనిపై పంచాయతీ కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## రైతుల్లో ఆనందం చిగురించిన రాష్ట్ర బడ్జెట్

**- మునగపాక టిడిపి అధ్యక్షుడు దాడి శివ**



**మునగపాక, ఫిబ్రవరి 16, మనసులో మాట ..** రాష్ట్రంలో రైతాంగానికి ఎంతో చేయూతనిచ్చే బడ్జెట్ గా ఉందని, రైతులు ఆనందం వ్యక్తం అవుతుందని మునగపాక గ్రామ టిడిపి అధ్యక్షుడు దాడి శివ ఆనందంగా చేశారు.

గ్రామ తెలుగుదేశం కమిటీ సమావేశం లో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దాడి శివ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో నిన్న ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ చాలా బాగుందని రైతులకు శ్రామికులకు వ్యాపారస్తులకు అన్ని వర్గాలకు సంబంధించిన బడ్జెట్ అని తెలియపరిచారు. ఈ బడ్జెట్లో అన్ని వర్గాలకు ఆనందం కలిగేలా చేయడం మరియు రైతులకు ఆర్గానిక్ మీద ప్రోత్సకాల మీద దృష్టి పెట్టడం రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల మీద ఉన్న ప్రేమకు నిదర్శనమని దాడి శివ తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సూరిశెట్టి అప్పలనాయుడు, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు టెక్కలి పరశురాం, ఐటీడీపీ మండల అధ్యక్షులు పెంటకోట శ్రీరామ్ మూర్తి, కార్యదర్శి కాంగ్రెకుల భాగ్యరాజ్ ,సహాయ కార్యదర్శి వేగ ప్రకాష్, యూనిట్ ఇన్చార్జిల్ ఆడారి లక్ష్మణరావు, పెన్నాడ నర్సింగరావు, సూరిశెట్టి శ్యాం భాస్కర్ రావు, సూరిశెట్టి నాగ దుర్గ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి పర్వదినాన శివాలయాల సందర్శన

**ప్రజల శ్రేయస్సు కోరిన కర్రి సాయికృష్ణ**



**మునగపాక, ఫిబ్రవరి 16, మనసులో మాట..** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గంలోని మునగపాక మండలంలో వందల ఏళ్ల చరిత్ర కలిగిన వెంకటాపురం గ్రామంలోని శ్రీ నీలకంతేశ్వర స్వామి వారి దేవాలయం మరియు ఒంపోలు గ్రామంలోని శ్రీ సదానందేశ్వర స్వామివారి ఆలయాలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ దర్శించుకున్నారు.

టిడిపి మండల అధ్యక్షుడు పెంటకోట విజయ్‌తో కలిసి శివయ్యను దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం నిర్వహించి, విశేష ఆరాధనలు చేశారు.


అనంతరం శివయ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కర్రి సాయికృష్ణ మనస్ఫూర్తిగా ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో మునగపాక మాజీ వైస్ ఎంపీపీఉల్లింగల గోవింద్, రాష్ట్ర తెలుగు మహిళ ఆర్గనైజింగ్ కార్యదర్శికడియం అనురాధ, ఆడారి కాశీ, ఉల్లింగల సంతోష్, రౌతు నాగ అప్పారావు, దాడి గంగాజీ గ్రామ సర్పంచులు, గ్రామ పెద్దలు మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో అంగన్వాడి భవనం

**ప్రాణభయంతో చిన్నారులు, టీచర్లు**





**హుకుంపేట ఫిబ్రవరి 16 (మనసును మాట)..** హుకుంపేట మండలంలోని గడిపించమండ పంచాయతీ దొంతురాయి గ్రామంలో ఉన్న అంగన్వాడి సెంటర్ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి, చిన్నారులు మరియు సిబ్బంది ప్రాణాలకు ముప్పుగా మారింది. సుమారు 2000 సంవత్సరంలో నిర్మించిన ఈ భవనానికి 25 సంవత్సరాలకు పైగా కాలం గడిచినా, ఇప్పటివరకు ప్రభుత్వం నూతన అంగన్వాడి భవనాన్ని మంజూరు చేయకపోవడం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ అంగన్వాడి సెంటర్‌లో మొత్తం 33 మంది పిల్లలు ఉండగా, అందులో 16 మంది ప్రీ-స్కూల్ విద్యార్థులు ఉన్నారు. ఒక అంగన్వాడి టీచర్, ఒక ఆయా సేవలు అందిస్తున్నారు. అయితే భవనం పూర్తిగా పాడైపోవడంతో చిన్నారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. పిల్లలు ఆడుకునే గదిలో పైకప్పు నుంచి పెచ్చులు ఊడి పడుతుండగా, వంట కోసం స్టాక్ ఉంచే గది పూర్తిగా దెబ్బతిని పెచ్చులు కూలిపోయిన పరిస్థితి నెలకొంది.

ఎప్పుడు ఏ పెచ్చు ఏ పిల్ల మీద పడుతుందోనన్న భయంతోనే టీచర్లు విధులు నిర్వహిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని, భవనం ఎప్పుడైనా పూర్తిగా కూలిపోయే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

అంగన్వాడి భవనాల మంజూరులో ప్రభుత్వ నిర్లక్ష్యమే ఈ దుస్థితికి ప్రధాన కారణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదని వారు ప్రశ్నిస్తున్నారు. శిథిలావస్థలో ఉన్న భవనంలోనే పిల్లలు ఆటపాటాలు కొనసాగించడం అత్యంత ప్రమాదకరమని పేర్కొంటున్నారు.

ఈ విషయమై సీపీఎం మండల నాయకులు కొర్రా అప్పారావు స్పందిస్తూ, దొంతురాయి గ్రామంలోని శిథిలావస్థలో ఉన్న అంగన్వాడి భవనాన్ని వెంటనే తొలగించి, నూతన భవనాన్ని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. చిన్నారుల ప్రాణాలపై ప్రయోగాలు చేయడం తగదని, అధికారులు తక్షణమే స్పందించి ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు.

ప్రమాదం జరిగేలోపే సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకొని, దొంతురాయి గ్రామానికి సురక్షితమైన నూతన అంగన్వాడి భవనం మంజూరు చేయాలని గ్రామస్తులు ఏకగ్రీవంగా డిమాండ్ చేస్తున్నారు.

**ఏపీటీఆర్‌ఏ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో**

# మహా శివరాత్రి సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం



**హుకుంపేట ఫిబ్రవరి 16 మనసులో మాట..** మండలంలోని అడ్డుమండ పంచాయతీ అడ్డుమండ గ్రామంలో మఠం పంచాయతీ మత్స్యగుండం లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకరుల సేవా సంఘం (ఏపీటీఆర్ఏ) జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో సోమవారం అడ్డుమండ లోగల ఉమానిలాకాంటేశ్వర దేవాలయం,మఠం మత్స్య లింగేశ్వరా ఆలయాల వద్ద భక్తులకు ప్రసాద పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శివరాత్రి వేడుకలకు హాజరైన సుమారు 2000 మంది భక్తులకు పులిహోర, మంచినీటి ఉచితంగా అందజేశారు . దర్శనం కోసం వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకుని చేసిన ఈ సేవా కార్యక్రమం , స్థానికంగా విశేష ప్రశంసలు పొందింది.

మహా శివరాత్రి సందర్భంగా భక్తులు ఉపవాస దీక్షలతో ఆలయాలకు తరలివచ్చే నేపథ్యంలో, వారి ఆకలి తీర్చడంతో పాటు త్రాగునీటి అవసరాలను అందించాలనే సదుద్దేశంతో ఏపీటీఆర్ఏ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రత్యేకంగా అడ్డుమండ, మత్స్యగుండం వంటి దూర ప్రాంతాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు భక్తులు ప్రశాంశించారు .

ఈ ప్రసాదం పంపిణి కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజనల్ అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు ప్రారంభించారు.

హుకుంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు పాడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్, డి దీనబంధు, పాడేరు ఎక్స్చేంజ్ సీ ఐ ఆచారి, హుకుంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు, పాడేరు సబ్ ఇన్స్పెక్టర్ పాపి నాయుడు కార్యక్రమంలో పాల్గొని భక్తులకు మంచినీరు పులిహోర ప్రసాదాన్ని భక్తులతో అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకరుల సేవా సంఘం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం అందించడం ఎంతో ఉత్తమమైన కార్యక్రమం. శివరాత్రి వంటి పవిత్ర పర్వదినాల్లో సామాజిక చైతన్యంతో ఇలాంటి సేవలు చేయడం శుభపరిణామం" అని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు దగ్గరగా ఉండి సేవా భావంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఏ పీ టీ ఆర్ఏ ను ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా, ప్రతి శివరాత్రి పర్వదినాన్ని సామాజిక సేవా కార్యక్రమాలతో మరింత అర్థవంతంగా మార్చడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టి, ప్రజలకు మేలు చేసే దిశగా ఏపీటీఆర్ఏ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఏపీటీఆర్ఏ జిల్లా కార్యవర్గం, ప్రతినిధులు, సభ్యులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొని కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. భక్తులు కూడా అన్నప్రసాదం అందించినందుకు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆధ్యాత్మికతతో పాటు సేవా భావాన్ని మేళవిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం శివరాత్రి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# మత్స్యపురం జంక్షన్‌లో భారీగా గంజాయి పట్టివేత

**-1000 కిలోల గంజాయి స్వాధీనం ఐదుగురు అరెస్ట్, ఒకరు పరార్**






**పాడేరు రూరల్ / (జి.మాడుగుల) మనసులో మాట..** జి.మాడుగుల మండలంలోని మత్స్యపురం జంక్షన్ వద్ద పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడింది. ఈ ఘటనలో సుమారు 1000 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని ఐదుగురు నిందితులను అరెస్ట్ చేయగా, ప్రధాన డ్రైవర్ ఒకరు పరారీలో ఉన్నట్లు డీఎస్పీ ఆర్. అభిషేక్ మీడియాకు ఆదివారం వెల్లడించారు. డీఎస్పీ అభిషేక్ మాట్లాడుతూ, ట్రాఫిక్ నియంత్రణతో పాటు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అత్యవసర సేవలకు విఘాతం కలగకుండా చర్యలలో భాగంగా పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారని తెలిపారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన ఒక బోలెరో వాహనాన్ని తనిఖీ చేయగా, అందులో భారీ మొత్తంలో గంజాయి అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు.

వాహనంలో 1000 కిలోల గంజాయి ప్యాకెట్లు ఉన్నట్లు నిర్ధారించడంతో, అక్కడికక్కడే వాహనాన్ని స్వాధీనం చేసుకొని, గంజాయి తరలింపులో పాల్గొన్న ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. అలాగే ఈ కేసుకు సంబంధించిన మూడు సెల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. గంజాయి తరలింపుకు ఉపయోగించిన వాహనం డ్రైవర్ పరారీలో ఉన్నాడని, అతని కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి సారించిందని, ఆ దిశగా జిల్లా యంత్రాంగం సమన్వయంతో కఠిన చర్యలు తీసుకుంటున్నామని డీఎస్పీ పేర్కొన్నారు. గంజాయి అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకోవడమే లక్ష్యంగా పోలీసులు నిరంతర నిఘా కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు.

అలాగే యువత చెడు మార్గాల్లోకి వెళ్లకుండా విద్య, ఉపాధి రంగాల్లో ముందుకు సాగాలని ఆయన సూచించారు. మాదకద్రవ్యాల ముప్పు నుంచి యువతను రక్షించేందుకు సమాజమంతా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వాహన తనిఖీ కార్యక్రమంలో జి.మాడుగుల సీఐ బి. శ్రీనివాసరావు, ఎస్ఐ బి. సాయిరాం పడాలి తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెదబయలు లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



పెదబయలు ఫిబ్రవరి 16 మనసులో మాట : మండలంలోని సీతగుంట గ్రామ పంచాయతీ పరిధి పెదబయలు, రోగు లపేట గ్రామాల్లో రూ.4 లక్షల వ్యయంతో చేప ట్టనున్న సీసీ రోడ్డు పనులకుసర్పంచ్.పలాసి. మాధవరావు.శంకుస్థాపన చేశారు. కొబ్బరికాయ కొట్టి ఆయన ఈ పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భం గా సర్పంచ్ మాట్లాడుతూ.. 15వ ఆర్థిక సం ఘం నిధుల నుంచి పెదబయలు గ్రంథా లయం వీధిలో రూ.2 లక్షలతో 40 మీటర్ల రోడ్డును, అలాగే రోగులపేట కాలనీలో మరో రూ.2 లక్షలతో 40 మీటర్ల సీసీ రోడ్డును నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ. వెచ్చం గి. కొండయ్య, ఎంపిటిసి కిమంకరి బొంజు బాబు, ఉప సర్పంచ్ బొండా గంగాధర్, ఆస్ఐ వి.పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.:



## శివనామస్మరణతో మారుమోగిన ఆలయాలు

**- శివుడి దర్శనంతో పరవశించిన భక్తులు**

దేవరాపల్లి, ఫిబ్రవరి 16, (మనసులో మాట) : మండలంలోని మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని శివాలయాలని సోమవారం ఉదయం భక్తులతో కిటకిటలాడాయి. ఈ వేడుకల్లో భాగంగా ఆదిదంపతులైన శివ పార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి పరమ పవిత్రమైన శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు జరిపారు. పరమేశ్వరుని దర్శనంతో శివాలయాలన్నీ శివనామస్మరణంతో మారుమోగాయి. మండలంలోని పెదనందిపల్లి, చిననందిపల్లి, వేచలం, ఎం. అలమండ, దేవరాపల్లి, తెనుగుపూడి, తిమిరాం గ్రామాలలోని శివాలయాలలో ఉమామహేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మహాశివరాత్రి పర్వదినం రోజున భక్తులు ఉపవాస పూజలతో సోమవారం నాడు శివలింగానికి పూజించి దర్శిస్తే సకల శుభాలు కలుగుతాయని భక్తులు ప్రగాఢ విశ్వాసం. ఈ శివనామ ఘోషతో పల్లెల్లో ఆధ్యాత్మిక చింతన వెల్లివిరిసింది.

## చేపల చెరువులకు అనుమతులు తప్పనిసరి

**- జిల్లా మత్స్యశాఖ అధికారిణి విజయ**



**దేవరాపల్లి, ఫిబ్రవరి 16 (మనసులో మాట) :** చేపల చెరువులను నిర్వహిస్తున్న ప్రతి రైతులకు తప్పనిసరిగా మత్స్యశాఖ అనుమతులు ఉండాలి, అనుమతులు లేని చేపల చెరువుల ఆక్వా రైతులు పై ఆంధ్రప్రదేశ్ ఆక్వాకల్చర్ డెవలప్మెంట్ అథారిటీ చట్టం 2020 ప్రకారం శాఖా పరమైన చర్యలు తప్పవని జిల్లా మత్స్యశాఖ అధికారిణి విజయ అన్నారు. సోమవారం ఆమె మండలంలోని దేవరాపల్లి, రైవాడ, వేచలం, మారేపల్లి, తిమిరాం మొదలగు గ్రామాలలో పర్యటించి, చేపల చెరువు నిర్వహిస్తున్న రైతులకు 15 రోజుల్లోగా లైసెన్స్ కు అప్లై చేసుకోవాలని తెలిపారు. లేనియెడల అనుమతి లేకుండా నిర్వహిస్తున్న చేపల చెరువులకు శాఖా పరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఆమె వెంట ఎఫ్డిఓ శృతి, విఎఫ్ఏ రజాక్ ఉన్నారు.

## రేపు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం




**కోటవురట్ల (మనసులో మాట) ఫిబ్రవరి 16:** ఈనెల 17వ తేదీన నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారి డాక్టర్ ధనలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో కూర్మారావు విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద గోడ పత్రికను ఆవిష్కరించారు. 1-5 ఏళ్ల లోపు అంగన్వాడీ కేంద్రాల్లోనూ 6-19 ఏళ్ల పిల్లలకు పాఠశాలలు కళాశాలలోనూ ఆల్బెంజోల్ టాబ్లెట్స్ పంపిణీకి ఏర్పాట్లు చేసామన్నారు.నులి పురుగులు నిర్మూలించకపోతే పిల్లల్లో రక్తహీనత ఏర్పడి అనారోగ్యానికి గురవుతారన్నారు. అంగన్వాడీ,ఆశా కార్యకర్తలు వైద్యారోగ్య సిబ్బంది దగ్గర ఉండి టాబ్లెట్స్ పిల్లలతో వేయించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ బుల్లిబాబు పాల్గొన్నారు.


## పాల ఉత్పత్తిదారులకు స్టీల్ క్యాన్లు పంపిణీ



దేవరాపల్లి, ఫిబ్రవరి 16, (మనసులో మాట) : విశాఖ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న ములకలాపల్లి పాల ఉత్పత్తిదారులకు స్టీల్ క్యాన్లు పంపిణీ చేశారు. ఆ సంస్థ అర్హత కలిగిన 102 మంది పాల ఉత్పత్తిదారులకు ప్రోత్సాహక బహుమతులుగా 5.0 లీటర్లు సామర్థ్యం కలిగిన ఎస్. ఎస్ స్టీలు క్యాన్లు పంపిణీ చేయడం పట్ల పాల ఉత్పత్తిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో సంఘ అధ్యక్షులు సి హెచ్. సంజీవి, వేతన కార్యదర్శి టి. ప్రసాదరావు, టెస్టర్ సి హెచ్. జగ్గారావు, గ్రామ పెద్దలు. పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
మంగళవారం 17 ఫిబ్రవరి 2026


# 'శ్రీపాదా'.. ఏమి ఈ మాయ..



- ▸▸ ఆ 'జీఓ'..బ్రహ్మ పదార్థమా?!
- ▸▸ శ్రీ వల్లభ సంస్థానాన్ని స్వాధీనం చేసుకోమని జీఓ వచ్చిందా..లేదా??
- ▸▸ ఇప్పుడు శ్రీపాద భక్తులలో ఆసక్తికర చర్చ ఇదే..
- ▸▸ ఆ జీఓ చూపిస్తే..ఏమి నష్టం?

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 16:** పిఠాపురం అంటేనే మహా పుణ్య క్షేత్రం.. అందునా దత్తాత్రేయుడు స్వయం భువుగా వెలసిన పవిత్ర క్షేత్రం. దత్తాత్రేయుని ప్రథమ అవతారమైన శ్రీపాద శ్రీవల్లభుడు మానవ అవతారంలో ఈ కలియుగంలో భూమిపై..పిఠాపురం గడ్డపై ఆవిర్భవించిన పవిత్ర పుణ్య స్థలం. ఈ నేలపై బాల్యంలో నడయాడుతూ అనేక అద్భుత లీలలు చూపించి..భక్తులను, బంధువులను, కుటుంబ సభ్యులను మురిపించి, మైమరపించిన శ్రీపాదుడు..ఇప్పటికీ తనను కొలిచే భక్తులకు పరిపూర్ణ ఆశీస్సులు అందజేస్తున్న శ్రీపాద శ్రీవల్లభుడు. అటువంటి భగవత్స్వరూపం మానవ రూపంలో అవతరించి.. నడయాడిన పవిత్ర పీఠికాపురంలో ప్రస్తుతం 'శ్రీపాద శ్రీవల్లభుడు' మహా సంస్థానం..అంటే శ్రీపాదుడి తాతగారు బాపనార్యుల వారి స్వగృహంగా చెబుతుంటారు. (ఈ స్థల విషయంలోనూ వాదన ఉంది). అంతటి పవిత్ర స్థలంలో త్రికాలంలోనూ పూజలందుకుంటున్న శ్రీపాద శ్రీవల్లభుడి అవతార మూర్తిని స్వయంగా దగ్గర నుంచి చూసి తరించాలనే అత్యంత భక్తి శ్రద్ధలతో యావత్ భారత దేశం నలుమూలల నుంచి అశేష సంఖ్యలో భక్తులు పిఠాపురానికి తరలివస్తారు. ముఖ్యంగా మహారాష్ట్ర, కేరళ ..తదితర రాష్ట్రాల నుంచి నిత్యం ఇక్కడకు శ్రీపాద శ్రీవల్లభుల వారి భక్తులు వచ్చి స్వామిని దర్శించుకుని, వారి వీలు వెంబడి ఒక రోజో రెండు రోజులో..వారం రోజులో ఇక్కడ బస చేసి..శ్రీ గురు చరిత్ర, శ్రీపాద వల్లభ చరితామృతం, దత్త పురాణం, దత్త చరిత్ర..ఇలా అనేక పవిత్ర గ్రంథాలను పారాయణం చేస్తారు. పారాయణం అనంతరం తమకు తోచిన రీతిలో.. తృణమో ఫణమో స్వామికి సమర్పించుకుని తమ స్వస్థలాలకు శ్రీపాదుడిని వీడ లేక వీడ లేక అతి భారంగా తిరుగు ప్రయాణం అవుతారు.

అంతటి ప్రాశస్త్యం గల శ్రీపాద శ్రీవల్లభ సంస్థానం.. ఒకప్పుడు అతి సామాన్య గృహంగా..పెంకుటిల్లుగా ఉండేదట. కాల క్రమంలో ఆ ఇల్లే మహా పుణ్య క్షేత్రంగా, పవిత్ర ఆలయంగా దేశ నలుమూలలా ఖ్యాతి గడించింది. శ్రీపాద శ్రీవల్లభుల సంస్థానాన్ని ఆది నుండి పిఠాపురం పట్టణంలోని ఆర్యవైశ్యుల నిర్వహణలోనే ఉండేది. భక్తుల ముడుపులు, కానుకలు, భారీ విరాళాలతో లెక్కకు మించి ఆస్తులు వచ్చి చేరాయి. ఆర్యవైశ్యుల నిర్వహణలో ఉన్నప్పుడు ప్రతీ పైసాకు లెక్కా పత్రం ఉండేది. ఎటువంటి స్వార్థం లేకుండా ఎంతో పారదర్శకంగా శ్రీపాదుని ఆలయానికి వచ్చిన సంపదను చాలా జాగ్రత్తగా వెచ్చిస్తూ..భక్తుల సౌకర్యాలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్వామి అర్చనాది క్రతువులు, యజ్ఞ యాగాదులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తూ భక్తుల విశ్వాసాన్ని నిర్వాహకులు చూరగొన్నారు.

తదనంతర పరిణామాలలో..2017లో శ్రీపాద శ్రీ వల్లభ సంస్థానం దేవదాయ, ధర్మదాయ శాఖ ఆధీనంలోకి వెళ్ళటం.. అదిగో అక్కడ నుంచి ఆలయంపై 'రాజకీయ క్రీనీడ' పడటం ప్రారంభమైంది. రాబందులు వాలడం మొదలయ్యాయి. అందిన కాటికి దోచుకోవడమే లక్ష్యంగా అంగ బలం, అర్థ బలం, రాజకీయ బలం, సామాజిక బలంతో ఎవరికి వారు వ్యూహ ప్రతి వ్యూహాలతో 'శ్రీపాదుని' సంస్థానంపై పెత్తనం చెలాయించడానికి యత్నించడంతో పవిత్రత దెబ్బతింది. భక్తులకు ప్రశాంతత కొరవడింది. ఆదాయ వనరుల దోపిడీ మొదలైంది. సుదూర ప్రాంతాల నుంచి ఎంతో భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తులకు ఆటోలు, కార్ల డ్రైవర్ల వరకూ అంతా దోపిడీ..దోపిడీయే. పిఠాపురం రైల్వే స్టేషను నుంచి శ్రీపాద శ్రీవల్లభ సంస్థానానికి రావడానికి మహా అయితే కిలో మీటరు దూరం. ఆటోలో వచ్చే వారికి మనిషికి రూ.30లు ఫర్వాలేదు. కానీ వంద..నూట యాభై..ముగ్గురు నలుగురు సభ్యులు గల కుటుంబమైతే..సదరు వాహనదారుడి నోటికి ఎంత వస్తే అంత డిమాండు.

నిజానికి రైల్వే స్టేషను నుంచి నడిచి శ్రీసంస్థానానికి చేరుకోవచ్చు. కానీ చాలా దూరం ఉన్నట్టు చూపించడానికి సందులు గొందులూ తిప్పి తిప్పి తీసుకొస్తారు. ఇక్కడ ప్రైవేటు వాహనదారులు సిండికేట్ గా మారి..మరొకరిని ఈ బృందంలో చేర్చుకోకుండా అడ్డుకుంటారు. ఈ మాఫియాకు శ్రీ సంస్థానంలోని కొంతమంది కీలక వ్యక్తుల అండ పుష్కలంగా ఉండటం వల్లే వాహనదారులు ఆడింది ఆట..పాడింది పాటగా చెల్లుబాటు అవుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**శ్రీ సంస్థానం దేవదాయ ఆధీనంలోనే ఉందా..జీఓ వచ్చిందా?**

గత కొన్ని రోజులుగా..కాదు కాదు గత కొన్ని సంవత్సరాలుగా శ్రీపాద శ్రీవల్లభ సంస్థానానికి సంబంధించి పలు రకాల అనుమానాలు చక్కర్లు కొడుతున్నాయి. ప్రధానంగా శ్రీపాద సంస్థానం దేవదాయ ధర్మదాయ శాఖ ఆధీనంలోనే ఉందా లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ శ్రీ సంస్థానాన్ని స్వాధీనం చేసుకోమని దేవదాయ శాఖకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందా లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై పలువురు సమాచార హక్కు చట్టం ప్రకారం వివరాలను దేవదాయ ధర్మదాయ శాఖను కోరినట్లు.. అందుకు దేవదాయ శాఖ ఉన్నతాధికారులు స్పందించి సదరు అర్జీదారునికి వివరణ ఇచ్చినట్లు సమాచారం. దీనిపై శ్రీపాద శ్రీవల్లభ సంస్థానం ఈఓను కోరితే..తనకూ ఈ విషయంపై సరైన అవగాహన లేదని, ఉన్నా..చెప్పకూడదని సెలవిచ్చారని తెలిసింది. ఆర్టీఐ చట్టం ప్రకారం దేవదాయ శాఖ స్థిర చరాస్తులు, నగలు తదితర రికార్డులకు సంబంధించి కీలక సమాచారం అయితే ఇవ్వకూడదు.

కానీ ప్రభుత్వ జీఓ..ఇదేమీ బ్రహ్మ పదార్థం కాదు కదా. బహిరంగమే కదా. కేవలం జీఓ మాత్రమే చూపించడానికి ఎందుకు వెనుకడుగు వేస్తున్నారో తెలియడం లేదని సదరు అర్జీదారుడు, శ్రీపాదుని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవదాయ శాఖ అధికారుల వ్యవహార తీరు, వారు వ్యవహరించే విధానం చూస్తుంటే ఎవరికైనా అనుమానం కలగక మానదు. కాకుంటే..జీఓ రాకుండా ఈఓను, ప్రభుత్వ ఉద్యోగులను, వారికి జీత భత్యాది నిర్ణయాలు తీసుకోరు. సరే..మంచో చెడో ఆ శ్రీపాదుడే చూసుకుంటాడు. ఆ విషయం పక్కన పెడితే.. అసలు శ్రీపాద శ్రీవల్లభ సంస్థానం స్వాధీనం చేసుకోవటానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం, ఆ మేరకు విడుదల చేసిన 'జీఓ'..ఎందుకు బహిర్గతం చేయటం లేదనేదే అందరి ప్రశ్న. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు దాచాల్సిన అవసరం ఏముంది?. ఆ జీఓలో ఏముంది?, దేవదాయ శాఖ అధికారులకు ఇబ్బందేముంది?..'మాకు తెలియదు..మాకు తెలియదని"..ఎందుకు సమాధానం చెప్పడానికి దాట వేస్తున్నారు?.. గుప్పెడు మూసి ఉంచినంత కాలం..అనుమానాలు, సందేహాలు, ఆందోళనలు ఇలా వస్తూనే ఉంటాయి. ఒక్కసారి గుప్పెడు తెరచి చూపిస్తే ఏ వివాదం ఉండదు. మరి ఈ విషయంలో దేవదాయ శాఖ అధికారులు స్పందిస్తారా?, మరింత ఆందోళన శృతిమించే వరకూ సాగదీత ధోరణి అవలంభిస్తారా..చూడాలి.





## బిల్ గేట్స్‌తో సీఎం చంద్రబాబు

# అమరావతిలో సమావేశం

- డిజిటల్, ఆరోగ్య, ఏఐ, వ్యవసాయ రంగాలపై కీలక చర్చలు
- ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టరేట్ నుంచి వీక్షించిన జేసీ వై మేఘా స్వరూప్ తదితరులు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 16:** సెక్రటేరియేట్ సమావేశ మందిరంలో సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు, సెక్రటరీలు, ఇతర ఉన్నతాధికారులు సమక్షంలో బిల్ గేట్స్ పలు రంగాల్లో తన అభిప్రాయాలను పంచుకున్నారు. బిల్ గేట్స్ భారత దేశంలో ఇన్నోవేషన్స్, వేగవంతమైన నిర్ణయాలు, డిజిటల్ విప్లవానికి బలమైన పునాదులు పడ్డాయని ప్రశంసించారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు డిజిటల్ విప్లవంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన తెలిపారు. స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, ఇంచార్జి డీఆర్వో ఎస్ భాస్కర్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొని ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. గేట్స్ ఫౌండేషన్ ఆరోగ్య రంగానికి సంబంధించిన ప్రాజెక్టులు ప్రధానంగా చేపడుతున్నట్టు వివరించి, కుప్పంలో అమలు చేస్తున్న సంజీవని కార్యక్రమాన్ని ప్రశంసించారు. విద్యారంగంలో ఏఐ-టెక్నాలజీ వినియోగం, వ్యవసాయం రంగంలో ఏఐ ద్వారా రైతులకు సాంకేతిక సహాయం, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, డ్రోన్ల సేవల విస్తరణపై కీలక సూచనలు ఇచ్చారు. హైదరాబాద్‌లో మైక్రో సాఫ్ట్ సెంటర్ ఏర్పాటు, ఐటీ నిపుణుల ప్రాధాన్యత, రాష్ట్రం ఇచ్చిన అవకాశాలను గేట్స్ గుర్తు చేశారు. సమావేశంలో మంత్రులు పయ్యావుల, సత్యకుమార్ యాదవ్ వివిధ అంశాలపై అభిప్రాయాలు కోరారు. ఈ సమావేశం రాష్ట్రంలో డిజిటల్, ఆరోగ్య, విద్య, వ్యవసాయం రంగాల్లో కొత్త ఆలోచనలు, సాంకేతిక వినియోగానికి ప్రోత్సాహం నింపిన ఒక ప్రత్యేక సందర్భంగా మిగిలిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ సమావేశ వివరాలు తెలియజేస్తూ బిల్ గేట్స్ భారతదేశ డిజిటల్ విప్లవం, ఆరోగ్య, విద్య, వ్యవసాయం రంగాల్లో కీలక సూచనలు ఇచ్చి, ఏఐ, డ్రోన్లు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ సెంటర్ వంటి అంశాలను చర్చించారన్నారు. గేట్స్ ఫౌండేషన్ ప్రాజెక్టులు, సంజీవని తదితర కార్యక్రమాలు ఎంతో ప్రశంసనీయమైన పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో భాగంగా రాష్ట్రంలో సాంకేతిక వినియోగం, నూతన ఆలోచనలకు ప్రోత్సాహం నింపిన ప్రత్యేక సందర్భంగా నిలిచిందని జేసీ వై మేఘా స్వరూప్ వివరించారు.

# క్రీడా హబ్ గా రాజమహేంద్రవరం!

- నగరానికి మహర్దశ - అమృత్ 2.0లో రూ. 135 కోట్లు మంజూరు
- ఏఐ టెక్నాలజీ... క్రౌండ్ మేనేజ్‌మెంట్ కు చేసిన ట్రైల్ రన్ విజయవంతం
- ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు వచ్చేలా బడ్జెట్టు - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 16:** అమృత్ పథకం ద్వారా నగరానికి మహర్దశ వచ్చిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. అమత్ పథకం 2.0లో నగరాభివృద్ధి కోసం రూ. 135 కోట్లు మంజూర య్యాయని వెల్లడించారు. స్థానిక తిలక్ రోడ్డులోని రెడ్డీస్ కన్వెన్షన్ హాల్లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మహా శివరాత్రిని పురస్కరించుకుని రానున్న పుష్కరాల నేపథ్యంలో తాము చేపట్టిన ఏఐ టెక్నాలజీ, క్రౌండ్ మేనేజ్‌మెంట్ వ్యవస్థలు మంచి ఫలితాలు ఇచ్చాయని, వీటిని ట్రైల్ రన్ గా చేపట్టామన్నారు. మహా శివరాత్రి సందర్భంగా భక్తుల ఇబ్బందులు లేకుండా గోదావరి స్నానాలు చేసి, ఆయా దేవాలయాల్లో స్వామివారి దర్శనం సునాయాసంగా చేసుకున్నారన్నారు. మొట్ట మొదటి ఏఐ కెమెరాలు, చైల్డ్ ట్యాగింగ్ టెక్నాలజీతో ఘాట్ రద్దీని రియల్ టైమ్‌లో మానిటర్ చేసి, పిల్లలను ట్రేసింగ్ చేయడం జరిగిందని వివరించారు. ఇది ప్రారంభమేనని.. తదుపరి పుష్కరాలకు రాజమహేంద్రవరం నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామన్నారు.

**అమృత్ 2.0... 135 కోట్ల నిధులు..**

అమృత్ 2.0 కింద రాజమండ్రికి రూ. 135 కోట్లు కేటాయించబడ్డాయన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ 20 నెలల్లో రూ. 250 కోట్లు (సీఎస్ఆర్, ఎంపీ నిధులు, ఇతర నిధులు) నిధులతో నగరంలో అభివృద్ధి పనులు చేశామన్నారు. మరో రూ.140 కోట్ల పనులు సిద్ధంగా ఉన్నాయన్నారు. చరిత్రలో ఎవరూ చేయని విధంగా రికార్డు స్థాయిలో నిధులు తెచ్చి పనులు పూర్తి చేయడం మరో ఎత్తు అని ఎమ్మెల్యే వాసు అన్నారు.

**తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం..**

దశాబ్దాల తాగునీటి సమస్యలకు కొత్త పణాళికతో శాశ్వత పరిష్కారం చూపించబోతున్నామన్నారు. లా హాస్పిన్ వద్ద ఇంటేక్ వెల్, కొటిలింగలపేట ఫిల్టరేషన్ ప్లాంట్, ఈఎల్ఆర్ఎస్ ట్యాంకులు నిర్మాణం, కొటిలింగలపేట, సారంగధర మెట్ట, వెంకటేశ్వర నగర్లో ట్యాంకులు నిర్మాణం చేస్తామన్నారు. ఇకపై హై ప్రెషర్తో ప్రతి ఇంటికీ సమృద్ధిగా మంచినీటి సరఫరా చేస్తామన్నారు.

**క్రీడల అభివృద్ధి... ఇండోర్ స్టేడియం..**

ఖేలో ఇండియా కింద సుమారు రూ. 14 కోట్లతో నగరంలో ఇండోర్ స్టేడియం నిర్మాణం చేపడుతున్నామన్నారు. రానున్న మూడేళ్లలో పూర్తిగా ఈ స్టేడియం నిర్మాణం పూర్తవుతుందన్నారు. 175 నియోజకవర్గాల్లో ఒక ఐకానిక్ నగరంగా రాజమహేంద్రవరం నగరాన్ని తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు.

**వైఎస్సార్సీపీపై తీవ్ర విమర్శలు..**

విజనరీ సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి అభివృద్ధి వైపునకు నడిపిస్తుంటే వైసీపీ దానిని అడ్డుకోవాలని చూస్తోందని, అది ఎప్పటికీ సాధ్యం కాదన్నారు. బడ్జెట్టు సభల్లో మర్యాదలు మరచి, గవర్నర్ ముందు పేపర్లు చింపి వెళ్లడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినట్టేనన్నారు. ప్రతిపక్షం బలహీనత, సింగిల్ లీడర్ డామినేషన్ (పెద్దిరెడ్డి, బొత్సాలను ఉద్దేశించి) వైసీపీలో బాగా కనిపిస్తోందన్నారు. ఈ నెల 11వ తేదీన వైసీపీ ఎమ్మెల్యేలు 11 మంది 11 గంటలకు అసెంబ్లీకి వచ్చి కరెక్టుగా 11 నిమిషాలు ఉండి వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు.

**గ్రాండ్ విజన్... రూ. 1000 కోట్ల ప్లాన్..**

రానున్న మూడేళ్లలో రూ.1000 కోట్ల పనులు... రివర్ బ్యాంక్ నుంచి ప్రతి గల్లీకి వెలుగులు నింపడం, గత పాలకులు నాశనం చేసిన రాజమండ్రిని అద్భుత నగరంగా మారుస్తామన్నారు. "అభివృద్ధి అంటే ఇలా... ప్రజలకు భరోసా అంటే ఇది" అనేలా తమ భవిష్యత్తు ప్రణాళికలు ఉండబోతున్నాయని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు.

**ప్రజల జీవితాల్లో మార్పు వచ్చేలా బడ్జెట్..**

ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు వచ్చేలా బడ్జెట్టు ఉందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కు స్పష్టమైన దశ, దిశను చూపే విధంగా బడ్జెట్టు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. బడుగు బలహీల వర్గాల అభివృద్దే లక్ష్యంగా, వ్యవసాయం, పారిశ్రామిక, సాగునీటి, విద్య, వైద్యం, టూరిజం, పంచాయతీ రాజ్, మహిళ సంక్షేమం రంగాలను బలోపేతం చేసే విధంగా బడ్జెట్టు ఉందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. మీడియా సమావేశంలో కూటమి నాయకులు కుడుపూడి సత్తిబాబు, కాశీ నవీన్ కుమార్, వర్రే శ్రీనివాసరావు, రెడ్డి మణేశ్వరరావు, కంటిపూడి శ్రీను, కొయ్యల రమణ, శెట్టి జగదీష్, బుడ్డిగ రవి, తవ్వ రాజా, తంగెళ్ళ బాబీ, ఉప్పులూరి జానకిరామయ్య, కంటిపూడి రాజేంద్రప్రసాద్, బుడ్డిగ గోపాలకృష్ణ, కడలి రామకృష్ణ, ద్వారా పార్వతి సుందరి, జవ్వాది మురళి, అగురు ధన్ రాజ్, బేసరి చిన్ని, దాస్యం ప్రసాద్, దుత్తరపు గంగాధర్, సలాది ఆనంద్, చింతపల్లి నాని, కురగంటి సతీష్, అడబాల రామకృష్ణ, రాజేష్ కన్నా, చొప్పర్ల వీరభద్రరావు, వింజరాపు శంకర్, రత్న రెడ్డి, కానేటి ప్రభు, కానేటి కృప, మదినా సాహెబ్ పాల్గొన్నారు.

# పోలీసు పీజీఆర్ఎస్ తో సత్వర న్యాయం

## -జిల్లా ఎస్పీ డీ నరసింహ కిశోర్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 16:** తమ వద్దకు వచ్చిన ప్రజలకు సత్వర న్యాయం, సమస్య పరిష్కారం చేయటమే పోలీసు పీజీఆర్ఎస్ లక్ష్యమని జిల్లా ఎస్పీ డీ నరసింహ కిశోర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని సోమవారం తూర్పు గోదావరి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహచారు. జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ప్రత్యేక పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాదిదారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చారు. నేటి పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం" కార్యక్రమానికి 24 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, ఛీటింగ్ కేసులు, కొట్లాట కేసులు, ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ డీ నరసింహ కిశోర్ మాట్లాడుతూ.. ప్రజలతో మమేకమై వారి కష్టాలు, ఇబ్బందులు తెలుసుకుని ఆత్మీయ బంధంతో పరిష్కార దిశగా కృషి చేయటమే నిజమైన పోలీసు కర్తవ్యమని అన్నారు. అలాగే అడ్డదార్లు తొక్కకుండా యువతను సన్మార్గంలో నడిపించేలా అవగాహనా కార్యక్రమాలు, కౌన్సెలింగ్ ద్వారా మార్పు తీసుకు వచ్చేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో సదాశయంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ ఫలితాలు ఇస్తున్నాయని, ఎన్నో సమస్యలు పరిష్కరించడానికి చక్కని వేదికగా ఉందని ఎస్పీ డీ నరసింహ కిశోర్ తెలిపారు.



### రాజమండ్రి అభివృద్ధికి

# భారీగా కేంద్ర నిధులు


**- ఎంపీ పురంధరేశ్వరికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 16:** స్థానిక జేఎన్ రోడ్డు వెంకటేశ్వర్ నగర్లోని క్యాంపు కార్యాలయంలో ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరిని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం అభివృద్ధికి అమృత్ 2.0 కింద రూ. 135 కోట్లు... నగరాన్ని క్రీడా హబ్ మార్చేందుకు ఖేలో ఇండియాలో భాగంగా రూ. 13 కోట్ల 76 లక్షలు మంజూరు చేయించినందుకు ఎంపీ పురంధరేశ్వరికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కృతజ్ఞతలు తెలిపారు. 2027లో జరగనున్న పుష్కరాలు సజావుగా జరిగేందుకు ఎలాంటి ప్రణాళికలు సిద్ధం చేయాలి, నిధులు ఏ విధంగా తీసుకురావాలన్న అంశాలపై ఈ సందర్భంగా ఆ ఇరువురు చర్చించుకున్నారు. అలాగే నగరంలో మిగిలిన మిగతా రెండు స్పోర్ట్స్ 7 కాంప్లెక్సెస్ కూడా ఏ విధంగా పూర్తి చేయాలన్న విషయమై ఎంపీ పురంధరేశ్వరి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకి పలు సూచనలు ఇచ్చారు. ఆదివారం శివరాత్రి సందర్భంగా వినియోగించిన సాంకేతిక పరిజ్ఞానం పట్ల ఎమ్మెల్యే వాసుకి ఎంపీ పురంధరేశ్వరి అభినందనలు తెలిపారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

**- నెలాఖరువుకి వర్షాలు**



**అమలాపురం మనసులోమాట) ఫిబ్రవరి 16:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం సోమవారం అల్పపీడనంగా మారనుందని వాతావరణ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో ఈనెల 25 నుంచి 28 వరకు తెలంగాణ, ఏపీలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మరోవైపు ఏపీ రాష్ట్రంలో చలి తీవ్రత తగ్గి పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఇప్పటికే పలు జిల్లాల్లో ఉష్ణోగ్రత 30 డిగ్రీలు దాటగా, నెలాఖరుకు గరిష్ఠంగా 40 డిగ్రీలకు చేరే సూచనలున్నాయని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# ఎంపీకి కృతజ్ఞతలు తెలిపిన పొగాకు రైతులు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 16:** పొగాకు రైతులు సోమవారం రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరిని కలసి కృతజ్ఞతలు తెలిపారు. బ్రాండ్ పేరు లేకుండా, రిటైల్ విక్రయానికి ప్యాక్ చేయని ముడి పొగాకుపై ఎక్సైజ్ డ్యూటీ 'నిల్' (పన్ను లేదు)గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నిర్ణయంపై పొగాకు రైతులు హర్షం ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వానికి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# 'లీడర్స్ లెన్స్' ప్రోగ్రాం విజయవంతం




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 16:** రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్) రాజమహేంద్రవరంలో సోమవారం సాయంత్రం "లీడర్స్ లెన్స్" ప్రోగ్రాం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మొత్తం 60 మంది సభ్యులు పాల్గొన్నారు. ప్రధాన అతిథిగా ఆర్టీఐహెచ్, విశాఖపట్నం ముఖ్య కార్యనిర్వాహక అధికారి రవి ఈశ్వరపు హాజరయ్యారు. ఆయన కార్యక్రమంలో మాట్లాడుతూ విజనరీ నాయకత్వం, ఆవిష్కరణాత్మక ఆలోచన, యువ నాయకుల్లో వ్యాపార దృష్టిని పెంపొందించడం ముఖ్యమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "ఒక కుటుంబం, ఒక వ్యాపారి" లక్ష్యాన్ని సాధించడానికి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయడం జరిగినట్లు తెలిపారు. లీడర్స్ లెన్స్ సెషన్‌లో, నాయకత్వ దృష్టికోణాలు, నిర్ణయాత్మక నైపుణ్యాలు, సవాళ్లను ఎదుర్కోవడానికి ఉపయోగకరమైన ప్రాక్టికల్ సూత్రాలు పంచడంపై కేంద్రీకరణ జరిగింది. ఇంటరాక్టివ్ చర్చలు, జ్ఞాన వినిమయం కార్యక్రమాన్ని మరింత ఆకర్షణీయంగా, ప్రభావవంతంగా మార్చాయన్నారు. చంద్రప్రకాశ్ (సీఈవో అండ్ హెడ్ ఇన్క్యుబేషన్, ఆర్టీఐహెచ్) మాట్లాడుతూ కార్యక్రమం విజయవంతంగా ముగిసినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమం యువ వ్యవసాయ, స్టార్టప్, పరిశోధనా నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో ఎంతో ఉపయుక్తమని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, స్టార్టప్‌లు, ఆవిష్కర్తలు, వ్యవసాయం, కృత్రిమ మేధ, తయారీ, ఆహార ప్రాసెసింగ్, హెల్త్‌కేర్, విద్యా రంగాల నుండి ఫౌండర్లు, నూతన ఆవిష్కర్తలు పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమంలో కే చంద్రప్రకాశ్, హెడ్ ఇన్క్యుబేషన్ జీ సౌజన్య, లాబొరేటరీ అండ్ టెస్టింగ్ హెడ్, ఆర్టీఐహెచ్ పాల్గొని తమ నైపుణ్యాలు, పరిజ్ఞానాన్ని పంచుకున్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## కాకినాడ జేఎన్టీయూ నాగవల్లి లేడీస్ హాస్టల్ విద్యార్థిని అరుణ ఆత్మహత్యపై సమగ్ర దర్యాప్తు చేయాలి

**పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ**

**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 16..** జవహర్ లాల్ నెహ్రూ టెక్నికల్ యూనివర్శిటి కాకినాడ నాగవల్లి అమ్మాయిల హాస్టల్‌లో శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం పాలసింగి గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం విద్యార్థిని ఏ. అరుణ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన తీవ్ర విషాదకరమని ప్రోగ్రెస్సివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ (పీడీఎస్‌యూ) రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ పేర్కొన్నారు. ఈ ఘటన పట్ల పీడీఎస్‌యూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, విద్యార్థిని ఆత్మహత్యకు దారితీసిన కారణాలపై పూర్తి స్థాయి, పారదర్శకమైన మరియు నిష్పక్షపాత దర్యాప్తు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఘటనకు సంబంధించిన అన్ని కోణాలను పరిశీలించి, ఎవరి నిర్లక్ష్యం లేదా వేధింపులు కారణమైతే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. యూనివర్సిటీ హాస్టల్‌లలో మౌలిక సదుపాయాల లోపాలు, పర్యవేక్షణలో నిర్లక్ష్యం వంటి అంశాలు ఉంటే వాటిని తక్షణమే సరిదిద్దాలని పీడీఎస్‌యూ డిమాండ్ చేసింది. ముఖ్యంగా అమ్మాయిల హాస్టల్‌లలో రెసిడెన్షియల్ వార్డెన్లను వెంటనే నియమించి, విద్యార్థినుల భద్రతను పటిష్టం చేయాలని కోరింది. హాస్టల్‌లలో సమగ్ర పర్యవేక్షణ వ్యవస్థ, కౌన్సిలింగ్ సదుపాయాలు, అత్యవసర సహాయక హెల్ప్‌లైన్లను ఏర్పాటు చేయడం ద్వారా ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా నివారించవచ్చని పేర్కొంది. విద్యార్థుల భద్రత మరియు సంక్షేమం విషయంలో యూనివర్సిటీ యాజమాన్యం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని బి. సిద్ధూ ప్రభుత్వాన్ని కోరారు.

## నేడు మోడల్ కెరీర్ సెంటర్లో జాబ్ మేళా

- **నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు**
- **జిల్లా ఉపాధి అధికారి కే హరీష్ చంద్ర ప్రసాద్**
- **జిల్లా నైపుణ్యాధికారి వీడీజీ మురళి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 16:** తూర్పు గోదావరి జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజమహేంద్రవరం అర్బన్ నియోజకవర్గంలోని మోడల్ కెరీర్ సెంటర్ ప్రాంగణంలో నేటి (మంగళవారం) ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కే హరీష్ చంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో ఠాగూర్ లాబ్స్, ఎస్ బీఐ ప్రెమెంట్స్, పేటీఎం, ఇన్నోవా సోర్స్ కంపెనీలోని పలు రకాల పోస్టుల భర్తీ కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడనున్నాయని ఆయన తెలిపారు. టెన్త్ ఐటీఐ, డిప్లొమా, నుండి ఏదైనా డిగ్రీ పూర్తిచేసిన, అనుభవం ఉన్న లేదా ఆసక్తి గల 19 నుండి 35 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని వివరించారు. ఎంపికైన వారికి తక్షణమే ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఆసక్తి గల అభ్యర్థుల తమ రెజ్యూమ్, ఆధార్, సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో సిద్ధంగా మేళాకు హాజరు కావాలని సూచించారు.

మరిన్ని వివరాలకు 95332 21189 నంబర్‌ను సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్, జిల్లా నైపుణ్యాదికారి వీడీజీ మురళి తెలిపారు.

## కొవ్వాడలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

- **మల్లికార్జున స్వామి వారికి విశేష అభిషేకాలు**

**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 16..** అత్యంత



పవిత్రమైన మహాశివరాత్రి పర్వదిన వేడుకలు కాకినాడ రూరల్ మండలంలో ఘనంగా జరిగాయి. ఆదివారం తెల్లవారుజాము నుంచి శివాలయాల్లో భక్తులు పోటెత్తారు. మండల పరిధిలోని కొవ్వాడ శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయంలో అర్చకులు సాయి నేతృత్వంలో వేద పండితుల బృందం స్వామివారికి విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. లింగోద్భవ కాలంలో స్వామివారికి విశేష అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

# జొన్నాడ- కాకినాడ రహదారికి మహర్దశ

- **విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ప్రభుత్వం - ఆలమూరు, వేళంగి, కరపలలో బైపాస్ రహదారులు**
- **ఏడు కి.మీ. తగ్గనున్న దూరా భారం - రహదారి నిర్మాణానికి రూ.425 కోట్లు**
- **168.44 ఎకరాల భూసేకరణ - భూసేకరణ, విద్యుత్తు లైన్లకు రూ.289 కోట్లు - మూడు జిల్లాలకు ప్రయోజనం**




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 16:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ 216ఏ నాలుగు లైన్ల జాతీయ రహదారి నుంచి కాకినాడ 216 హైవే వరకూ అర్ అండ్ బీ రహదారి విస్తరణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వం, ప్రైవేటు, పార్ట్నర్ షిప్ (పీపీపీ) విధానంలో ఈ రహదారి విస్తరణకు ఏడాదిన్నర క్రితమే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు మధ్యప్రదేశ్‌కు చెందిన ఎల్ఎన్ మాలవ్య అనే సర్వే సంస్థకు బాధ్యతలు అప్పగించింది. గతేడాది మే నుంచి నవంబరు వరకు వివిధ రూపాలలో సర్వే చేపట్టారు. ప్రస్తుతం అనేక మెలికలు తిరుగుతూ గ్రామాలు మీదుగా ఈ రహదారి ఉంది. కాకినాడ నుంచి జొన్నాడ జాతీయ రహదారికి రావాలంటే అష్ట కష్టాలు పడాల్సి వస్తోంది. ముఖ్యంగా ఆలమూరు, మండపేట, వేళంగి, కరప ప్రాంతాలను దాటడం పెద్ద సాహసంగా ఉంటోంది. అలాగే దూర భారం కూడా అధికం. దీనిపై సమగ్ర సర్వే చేపట్టారు. దూర భారాన్ని తగ్గించడానికి అనేక గ్రామాలకు బైపాస్ నిర్మాణం చేపట్టాలని ఈ సర్వే నివేదిక ఇచ్చింది. ప్రస్తుతం 51 కిలో మీటర్ల దూరం ఉన్న ఈ రోడ్డు విస్తరణ అనంతరం 43 కిలో మీటర్ల కు తగ్గనుంది. అంటే హైదరాబాదు, విజయవాడ నుంచి బస్సులు, కార్లు వంటి వాహనాలు ఎంతో సులువుగా గమ్యం చేరుకోవచ్చు. ఈ రహదారి నిర్మాణానికి 168.44 ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉంది.

**ఆలమూరు బైపాస్ రోడ్డు ఇలా..**

జొన్నాడ-కాకినాడ రహదారిలో అత్యంత కష్టమైన ప్రయాణం మండల కేంద్రమైన ఆలమూరులో ఉంటుంది. అనేక మలుపులు తిరుగుతూ ఉండే ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. అలాంటి ఈ రహదారికి పూర్తిగా బైపాస్ రానుంది. జొన్నాడ రహదారి నుంచి నేరుగా పంట పొలాల మధ్య నుంచి గుమ్మిలేరు సమీపంలో ఓఎన్జీసీ సెంటర్ వద్ద కలుస్తుంది. ఇక జొన్నాడ, ఆలమూరు, కొత్తూరు సెంటర్లో ఎలాంటి ఆక్రమణలు, ప్రవేటు షాపులు,ఇల్లు వంటివి తొలగించాల్సిన అవసరం ఉండదు. అసలు అటు వైపునకే రోడ్డు వెళ్ళదు. జొన్నాడ సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం నుంచి పొలాల మీదుగా పెనికేరు రోడ్డు క్రాస్ చేసుకుని గుమ్ములేరు సమీపానికి చేరుతుంది. వాస్తవానికి ఈ రహదారి 5.230 కిలో మీటర్లు దూరం ఉండగా ఈ బైపాస్ వల్ల కేవలం 4.060 కిలో మీటర్లకు తగ్గిపోతుంది అంటే జొన్నాడ గుమ్మిలేరు మధ్య దూరం 1.7 కిలోమీటర్లు తగ్గనుంది. ఈ రోడ్డు ద్వారా ఆలమూరు, కొత్తూరు సెంటర్లు ఊపిరి పీల్చుకుంటాయి. వాహనాల తాకిడి గణనీయంగా తగ్గిపోతుంది. అలాగే జొన్నాడ నుంచి గుమ్మిలేరు వరకు పంట పొలాల మధ్య రహదారి వెళ్లటం వల్ల ఆ ప్రాంత భూముల ధరలు విపరీతంగా పెరిగిపోతాయి. రైస్ మిల్లు, ఇతర పరిశ్రమలు ఏర్పాటుకు ఈ రహదారి ఎంతో దోహదపడనుంది. నాలుగు లైన్లు కాకపోయినా విశాలమైన రెండు లైన్ల నూతన రహదారి రానుంది. తొలుత మండపేట తూర్పు వైపునకు కూడా బైపాస్ వస్తుందని భావించినప్పటికీ వ్యయం మరింత పెరిగిపోతుండడంతో ఆ నిర్ణయాన్ని మార్చుకున్నారు. కాకపోతే వేళంగి, కరప లకు కూడా బైపాస్ రోడ్ల నిర్మాణం చేపడతారు. వేళంగి 6.300 కిలో మీటర్ల దూరం ఉండే ప్రాంతానికి బైపాస్ రోడ్డు ద్వారా 5.800కు తగ్గిస్తారు. అంటే ఆ వేలంగి గ్రామంతో సంబంధం లేకుండా పొలాల్లో రోడ్డు నిర్మాణం చేపడతారు. అలాగే కరప కూడా వెళ్లాల్సిన అవసరం లేకుండా ఈ బైపాస్ రోడ్డు నిర్మిస్తారు. అయితే ఇక్కడ 4.700 కిలో మీటర్లు ప్రాంతాన్ని ఈ బైపాస్ రోడ్డు వల్ల కాస్త పెరుగుతుంది. అయిదు కిలోమీటర్ల దూరం అవుతుంది. ఎందుకంటే అక్కడ భవిష్యత్తుకు అనుకూలంగా నిర్మాణం చేపడుతున్నారు. అందు వల్ల అక్కడ 300 మీటర్లు దూరం పెరుగుతుంది. మొత్తానికి ఈ మూడు బైపాస్ లో 16.230 కిలోమీటర్ల నుంచి 14.860 కిలోమీటర్లకు తగ్గుతుంది.

**భూ సేకరణకు, ఇతర ఖర్చులు రూ. 289 కోట్లు**

జొన్నాడ-కాకినాడ మధ్య కొత్తగా విస్తరించే రోడ్డుకు అవసరమైన భూసేకరణ, విద్యుత్తు లైన్లు మార్పు వంటి వాటికి రాష్ట్ర ప్రభుత్వం రూ.289 కోట్లు చెల్లించడానికి ఆమోదం తెలిపింది.. రాష్ట్ర ప్రభుత్వం ఈ భూసేకరణ పూర్తి చేసిన తర్వాత పీపీపీ విధానంలో కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణం చేపడతారు. ఈ రోడ్డు నిర్మాణ పూర్తయిన తర్వాత ఆ కాంట్రాక్టర్ టోల్ గేట్ ఏర్పాటు చేసుకుంటారు. ఈ రోడ్డు నిర్మాణం రూ.425 కోట్లు ప్రవేటు సంస్థ ఖర్చు పెడుతుంది. అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, కాకినాడ ఈ మూడు జిల్లాలను కలిపే ఈ జొన్నాడ-కాకినాడ రోడ్డు విస్తరణ పూర్తయితే భవిష్యత్తు తరాలకు కూడా మెరుగైన రవాణా సదుపాయం అందుబాటులోకి వస్తుందని చెప్పవచ్చు.

## పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు (తూర్పు గోదావరి జిల్లా ప్రతినిధి) మనసులో మాట, ఫిబ్రవరి 16:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలు నియోజకవర్గంలోని పలు శివాలయాలను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిడదవోలు రూరల్ మండలం కాటకోటేశ్వరం గ్రామంలో వెలసిన శ్రీ ఉమా కాటకోటేశ్వర లింగేశ్వర స్వామి వారిని మంత్రి దుర్గేష్, ఆయన తనయుడు డాక్టర్ కందుల కృష్ణ తేజతో కలసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారికి మంత్రి దుర్గేష్ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి దేవుడికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అంతకు ముందు నిడదవోలు పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వరీ సహిత గోలింగేశ్వర స్వామి వారి ఆలయం, శ్రీ బాలా త్రిపురసుందరీ సహిత శ్రీ సోమేశ్వర స్వామి వారి ఆలయాలను మంత్రి దుర్గేష్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉండ్రాజవరం మండలంలోని మోర్తలో వెలసిన శ్రీ పార్వతీ సమేత శ్రీ గౌరీ ఈశ్వర స్వామి దేవస్థానం, పెరవలి మండలం తీపర్రులోని శ్రీ నరేంద్ర స్వామి దేవస్థానం, అన్నవరప్పాడులోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో, శ్రీ ఉమా విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో ఏర్పాటు చేసిన అంబికా సమేత స్పటిక లింగరూప ఉమామహేశ్వర స్వామి వారి కోనేటి ఆలయాన్ని దర్శించారు. స్పటిక లింగ రూప దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్పర్శ దర్శనం లో భాగంగా స్వామి వారిని దర్శించి స్పర్శించారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆ పరమశివుడిని ప్రార్థించానన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని, ముఖ్యంగా నిడదవోలు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా నిలవాలని కోరుకున్నానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ భక్తులతో ఆత్మీయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

## మగసాని తిప్పలో కాలభైరవ స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు



**ముమ్మిడివరం (మనసులో మాట ) ఫిబ్రవరి 16.** కాట్రేనికోన మండలంలో తీర ప్రాంత మత్స్యకార గ్రామం మగసాని తిప్ప లో మహాశివరాత్రి సందర్భంగా కాలభైరవ స్వామిని ముమ్మిడివరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఆదివారం తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద ఎత్తున సముద్ర స్నానాన్ని ఆచరించి కాలభైరవ స్వామిని దర్శించుకున్నారు. బ్రహ్మ సమేధ్యం పరిధిలోని మగసాని తిప్ప మత్స్యకార గ్రామంలో స్వయంభుగా వెలసిన కాలభైరవ స్వామి ని దర్శించుకోవడానికి భక్తులు పోటెత్తారు. వృద్ధ గౌతమి నదీపాయల మధ్య గంటలు తరబడి పడవలపై ప్రయాణించిన భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. కాలభైరవ స్వామిని దర్శించుకోవడానికి రాష్ట్రం నలుమూలల నుండి, ఆయా జిల్లాల నుండి భక్తులు కాట్రేనికోన మండలం బ్రహ్మ సమేధ్యం వద్ద నుండి, జి మూలపాలెం రేవు నుండి, యానాం నుండి మన బోర్డులపై ప్రయాణించి మనశాంతిప్ప చేరుకున్నారు. అక్కడ నుండి సముద్ర స్నానం ఆచరించి స్వామివారిని దర్శించు కున్న భక్తులు ఆలయ ప్రాంగణ ంలో జాగారం చేయడం ఎన్నో ఏళ్లుగా ఆచారంగా వస్తుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. నూతన వధూవరులు, సంతానం లేని వారు నిష్ఠతో కాలభైరవ స్వామిని తలసుకుంటారని పెద్దలు తెలిపారు. ఆలయ కమిటీ భక్తుల సౌకర్యార్థం అనేక సేవా కార్యక్రమాలు, అన్నప్రసాదం, పలు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంఘాని వెంకటేష్, పెమ్మాడి వెంకటేష్, భైరవ స్వామి, ఓలేటి శ్రీను, సంగాని జాను, సంఘాని రాంబాబు, సంఘాని వీరబాబు తోపాటు గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భైరవపాలెం కాలభైరవుడిని దర్శించుకున్న తోట, మల్లాడి

**యానాం (మనసులో మాట) ఫిబ్రవరి 16:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రసిద్ధిగాంచిన భైరవపాలెం కాలభైరవ స్వామిని పుదుచ్చేరి ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, యానం ప్రజానాయకుడు తోటరాజు తదితరులు దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి తీర్థ మహోత్సవానికి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో కర్రి పేర్రాజు, పెసింగి బాబి, మల్లాడి దాసు, తోట శ్రీను, పెమ్మడి కాయరాజు, కాచర్ల శ్రీనివాసరావు, కృష్ణ, బిక్కు తదితరులు స్వామివారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.





## వీరభద్రరాజును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శేషారావు

**నిడదవోలు (మనసులో మాట), ఫిబ్రవరి 16:** నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం సత్యవాడ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరభద్ర రాజు తండ్రి సత్యనారాయణ రాజు ఇటీవల మరణించారు .ఈ సందర్భంగా సత్యవాడ గ్రామం నందు కుటుంబ సభ్యులను ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, నిడదవోలు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ, సత్యవాడ గ్రామ ఉప సర్పంచ్ పీ ప్రసాద్ రాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పది పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి

**- ఎంఈఓ**



**సామర్లకోట (మనసులో మాట) ఫిబ్రవరి 17;** ఏకాగ్రత, ఆత్మవిశ్వాసంతో పది పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని సామర్లకోట మండల విద్యాశాఖ అధికారిని నిమ్మకాయల లక్ష్మీ తులసి కోరారు. పదవ తరగతి విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 100 రోజుల ప్రణాళిక అమలుపై సోమవారం బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ పాఠశాలలో తనిఖీలు నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రణాళికబద్ధంగా తరగతులను నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయి రామకృష్ణ వివరించారు. రానున్న నాలుగు వారాలు విద్యార్థులకు ఉపాధ్యాయులకు అత్యంత కీలకమని, నూటికి నూరు శాతం ఫలితాలతో పాటు అత్యుత్తమ ర్యాంకులు సాధించేలా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్య ఉండాలని ఎంఈఓ లక్ష్మీ తులసి కోరారు. పదవతరగతి విద్యార్థులతో ఎంఈఓ ముఖాముఖి నిర్వహించారు. ఉపాధ్యాయులు శివకుమార్ లక్ష్మీ, దుర్గ, భవిత, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివరాత్రి ఆలయ నృత్యోత్సవం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 16:** శ్రీ నటరాజ పీఠంలో నర్తనయోగి డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ ఆచార్యత్వంలో 43వ మహా శివరాత్రి నృత్యోత్సవం శైవాగమ శాస్త్ర రీతిలో వైభవంగా జరిగింది. విశేష సంఖ్యలో నటరాజ నృత్య నికేతన్ విద్యార్థుల తల్లిదండ్రులు, నృత్య విద్యార్థినీ, విద్యార్థులు, సప్పా అభిమానులు పాల్గొని శ్రీ నటరాజేశ్వరునికి శ్రీ లింగమూర్తికి, మధు, క్షీర, నారికేళ జలాలతో, పంచామృతాలతో స్వయంగా అభిషేకాలు చేసుకున్నారు. తీపి పదార్థాలు, పండ్లు, ఫలాలతో నివేదనలు చేశారు. అనంతరం నాట్యాచార్య సప్పా శిష్యులు శైవాగమ రీతిలో వినాయక స్తోత్రం, శివకైవారం, శ్రీశైల శబ్ధం, శ్రీ చిదంబర నటరాజ కౌతం, శివ పంచాక్షరీ వంటి ప్రాచీన హైందవ ఆలయ ఆగమ నృత్యారాధనం చేశారు. సప్పా దుర్గా ప్రసాద్ వేద మంత్రోచ్చారణలతో అభిషేకాలు నిర్వర్తించారు. అనంతరం అందరికీ ప్రసాదాలు పంచారు. నటరాజ నృత్య నికేతన్ తల్లిదండ్రుల సంఘ అధ్యక్షుడు రాజేష్ ఖన్నా, కార్యదర్శి డీ శ్రీనివాస్, డాక్టర్లు కవిత, సుష్మ, నరేంద్ర చౌదరి, దిలీప్ చౌదరి, పోలీస్ అధికారి సత్యనారాయణ, కుమార్ తదితరులు సకుటుంబంగా అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు పలువురు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధితో పేదలకు ఆర్థిక భరోసా

**- ఎం పి తంగేళ్ళ ఉదయ్ శ్రీనివాస్**



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 16..** ఆర్థిక సమస్యలతో వైద్య సహాయం భారంగా మారిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసా ఇస్తుందని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన కాకినాడ క్యాంప్ కార్యాలయంలో కాకినాడ జిల్లాలో వివిధ గ్రామాలకు చెందిన ఏడుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.3,46, 961 విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటుందని, పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా వైద్యం అందించడంతోపాటు, ముఖ్యమంత్రి సహాయనిధి అందించి అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# చేనేత గర్జనను జయప్రదం చేయండి

**- ఈ నెల 22న మంగళగిరిలో**
**- ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నేత నల్ల రామారావు**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 16:** మంగళగిరిలో ఈ నెల 22న నిర్వహించతలపెట్టిన చేనేత గర్జనను జయప్రదం చేయాల్సిందిగా ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నేత నల్ల రామారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం చేనేత వర్గానికి ఇచ్చిన హామీలను అమలు పరచడానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించక పోవటం పట్ల నిరసన వ్యక్తం చేశారు. నేతన్న భరోసా కింద ఇస్తానన్న సంవత్సరానికి రూ.25 వేలు హామీను గాని, జీఎస్టీ చేనేతపై రద్దు చేస్తామని ఇచ్చిన హామీ గాని, సొసైటీలకు ఇవ్వాల్సిన బాకీలు తీర్చడానికి.. రూ.3.32 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్లో కనీసంలో కనీసం 1000 కోట్లు కేటాయించి ఆదుకున్నా 30 లక్షల మంది చేనేత కార్మికులు ఉపాధి పొందడానికి అవకాశం ఏర్పడేదన్నారు. చేనేత రంగం పట్ల, చేనేత కార్మికుల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యాన్ని చేనేత కులాలు అందరూ నిరసించాలన్నారు. చేనేత సహకార సంఘాల నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో ఈ నెల 22న మంగళగిరిలో నిర్వహించే చేనేత గర్జన ద్వారా ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా సమైక్యంగా తరలి రావాలన్నారు. మన ఐక్యత చాటి చెప్పాలని, ప్రభుత్వం మనకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలనే డిమాండ్లతో పోరాటాలకు సిద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నేత నల్ల రామారావు ఆ ప్రకటన లో పిలుపునిచ్చారు.

# 20 నుంచి ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

**- రాజమహేద్రవరం అర్బన్ రేంజ్ డీఐ దిలీప్ కుమార్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 16:** విద్యా హక్కు చట్టం 2009, సెక్షన్ 12 (1)సీ ప్రకారం 2026-27 విద్యా సంవత్సరానికి ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం ఉచిత కోటా సీట్ల ప్రవేశాలకు సమగ్ర శిక్షా అభి యాన్ ద్వారా షెడ్యూల్ విడుదలయిందని అర్బన్ రేంజ్ డీఐ బీ దిలీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటవ తరగతిలో ప్రవేశానికి ఈ నెల 20 నుంచి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. https://cse.ap.gov.in వెబ్ సైట్ ద్వారాగాని, గ్రామ, వార్డు సచివాలయాలు, మండల విద్యా వనరుల కేంద్రం, సంబంధిత పాఠశాల నుంచి దరఖాస్తులు సమర్పించవచ్చన్నారు. రాష్ట్ర సిలబస్ పాఠశాలల్లో జరిగే ఈ ప్రవేశాలకు అభ్యర్థి 2020 జూన్ 2 నుంచి 2021 మే 31 మధ్య జన్మించి ఉండాలన్నారు.

**షెడ్యూల్..**

ఈ నెల 7 నుంచి 16 వరకు ప్రైవేటు పాఠశాలలు వివరాలను వెబ్ సైట్లో నమోదు చేయాలన్నారు. ఈ నెల 20 నుంచి మార్చి 10 వరకు విద్యార్థుల ఆన్ లైన్ వివరాల నమోదుచేయాలని, మార్చి 17న గ్రామ, వార్డు సచివాలయాల డేటా ఆధారంగా ప్రవేశాలకు విద్యార్థుల అర్హత నిర్ధారణ చేస్తారని తెలిపారు. ఈ నెల 25న మొదటి విడత సీట్ల కేటాయింపు జరుగుతుందని, మార్చి 6 నుంచి ఏప్రిల్ 7వ తేదీ వరకు ప్రవేశాల ధ్రువీకరణ జరుగుతుందన్నారు. ఏప్రిల్ 12న రెండో విడత సీట్ల కేటాయింపు జరుగుతుందని, ఏప్రిల్ 13 నుంచి 23 వరకు పాఠశాలల ద్వారా విద్యార్థుల ప్రవేశాల ధ్రువీకరణ చేస్తారు. ఏమైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నంబరు 180042 58599 ద్వారా సంప్రదించవచ్చని అర్బన్ రేంజ్ డీఐ బీ దిలీప్ కుమార్ తెలిపారు.

# సంక్షోభంలో సంక్షేమ బడ్జెట్ బాగుంది

**- కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు**




**కాకినాడ ( మనసులో మాట )ఫిబ్రవరి 16..** 2026 - 27 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ చాలా ఆశ జనకంగా అన్ని వర్గాలకు, అన్ని శాఖలకు సమతుల్యం అందించేలా బడ్జెక్టు ప్రకటించడం పట్ల కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) సంతోషం వ్యక్తం చేసారు . ఇది ఎంతో ప్రజాహిత బడ్జెట్ అని వ్యాఖ్యానించారు. సోమవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో విలేకరులతో వనమాడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వనమాడి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం పాలనలో అభివృద్ధి వదిలి అవినీతి, అరాచక పాలన అందించారని అందువల్ల రాష్ట్రం అప్పుల పాలు అయిందన్నారు. దీంతో ప్రజలు మేల్కొని 2024లో తమ టీడీపీ కూటమి ప్రభుత్వానికి అధికారం అప్పగించారన్నారు. రాష్ట్ర అభివృద్ధి పరిచే విధంగా సీఎం చంద్రబాబు రూపకల్పన చేశారన్నారు. బడ్జెట్ విమర్శించే వైసీపీ నాయకులకు పాత్రికేయుల సమావేశంలో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నారా అని వనమాడి ప్రశ్నించారు. రైతు సంక్షేమం అభివృద్ధి వంటివాటికీ సమాన ప్రాధాన్యత, పోలవరం, రాజధాని ఎయిర్పోర్ట్ వంటి పనులను వేగవంతం చేసేందుకు ఈ బడ్జెట్ ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. 2047కి బడ్జెట్ రూపకల్పన చేసి రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళికలు సీఎం చంద్రబాబు రచించార న్నారు. ఇది మంచి ప్రభుత్వం బడ్జెట్ చాలా బాగుందని కొండ బాబు చెప్పారు. ఎమ్మెల్సీ పేరాబత్తు ల రాజశేఖర్ మాట్లాడుతూ ఈ బడ్జెట్ 3కోట్ల 32 లక్షల 205 వందల కోట్లతో ప్రకటన చేయగా వ్యవసాయం, నీటి పారుదల, విద్య, ఆరోగ్య రంగాలకు అధిక నిధులను కేటాయించారన్నారు. ఇంకా ఎన్నో వివిధ శాఖలకు సమతుల్యతగా నిధులను కేటాయించారని అలాగే త్వరలోనే ఆలస్యం అవుతున్న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని రాజశేఖర్ చెప్పారు. టీడీపీ నాయకులు మల్లిపూడి వీరు, బలసాడి రంగారావు, తుమ్మల రమేష్, గదుల సాయిబాబా, ఒమ్మి బాలాజీ, చింతా పేర్రాజు, చింతలపూడి రవి, షేక్ రహీం, పలివెల రవి అనంత కుమార్ పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ గోడపత్రిక ఆవిష్కరణ

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె.నర నరసింహ నాయక్**



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 16..** జాతీయ నులిపుగుగల నివారణా కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జె. నరశింహా నాయక్ అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వారి కార్యాలయం, కాకినాడ నందు జాతీయ నులిపుగుగల నివారణా కార్యక్రమం పై గోడపత్రికను ఆవిష్కరణ చేసినారు.ఈ కార్యక్రమంనకు కమిషనర్, కుటుంబ సంక్షేమ శాఖ, మంగళగిరి నుండి నోడల్ ఆఫీసర్ గా వచ్చిన జాయింట్ డైరెక్టర్ డా. జె. మల్లేశ్వరి వారు మాట్లాడుతూ జిల్లాలో వున్న ప్రైమరీ హెల్త్ సెంటర్లు,అంగన్వాడీ సెంటర్లు,స్కూల్స్ మరియు కళాశాలలో గోడపత్రికలు ప్రదర్శించి అవగాహన కల్పించడంతో పాటు జిల్లాలో ప్రజలందరూ వారి పిల్లలకు అనగా 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాలు వయస్సుగల వారికి ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం ద్వారా రక్తహీనత నుండి కాపాడు కోవచ్చునని ,సమీప అంగన్వాడీ కేంద్రాలలో అన్నీ పాఠశాలలు,జూనియర్ కళాశాలలు, ఐటిఐ, పాలిటెక్నిక్,నర్సింగ్,మొదటి సంవత్సరం చదువుతున్న డిగ్రీ , ఇంజనీరింగ్ మరియు మెడికల్ కళాశాలల విధ్యార్ధిని విధ్యార్ధులకు మరియు పాఠశాలకు వెళ్లని పిల్లలకు కూడా నులిపురుగుల మాత్రలను ఉచితంగా ఇవ్వబడుననని తెలియ చేశారు. 1-2 సంవత్సరములు గల పిల్లలకు సగం మాత్ర మరియు 2-19 సంవత్సరముల గల పిల్లలకు ఒక మాత్రను వేసుకోవాలని సూచించారు.1-5 సంవత్సరము లు గల పిల్లలకు మాత్రను నీటిలో పొడిచేసి ఇవ్వాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జె. నరశింహా నాయక్ మాట్లాడుతూ రేపు జరగబోవు కార్యక్రమాన్ని జిల్లాలో గల వైద్యులు మరియు పారామెడికల్ సిబ్బంది అందరూ లైన్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో నూటికి నూరు శాతం అమలు అయ్యేలాగా కృషి చెయ్యాలని ఆదేశించారు. 4,077 ఇన్స్టిట్యూషన్స్ లో ఉన్న, 4,38,904 మంది పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు మింగిశీచుటకు లక్ష్యం నిర్దేశించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ డా. జె. మల్లేశ్వరి , జిల్లా ఇమ్మునైజేషన్ ఆఫీసర్ డా. కె.వి. సుబ్బరాజు, ఎన్.సి.డి. & ఆర్.బి.ఎస్.కె. డి.సి. డా. వి. అరుణ ,ఇన్ ఛార్జ్ డిస్ట్రిక్ట్ ఎపిడిమోలాజిస్ట్ డా. ప్రత్యూష, డిప్యూటీ డెమో కె. సూర్య చంద్ర రావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బూడిద శరత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 16:** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా పవిత్ర గోదావరి స్నానం ఆచరించడానికి వచ్చిన భక్తులకు ఆదివారం స్థానిక 32వ వార్డు జాంపేట వద్ద ఆ వార్డు వైసీపీ అధ్యక్షుడు, బీసీ యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శరత్ కుమార్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేశారు. సుమారు వెయ్యి మంది భక్తులకు వెజ్ బిర్యాని, మిల్ మేకర్, బంగాళ దుంప కూర వడ్డించారు. మంచినీరు, మజ్జిగ ప్యాకెట్ లు అందజేశారు. లోక్ సభ మాజీ సభ్యుడు, వైసీపీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్పర్సన్ మేడపాటి షర్మిళా రెడ్డి, సీటీఆర్ఐ భాస్కర్ లు పాల్గొని అన్న వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి శరత్ కుమార్ సేవలను అభినందించారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ మాట్లాడుతూ గత ఐదేళ్ళుగా మహా శివరాత్రి భక్తులకు వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జగదీష్, రాము, పాలూరి శ్రీను, రవి, చామర్తి శశిధర్ కుమార్, విజయలక్ష్మి, షణ్ముఖ్, కటకం రాజేశ్వరరావు, ప్రసాద తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఒక మానసిక రోగి

**- హిందూ పదాన్ని వక్రీకరించిన ఉదేశ్యం వెనుక కుట్ర కోణం వుంది - మత కలహాలు సృష్టించటమే ఆర్ఎస్ఎస్ రాజకీయ ఉద్దేశ్యం**
**- భారత్ లో మరో గోద్ర అల్లర్లకు ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తుందా?! - ఆర్పీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ సందేహం**



**రాజమహేద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 16:** బ్రిటిష్ వాళ్లకు ఊడిగం చేసిన ఆర్ఎస్ఎస్ నేడు ముసుగు వేసుకున్న హిందూ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పీసీ) ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పార్టీ వారాంతపు సమావేశంలో ఆర్పీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ నేరుగా విమర్శించారు. హిందూ పదంను వక్రీకరించి మాట్లాడుతున్న

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అఖండ హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. ఒక శతాబ్ద కాలం పైబడి హిందూ ధర్మ రక్షకులుగా ముసుగు ధరించి హిందూ ధర్మాన్ని , భక్తులను పచ్చిగా మోసం చేస్తూనే వున్నారన్నారు. ఎంత హిందూ ముసుగు వేసుకున్నా లోనున్న హిందూ వ్యతిరేక స్వభావం మోహన్ భగవత్ నోటి నుండి వచ్చిందన్నారు. హిందూ ధర్మం యొక్క మూలాలు, పవిత్రత, ఆ శక్తి ఈ ముసుగు హిందూ ఆర్ఎస్ఎస్ వాళ్లకు తెలియదని మోహన్ భగవత్ మాటల ద్వారా నేడు ప్రపంచానికి అర్థం అవుతోందన్నారు. మోహన్ భగవత్ పవిత్ర హిందూ పదంపై విషం కక్కిన ఘటనను ఆర్ఎస్ఎస్ గానీ వాటి అనుబంధ సంస్థలు గానీ నేటి వరకూ ఖండించక పోవటాన్ని బట్టి వీరు హిందూ రక్షకులు కారు.. భక్షకులు అనే నిజం నేడు యావత్ మానవ సమాజానికి అర్థం అవుతోందని ఆయన వ్యాఖ్యానించారు.

ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ హిందూ పదాన్ని ఉద్దేశ్యపూర్వకమైన కుట్ర కోణంతోనే వక్రీకరించారన్నారు. హిందూ అనే ఒక పవిత్ర పదాన్ని అడ్డుపెట్టుకుని దశబ్దాలుగా మోహన్ భగవత్ వంటి ఎందరికో ఒక చిరునామా దక్కిందన్నారు. నేడు హిందూ పదాన్ని వక్రీకరిస్తూ ప్రకటనలు చేయటం ఆర్ఎస్ఎస్ కే చెల్లిందన్నారు. మోహన్ భగవత్ చేసిన ప్రకటన కారణంగా కొంత మంది మత ఉన్మాద శక్తులు హిందూ పదాన్ని కామెంట్స్ చేస్తున్నారు. ఈ పరిస్థితులు మత ఘర్షణలు పెరగటానికి కారణం కావొచ్చన్నారు. ఇప్పటి వరకూ మోహన్ భగవత్ చేసిన కామెంట్ ను ఆర్ఎస్ఎస్ వారు నేటి వరకూ ఖండించకుండా కబోదులుగా మారారన్నారు.

ఆర్ఎస్ఎస్ వక్ర బుద్ధికి ఇది తర్కాణం అన్నారు. భారత దేశంలో ఆర్ఎస్ఎస్ మూలాలు హిందూ ధర్మానికి భద్రతకు పెనుప్రమాదంగా మారే పరిస్థితులు వున్నాయని, ఆర్ఎస్ఎస్ ను పూర్తిగా నిషేధించి మత సామరస్యానికి తోడ్పాటుగా నిలవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మోహన్ భగవత్ హిందూ పదంపై చేసిన విషపు మాట వెనుక మత కలహాలు ప్రేరేపించే గూడార్థం వుందన్నారు. ఒకప్పుడు హిందూ, ముస్లిమ్స్ మధ్య చిచ్చుపెట్టి మత కలహాలకు ఆజ్యం పోశారన్నారు. నేడు క్రిష్టియన్, హిందువుల మధ్య మత ఘర్షణలు ప్రేరేపించే విధంగా కుట్రలు చేస్తున్నట్టుగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. హిందూ ధర్మం ఎప్పుడూ శత్రువు నుండి కాపాడుకోవటానికి మాత్రమే యుద్ధం చేస్తుందని, మోసం ఎప్పుడూ చేయదన్నారు. హిందూ ధర్మం ఎప్పుడూ ప్రాణం పోస్తుందన్నారు. మతం రంగు ఎప్పుడూ ప్రాణం తీస్తుందని, అది ఏ మతమైనా అంతేనన్నారు. భారత దేశం ఒక లౌకిక దేశమని, మత పరమైన దేశం కాదన్నారు. కొంతమంది మతోన్మాదులు సెక్యులర్ హిందువులు అంటూ హేళనగా మాట్లాడుతూ మత వివాదాలకు అగ్గి రాజేస్తున్నారని, అఖండ భారత దేశంలో ప్రతి హిందువూ ఒక సెక్యులర్ అని మరవకండని సూచించారు. సెక్యులర్ అంటే తన ధర్మాన్ని కాపాడుకునే వాడు, ఇతర మత విశ్వాసాలను గౌరవించే వాడని అర్థం అన్నారు. హిందువు అంటేనే రక్షకుడని, భగవంతుడు మెచ్చేవాడని అర్థం అని ఆయన తెలిపారు.

భారత దేశంలో యువత కొన్ని చారిత్రక నిజాలను తెలుసుకునే సౌలభ్యం నేటి యువతరానికి అందుబాటులో వుందన్నారు.

ఆర్ఎస్ఎస్ వాడు బ్రిటీష్ వారికి ఊడిగంచేసి ఎందరో భారతీయ ఉద్యమ యోధుల మరణాలకు కారకులయ్యారని ఆరోపించారు. వీరు ఎన్నడూ స్వాతంత్ర్య పోరాట ఉద్యమంలో పాల్గొన్న చరిత్ర లేదన్నారు. నాడు బ్రిటీష్ వారి కోసం సేవలు చేసిన ఈ ఆర్ఎస్ఎస్ వారు దేశ భక్తులుగా ప్రచారం చేసుకోవటం దెయ్యాలు వేదాలు చెబుతున్నట్టుగా ఉంటోందన్నారు. మోహన్ భగవత్ హిందూ పదంపై చల్లిన కాలకూట విషం వెనుక ఒక రకమైన రాజకీయ కుట్ర దాగి వుందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని, మరో గోద్ర వంటి అల్లర్లకు ఆర్ఎస్ఎస్ పథక రచన చేస్తుందా.. అనే భయాలు భారతీయులను వెంటాడుతున్నాయని ఆర్పీసీ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సభకు ఆర్పీసీ నేత పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఆర్పీసీ నేతలు డీవీ రమణమూర్తి, సిమ్మా దుర్గారావు, దుద్దే సురేష్, వర్ధనపు శరత్ కుమార్, దుద్దే త్రినాద్, వాడపల్లి జ్యోతిష్, గుడ్ల దుర్గాప్రసాద్, వల్లి శ్రీనివాసరావు, యర్రా బాల మురళీ కృష్ణ, బసా సోనియా, మేకల కిరణ్ కళ్యాణ్, చల్లా సాంబశివరావు, మాసా అప్పాయమ్మ, చల్లా వంశీ, ఎస్ కే బాబీ తదితరులు పాల్గొన్నారు.



# తూర్పు గోదావరి జిల్లా స్పోర్ట్స్ వార్షిక క్యాలెండర్ విడుదల

**- జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్**

**రాజమహేద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 16:** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఆధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లా వార్షిక క్రీడా క్యాలెండర్2026ను సోమవారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ వైబమేఘా స్వరూప్ ఆవిష్కరించారు. జిల్లాలో క్రీడలను గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు విస్తరించేందుకు, యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించేందుకు ఈ క్యాలెండర్ ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. జిల్లాలో ఫిబ్రవరి నెలలో చదరంగం, సైక్లింగ్ పోటీలు ప్రారంభమవుతాయి. మార్చిలో మాస్టర్స్ అథ్లెటిక్స్, మాస్టర్స్ బ్యాడ్మింటన్, మాస్టర్స్ టెన్నిస్ పోటీలు నిర్వహించబడతాయి. ఏప్రిల్‌లో వాటర్ స్పోర్ట్స్, లాన్ టెన్నిస్ అండ్ సాఫ్ట్ టెన్నిస్, ఆర్చరీ పోటీలు జరగనున్నాయి. మే నెలలో ఫుట్‌బాల్, బీచ్ వాలీబాల్, అథ్లెటిక్స్, బాక్సింగ్ పోటీలు, జూన్‌లో వెయిట్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, హ్యాండ్‌బాల్ పోటీలు నిర్వహిస్తారు.

జూలై, ఆగస్టు నెలల్లో అమరావతి ఛాంపియన్‌షిప్ ఎన్ఎస్డీ2026 పోటీలు మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించబడతాయి. సెప్టెంబరులో వాలీబాల్, జిమ్నాస్టిక్స్, బ్యాడ్మింటన్ పోటీలు, అక్టోబరులో జూడో, హాకీ, బీచ్ ఫుట్‌బాల్ పోటీలు జరుగుతాయి. నవంబరులో ఖో-ఖో, కబడ్డీ, రైఫిల్ షూటింగ్, పారా అథ్లెటిక్స్, పారా స్విమ్మింగ్, పారా రైఫిల్ షూటింగ్ పోటీలు నిర్వహించనున్నారు. డిసెంబరులో బీచ్ హ్యాండ్‌బాల్, బీచ్ కబడ్డీ, బీచ్ సపక్తాక్రావ్, బాస్కెట్‌బాల్ పోటీలు నిర్వహించబడతాయి.

జిల్లాలోని క్రీడాకారులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటాలని జాయింట్ కలెక్టర్ ఆకాంక్షించారు. క్రీడలు శారీరిక దృఢత్వం మాత్రమే కాకుండా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా సాధికారిక అధికారి డీఎం ఎం శేషగిరి, జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కే వాసు దేవరావు, యోగా శిక్షకుడు నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# నేడు చలో విజయవాడను విజయవంతం చేయండి

**- యూటీఎఫ్ జిల్లా నేతల పిలుపు**



**రాజమహేద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 16:** ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండు చేస్తూ నేడు (17న) యూటీఎఫ్ చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈవీఎస్ఆర్ ప్రసాద్, ఏ షరీఫ్ ఆదివారం పిలుపునిచ్చారు. రాజమహేద్రవరం యూటీఎఫ్ కార్యాలయంలో ఈ మేరకు అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. యూటీఎఫ్ నేతలు మాట్లాడుతూ విజయవాడ ధర్నా చౌక్ లో మంగళవారం 20 వేల మంది ఉపాధ్యాయులతో ధర్నా సమావేశం జరుగుతుందన్నారు. ప్రభుత్వ వెంటనే పీఆర్సీ కమిషన్ వేయాలని, 29 శాతం ఐఆర్ ప్రకటించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు బకాయిలు వెంటనే చెల్లించాలని మెడికల్ కార్డులకు తక్షణ వైద్య సేవలు అన్ని రేట్లు చేయాలని డిమాండు చేశారు.

# సముద్రపు మొగలో మేటలువేసిన ఇసుకను తొలగించాలని మత్సకారులు, రైతుల మహాదర్నా




**ముమ్మిడివరం( మనసులో మాట ) ఫిబ్రవరి 16..** కాట్రేనికోన మండలం గచ్చకాయలపోర వద్ద కూనవరం స్ట్రెయిట్కట్ సముద్రపు మొగవద్ద వేసిన ఇసుకమేటలను తొలగించాలనిఅమలాపురం,ముమ్మిడివరం నియోజకవర్గాల మత్సకారులు, రైతులు సముద్రం మొగ తీరంలో ధర్నా చేపట్టారు. సముద్రం మొగ మూసుకుపోవడం వలన పది గ్రామాలకుచెందిన మత్సకారులకు జీవనోపాధి కరువై వలసబాట పడుతున్నారని, అలాగే పంటచేలు, పొలాలలో ముంపునీరు దిగేమార్గంలేక వేలాది ఎకరాల వరిచేలు, కొబ్బరితోటలు నాశనం అవుతున్నాయని అన్నారు. సమీప గ్రామాల మత్స్యకారులు ఉదయం నుండే సముద్రపు మొగవద్దకు సుమారు మూడువేలమంది చేరుకుని సమావేశం నిర్వహించారు. అనంతరం ర్యాలీగా గచ్చకాయలపోర చేరుకున్నారు.సుమారు 2,300 ఎకరాల పర్రభూమి ఉండగా దీనిలో సగభాగం ఆ బడాబాబులు ఆక్రమించుకుని త్రవ్విన చెరువులను ధ్వంశం చేయాలని డిమాండ్ చేసారు. పరభూమి లోకి సముద్రపు నీరు రాక ఎడారిని తలపించడంతో జీవనాధారం కోల్పోయిన మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మత్స్యకార రాష్ట్ర నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగిడి నాగేశ్వరరావు ఆయా గ్రామాల పెద్దలతో చర్చలు జరిపారు. అలాగే అధికార పార్టీ ప్రజా ప్రతినిధులైన ముమ్మిడివరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, అమలాపురం శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధురిల తో మాట్లాడి హామీ తీసుకున్నట్లు నాగిడి పేర్కొన్నారు. అలాగే జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర స్థాయి నాయకులతో సమస్య తీవ్రతను తెలియజేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల పెద్దలను ఒప్పించి తాత్కాలికంగా ధర్నా విరమింప చేసినట్లు నాగుడి నాగేశ్వరరావు మీడియాకు తెలిపారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## మహా కాళేశ్వరునికి ఎంపీ పురందేశ్వరి అభిషేకం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 16:** రాజమహేంద్రవరం గోదావరి నదీ తీరాన్న గౌతమీ ఘాట్ వద్ద గల మహాకాళేశ్వర స్వామిని సోమవారం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి దర్శించుకుని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఉజ్జయినిలో వలే మహా కాళేశ్వర స్వామికి భస్మాభిషేకం జరగడం ఈ ఆలయం ప్రత్యేకత. స్వామి వారికి ఎంపీ పురందేశ్వరి విశేష ద్రవ్యాలతో అభిషేకం చేశారు. ఆలయాన్ని ఆసక్తిగా తిలకించారు. అద్భుతంగా నిర్మించారని కొనియాడారు. తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో థాంక్యు లోకేష్ కార్యక్రమం నిర్వహించారు.

## మంత్రి లోకేష్ సారధ్యంలో విద్యావ్యవస్థ బలోపేతానికి కృషి

### లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన విద్యార్థులు






**తణుకు (మనసులో మాట) ఫిబ్రవరి 16..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పేద, మధ్య, దిగువ తరగతి వర్గాల విద్యార్థుల చదువులకు గత ప్రభుత్వం ఎన్నో ఆటంకాలు కలిగిస్తే ఇప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లించేందుకు జీవో జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులు, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలతో కలిసి సోమవారం తణుకులో మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేయటం జరిగింది. మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 20 నెలల కాలంలో రూ. 2800 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించగా, ఈ నెలలోనే రూ. 1200 కోట్లు చెల్లించడానికి జీవో ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులతో పాటు ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేగుళ్ల పట్టాభిరామయ్య కు మాజీ ఎంపీ చింతా అనురాధ పరామర్శ..



**మండపేట (మనసులో మాట ) ఫిబ్రవరి 16..** వైస్సార్సీపీ సీనియర్ నాయకుడు,జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు వేగుళ్ల పట్టాభిరామయ్యా చౌదరి అన్నయ్య కుమారుడు వేగుళ్ల వెంకట్రావు ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ సందర్భంగా సోమవారం మాజీ ఎంపీ చింతా అనురాధ మండపేట ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి,మెర్నిపాడు వైస్సార్సీపీ నాయకులు గారపాటి అశోక్ కుమార్,వైస్సార్సీపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లా వీరబాబు,వైస్సార్సీపీ నాయకుడు కురుపూడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎంపీ హరీష్ బాలయోగి



**అమలాపురం (మనసులోమాట) ఫిబ్రవరి 16:** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన కుటుంబ సభ్యులను సోమవారం అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడికుదురు గ్రామంలోని ఆల్ క్యాస్ట్ కాలనీలో గ్యాస్ సిలిండర్ పేలుడు వలన సుమారు 12 కుటుంబాలు వాళ్ళ ఇల్లు కోల్పోయారని ఘటన చాలా బాధాకరమైందన్నారు. విషయం తెలిసిన స్థానిక తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ వచ్చి ఆ కుటుంబాలని ఆదుకోవడం జరిగిందన్నారు. దీని గురించి స్థానిక ఎమ్మెల్యేలు గిడ్డి సత్యనారాయణ, దేవ వరప్రసాద్ లతో మాట్లాడటం జరిగిందని ఎంపి పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు స్థానికంగా ఉన్న సమస్యలు అన్నిటిని పరిశీలిస్తూ కుటుంబాలతోనే మాట్లాడి వాళ్ళకి పూర్తిగా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటూ వాళ్ళందరినీ ఆదుకుంటామని చెప్పడం జరుగుతుందన్నారు. కొన్ని కుటుంబాలకు స్థలాలు కేటాయించడం జరిగిందన్నారు. అధికారులు బాధ్యత తీసుకుంటూ ఎక్కడ ల్యాండ్ అవైలబిలిటీ ఉందో దాని ప్రకారం వీరందరికీ ఒకే చోట ఇండ్ల స్థలాలు ఇప్పించేవిధంగా చర్యలు తీసుకుంటానని ఎంపి తెలియజేశారు. ఈవిషయంపై నేను స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. అదే విధంగా బాధితులకు ప్రస్తుతానికి టెంపరరీగా స్కూల్ బిల్డింగ్ లోనే వారికి షెల్టర్స్ కేటాయిస్తున్నారు. దీంతో పాటు ప్రతి రోజు కూడా వీరికి కావలసిన భోజనం ఏర్పాటు నిత్యావసర వస్తువులను సమకూర్చడానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం బాధ్యత వహిస్తుందని ఎంపి తెలిపారు. బాధితులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా వారిని ఆదుకోవడం, అలాగే బాధిత కుటుంబ సభ్యులు కానీ వాళ్ళందరిని ఆదుకుంటామన్నారు. అనంతరం బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువుల ఉ, దుప్పట్లు, సామాన్లను ఎంపీ హరీష్ బాలయోగి చేతుల మీదుగా అందజేశారు.

## స్వయం ఉపాధి పథకం కింద ఇస్త్రీబండి బహూకరణ




**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 16..** కాకినాడ దేవాలయం వీధిలోని బాదం బాలకృష్ణ స్వగృహములో లయన్స్ క్లబ్, కాకినాడ మైత్రి తరఫున ఇస్త్రీ పని చేస్తూ జీవనోపాధి సాగిస్తున్న గురజనాపల్లికి చెందిన తూరంగి సత్తిబాబు అనే వ్యక్తికి ఇస్త్రీబండి, ఇస్త్రీ పెట్టె ముఖ్య అతిథి బాదం బాలకృష్ణ చేతుల మీదుగా ఉచితంగా అందజేశారు

ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ లయిన్స్ క్లబ్, కాకినాడ మైత్రి వారు జీవనోపాధి నిమిత్తం కుట్టు మిషన్లు, ఇస్త్రీబండి వంటి ఉపకరణాలు ఈ సంవత్సర కాలంలో అందజేశారు. అలాగే సోమవారం స్వయం ఉపాధి పథకం కింద ఈ ఇస్త్రిబండి ఇవ్వడం కూడా ఒక కుటుంబాన్ని నిలబెట్టినట్లని, ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్న లయన్స్ క్లబ్, కాకినాడ మైత్రి కార్యవర్గాన్ని అభినందించారు. క్లబ్ ప్రెసిడెంట్ దుర్గా వీరభద్రరావు మాట్లాడుతూ ఈ ఇస్తి బండిని స్పాన్సర్ చేసిన బాదం బాలకృష్ణ, ఇస్త్రీపెట్టె ఈ స్పాన్సర్ చేసిన క్లబ్ మెంబర్ వెంకటలక్ష్మిలకి కృతజ్ఞతలు తెలియజేసారు .

ఈ కార్యక్రమంలో రీజియన్ ఛైర్మన దేవత పుత్రరావు, కేవీవీఎస్ఎన్ శివ కుమార్, కేవెల్ నరసింగ రావు తది తరులు పాల్గొన్నారు.

### ఏలేశ్వరం తాసిల్దార్ కార్యాలయం వద్ద విఆర్ఓ,వీఆర్ఏ, సర్వేయర్ల

## పని భారం తగ్గించాలంటూ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన



**ఏలేశ్వరం (మనసులో మాట) ఫిబ్రవరి 16..** ఏలేశ్వరం మండలం తాసిల్దార్ కార్యాలయం వద్ద అమరావతి జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం పిలుపుమేరకు విఆర్ఓ విఆర్ఏ సర్వేయర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. బి ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు కిషోర్, సత్యరావు,వాసు, ఆధ్వర్యంలో నిరసన సర్వేయర్లు, వీఆర్ఏలు సమస్యలు వెంటనే పరిష్కారించాలని నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా వీఆర్వో కిషోర్ మాట్లాడుతూ వీఆర్వో వీఆర్ఏ సర్వేయర్ల పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. వీఆర్వో వీఆర్ఏ సర్వేలకు డిడిఓ గా స్థానిక ఎమ్మార్వో నియమించాలని కోరారు. పలు మండల ఉన్నతాధికారుల పని భారంతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన చెందారు. మేము ఉన్నతాధికారుల సూచనలు తప్పక పాటిస్తామని తెలిపారు. పనికి మేము వ్యతిరేకం కాదని మాకు పని నిర్దేశించేది ఒక్కరే అయి ఉండాలని వారన్నారు. అమరావతి జాయింట్ కమిటీ పిలుపుమేరకు ఈరోజు రేపు ఎల్లుండి ఈ నిరసన కార్యక్రమం జరుగుతుందని అన్నారు. మా న్యాయమైన సమస్యను పరిష్కరించని ఎడల మార్చి ఒకటవ తేదీ నుండి మా ఉద్యమాన్ని తీవ్రతను చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అవసరాల కిషోర్, అధ్యక్షులు కొట్టేటి సత్యారావు, సెక్రటరీ రొంగల శ్రీను,డివిజన్ ఈసి సభ్యులు మద్దిల వాసు, కాసాని అనిల్ అప్పికొండ వరప్రసాద్, వీఆర్వోలు మణికంఠ, బాలరాజు, భారతి, లక్ష్మణరావు, రమణ, సూర్యా ప్రకాష్, లక్ష్మణ, షేక్ దాదా సాహెబ్, తదితరులు పాల్గొన్నారు

## శివనామస్మరణ తో మారుమోగిన వీరేశ్వస్వామి ఆలయం

### - మహాశివరాత్రి సంధర్భం పోటెత్తిన భక్త జనం - ఘనంగా పుష్కర నదీజలాభిషేకం

### - భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు



**ముమ్మిడివరం (మనసులో మాట ) ఫిబ్రవరి 16..** నిత్యకళ్యాణం పచ్చతోరణం మురమళ్ళ శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 15 నుండి 19 వరకు ఐదు రోజులు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఇందులోభాగంగా ఆదివారం మహాశివరాత్రి మహా పర్వదినం పురస్కరించుకొని ఆలయం శివ నామ స్మరణతో మారుమోగింది. తెల్లవారుజామునుండే అధిక సంఖ్యలో భక్తులు ఆలయం వద్ద బారులు తీరారు. 458 మంది పంచామృతాభిషేకం లో పాల్గొన్నారు. లఘున్యాస అభిషేకం లో 527 పాల్గొన్నారు. సుమారు 30 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకొన్నట్లు అంచనావేశారు. ఆలయ చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు, సహాయ కమీషనర్, కార్యనిర్వాహణాధికారి వి. సత్యనారాయణ, ధర్మకర్త మండలి సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. చంటి పిల్లలకు పాలు, బిస్కట్లు ఉచితంగా అందించారు. ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ యనమండ్ర సుబ్బారావు, బ్రహ్మశ్రీ పేటేటి శ్యామల కుమార్ లు భక్తులు దర్శనాలు అందించారు. ఆలయం చుట్టూ చలువ పందిళ్ళు, విద్యుత్ దీపాలంకరణ, పచ్చి పూల అలంకారణతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉచిత ప్రసాద వితరణ జరిపారు. సాయంత్రం శూలాల సంబరం, లింగార్చన, అఖండ దీపరాదన, అభిషేకం మహానివేదన అనంతరం దాట్ల వంశీయులు చే నిత్యకళ్యాణం నిర్వహించారు.

ప్రత్యేక ఆకర్షణగా... శివరాత్రి ఉత్సవాలలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పల్లెటూరి వాతావరణం తలపించేలా జోడు ఎడ్లు, ఆవు దూడ, హరిదాసు పచ్చి పూల అలంకరణ వద్ద భక్తులు ఫోటోలు దిగేందుకు ఆసక్తి చూపారు.

**దర్శించుకొన్న ప్రముఖులు:**

- మహాశివరాత్రి మహా పర్వదినం పురస్కరించుకొని ముమ్మిడివరం శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు దంపతులు, మాజీ శాసన సభ్యులు చెల్లి వివేకానంద, స్వామి వారిని దర్శించుకున్నారు.

**వైభవంగా ద్వాదశ పుష్కర నదీ జలాభిషేకం:**

- మహాశివరాత్రి మహా పర్వదినం పురస్కరించుకొని ఆదివారం ద్వాదశ పుష్కర నదీ జలాభిషేకం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ యనమండ్ర సుబ్బారావు బ్రహ్మశ్రీ యనమండ్ర సత్య సీతారామ శర్మ, బ్రహ్మశ్రీ పేటేటి శ్యామల కుమార్, ఆలయ పురోహితులు నాగాభట్ల రామకృష్ణ మూర్తి ఆధ్వర్యం లో సుమారు 15 మంది ఋత్విక్ లు పాల్గొన్నారు. తొలుత జలాలను ఊరేగింపుగా గ్రామోత్సవం జరిపారు, గణపతి పూజ, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పుష్కరాలు జరిగే 12 నదుల జలాలతో అభిషేకం అనంతరం పత్రి పూజ జరిపారు 1379 మంది భక్తులు గోత్ర నామాలు నమోదు చేసుకున్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు:

- మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు శ్రీనివాస భక్త బృందం, శేఖర్ భక్త బృందం ఆలపించిన భక్తి గీతాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. చిన్నారుల కోలాటం ప్రదర్శన చేశారు. ఈసందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్నవారికి చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు, అసిస్టెంట్ కమీషనర్ వి. సత్యనారాయణ ప్రశంస పత్రాలు అందజేశారు.

**దాతల సహకారంతో....:**

- మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఆలయ చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు ఆర్థిక సహాయం తో చంటి పిల్లలకు పాలు, బిస్కెట్లు ఉచితంగా అందజేశారు. యూ యస్ ఏ చెందిన చి: నలమాటి శ్రీలయ శ్రీ వీరేశ్వర జల ప్రసాదం పేరుతో 5 వేల వాటర్ బాటిల్స్ భక్తులకు ఉచితంగా అందజేశారు.

**విశేష సేవలు:**

- శివరాత్రి మహోత్సవాలకు ధర్మకర్త మండలి సభ్యులు, సత్య సాయి సేవా సమితి సభ్యులు సుమారు 100 మంది పైగా విశేష సేవలు అందించారు. ప్రభుత్వ పి హెచ్ సి నుండి సిబ్బంది మెడికల్ సిబ్బంది, ముమ్మిడివరం, ఐ పోలవరం పోలీసు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది సేవలు అందించారు.

**మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాలంకరణ**

- ఉత్సవాలు పురస్కరించుకుని ఆలయం విద్యుత్ కాంతులతో కళకళలాడింది. విశేష దేవతా మూర్తులు, గోపురం అలాగే మార్కెట్ సెంటర్ వరకు దాదాపు గ్రామం అంతా విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

**పచ్చిపూల అలంకరణ:**

- ఆలయ మండపం చుట్టూ బెంగళూరు పూలతో అలంకరించారు. మహాశివరాత్రి మహోత్సవాలు ఆకృతి తోపాటు ఆలయ ద్వారాలకు పూల అలంకరణ చూపరులను ఆకట్టుకున్నాయి.



## సంక్షేమ వసతి గృహాలు రెసిడెన్షియల్ పాఠశాలకు టాస్క్ ఫోర్స్ సభ్యుల పర్యవేక్షణ ఉండాలి - కలెక్టర్

**అమలాపురం(మనసులో మాట) ఫిబ్రవరి 16:** కోనసీమ జిల్లాలో సంక్షేమ వసతి గృహాలు రెసిడెన్షి యల్ పాఠశాలలో ఆరోగ్య స్థితిగతులు, జీవన ప్రమాణాలు మెరుగుపడేలా టాస్క్ ఫోర్స్ టీం సభ్యులను పర్యవేక్షణ వ్యవస్థ ఉండాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ సూచిం చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లాస్థా యి టాస్ఫోర్స్ టీం సభ్య లతో కమిటీ చైర్మన్,సభ్యులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ రెగ్యులర్ నాయకత్వంలో జిల్లాస్థాయి ఉమ్మడి కార్యా చరణ కమిటీని 8 శాఖల అధికారులతో నియమిం చడం జరిగిందన్నారు.

జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లా స్థాయిలో నిపుణులతో కూడిన జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేశా మన్నారు. ఈ టాస్క్ ఫోర్స్ తొలి సమావేశం నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆశయ సాధన సిద్ధిగా ప్రతి శనివారం ఒక సంక్షేమ వసతి గృహం ఒక రెసిడెన్షియల్ పాఠశాల ను తనిఖీ చేసి చెక్ లిస్ట్ ప్రకారం వసతులు ఉన్నది లేనిది గుర్తించి లోపాలు న్నట్లయితే నివేదిక రూపంలో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి నివేదించాలన్నారు. ముఖ్యంగా సంక్షేమ హాస్టళ్లు, నివాస సంస్థలు, పాఠశాలలు మరియు ఇతర దుర్బర ప్రాంతాలలో సంక్రమణ వ్యాధుల నివారణ, ముందస్తు గుర్తింపు మరియు సకాలంలో ప్రతిస్పందన కోసం జిల్లా స్థాయిలో ప్రభావ వంత మైన అంతర్-విభాగ సమన్వయం ద్వారా వన్ హెల్త్ విధానాన్ని బలోపేతం చేయడం టాస్క్ ఫోర్స్ కమిటీ యొక్క ముఖ్య సిఫార్సులలో ఒకటన్నారు. జాయింట్ ఇన్స్పెక్షన్ కమిటీ సంక్షేమ హాస్టళ్లు ఇతర నివాస సంస్థలలో క్రమం తప్పకుండా మరియు ఆకస్మిక తని ఖీలను నిర్వహిస్తూ ఆరోగ్య ప్రమాణాలను పరిశుభ్రత ప్రమాణాలను మెరుగుపర చాలన్నారు, ప్రతి శాఖ ఆదేశానికి సంబంధించి నిర్వచించిన చెక్లిస్ట్ను ఉపయోగించి తనిఖీలు నిర్వహించాలన్నారు. వీటన్నింటినీ క్రోడీకరించి రాష్ట్రస్థాయికి నివేదించడం జరుగుతుందన్నారు. ఆయా లోపాలను సరిదిద్దడానికి అవసరమైన చర్యలను ప్రభుత్వ పరంగా తీసుకోవడం జరుగుతుం దన్నారు . ఈ కార్యక్రమం లో జిల్లా వైద్యాధిక శాఖ అధికారి ఎం దుర్గారావు దొర పంచాయతీ రాజ్ ఎస్ఈ పులి రామకృష్ణారెడ్డి ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రాజన్ జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని ఈ జ్యోతిలక్ష్మి దేవి, డిపిఓ శాంత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేయడమే లయన్స్ కాకినాడ విజన్ లక్ష్యం

### - డాక్టర్ జయలక్ష్మి



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 16..** ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా ఆపదలో ఉన్న వారికి సహాయ సహకారాలు అందించడమే లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ లక్ష్యమని క్లబ్ కోశాధికారి డాక్టర్ జయలక్ష్మి పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ ఆధ్వర్యంలో టి .శంకరి సౌజన్యంతో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తిగా కంటే సమూహంగా సేవలు చేయాలనే భావంతో క్లబ్ సభ్యులంతా ప్రతి నెల కొంత మొత్తాన్ని కేటాయించి క్లబ్బుల ద్వారా పేదలకు సహాయ సహకారాలు అందజేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా తమ క్లబ్ తరపున పేద కుటుంబాలకు చెందిన మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. కాకినాడ సబ్ జైలు వద్ద సందర్శకుల సౌకర్యార్థం షెడ్డు కూడా నిర్మించినట్లు డాక్టర్ జయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ప్రసాద్ నాయుడు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, చింతపల్లి సుబ్బారావు, రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

### శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు



**యానాం (మనసులో మాట) ఫిబ్రవరి 16:** నియోజకవర్గ పరిధిలో ఆదివారం మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లవారుఘాము నుంచే స్థానిక శ్రీరాజరాజశ్వేరీ సమేత శ్రీ రాజ రాజేశ్వరస్వామి వారి ఆలయం శివనామస్మరణతో మార్మోగాయి. స్థానిక గౌతమీ గోదావరిలో పుష్కరఘాట్ వద్ద వందలాది మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి శివాలయంలో స్వామివారికి ప్రత్యేకపూజలు అభిషేకాలు నిర్వహించారు. యానాం పరిసర ప్రాంతాల్లో వంద లాది మంది భక్తులు పుష్కరఘాట్ వద్దకు చేరుకోవడంతో ఆ ప్రాంతం భక్తులతో కిటకిటలాడింది. గౌతమీ గోదావరి వద్ద నున్న అతి పెద్ద శివబ్బాత్ వద్ద భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి శివలింగానికి అభిషేకం విశేష పూజలు నిర్వహించారు. కనకాలపేటలో కొలువైన శ్రీలక్ష్మీగణపతి వల్లీదేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం వద్ద శివుని విగ్రహాని భక్తులు విశేష పూజలు నిర్వహించారు. అయ్యన్ననగర్ వద్ద సైతం శివునికి విశేషపూజలు నిర్వహించారు. శివాలయం వద్ద అర్చకులు మానేపల్లి శివయ్య ఆద్వర్యంలో పూజలు జరిగాయి. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



## తణుకులో తూకం పేరుతో వ్యాపారుల మోసాలు

**నిలువునా నష్టపోతున్న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజలు, కన్నెత్తి చూడని తూనికలు, కొలతలు శాఖ అధికారులు**


**తణుకు మనసులో మాట 16..** అరకిలో చికెన్ కొనుగోలు చేస్తే 100 గ్రాముల తరుగుతో మోసం చేస్తున్న వ్యాపారులు. కాటాలో మాత్రం 700 గ్రాములు చూపిస్తున్నట్లు సమాచారం ఉంది. అధిక శాతం కాటాలకు కనీసం సీళ్లు లేకుండానే విక్రయాలు చేస్తున్న వ్యాపారులు. ఇదేంటని ప్రశ్నిస్తే ఎవరికి ఫిర్యాదు చేసుకుంటారో చేసుకోండని ప్రయత్నం చేశారు.
గతంలోనూ ఇదే తరహాలో వెలుగు చూసిన మోసాలు. వ్యాపారులతో అధికారులు కుమ్మక్కు అవుతున్నారనే ఆరోపణలు గతం లో ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని వేడుకొంటున్నారు.

## చిన్నారుల లైంగిక వేధింపులు, పై బాధిత లకు అవగాహన కల్పించాలి



**కొత్తపేట మనసులో మాట ఫిబ్రవరి 16..** చిన్నారులపై, కుటుంబ సభ్యుల లైంగిక వేధింపులకు పాల్పడడం క్షమించరాని నేరమని అమలాపురం ఏరియా హాస్పిటల్ క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ సుహాసిని తానుకొండ సమావేశంలో తెలిపారు. ఇలాంటి చర్యలు చిన్నారులపై దీర్ఘకాలిక ప్రభావం చూపుతాయని అనుబంధాలను చిన్నాభిన్నం చేస్తాయని చెప్పారు. కుటుంబం పరువు పోతుందని ఇలాంటి సంఘటనలు బయటకు రాకపోవడం దురదృష్టకరం అని, బాధిత పిల్లలకు అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన అవసరం ఉందని,
చిన్నారుల రక్షణకు, అనుకూలమైన పరిస్థితులను కల్పించాలని ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సూచించారు చిన్నారులపై కుటుంబ సభ్యుల లైంగిక వేధింపులు చాలా సున్నితమైన అంశం అని చెప్పిన ఆమె ఇలాంటి ఎన్నో ఘటనలు బయటకు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ప్రజలపై అవగాహన పెంచడం లైంగిక విద్యను మెరుగు పరచడం ప్రతికూల సంఘటనలు చోటుచేసుకున్నప్పుడు నిర్భయంగా చెప్పేలా చిన్నారులను ప్రోత్సహించడం, విధి విధానాలను బలోపేతం చేయడం నేరస్తులను జవాబుదారీగా ఉంచడం వలన ఈ పరిస్థితులలో మార్పు తీసుకురావలన్నరు.
బాల కార్మికులుగా మార్చడం, లైంగికంగా హింసించడం, అక్రమ రవాణా, విద్యకు దూరంగా ఉంచడం, సరైన ఆహారం పెట్టకపోవడం కూడా వేధింపుల క్రిందకు వస్తాయని తెలిపారు. చిన్నారులపై లైంగిక వేధింపులు క్షమించిన నేరం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. పి.సౌమ్య, డా.హైమశ్రీ, ఐసిడిఎస్ సూపర్ వైసర్ పద్మావతి, సిహెచ్ఓ.టి. అరుణ కుమారి, ఉపాధ్యాయులు, ఎమ్మ ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎం లు మహిళా పోలీసులు, అంగన్ వాడి టీచర్స్, ఆశాలు పాల్గొన్నారు.

## మోడేకుర్రు అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**కొత్తపేట మనసులో మాట ఫిబ్రవరి 16..** కొత్తపేట మండలం మోడేకుర్రులో ముత్యాలమ్మ గుడి వీధిలో ఆదివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదం లో ఇల్లు, ఆస్తి, కోల్పోయిన బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.
ఆదివారం రాత్రి షార్ట్ సర్క్యూట్ వల్ల పక్కనే ఉన్న తాటాకిళ్లు దగ్ధమయ్యాయి. అగ్ని ప్రమాద ఘటనలో సర్వం కోల్పోయిన మోకా నాగలక్ష్మి, లేళ్ళ దుర్గాప్రసాద్, లేళ్ల రామకృష్ణ, యాళ్ల నాగులను ఆయన పరామర్శించి బాధితులకు ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వం తరపున అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం నుంచి అన్ని సహాయ సహకారాలు బాధితులకు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

# భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు

**- పరమేశ్వరునికి 12 పుష్కర నదీ జలాలతో అభిషేకం**



**తాళ్లరేవు (మనసులో మాట) ఫిబ్రవరి 15:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని శివాలయాల్లో ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. తెల్లవారు జామునుంచి భక్తులు ఆలయాలకు పోటెత్తారు. ఇంజరం హరశ్రీ నిలయంలోని భాగ్యశ్రీ అమ్మవారి పీఠంలో వేద పండితులు కాకరపర్తి బాబీశర్మచే విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి 12 పుష్కర నదీజలాలలతో అభిషేకాలు చేసారు. అదేవిధంగా ఇంజరం ఉమా కృపేశ్వరస్వామి, పిల్లంక, బ్రహ్మపురి సరిహద్దులో ఉన్న శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరీ సమేత విశ్వేశ్వరస్వామి, తాళ్లరేవు, సుంకరపాలెం శ్రీభద్రకాళీ సమేత శ్రీ వీరేశ్వరస్వామి, చొల్లంగిలో చంద్ర ప్రతిష్ఠిత లింగమైన శ్రీ రాజరాజేశ్వరీ సమేత శ్రీ సోమేశ్వరస్వామి, పటవల శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరీ సమేత శ్రీ విశ్వేశ్వరస్వామి, పాతకోరంగి శ్రీ బాలాత్రిపురసుందరీ సమేత శ్రీ కురంగేశ్వరస్వామి వారి ఆలయాల్లో స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర పూజ, మహన్యాస పారాయణం, ఏకాదశ రుద్రాభిషేకాలు, పార్వతీ పరమేశ్వరుల శాంతి కల్యాణం. జ్యోతిర్లింగార్చన. లింగోద్భవకాలంలో దర్శనం, లక్ష్మీగణపతి, సుబ్రహ్మణ్య, దుర్గా. రుద్ర, నవగ్రహ తదితర హోమాలను నిర్వహించారు. ఆయా పూజా కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# రూ.2.40 కోట్ల రహదారి పనులకు శంకుస్థాపన



**కాజులూరు (మనసులో మాట) ఫిబ్రవరి 16..** గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం కాజులూరు మండలంలో రూ.2 కోట్లు 40 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు రహదారి అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.
రామచంద్రపురం మండలం ఉండూరు బ్రిడ్జి నుంచి తాళ్ళరేవు మండలం పటవల వరకు రూ.2 కోట్లతో నిర్మించనున్న ప్రధాన రహదారి పనులను మంత్రి ప్రారంభించారు. గొల్లపాలెం నుంచి కుయ్యేరు (చేదువాడ బ్రిడ్జి అప్రోచ్ రోడ్) వరకు రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులకు కూడా శ్రీకారం చుట్టారు. ఈ పనులు పూర్తయ్యే సరికి స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో రహదారులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. రహదారులు మెరుగుపడితే విద్య, వైద్యం, వ్యవసాయం, వాణిజ్యం వంటి రంగాలకు సులభ ప్రాప్యత కలుగుతుందని, తద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ మౌలిక వసతుల బలోపేతానికి పెద్దపీట వేస్తోందని స్పష్టం చేశారు. రామచంద్రపురం నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు రూ.150 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. అభివృద్ధి, సంక్షేమం రెండూ ప్రభుత్వానికి సమాన ప్రాధాన్య అంశాలుగా ఉంటాయని, ఇవి నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ఎంపీడీవో జే రాంబాబు మార్కెట్ కమిటీ డైరెక్టర్ దడాల నాగార్జున, ఆర్&బీ ఏఈ లక్ష్మీప్రసన్న, కాజులూరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు బొండా వెంకన్న, మంజేరు ఎంపీటీసీ గండి మణికంఠ,

# గొల్లవిల్లిలో జాతీయ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం (మనసులోమాట) ఫిబ్రవరి 16:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం, గొల్లవిల్లి గ్రామంలో 'అరిగెల శ్రీ రంగయ్య మెమోరియల్' జాతీయ స్థాయి మెన్ అండ్ ఉమెన్ వాలీబాల్ టోర్నమెంట్‌ను అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు సోమవారం ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృఢత్వాన్ని ఇస్తాయని,జాతీయ స్థాయి పోటీలను మన గొల్లవిల్లిలో నిర్వహించడం గర్వకారణమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువజన నాయకులు, మంత్రి నారా లోకేష్ క్రీడారంగానికి, యువతకు పెద్దపీట వేస్తున్నారన్నారు. అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని ఎప్పుడూ చెబుతుంటారని ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న పురుష మరియు మహిళా క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి ఉన్నత స్థాయికి ఎదగాలి అని ఎమ్మెల్యే ఆనందరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, క్రీడా నిర్వాహకులు మరియు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బలభద్రపురం గ్రామంలో వైసీపీ గ్రామ సభ



**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 16...** మాజీ మంత్రి మాజీ పార్లమెంటు సభ్యుడు జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట శ్రీ రాంజీ ఆదేశాల మేరకు బలభద్రపురం గ్రామంలో గ్రామ సభ నిర్వహించిన జగ్గంపేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా. ఈ సందర్భంగా జగ్గంపేట మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా మాట్లాడుతూ బలబద్రపురం గ్రామానికి తోట నరసింహం, తోట శ్రీ రాంజీ తిరుమల రాజు కృష్ణంరాజు మీ గ్రామ అబ్జర్వర్ గా నియమించారని, గ్రామంలో కమిటీలు ఏర్పాటు చేసుకుని ఈయన నేతృత్వంలో మీరందరూ కూడా కష్టపడి పనిచేసి 2029 లో తోట నరసింహంను అధిక మెజారిటీతో గెలిపించాలని, ప్రతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు,బడుగు,బలహీన వర్గాలకు మంచి రోజులు రానున్నాయని, జగన్మోహన్ రెడ్డి 2029 లో సీఎం అవ్వడం జరుగుతుందని, కష్టకాలంలో పార్టీ జెండా మోసిన వారే అసలుసిసలైన కార్యకర్తలని, మీరందరూ కూడా ఎంతో ధైర్యంగా ముందుకు వచ్చి పార్టీని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా బలబద్రపురం గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సీదిరి వీరబాబుని ఎన్నుకోవడం జరిగింది. గుర్రప్పాలెం గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్బిరెడ్డి వీరబాబు మాట్లాడుతూ గ్రామంలో మీరందరూ కష్టపడి పనిచేసి తోట నరసింహంను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. జిల్లా సగర సంగం అధ్యక్షుడు గుర్రం మహాలక్ష్మి (అబ్బు )మాట్లాడుతూ 2029లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదే విజయమని మీరందరూ కూడా కష్టపడి పనిచేసి గ్రామంలో మంచి మెజార్టీ తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పడాల రాజేష్ శీదిరి వీరబాబు ద్వారపూడి న త్య నా రా య ం ణ , య ం ్ర సూర్యనారాయణ, సీదిరి సత్తిబాబు, పప్పల దుర్గా ప్రసాద్, యర్ర అర్జున్ రావు ,యర్ర వెంకట రమణ , పప్పల వీరబాబు, యర్ర సుబ్బారావు, యర్ర చంటి బాబు, పప్పల శ్రీను, పప్పల అప్పల కొండ, బొబ్బర ఏసుబాబు, అమరపల్లి చిన్నారావు, శ్రీదిరి రాంపండు
పెంటకోట నాగేశ్వరావు, యర్రంశెట్టి గణేష్, పప్పల ఈశ్వరుడు ,యర్ర సోమరాజు, పప్పల వెంకట రమణ, ముమ్మన చిన్న శ్రీను, ఆదమ్ నాగేశ్వరరావు, పప్పల లోవ రాజు, పప్పల చిన్న శ్రీను తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# ప్రజా ఆమోదయోగ్యమైన బడ్జెట్ - వర్మ




**పిఠాపురం, ( మనసులో మాట) ఫిబ్రవరి 16:** రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అభివృద్ధి, సంక్షేమానికి అద్దం పడుతోందని మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ పేర్కొన్నారు. సోమవారం పిఠాపురం పట్టణంలోని రాజావారి కోట ఆవరణలో గల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.
ఈ నెల 14వ తేదీన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ వివరాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. రాష్ట్ర ప్రజలందరి శ్రేయస్సును కాంక్షిస్తూ రూ. 3,32,205 కోట్లతో భారీ బడ్జెట్ అంచనాలను రూపొందించడం హర్షణీయమన్నారు. గత ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేసి, ప్రతి పేదవాడిపై మోయలేని భారం మోపిందని ఆయన విమర్శించారు. ఆ అస్తవ్యస్త ఆర్థిక పరిస్థితి నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించేలా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు బడ్జెట్ ఉపకరిస్తుందని రైతులకు పారిశ్రామికవేత్తలకు బడ్జెట్ తోడ్పడుతుందని తెలియజేశారు. ముఖ్యంగా ఈ బడ్జెట్ యువతకు పెద్దపీట వేసిందని, రాష్ట్రంలో కొత్తగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా నిధుల కేటాయింపులు ఉన్నాయని వర్మ తెలిపారు. ఇది నిజమైన ప్రజా ఆమోదయోగ్యమైన బడ్జెట్ అని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్ర బడ్జెట్ పై సిఐటియు నిరసన

**ముమ్మిడివరం ( మనసులో మాట) ఫిబ్రవరి 16..** రాష్ట్ర బడ్జెట్ ను నిరసిస్తూ ముమ్మిడివరం నగర పంచాయతీ ఆఫీస్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సఖిలే సూర్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 14వ తేదీ అసెంబ్లీలో 3,23 000 కోట్ల రూపాయల బడ్జెట్ ను ప్రవేశ పెట్టిందన్నారు. మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వమే జీతం చెల్లించాలని, 12వ పిఆర్సి ప్రకటించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, పర్మినెంట్ చేయాలని , రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యుటీ తదితర డిమాండ్లకు ఈ బడ్జెట్ లో నిధులు కేటాయించ లేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కార్మికులు కోర్కెలను నెరవేర్చేదిగా లేదు అన్నారు. ప్రైవేటీకరణ సంస్కరణల, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, లేబర్ కోడ్స్ అమలకు మరియు పెట్టుబడిదారులకు, దళారీలకు లాభాలు చేకూర్చే దిశగా ఈ బడ్జెట్ ఉన్నదని అన్నారు. ధర్నా అనంతరం సమైక్యాంధ్ర శిబిరంలో పారిశుధ్యం కార్మికులు జనరల్ బాడీ సమావేశం జరిగింది. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం. శ్రీనివాసరావు, పేట్టా శివప్రసాద్ ఆధ్వర్యంలో ఇప్పుడు వరకు ఏఐటీయూసీ సంఘములో ఉన్న 40మంది పారిశుధ్య కార్మికులు సిఐటియు సంఘములో చేరడం జరిగింది. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జి దుర్గాప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిఐటియు కండువా కప్పి కార్మికులందరినీ సిఐటియూ సంఘంలో కి ఆహ్వానించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కార్మికులకు ఏ సమస్యలు వచ్చిన ముందుండి సమస్య పరిష్కారానికి సీఐటీయూ కృషి చేస్తుందని అన్నారు. కార్మికులందరూ ఐక్యంగా తమ సమస్యలపై పోరాటం చెయ్యాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పలివెల నాగలక్ష్మి,రేవు వెంకటలక్ష్మి, బొమ్ము అజ్జావతి ఖండవల్లి లక్ష్మి ,మోర్త భార్గవ్, మాణిక్యం కొండయ్య,దొండపాటి సతీష్,కాతపూడి అప్పన్న, కండవెల్లి నాగేంద్ర,దాసరి వినీత్, బొమ్ము నాగమ్మ పాల్గొన్నారు.

**పెదపూడి మండలంలో 12 కోట్ల 79 లక్షలు**

# అభివృద్ధి పనుల శంకుస్థాపనలు

**- అనేక గ్రామాలలో సీసీ రోడ్ల శంకుస్థాపనలు**

**- ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి**



**అనపర్తి (మనసులో మాట) ఫిబ్రవరి 16:** పెదపూడి మండలంలో 7 కోట్ల 77 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, సోమవారం 2 కోట్ల 79 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి. సిసి రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, 2 కోట్ల 79 లక్షలతో పెదపూడి మండలశీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, గత ప్రభుత్వంలో వెలవెలబోయిన అభివృదని, పెదపూడి మండలం వేంద్రలో 70 లక్షల రూపాయలతో నిర్మించబోయే మెటల్ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనపర్తి రామకృష్ణారెడ్డి. చింతపల్లిలో 40 లక్షల రూపాయలతో నిర్మించబోయే సీసీ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. సంపరలో 49 లక్షల రూపాయలతో నిర్మించబోయే సీసీ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన, అనపర్తి కాంద్రేగులలో 33 లక్షల రూపాయలతో నిర్మించబోయే సీసీ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన, శహపురంలో 68 లక్షలు రూపాయలతో నిర్మించబోయే సీసీ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన, రామేశ్వరంలో 30 లక్షలు రూపాయలతో నిర్మించబోయే సీసీ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు, ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం,పెదపూడి మండల కూటమి నాయకులు, వేంద్ర,చింతపల్లి, సంపర, కాంద్రేగుల,శహపురం, రామేశ్వరం గ్రామాల కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధులు, బాలలు, న్యాయసేవల పర్యవేక్షణ

**- జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సందర్శన**





**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 16:** తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్ శ్రీలక్ష్మి సోమవారం గౌతమీ జీవకారుణ్య సంఘాన్ని సందర్శించి, వృద్ధుల యోగక్షేమాలు, వసతులను పరిశీలించారు. వృద్ధులకు అల్పాహారం, భోజన సదుపాయాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి న్యాయ సహాయం కావాలంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ హెల్ప్‌లైన్ నంబర్ 15100ను సంప్రదించమని శ్రీలక్ష్మి సూచించారు. అనంతరం ప్రభుత్వ బాలుర పర్యవేక్షణ గృహాన్ని సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వారి బాగోగుల గురించి తెలుసుకున్నారు. క్రమశిక్షణ, సహనశీలత వంటి లక్షణాలను అలవరుచుకుని మంచి స్థాయికి చేరుకోవాలని సూచించారు. పర్యవేక్షణ గృహంలో ఎటువంటి సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు తెలియజేయాలని తెలిపారు. ఈ సందర్శనలో జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి వెంట గౌతమీ జీవకారుణ్య సంఘం ప్రతినిధి, ప్రభుత్వ బాలుర పర్యవేక్షణ గృహ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# ఘోర ప్రమాదం తప్పింది

## నలుగురికి స్వల్ప గాయాలు

**తణుకు మనసులో మాట ఫిబ్రవరి 16..** కోటప్పకొండ దర్శనం ముగించుకుని తిరుగు ప్రయాణంలో వస్తున్న భక్తుల కారు దువ్వ చెక్ పోస్ట్ సమీపంలో ప్రమాదానికి గురైంది. తణుకు వైపు ప్రయాణిస్తుండగా హైవేపై అదుపు తప్పిన కారు ముందుగా డివైడర్‌ను ఢీకొట్టి, అనంతరం ఒక్కసారిగా ఎగిరి పల్టీలు కొడుతూ మరో వైపుకు దూసుకెళ్లింది. సినిమా సన్నివేశాన్ని తలపించేలా జరిగిన ఈ ఘటన అక్కడి వారిని భయాందోళనకు గురిచేసింది. ప్రమాద సమయంలో కారులో నలుగురు ప్రయాణిస్తుండగా, అదృష్టవశాత్తూ వారందరూ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వీరు సజ్జాపురం ఎవుల్లమ్మ తల్లి ప్రాంతానికి చెందిన వారిగా సమాచారం. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, కారులో చిక్కుకున్న వారిని బయటకు తీసి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం తీవ్రంగా కనిపించినప్పటికీ, పెను ప్రమాదం తప్పడంతో కుటుంబ సభ్యులు ఊపిరిపీల్చుకున్నారు. సమయస్ఫూర్తి, స్థానికుల సహకారం ప్రాణాలను కాపాడిన ఘటనగా ఈ సంఘటన నిలిచింది.

## సంగమేశ్వరం శివరాత్రి మహోత్సవాలు

# విశేష పూజలు



**మండపేట (మనసులో మాట ) ఫిబ్రవరి 16..** ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం ఏడిద సంగమేశ్వరం లో జన సంద్రంగా మారింది. స్వామి వారికి పూజలు నిర్వహించారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించారు. ఆలయ ప్రధానార్చకులు అయినవిల్లి నాగభూషణ శర్మ. ఆధ్వర్యంలో విశేష పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. సంగమేశ్వరం స్వామి పురాతన ప్రాచీన శైవ క్షేత్రం. ఇంద్ర ప్రతిష్ట అని ఆధారాలు ఉన్నాయి. మండపేట మండలం ఏడిద గ్రామం ఏడిద సంఘమేశ్వరంలో శ్రీ స్వయంవర పార్వతీ సమేత శ్రీసంగమేశ్వర స్వామి వారి శివరాత్రి ఉత్సవాలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా ఉదయం అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారిని భక్తులు విశేష సంఖ్య లో దర్శించుకున్నారు. సాయంత్రం సదస్యం కార్యక్రమాలు నిర్వహిస్తారు. శివరాత్రి రాత్రి రాజావారి గోత్రనామాలతో లింగోద్భవ కాలం అభిషేకం, ధూపసేవ, పల్లకి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తారు. రూరల్ సి ఐ దొర రాజు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## సియం రిలీఫ్ ఫండ్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే దాట్ల



**తాళ్ళరేవు మనసులో మాట ఫిబ్రవరి 16:** మండల పరిధిలోని పటవల గ్రామంలో పలు కుటుంబాలకు ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. గ్రామానికి చెందిన మేడిశెట్టి గోపాలకృష్ణ కు 50 వేల రూపాయలు, పిల్లి దుర్గకు రూ 40 వేలు చెక్ లను అందజేశారు. ఎమ్మెల్యే దాట్ల స్వయంగా ఇంటికి వెళ్లి కృష్ణ యోగ క్షేమాలు తెలుసుకుని అనంతరం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్ళరేవు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ (బాబి), మేకల కృష్ణ, వెలుగుబంటి గోవిందరావు, వాశంశెట్టి గోవిందు, దంగేటి అప్పన్న, భజన సత్తిబాబు, కొత్తూరు కాశి, బీర మాలయ్య, వాడ్రేవు వీరబాబు, చినబాబు తదితరులు పాల్గొన్నారు. తాళ్ళరేవు మండలంలో మూడు చెక్కులకు గాను లక్షా యాభై ఐదు వేల రూపాయలు పంపిణీ చేశారు.

# ఎమ్మెల్యే గోరంట్లను సత్కరించిన తెలుగు రైతులు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 16:** రైతుల సమస్యలపై స్పందించి అసెంబ్లీలో మాట్లాడిన రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిని తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం దుళ్ళ గ్రామానికి చెందిన తెలుగు రైతులు సోమవారం సత్కరించారు. దుళ్ళ, ఏడిద, మడికి గ్రామాల్లో సాగునీటి కాల్వలు ఆక్రమణకు గురి కావడం ద్వారా సాగు నీరు అందక ఇబ్బంది పడుతున్నామని పలువురు రైతులు, టిడిపి నాయకులు ఎమ్మెల్యే గోరంట్ల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే గోరంట్ల ప్రశ్నోత్తరాల సమయంలో ఇరిగేషన్ కాలవల ఆక్రమణ పై ప్రత్యేకంగా మాట్లాడారు. దూళ్ళ, ఏడిద, మడికి గ్రామాల్లో కాలువ గట్ల పై ఉన్న ఆక్రమణలు తొలగించే చర్యలు చేపట్టాలని అసెంబ్లీ వేదికగా కోరారు. తమ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తున్న గోరంట్లకు కృతజ్ఞతగా టీడీపీ, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు గుర్రపు కొండయ్య, సూరపురెడ్డి భరత్ ల ఆధ్వర్యంలో తెలుగు రైతులు ఎమ్మెల్యే నివాసంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్, టీడీపీ తెలుగు రైతు రాష్ట్ర నాయకులు అన్నందేవుల చంటి, మార్గాన్ని సత్యనారాయణ, తెలుగు రైతులు చిట్టూరి వెంకన్న చౌదరి, తోకల వీర రాంబాబు, కంటిపూడి రాము తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే దివ్య జన్మదిన వేడుకలు జరుపుకున్న టిడిపి శ్రేణులు.



**కోటనందూరు (మనసులో మాట) ఫిబ్రవరి 16..** కోటనందూరు మండలంలో తుని శాసన సభ్యురాలు యనమల దివ్య జన్మదిన వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గాడి రాజబాబు, మండల పార్టీ ప్రెసిడెంట్ పోతల సూరిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఎమ్మెల్యే దివ్య జన్మదిన వేడుకలు సందర్భంగా కోటనందూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం అల్లిపూడి గ్రామం లో తుని నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు అంకంరెడ్డి బుల్లిబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా మెగా వైద్య శిబిరం, కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే దివ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని, ఆమెకు నిండు నూరేళ్లు ఆయుష్ ఆరోగ్యం ఐశ్వర్యాలతో ఉండాలని శుభాకాంక్షలు తెలియజేసారు .ఈ సందర్భంగా కోటనందూరు అల్లిపూడి గ్రామాలలో రోగులకు పండ్లు రొట్టెలు పంచామని, అల్లిపూడి గ్రామాన్ని ఎమ్మెల్యే దివ్య పి4 విధానంలో దత్తత తీసుకోవడం వలన సామాజిక ఆరోగ్య పరిరక్షణ కొరకు ఈరోజు ఆరోగ్య శిబిరం, ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి కపిలేశ్వరపురం వారిచే కంటి వైద్య శిబిరము ఏర్పాటు చేశామని, అల్లిపూడి గ్రామాన్ని దత్తత తీసుకోవడం వలన పేజ్ 4 పేజ్ 5 విధానంలో 60 లక్షల రూపాయలు గ్రాంట్ ఇవ్వగా రోడ్లు, డ్రైనేజీ లు నిర్మాణం చేసుకుంటున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. మెగా కంటి వైద్య పరీక్షలకు 174 మంది రాగా 70 మందికి ఆపరేషన్ పడుతుందని ఈరోజు ఆపరేషన్ కు తీసుకెళ్లినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంకంరెడ్డి రమేష్, డాక్టర్ వెలగా వెంకటకృష్ణారావు, పెనుముచ్చు నాగేశ్వరరావు, గొర్లి అచ్చియ్యనాయుడు,వాసం నాగేశ్వరరావు, మేడపురెడ్డి జోగుబాబు, గుడివాడ తాతబాబు, సామినీడి కృష్ణార్జున,మాతిరెడ్డి భాస్కరరావు, బోడపాటి సత్యనారాయణ, అల్లిపూడి స్థానిక నాయకులు అంకంరెడ్డి గోపి, రుత్తల శ్రీనివాస్ , నెమ్మాది సత్యనారాయణ, ముప్పిడి జమీలు, ఎంపీడీవో పి వెంకటనారాయణ, తాహసిల్దార్ పీవీవి సత్యనారాయణ, ఆర్ ఐ గీత, డాక్టర్ సుధాకర్, డాక్టర్ యామిని కావ్య పాల్గొన్నారు.

# రూ. 18 కోట్లతో గ్రామీణ రహదారులు అభివృద్ధి

### - ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల



**తాళ్ళరేవు (మనసులో మాట) ఫిబ్రవరి 16:** జిల్లాలో ఏ మండలంలో లేనివిధంగా ముమ్మిడివరం నియోజకవర్గంలోని తాళ్ళరేవు మండలంలో రూ.18 కోట్ల ఎన్‌ఆర్ఇజిఎస్ నిధులతో గ్రామీణ రహదారులను అభివృద్ధి చేసినట్లు ముమ్మిడివరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని పటవల గ్రామం నుంచి ఉండూరు వంతెన వరకు రూ. 1.60 కోట్లతో నిర్మించనున్న రహదారి పనులకు సుబ్బరాజు శంకుస్థాపన చేశారు. అనంతరం టీడీపీ మండల అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే దాట్ల మాట్లాడుతూ తాళ్లరేవు మండలంలో నాలుగు ప్రధాన రహదారుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశానని, వాటిలో సుంకరపాలెం, జి వేమవరం పనులను ఇప్పటికే ప్రారంభించినట్లు తెలిపారు. అదేవిధంగా పి మల్లవరం పటవల ప్రధాన రహదారులను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. పటవలలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. జాతీయ రహదారి నుంచి పటవల గ్రామానికి వచ్చే దారిలో ముఖద్వారశే (ఆర్చ్) నిర్మాణం చేపడతామని తెలిపారు. రహదారి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాయుడు సునీత, గ్రామ సర్పంచ్ పినపోతు చిన కామేశ్వరావు, ఆర్ అండ్ బి డిఈ శ్రీనివాస్, ఎఈ లక్ష్మి ప్రసన్న, గ్రామపంచాయతీ కార్యదర్శి అర్ధాని రామరాజు, కూటమి నాయకులు టేకుమూడి లక్ష్మణరావు, పి. రామలక్ష్మి, ఎంజి సూర్యనారాయణ, అత్తిలి బాబురావు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు భజన సత్తిబాబు, జనసేన నాయకుడు బోనం శ్రీనివాస్, డి సి చైర్మన్ కొత్తూరి కాశీ, వాసంశెట్టి గోవిందు, దంగేటి అన్వేష్, కొప్పిశెట్టి బాబీ, కోసూరి రామారావు, కోటికలపూడి ప్రసాద్, పులపకూర కృష్ణ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అర్జీదారులు సంతృప్తి పడేవిధంగా సమస్యలు పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి



**అమలాపురం (మనసులో మాట) ఫిబ్రవరి 16:** అర్జీదారుల సమస్యలను అధికారులు స్వంతసమ స్యలుగా భావించి నాణ్య మైన పరిష్కార మార్గాలు చూపుతూ సంతృప్తి స్థాయిలను మెరుగు పరచడమే లక్ష్యంగా పనిచేయాలని సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి మమ్మీ సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి ప్రజా సమస్య ల పరిష్కార వేదిక కార్యక్ర మాన్ని జిల్లాస్థాయి అధికా రులతో నిర్వహించి సుమారుగా 170 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అర్జీకి సమయానుకూల పరిష్కారాన్ని చూపాల న్నారు. పారదర్శకత, వేగ వంతమైన స్పందన నాణ్యమైన సేవలతో అర్జీ దారుల సంతృప్తే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నమోదైన ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిశీ లించి, సంతృప్తికర పరి ష్కారాన్ని అందించాల న్నారు పారదర్శక సేవలతో మెరుగైన పరిష్కారాలు చూపాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నమోదైన ప్రతి అర్జీని నిర్దిష్ట కాలపరిమితి లో, పారదర్శక విధానాల తో పరిష్కరించడం ప్రధాన కర్తవ్యంగాపనిచేయాలని అర్జీదారుల సంతృప్తి స్థాయిని పెంపొందించడమే పరిపాలనా లక్ష్యం కావాలన్నారు. ప్రతి అర్జీకి శ్రద్ధ, ప్రతి సమస్యకు పరిష్కారం చూపడమే ధ్యేయంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాల న్నారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధితశాఖ అధికారులకు అందించి త్వరితగత న పరిష్కరించాలని ఆదే శించారు. రెవెన్యూ సంబం ధిత భూ సమస్యలను తక్షణమే పరిష్కరించుటకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నందు ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ ని నిర్వహించడం జరుగుతుందని మండల రెవెన్యూ అధికారులు, డిప్యూటీ తాసిల్దారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లు, విలేజి రెవె న్యూ ఆఫీసర్లు సంబంధిత సిబ్బంది అందు బాటులో ఉంటారని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ఫిర్యాదులను స్వీకరించడం, పరిష్కరించడం జరుగుతుందని కొన్ని రకాల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడం, పరిష్కరం కానీ ఫిర్యాదుల ను ఎంత గడువు గడువు లోగా పరిష్కరిస్తారో తెలి యజేయడం జరుగుతుం దన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించు కోవాలి, అర్జీలు నేటికీ పరి ష్కారం కాకపోయినా, ఫి ర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబరు కాల్ చేయవచ్చున్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమో దు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ ను సంప్ర దించవచ్చున్నా రు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే సమ స్యలపై ప్రభుత్వం ప్రత్యక్ష పర్యవేక్షణ చేస్తుందని ఐ వి ఆర్ ఎస్ ద్వారా ప్రజల నుండి అభిప్రాయాలను తీసుకుంటుందని, ప్రజల యొక్క ఫిర్యాదులు పరిష్కరించి వారి యొక్క సంతృప్తి స్థాయిలు మెరు గుపరచాలన్నారు ఫిర్యా దుదారులతో మర్యాదపూ ర్వకంగా వ్యవహరించాలని నిబంధనల మేరకు ఫిర్యా దు పరిష్కారం కానీ సంద ర్భంలో ఎందుకు పరిష్కారం కాదో బాధ్యతగా ఫిర్యా దుదారునికి వివ రించాలన్నారు. ప్రత్యేకంగా భూ సంబంధిత సమస్య లపై వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ద వహించేటప్పు డు కచ్చితంగా ఫిర్యాదు దారుని భూ రికార్డుల ను తనిఖీ చేయాలని, ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారంతో క్రోడీకరించి సమస్య లనుపరిష్కరించాలన్నారు. మండల స్థాయి అధికారులు సమస్యలను పరిష్కరిం చుటలో కింది స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలన్నారు. పిర్యాదుదారునితో మర్యాద పూర్వకశీగా వ్యవహరించాలని, ఫిర్యాదును ముగించుట లో ఎటువంటి అత్యుత్సాహం ప్రదర్శించరాదని, విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధి కారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. ప్రజల సమ స్యలను వేగంగా, పారద ర్శకంగా పరిష్కరించాల న్నారు ఈ వేదిక ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల ముందుంచి పరిష్కారం పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిం దన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పౌరులు భూ సమస్యలు, ఆదాయ ధృవపత్రాలు, పింఛన్లు, రేషన్ కార్డులు, తాగునీరు, రహదారులు వంటి అనేక అంశాలపై వినతిపత్రాలు అందాయన్నారు. ప్రతి అభ్యర్థనను శ్రద్ధగా విని స్వీకరించి, నిర్దిష్ట గడువు లో పరిష్కరించేందుకు చర్యలు గైకొనాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రభుత్వం ప్రజల మధ్య నమ్మకాన్ని మరింత బల పరచాల న్నారు భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్ర మాలను మరింత సమ ర్థవంతంగా నిర్వహించి, ప్రతి సమస్యకు సమ యానుకూల పరిష్కారం అందించేందుకు కట్టుబడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ డి వో లు రాజేశ్వరరావు వేణు గోపాలరావు అధికారులు పాల్గొన్నారు.



# మండపాకలో రిటైర్డ్ హెడ్మాస్టర్ జంగం స్వామి రాజు సంస్మరణ సభ

**తణుకు మనసులో మాట ఫిబ్రవరి 16..** చెరగని చిరునవ్వు తో, మృదు భాషిగా, మిత భాషిగా, స్నేహశీలిగా, అజాత శత్రువుగా జంగం స్వామిరాజు స్నేహితుల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన ఆప్త మిత్రుడు, రిటైర్డ్ ఆంగ్ల భాష అధ్యాపకులు కోట రామ ప్రసాద్ అన్నారు. మండపాకలోని జంగం స్వామిరాజు స్వగృహం వద్ద కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఆయన సంస్మరణ సభలో కోట రామ ప్రసాద్ ప్రసంగించారు. తణుకు చిట్టూరి ఇంద్రయ్య మెమోరియల్ డిగ్రీ కళాశాలలో తాము 1979-82 మధ్య కాలంలో బీఎస్సీ బాటనీ మెయిన్ తో డిగ్రీ చదువుకున్నామనీ, జంగం స్వామి రాజు , పుచ్చకాయల రామ్ మోహన్, తాను మంచి మిత్రులని చెప్పారు. చదువుకునే రోజుల నుండి స్వామిరాజు చాలా మంచి మిత్రులని కొనియాడారు.జంగం స్వామిరాజు జీవశాస్త్ర ఉపాధ్యాయునిగా, హైస్కూల్ హెడ్మాస్టర్ గా, మండల విద్యాశాఖాధికారిగా, తణుకు డివిజన్ ఉప విద్యాశాఖాధికారిగా విద్యాశాఖలో విశేష సేవలు అందించారనీ, భేషంలేని ఒక ఆదర్శ అధికారిగా జంగం స్వామి రాజు పనిజేసారని కోట రామ ప్రసాద్ కొనియాడారు.జంగం స్వామి రాజు ఆకస్మిక మరణం తాను జీర్ణించుకోలేక పోతున్నాననీ, కన్నీటి పర్యంతం అవుతూ, వారి పవిత్ర ఆత్మకు ఆ భగవంతుడు శాంతిని కలిగించాలనీ, తల్లీ, భార్య, కుమార్తెలు, అల్లుళ్ళు, మనుమలు మనుమరాళ్ళకు తన ప్రగాఢ సంతాపాన్నీ, సానుభూతినీ తెలియజేశారు. వారి కుటుంబాన్ని వృద్ధిగా ఉండేలా ఆ భగవంతుడు ఆశీర్వదించాలని తాను హృదయపూర్వకంగా కోరుకుంటున్నానని కోట రామ ప్రసాద్ అన్నారు. తన ప్రసంగానికి ముందుగా కోట రామ ప్రసాద్, జంగం స్వామి రాజు చిత్ర పటం వద్ద పుష్పాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్లు, కుమార్తెలు, అల్లుళ్ళు, కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# అంతటా శైవ నామ స్మరణ..



**మండపేట (మనసులో మాట ) ఫిబ్రవరి 16..** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కపిలేశ్వరపురం మండలంలోని శైవక్షేత్రాలు శివనామస్మరణతో మారుమ్రోగాయి. మండల కేంద్రమైన కపిలేశ్వరపురంతో పాటు అంగర, పడమర కండ్రిక గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కోలాటాలు, భజనల మధ్య స్వామివారికి జరిగిన ప్రత్యేక పూజల్లో వేలాది మంది భక్తులు పాల్గొని తరించారు. కపిలేశ్వరపురంలోని శ్రీ అగస్తేశ్వర పాప వినాశేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు కాలధరి ఉమామహేశ్వరరావు బ్రహ్మత్వం లో స్వామివారికి శాస్త్రోక్తంగా పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అలాగే అంగర - పడమర కండ్రికలోని ప్రసిద్ధ ఉయ్యాల-జంపాల శైవక్షేత్రం వద్ద భక్తులు తెల్లవారుజాము నుండే బారులు తీరారు. ఇక్కడి ప్రత్యేకత ఏమిటంటే, కాశీ అన్నపూర్ణ సన్నిధి నుండి తెచ్చిన బియ్యంతో భక్తులకు భారీ అన్నసమారాధన నిర్వహించారు. కపిలేశ్వరపురం క్షేత్రం వద్ద కూడా భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అంగర పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ పితాని రామచంద్రరావు, కామిని అచ్యుత రామారావు, గ్రామ పెద్దలు వేదరాజు రామలక్ష్మణరాజు, పొరపాటి జానకి రామయ్య, గొడవర్తి రామకృష్ణ, కాంచ శ్రీను ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తోట త్రిమూర్తులు ని పరామర్శించిన తుమ్మలపల్లి రమేష్



**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 16..** రామచంద్రపురం నియోజకవర్గం రామచంద్రాపురం మండలం వెంకటాయపాలెం గ్రామంలో రాష్ట్ర సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ను జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పరామర్శించారు. తోట త్రిమూర్తులు సోదరుడు అయిన తోట సత్యనారాయణ ఇటీవల స్వర్గస్తులయ్యారు.ఈ రోజు వెంకటాయపాలెం తోట త్రిమూర్తులు ఇంటిదగ్గర నిర్వహించిన సత్యనారాయణ దశదినకర్మ వేడుకలో పాల్గొని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మరియు తోట పృథ్వీరాజ్ ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేసిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలు సమర్పించి ఘన నివాళులర్పించారు. దాడి చిన్న బుజ్జి, కాయల మణికంఠ, ఐటీ కోఆర్డినేటర్ లంకా సత్యనారాయణ, పాలెం బాబీ, కాజులూరు రంగా, గోకేడ పండు, వంశీ పాల్గొన్నారు.

# ఎస్ ఐ సత్యనారాయణకు సత్కారం



**తాళ్ళరేవు మనసులో మాట ఫిబ్రవరి 16:** మండల పరిధిలోని సుంకరపాలెంలో ఈనెల రెండవ తేదీన నిర్వహించిన వీరభద్రుని సంబరం ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన కోరంగి ఎస్సై పి. సత్యనారాయణ ను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. నేతిలో వీరన్న గద్దె నిర్వాహకులు నరహరిశెట్టి వీరబాబు, విగ్నేశ్వర రావు, నాగదన రాజు తదితరులు ఎస్ఐ సత్యనారాయణ ను దుస్సాలవతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పోలిశెట్టి చిట్టి నాయుడు, నరహరిశెట్టి గణేష్, మండ శ్రీనివాసు రాధ, మౌని, నందికోల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
మంగళవారం 17 ఫిబ్రవరి 2026


# రాష్ట్ర బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీలకు అధిక ప్రాధాన్యం..

**- టిడిపి జిల్లా మీడియా కోఆర్డినేటర్ కేశగాల్లశ్రీనివాసులు.**



**ధర్మవరం ఫిబ్రవరి 16 (మనసులో మాట)..** రాష్ట్ర బడ్జెట్లో ఎస్సీ ఎస్టీలకు అధిక ప్రాధాన్యత ఎన్డీఏ ప్రభుత్వం ఇవ్వడం పట్ల టిడిపి జిల్లా మీడియా కోఆర్డినేటర్ కేశగాల్ల శ్రీనివాసులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బడ్జెట్ పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు, ఆర్థిక శాఖ మంత్రి కేశవ్ ,రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి కృతజ్ఞతలు తెలియజేశారు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి ధ్యేయంగా ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఎంతో సంతోషాన్నిస్తున్నాయని అందుకు నిదర్శనమే ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అని తెలియజేశారు. ఈ బడ్జెట్లో ఎస్సీలకు రూ.20644 కోట్లు, ఎస్టీలకు రూ.9190.కోట్ల రూపాయలు కేటాయించడం ద్వారా ఎస్సీ ఎస్టీల అభివృద్ధి కి ప్రభుత్వం ఏవిధంగా కట్టుబడి ఉందో అర్థమవుతుందని తెలిపారు. గత వైసిపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ లను బిచ్చగాళ్ళు గా చేసి, వారికి రావలసిన హక్కులను సైతం హరించివేసారు అని తెలిపారు. అంతేకాక డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అవమానపరిచే విధంగా వారి పేరు మీద ఉన్న అంబేద్కర్ విదేశీ విద్య పథకానికి జగన్మోహన్ రెడ్డి పేరు పెట్టుకొని దళితులను అవమానించడంతో పాటు , విదేశీ విద్యనుకూడాఅమలుపరచకుండా దళితులకు తీరని ద్రోహం చేశారు అని తెలిపారు . దళితులకు అందాల్సిన 27 పథకాలను కూడా రద్దుచేసి, దళితుల అభివృద్ధిని కూడ అడ్డుకుని తీవ్ర అన్యాయం చేసింది అని మండిపడ్డారు. గత వైసిపిప్రభుత్వం ఎంతో మంది దళితులపై కూడ ఎస్సీ ,ఎస్టీ కేసులు కూడా నమోదు చేయడంతో పాటు, దళిత యువకులను చంపి డోర్ డెలివరీ చేయడం తో పాటు , మేధావులను సైతం చిత్రహింసలు పెట్టి చంపడం జరిగింది అన్నారు. కానీ నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో ఎంతోమంది దళిత యువకులకు, నిరుద్యోగులకు వివిధ రకాలైన వాహనాలను, వ్యక్తిగత రుణాలను అందించి వారి జీవనోపాధిని మెరుగుపరిచే విధంగా, వారి కుటుంబాలు ఆనందంగా ఉండే విధంగా పథకాలను అమలు చేసి, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం శుభదాయకమన్నారు. అలాగే ప్రస్తుత బడ్జెట్లో కూడ ఎస్సీ, ఎస్టీలకు కోట్ల రూపాయలు కేటాయించి, సామాజిక న్యాయాన్ని పాటిస్తూ సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తోంది అని తెలిపారు.అలాగే ప్రభుత్వంలో భాగమైన స్థానిక ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్, టిడిపి ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జీ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి కూడా ధన్యవాదాలు తెలియజేశారు.



## శ్రీకృష్ణ దేవరాయులు జీవితం ఎందరికో ఆదర్శం

**జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**

**ధర్మవరం ఫిబ్రవరి 16 (మనసులో మాట)..** శ్రీకృష్ణదేవరాయలు జీవితం ఎందరికో ఆదర్శమని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని బస్టాండ్ వద్ద గల శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి వారి జయంతి సందర్భంగా పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు భాషకు ఆంధ్రుల గౌరవానికి వారు చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. రాయలు జీవితము నుంచి ప్రేరణ పొందాలని సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమములో కూడా వారు పాల్గొని అందరికీ అన్నదానం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన శ్రీకృష్ణదేవరాయల 556వ జయంతి వేడుకలు..

**- బలిజ సంఘం నాయకులు.**



**ధర్మవరం ఫిబ్రవరి 16 (మనసులో మాట)** పట్టణంలోని బలిజసంఘం నాయకులు శ్రీకృష్ణదేవరాయల 556వ జయంతిని బలిజ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బలిజ కళ్యాణమండపం వద్ద నుండి తెరు బజార్, అంజుమాన్ సర్కిల్, పిఆర్టి స్టేట్, కళా జ్యోతి సర్కిల్, కాలేజ్ సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. బలిజ సంఘం తాత్కాలిక అధ్యక్షుడు కదిరింటి శ్రీరాములు మాట్లాడుతూ తన పరిపాలనా విధానాలతో కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాల అభివృద్ధికి బీజం వేసిన దార్శనికుడు శ్రీకృష్ణదేవరాయులు అని కొనియాడారు. ఆయన పాలన గతించి వందల ఏళు గడుస్తున్నా ఆయన సాధించిన అభివృద్ధి, పరిపాలనలో ప్రవేశపెట్టిన విధానాలు నేటికీ కొనసాగుతుండడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో కదిరింటి శ్రీరాములు, మాసపల్లి సాయికుమార్, పసుపులేటి కళ్యాణ్, సంకు అఖిల్, ఫణి కుమార్, సంద్రా రమేష్, అరవింద్, గుండ్లపల్లి ధనుంజయ, పెద్దిరెడ్డి గారి శ్రీనివాసులు, దాసరి సురేష్, శ్యామ్, మహేష్, లోనుకోట బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయల 555 జయంతి వేడుకలు



పలమనేరు ఫిబ్రవరి 16( మనసులో మాట) : చెన్నై బెంగళూరు జాతీయ రహదారి ప్రక్కన సరస్వతి కేఫ్ ఎదురుగా ఉన్న శ్రీకృష్ణదేవరాయల 555 జయంతి వేడుకలను బాస్ అధ్యక్షులు రూపేష్, గౌరవ అధ్యక్షులు సుధాకర్, డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్, కార్యదర్శి కిరణ్, మాజీ అధ్యక్షులు పి జె సి బాబు, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదట శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా పూజలు చేపట్టారు. అనంతరం పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్రీకృష్ణదేవరాయల చరిత్ర గురించి కొనియాడారు. శ్రీకృష్ణదేవరాయలు అందరివాడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లేడు అరుణ్ కుమార్, రఘునాథ్, నరేష్, శ్రీధర్, శంకరన్న, నరసింహులు, శ్యామ్, డాక్టర్ జనార్ధన్, ముని రాజా, గణేష్, లక్ష్మీపతి, అమ్ములు, వేణు, ఆర్టీసీ సుబ్రహ్మణ్యం, వెంకటరమణ, జగదీష్, పవన్, పుష్పాల వెంకటేశ్వర్లు, శివకుమార్, జన, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## తాడిమర్రి మండలంలో కాటి కోటేశ్వరి స్వామి ఘనంగా శివరాత్రి ఉత్సవాలు

- **జిల్లా సతీష్ కుమార్ సూచనలతో ప్రశాంతంగా ముగిసిన ఉత్సవాలు**
- **ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్, పరిటాల శ్రీరామ్ సమన్వయంతో వివాదాలకు తావులేకుండా వేడుకలు**
- **డప్పు వాయిద్యాలు, మేళతాళాల నడుమ భక్తి పరవశం**
- **ప్రతి ఏటా వివాదాలకు చెక్ ఈసారి విజయవంతంగా పూర్తైన కాటి కోటేశ్వరి శివరాత్రి ఉత్సవాలు**



**తాడిమర్రి ఫిబ్రవరి 16 (మనసులో మాట)..** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండలం చిల్లవారి పల్లి కాటి కోటేశ్వరి స్వామి ఉత్సవాలు ఈసారి అత్యంత అంగరంగ వైభవంగా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించ బడ్డాయి. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,ధర్మవరం డి.ఎస్.పి హేమంత్ కుమార్, టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్,సూచనల మేరకు పార్టీలకు అతీతంగా గ్రామస్తులు ఏకమై పోలీస్ బలగాల మధ్య ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, మేళతాళాల నడుమ భక్తి పారవశ్యంతో జరిగిన ఈ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో సాగాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, ప్రతి ఏటా ఏదో ఒక వివాదం తలెత్తుతూ ఉండేదని,అయితే ఈసారి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, మరియు టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఇచ్చిన సూచనలు,పోలీస్ శాఖ సమన్వయం వలన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు.

**ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షుడిపై ప్రాణహానీ ముప్పు**

## వెంటనే పోలీస్ రక్షణ కల్పించాలి



**బత్తలపల్లి, ఫిబ్రవరి 16 (మనసులో మాట)** బత్తలపల్లిలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఎస్టీ సంఘం జిల్లా నాయకులు అనంతసాగరం దేవరకొండ లింగమయ్య మాట్లాడుతూ, ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షుడు దాసుగానిపల్లి కుల్లాయప్పపై ప్రాణహానీ ముప్పు ఉన్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు.అనంతపురంలో ఈ నెల 12వ తేదీ తెల్లవారుజామున సుమారు 3.30 గంటల సమయంలో ఎస్సీ జన సంఘం కార్యాలయంపై దుండగులు దాడి చేసిన ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. దాడి సమయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. చిత్రపటాన్ని ధ్వంసం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు.ఈ ఘటనలో పాల్గొన్న దుండగులను, వారి వెనుక ఉన్న అరాచక శక్తులను వెంటనే గుర్తించి అరెస్టు చేసి రిమాండ్కు పంపాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. దాసుగానిపల్లి కుల్లాయప్పకు తక్షణమే తగిన పోలీసు రక్షణ కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సంఘటన ఎస్సీ, ఎస్టీ నాయకులను బెదిరించేందుకు చేసిన కుట్రగా భావిస్తున్నామని, ప్రతి ఒక్కరూ దీనిని ఖండించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అనంతసాగరం దేవరకొండ రామలింగం (ఎస్టీ సంఘం జిల్లా నాయకులు), ఎస్సీ జన సంఘం రాష్ట్ర ఇంచార్జ్ మాల్యవంతం రాంప్రసాద్, బహుజన సమాజ్ పార్టీ నాయకులు సాకే వినయ్ కుమార్, మీసాని నరసింహులు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాడే నాయకులపై దాడులను ఏమాత్రం సహించబోమని,బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకునే వరకు ఉద్యమం కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు.

**ఐసిడిఎస్ ధర్మవరం మాజీ సీడీపీఓ కేవై లక్ష్మిపై**

## సమగ్ర న్యాయ విచారణ చేపట్టి సస్పెండ్ చేయాలి

**- సాకే హరి, రావులచెరువు సురేష్ డిమాండ్**



**ధర్మవరం, ఫిబ్రవరి 16 (మనసులో మాట)..** ఐసిడిఎస్ ధర్మవరం ప్రాజెక్టులో సీడీపీఓగా పనిచేసిన కేవై లక్ష్మిపై సమగ్ర న్యాయ విచారణ చేపట్టి విధుల నుంచి పూర్తిస్థాయిలో సస్పెండ్ చేయాలని సాకే హరి, రావులచెరువు సురేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నేడు ధర్మవరం ఆర్డీవో/ఈవో కి వినతిపత్రం సమర్పించారు.వారు మాట్లాడుతూ, ధర్మవరం ఐసిడిఎస్ ప్రాజెక్టులో సీడీపీఓగా పనిచేసిన సమయంలో కేవై లక్ష్మి అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపించారు. అంగన్వాడీ కార్యకర్తల వద్ద నుంచి కమిషన్ల రూపంలో డబ్బులు వసూలు చేశారని పేర్కొన్నారు.ఓబులాయపల్లి సెంటర్-1కు సంబంధించి సీడీపీఓ సమీప బంధువు ఉండటంతో, ఆ కేంద్రానికి ప్రభుత్వం నుంచి వచ్చే పౌష్టికాహార సరుకులను వేరే మార్గాల్లో మళ్లించి విక్రయించారని ఆరోపించారు. అలాగే ప్రభుత్వ బిల్లులను అనవసరంగా మంజూరు చేయడం జరిగిందన్నారు. రాజేంద్రనగర్, శారదనగర్ తదితర కేంద్రాల్లో కూడా అవినీతి జరిగిందని తెలిపారు. గత అంగన్వాడీ నియామకాల్లో అనేకమంది సామాన్య ప్రజల వద్ద నుంచి లంచాలు తీసుకుని, స్థానికులు కాకపోయినా ఆయాలుగా నియమించారని ఆరోపించారు. ప్రతి కేంద్రానికి ప్రభుత్వం నుంచి వచ్చే మెయింటెనెన్స్ నిధులను దుర్వినియోగం చేశారని పేర్కొన్నారు. కొందరు సూపర్వైజర్లు మెడికల్ లీవ్లో ఉన్నప్పటికీ వారికి జీతాలు మంజూరు చేసి, అందులో శాతం వసూలు చేసినట్లు ఆరోపించారు.ఇలాంటి అనేక అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఆమెను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి బదిలీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన అధికారిపై తక్షణ శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, లేకపోతే భవిష్యత్తులో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



## వార్మింగ్ డే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..

**- ఏపీ స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ విజయ్**

**ధర్మవరం ఫిబ్రవరి 16 (మనసులో మాట)..** ఫిబ్రవరి 17వ తేదీ నిర్వహించే వార్మింగ్ డే ను విజయవంతం చేయాలని ఏపీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ధర్మవరం డివిజన్లోని ధర్మవరం రూరల్ అర్బన్ లోని రెసిడెన్షియల్ హాస్టల్ లను వారు సందర్శించారు. వార్మింగ్ డే పై సమీక్షను కూడా వారు నిర్వహించారు. సంబంధిత అధికారులు, సిబ్బంది ఏరియా హెల్త్ స్టాఫ్ అందరు కూడా మీ యొక్క హాస్టల్స్ ను సందర్శించి ఆల్బెండజోల్ టాబ్లెట్ ఇచ్చారా? అలాగే హాస్పిటల్ స్టాఫ్ టాబ్లెట్ ఎప్పుడు ఇచ్చారు? ఎలా మింగాలి? అన్ని విషయాలు మీకు చెప్పారా? రెసిడెన్షియల్ హాస్టల్ వారిని అడిగి తెలుసుకున్నారు. అలాగే కేజీబీవీ స్కూల్ నందు పిల్లలకు నులిపురుగులు నివారణ కొరకు తెలిపే కార్యక్రమ వీడియోలు చూపించి అవగాహన కల్పించారు. ఆల్బెండజోల్ టాబ్లెట్ గురించి వాటి ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలియజేశారు. ధర్మవరం రూరల్ పరిధిలో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను, లక్ష్మీ చెన్నకేశవపురంలోని యశోద స్కూల్ లను సందర్శించడం సందర్శించారు. అక్కడ ఉన్న రెండు అంగన్వాడి సెంటర్లను సందర్శించి, ఆల్బెండజోల్ ప్రోగ్రాం గురించి వివరించారు. సాయి నగర్ లోని బాల సదన్ హాస్టల్ ను, కొత్తపేటలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చెన్నారెడ్డి , రాజేష్ ,ధర్మరం అర్బన్ డాక్టర్లు, పన మలేరియా అసిస్టెంట్ లు, కమ్యూనిటీ ఆర్గనైజర్స్, ఏఎన్ఎంలు , ఆశ లు, అంగన్వాడి లు పాల్గొన్నారు.

## ఎండిఆర్టీ ఏజెంట్లను సన్మానించిన ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్




**ధర్మవరం ఫిబ్రవరి 16 (మనసులో మాట)..** ధర్మవరంలో ఎల్ఐసి కార్యాలయంలో గత పది సంవత్సరాలుగా ధర్మవరం ఎల్ఐసి ఏజెంట్లు ఎండిఆర్ టి సాధించిన ఎల్ఐసి ఏజెంట్ల ను బ్రాంచ్ కార్యాలయంలో మేనేజర్ పి. విజయ్ శేఖర్ దుశ్యాలవాతో సన్మానించారు ఎం డి ఆర్ టి దినోత్సవ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ ఎం. విజయ శేఖర్ ఆధ్వర్యం లో గత 10 సంవత్సరాలలో ఎం డి ఆర్ టి కి అర్హత సాధించిన ఏజెంట్స్ మిత్రుల సమావేశం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశం లో మేనేజర్ శ్రీ. విజయ శేఖర్ మాట్లాడుతూ ఎండీఆర్టీ యొక్క ప్రాధాన్యత సాధించవలసిన ఆవశ్యకత కలిగే ప్రయోజనాలు వివరంగా తెలియజేశారు. ఏ ఏ ఓ ఆనంద్, ఎల్ఐసి ఏం డి ఆర్ టి ఏజెంట్లు సీ,ఎమ్ క్లబ్స్ మెంబర్స్ సంద్ర రమేష్, డివి రమణారెడ్డి, నాగరాజు, లక్ష్మీనారాయణ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 22న నిర్వహించే చేనేత గర్జనను విజయవంతం చేయండి

**- చేనేత కార్మిక సంఘం నాయకులు**



**ధర్మవరం ఫిబ్రవరి 16 (మనసులో మాట)..** చేనేత కార్మిక సంఘం, సహకార సంఘాలు, వస్త్ర విక్రయ దారుల సంఘం ఆధ్వర్యంలో చేనేతల న్యాయమైన డిమాండ్ల సాధనకై ఈనెల 22న చలో మంగళగిరి చేనేత గర్జనను విజయవంతం చేయాలని చేనేత కార్మిక సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22న మంగళగిరిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం గాలి గోపరి నుండి నూతన సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తామని, నేతన్న సర్కిల్ ఎన్ఆర్ఐ హాస్పిటల్ దగ్గర సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో పలుచోట్ల వాల్పోస్టర్లను వారు అతికించారు. మొత్తం 16 సంఘముల నాయకులు ఈ సభలో పాల్గొంటున్నారని, ధర్మవరం నియోజకవర్గము నుండి వందల సంఖ్యలో చేనేత కార్మికులు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సీనియర్ టీడీపీ నేత సుబ్బన్న శెట్టి మృతికి ఎమ్మెల్యే సంతాపం



**పలమనేరు ఫిబ్రవరి 16( మనసులో మాట):** నియోజకవర్గంలోని వి.కోట మండల మాజీ వైస్ ఎంపీపీ వి.ఎస్.గోపినాథ్ తండ్రి, టీడీపీ సీనియర్ నాయకులు సుబ్బన్న శెట్టి మృతికి పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి సోమవారం తన సంతాపాన్ని తెలియజేశారు. వి.కోట మండలం కొంగాటం పంచాయతీకి చెందిన సుబ్బన్న శెట్టి వృద్ధాప్య సమస్యతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మండల టిడిపి నేతలతో కలిసి వారి స్వగ్రామానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపీనాథ్ కుటుంబీకులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ సంతాప కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, వీ.కోట మండల నాయకులు రాంబాబు,రంగనాథ్, చౌడప్ప, అక్మల్, హరి, కుమార్, చంద్రారెడ్డి, కేశవరెడ్డి,సతీష్, జనార్ధన్, చందు సతీష్, బీజేపీ నాయకులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సన్నవడ్ల బకాయిలు రూ.514.36 కోట్లు విడుదల



**హైదరాబాద్, ఫిబ్రవరి 16:** ధాన్యం రైతులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఖరీఫ్‌లో సన్న వడ్లు కొనుగోలుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బోనస్ బకాయిలను క్లియర్ చేస్తూ రూ.514.36 కోట్ల నిధులను విడుదల చేసింది. క్వింటల్‌కు రూ.500 చొప్పున బోనస్ రూపంలో రైతుల ఖాతాల్లో నేరుగా జమ కానున్నాయి. దీని ద్వారా సుమారు 2.17 లక్షల మంది రైతులు నేరుగా లబ్ధి పొందనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మొత్తం 1,939.58 కోట్ల రూపాయల బోనస్‌ను చెల్లించింది. రాష్ట్రంలో సన్న బియ్యం సాగును ప్రోత్సహించడం, రైతులకు మెరుగైన గిట్టుబాటు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు. ల్గ÷తుల సంక్షేమమే ప్రాధాన్యంగా .. ధాన్యం కొనుగోళ్లు, బోనస్ చెల్లింపులు, ఎమ్ఎస్‌పీతో పాటు అదనపు ప్రోత్సాహకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. ఈ నిధుల విడుదలతో పెండింగ్ బకాయిలు దాదాపు పూర్తిగా క్లియర్ అయ్యే అవకాశం ఉంది. రైతులు తమ బ్యాంక్ ఖాతాలను చెక్ చేసుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత కొనుగోలు కేంద్రాలు, సివిల్ సప్లైస్ శాఖను సంప్రదించాలని అధికారులు సూచించారు. పెండింగ్ బకాయిలు విడుదలతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నేటి నుంచి బయో ఏషియా సదస్సు

## రెండ్రోజుల పాటు జరుగనున్న అంతర్జాతీయ సదస్సు

## సదస్సును ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

బయో ఏషియాఉ2026 సదస్సుకు రాజధాని ముస్తాబైంది. నేడు, రేపు (ఈ నెల 17, 18 తేదీల్లో) హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్(హెచ్ఐసీసీ) హాల్-4లో రెండ్రోజులపాటు సదస్సు నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. 17న సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ, మంత్రి శ్రీధర్‌బాబు బయో ఏషియా సదస్సు 23వ ఎడిషన్‌ను ప్రారంభిస్తారు. 'టెక్‌బయో అన్‌లీష్డ్ ఏఐ, ఆటోమేషన్- బయాలజీ రివల్యూషన్"అనే థీమ్ తో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా బయో టెక్నాలజీ, ఔషధాలు, హెల్త్ రంగాలకు చెందిన నిపుణులు, 50 దేశాలకు చెందిన 3 వేల మంది ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొంటారు. గ్లోబల్ లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ రంగాల్లో నూతన ఆవిష్కరణలు, సరికొత్త ఆలోచనలను ఈ సదస్సు వేదికగా పంచుకోనున్నారు.




**హైదరాబాద్, ఫిబ్రవరి 16:** తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 23వ బయో ఏషియా 2026 అంతర్జాతీయ సదస్సు ఫిబ్రవరి 17 మంగళవారం నుండి భాగ్యనగరంలో అట్టహాసంగా ప్రారంభం కానుంది. హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సును రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ ఏడాది సదస్సును 'టెక్‌బయో అన్‌లీష్డ్ ఏఐ, ఆటోమేషన్, జీవశాస్త్ర రంగంలో వస్తున్న విప్లవాత్మక పరిణామాలు' అనే ప్రధాన ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ంఎ), ఆటోమేషన్ వంటివి లైఫ్ సైన్సెస్ , హెల్త్‌కేర్ రంగాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయనే అంశాలపై ఈ సదస్సులో లోతైన చర్చలు జరగనున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా అంతర్జాతీయ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి, అనంతరం సదస్సును ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ సదస్సులో పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో పాటు అంతర్జాతీయ స్థాయి నిపుణులు పాల్గొంటారు. పెన్సిల్వేనియా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసన్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ బ్రూస్ ఎల్ లెవిన్, ఆమ్జెన్ చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ హోవర్డ్ వై చాంగ్ పాల్గొననున్నారు. వీరితో పాటు 50కి పైగా దేశాల నుండి సుమారు 4,000 మంది ప్రతినిధులు, శాస్త్రవేత్తలు , ఫార్మా దిగ్గజాలు ఈ వేదికపై తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో లైఫ్ సైన్సెస్ రంగానికి సంబంధించిన అనేక కీలక అంశాలతో పాటు నెక్ట్స్ జనరేషన్ బయోలాజిక్స్.. ఔషధ తయారీలో వస్తున్న నూతన మార్పులు. ఏఐ / డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్.. డేటా అనలిటిక్స్ , ఏఐ సాయంతో రోగ నిర్ధారణ, చికిత్స. తెలంగాణ రైజింగ్ 2047.. 2047 నాటికి తెలంగాణను వరల్డ్-క్లాస్ లైఫ్ సైన్సెస్ ఎకోసిస్టమ్‌గా మార్చే రోడ్‌మ్యాప్. ఆర్ / డీ (పరిశోధన).. గ్లోబల్ హెల్త్ ఇంపాక్ట్ , కొత్త వ్యాధుల చికిత్సకు అవసరమైన మౌలిక వసతులు వంటి వాటిపై చర్చాగోష్టులు నిర్వహించనున్నారు. ఈ సదస్సు ద్వారా హైదరాబాద్ నగరం ప్రపంచ లైఫ్ సైన్సెస్ మ్యాప్‌లో తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకోనుంది. లైఫ్ సైన్సెస్ రంగంలో సుమారు 9,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్, 175కి పైగా ప్రదర్శనకారులు ఈ సదస్సు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. దేశంలోనే అతిపెద్ద 'టెక్‌బయో' హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ సదస్సు రూపుదిద్దుకుంది.



# ఉత్కంఠ.. ఉద్రిక్తం.. ఉత్సాహం

## మేయర్లు, చైర్మన్ఎన్నికల్లో గందరగోళం

- నిజామాబాద్‌లో కాంగ్రెస్.. కొత్తగూడెంలో సీపీఐకి పట్టం
- కామారెడ్డి, ఆదిలాబాద్‌లో స్వతంత్రులకు అవకాశం
- ఇబ్రహీంపట్నంలో ఉద్రిక్తత.. బల్దియా ఆసీసుపై రాళ్లదాడి
- తొర్రూర్‌లోఉద్రిక్తం.. ఎక్స్అఫిషియోగా ఓటేసిన ఎంపీ కావ్య
- మున్సిపల్ ఆఫీసు వద్ద బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 16:** రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, ఏడు కార్పొ రేషన్లలో చైర్మన్లు, వైస్ చైర్మన్లు. మేయర్లు, డిప్యూటీ మేయర్ల ఎన్నిక తీవ్ర ఉద్రిక్తతల మధ్య జరిగింది. కొన్ని పట్టణాలు, నగరాల్లో అంచనాలు తారు మరయ్యాయి. ఇబ్రహీంపట్నం, తొర్రూరు, క్యాతనపల్లి, జనగామ, జమ్మికుం టలో ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఏడు కార్పొరేషన్లలో ఐదింటిని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. కొత్తగూడెంలో సీపీఐ జెండా ఎగిరింది. కరీం నగర్ కార్పొరేషన్ మేయర్ పదవి ఎట్టకేలకు బీజేపీకే దక్కింది. ఇక్కడ ఎక్స్ అఫిషియో సభ్యుడిగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఇక్కడి నుంచి కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్‌గా మాజీ మేయర్ సునీల్ రావుగా ఎన్నికయ్యారు. నిజామాబాద్ మేయర్‌గా కూరగాయల ఉమారాణిని ఎన్నుకున్నారు. తొలిసారిగా కార్పొరేషన్లుగా అప్‌గ్రేడ్ అయిన మంచిర్యాల, మహబూబ్ నగర్, నల్లగొండలలో కాంగ్రెస్ జెండా ఎగి రింది. రామగుండం మేయర్‌గా మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్‌గా 57వ డివిజన్ కార్పొరేటర్ పాతిపెల్లి ఎల్లయ్య ఎన్నికయ్యారు. అనూహ్య పరిణామాల మధ్య కామారెడ్డి, ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ స్థానాలు ఇండిపెండెంట్లకు దక్కాయి. కామారెడ్డి నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలుపొందిన ఇప్పు ఉమారాణి మున్నిపల్ చైర్ పర్సన్ అయ్యారు. ఆమె కౌన్సిలర్‌గా గెలిచిన తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. ఇక్కడ మ్యాజిక్ ఫిగర్ దక్కక పోవ డంతో ఉమారాణికి కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్దతు ఇచ్చాయి. వైస్ చైర్ పర్సన్ బీఆర్ఎస్ కు దక్కింది. ఆదిలాబాద్ లో కాంగ్రెస్ బలపర్చిన స్వతంత్ర అభ్యర్థి బండారి అనూష చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. తొర్రూరులో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చోటు చేసుకున్న గొడవలో మాజీ మంత్రి ఎర్రబెల్లి పీఏకు స్వల్పంగా గాయాలయ్యాయి. ఇక్కడి నుంచి వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి ఎక్స్ అఫీషియో ఓటును వినియోగించుకునేందుకు రావడంతో ఉద్రిక్తత నెలకొంది. ఇబ్రహీంపట్నం లో కౌన్సిలర్ల కిడ్నాప్ వార్త కలకలం రేపింది. దీంతో ఆందోళన కారులు బల్దియా ఆఫీసుపై రాళ్లు రువ్వడంతో గందరగోళం నెలకొంది.



తెలంగాణలో మున్సిపల్ కార్పొరేషన్‌లో కొత్త పాలకవర్గాలు కొలువు తీరాయి, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లపై ఎస్ఈసీ అధికారిక వివరాలు వెల్లడించింది. ఈ వివరాల ప్రకారం కాంగ్రెస్ ఖాతాలో 82 మున్సిపాలిటీలు, 5 కార్పొరేషన్లు చేరాయి. బీఆర్ఎస్ ఖాతాలో 17 మున్సిపాలిటీలు చేరగా, బీజేపీ ఖాతాలో ఒక మున్సిపాలిటీ, ఒక కార్పొరేషన్ చేరింది. ఇక సీపీఐ ఖాతాలో కొత్తగూడెం కార్పొరేషన్ చేరగా, ఇండిట్లు నాలుగు మున్సిపాలిటీలను దక్కించుకున్నారు.



# 10 మున్సిపాలిటీల్లో వాయిదా



## ఖానాపూర్‌లో బీజేపీ, బీఆర్ఎస్ కౌన్సిలర్ల గైర్హాజరు

## సుల్తానాబాద్‌లో ఖరారు కాని చైర్మన్, వైస్ చైర్మన్ పేర్లు

## కోరం లేక వాయిదా వేసిన అధికారులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 16:** రాష్ట్రవ్యాప్తంగా 9 మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ఎన్నికలు వాయిదా పడ్డాయి. పలుచోట్ల బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవానికి గైర్హాజరయ్యారు. దీంతో కోరం లేక పాలకమండలి ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్, ఇంద్రేశం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు, జనగామ, పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్, నిర్మల్ జిల్లా ఖానాపూర్, మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం, ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్, మహబూబాబాద్ జిల్లా తొర్రూర్, డోర్నకల్ బల్దియాలో చైర్మన్, వైస్ చైర్మనే పేర్లు ఇంకా ఫిక్స్ కాలేదు.

### కుదరని ఏకాభిప్రాయం

**నిర్మల్:** ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోరం లేకపోవడంతో వాయిదా పడింది, 12 మంది కౌన్సిలర్లకు గాను కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు, ఒక్క ఇండి పెండెంట్ కౌన్సిలర్ మాత్రమే సమావేశానికి హాజరై ప్రమాణ స్వీకారం చేశారు. మిగతా నలుగురు బీజేపీ సభ్యులు, నలుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు గైరాజరయ్యారు. దీంతో కోరం లేక ఎన్నికలు వాయిదా వేశారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య జరిగిన మంతనాలు సయోధ్య కుదరలేదని తెలుస్తోంది.

### క్యాతనపల్లిలో తీవ్ర ఉద్రిక్తత

**కోల్ బెల్ట్:** మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్ ఆఫీస్ వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కార్యాలయంలోకి దూసుకెళ్లేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ శ్రేణులు ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో సుమారు రెండు గంటలు సేపు అక్కడ గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఉదయం 10.30 గంటల కు మున్సిపల్ కార్యాలయానికి చేరుకోవాల్సిన కౌన్సిలర్లు..12 గంటల వరకు కూడా ఎవరు రాలేదు. దీంతో కోరం లేకపోవడంతో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను రేపటికి వాయిదా వేస్తున్నట్లు మందమర్రి తహసీల్దార్, ప్రత్యేక అధికారి సతీష్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు.

# తొర్రూరులో ఉద్రిక్తత

## మున్సిపల్ వద్ద బీఆర్ఎస్, కాంగ్రెస్ ఘర్షణ

## భారీగా మోహరించిన పోలీసులు

**మహబూబాబాద్, ఫిబ్రవరి 16 :** తొర్రూర్ మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. బీఆ ర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు ఘర్షణకు దిగాయి. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు బస్సులో మున్సిపల్ కార్యాల యానికి చేరుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అడ్డుకోవడంతో ఘర్షణ వాతావరణం నెల కొంది. చివరకు బస్సును ఆఫీస్ వరకు అనుమతిం చారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో కలిసి కాంగ్రెస్ కౌన్సిలర్లు వచ్చారు. వరంగల్ ఎంపీ కావ్య ను ఎక్స్ అఫీషియో సభ్యులుగా నమోదు చేయడం పట్ల మాజీ మంత్రి ఎర్రబెల్లి అభ్యంరతం వ్యక్తం చేశారు. మాజీ మంత్రిని అధికారులు అక్కడి నుంచి పంపించి వేశారు. ఈ క్రమంలో అక్కడికి భారీ సంఖ్యలో చేరుకున్న ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు పరస్పరం వ్యతిరేకంగా నినాదాలు చేసుకున్నారు. ఎర్రబెల్లి పీఏపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడ్డారు. పరిస్థి తి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు భారీ సంఖ్యలో మోహరించారు.

# పట్టణాల్లో కాంగ్రెస్‌కు ప్రజల భారీ మద్దతు

## ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజల తీర్పు

## రాజకీయాలకు అతీతంగా మధిర అభివృద్ధి

## మీడియాతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం,ఫిబ్రవరి16 :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘనవిజయంపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మధిరలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా పట్టణాల్లో కాంగ్రెస్‌కు ఈ స్థాయిలో ప్రజలు పట్టం కట్టడం చారిత్రాత్మకమని ఆయన అభివర్ణించారు. అభివృద్ధి, సంక్షేమం , ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతోనే ప్రజలు ఈ తీర్పు ఇచ్చారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలోని సుమారు 90 నుంచి 95 మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. కేవలం గ్రామాల్లోనే కాకుండా పట్టణ ప్రాంతాల్లో కూడా కాంగ్రెస్ అత్యంత బలంగా ఉందని ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పట్టణ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం చేసిన కృషికి ఇది నిదర్శనమని ఆయన కొనియాడారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని ఏకపక్షంగా గెలిపించిన ఓటర్లకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా, ప్రభుత్వం మరింత బాధ్యతగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి, పట్టణ ప్రజల రుణం తీర్చుకుంటామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భవిష్యత్తు ప్రణాళికల గురించి మాట్లాడుతూ, 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఇందుకోసం పారిశ్రామికీకరణ, మౌలిక వసతుల కల్పన , ఉద్యోగాల సృష్టిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. మధిర నియోజకవర్గాన్ని మోడల్ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా 'డెవలప్మెంట్ కమిటీ'ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. 'నో పాలిటిక్స్.. ఓన్లీ డెవలప్మెంట్ అనే నినాదంతో ముందుకు సాగుతామని, ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# కాంగ్రెస్ తీరు దుర్మార్గం

**మండిపడ్డ కేంద్రమంత్రి బండి**

**కరీంనగర్, ఫిబ్రవరి 16:** కరీంనగర్ పట్టణ మేయర్ ఎన్నికల్లో కాంగ్రెస్ అనుసరించిన తీరుపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రజల తీర్పును పక్కనబెట్టి కాంగ్రెస్ కుట్రలకు పాల్పడిందని ఆయన ఆరోపించారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక విషయంలో అధికారాన్ని దుర్వినియోగం చేసి బీజేపీకి మేయర్ పదవి రాకుండా అడ్డుకుందని మండిపడ్డారు. బీజేపీ బలపడుతున్నందుకే కాంగ్రెస్ భయపడుతోందని అన్నారు. ప్రజల్లో బీజేపీకి పెరుగుతున్న ఆదరణను కాంగ్రెస్ తట్టుకోలేకపోతోందని పేర్కొన్నారు. తాను ప్రధాని నరేంద్ర మోదీకి మాటిచ్చానని, కరీంనగర్‌లో బీజేపీని గెలిపించి తన హామీని నిలబెట్టుకున్నానని తెలిపారు. కరీంనగర్ ప్రజలు ఎప్పటికీ బీజేపీతోనే ఉంటారని, భవిష్యత్తులో కూడా పార్టీ విజయాలను కొనసాగిస్తుందని బండి సంజయ్ పేర్కొన్నారు. బలం లేని చోట కూడా కాంగ్రెస్ కుట్రలకు తెరలేపిందన్నారు. ప్రలోభాలతో కార్పొరేటర్లను వశపరచుకునే ప్రయత్నం చేసిందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నీతిమాలిన పనులను ఆయన తప్పుపట్టారు. కాగా, కరీంనగర్ కార్పొరేషన్‌ను బీజేపీ దక్కించుకుంది. 34 మంది కార్పొరేటర్ల మద్దతుతో ఆ పార్టీ నేత కొలగాని శ్రీనివాస్ మేయర్‌గా ఎన్నికయ్యారు. డిప్యూటీ మేయర్‌గా కూడా అదే పార్టీకి చెందిన సునీల్‌రావు అనే వ్యక్తి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి అధికారికంగా ఈ విషయాన్ని వెల్లడించారు. మేయర్ పదవిని సాధించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కీలక పాత్ర పోషించారు.

# చిరంజీవి భుజానికి సర్జరీ

**కోలకుంటున్నానంటూ పోస్ట్**



**హైదరాబాద్, ఫిబ్రవరి 16:** అగ్ర కథానాయకుడు చిరంజీవి భుజానికి సర్జరీ జరిగింది. ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా చిరు పోస్ట్ పెట్టారు. తాను త్వరగా కోలుకోవాలని ప్రార్థించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. చేతికి పట్టీ ఉండటం గమనించి పలువురు శ్రేయోభిలాషులు నా ఆరోగ్యం గురించి ఆరా తీశారు. నా భుజానికి చిన్న కీ–హోల్ సర్జరీ జరిగింది. ప్రస్తుతం నేను బాగానే కోలుకుంటున్నా. నా దినచర్య సజావుగా సాగుతోంది. ఆర్థోస్కోపీ సర్జన్ డాక్టర్ నితిన్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. సర్జరీ విషయంలో తీసుకున్న జాగ్రత్తలు, ఆయన నైపుణ్యంతో ఆ ప్రక్రియ అంతా సజావుగా, సౌకర్యవంతంగా సాగింది. నా పట్ల మీరు చూపిస్తున్న ప్రేమ, అభిమానం, అందిస్తున్న దీవెనలకు మనసు ఎంతో సంతోషంగా ఉందని ఎక్స్ వేదికగా చిరంజీవి వెల్లడించారు. ఇదిలావుంటే అల్లు శిరీష్ వివాహం సందర్భంగా మొదటి శుభలేఖను చిరంజీవికి అందించారు. అల్లు అరవింద్ దంపతులు, అల్లు శిరీష్ స్వయంగా చిరు ఇంటికి వెళ్లి నూతన వస్త్రాలతో పాటు వివాహ ఆహ్వాన పత్రికను అందించి పెళ్లికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిరంజీవి చేతికి కట్టు ఉండటం గమనించి పలువురు అభిమానులు ఆందోళన చెందారు. ఆయనకు ఏమైందంటూ ఆరా తీయడం మొదలు పెట్టారు. ఈ క్రమంలో చిరంజీవి స్వయంగా తన ఆరోగ్య పరిస్థితిని వివరిస్తూ పోస్ట్ పెట్టారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల శాతం పెరిగింది

**ఫలితాలపై బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు విశ్లేషణ**



**హైదరాబాద్, ఫిబ్రవరి 16:** తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ప్రజల నుండి మంచి ఆదరణ లభించిందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు తెలిపారు. ఈ ఎన్నికల్లో పార్టీ ఓట్ల శాతం గణనీయంగా పెరిగిందని తెలిపారు. గతంతో పోలిస్తే ఎక్కువ స్థానాల్లో బీజేపీ విజయం సాధించడం పార్టీ బలోపేతానికి సంకేతమని పేర్కొన్నారు. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో బీజేపీ ఎదుగుదలను అడ్డుకునేందుకు ఇతర పార్టీలు అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ, ప్రజలు బీజేపీకి మద్దతుగా నిలిచారని రామచందర్ రావు అన్నారు. భైంసాలో బీజేపీ విజయం సాధించకుండా చేయాలని చాలా ప్రయత్నాలు జరిగాయని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 15 మున్సిపాలిటీల్లో బీజేపీ గట్టిపోటీ ఇచ్చిందని ఆయన వెల్లడించారు. ది రాష్ట్రంలో బీజేపీ ప్రభావం పెరుగుతున్నదానికి నిదర్శనమని రామచందర్ రావు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తెలంగాణ బీజేపీకి ఉత్సాహాన్ని నింపాయని రామచందర్ రావు పేర్కొన్నారు.

# ఇక ఈ అవమానాన్ని భరించలేను

- పార్టీలో కొనసాగడం కష్టం
- జగిత్యాలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు రాసిచ్చారు
- కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి ఆవేదన



**జగిత్యాల,ఫిబ్రవరి16 :** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్టీలో కొనసాగడంపై ఆలోచిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్ ఏంటో గోచరించడం లేదని, అవమానాలు ఇంకెంతకాలం భరించాలని ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ వర్గాల మధ్య విభేదాలు తలెత్తిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ మెజార్టీ స్థానాలు కైవసం చేసుకున్నప్పటికీ.. ఛైర్మన్ పదవి ఎవరికి ఇస్తారన్న దానిపై ప్రతిష్టంభన ఏర్పడింది. ఈ క్రమంలోనే జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ వర్గీయులు క్యాంప్ రాజకీయాలు చేశారు. చివరికి సంజయ్ వర్గానికి చెందిన వ్యక్తి ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. దీంతో జీవన్‌రెడ్డి అసహనానికి గురైనట్లు సమాచారం. ఈ ఎన్నిక ముగింపు కాదు.సోమవారం జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ ఉన్నంతకాలం నాకు వేధింపులు తప్పవు. పవర్ ఆఫ్ అటార్నీ ఎమ్మెల్యే సంజయ్‌కు రాసిచ్చారా అంటూ ఆవేదన చెందారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు జగిత్యాల కాంగ్రెస్ పట్టా రాసిచ్చారు. ఎమ్మెల్యే పార్టీ మారలేదని స్పీకర్ అంటున్నారు. ఆయన మాత్రం కాంగ్రెస్ పార్టీతో సంసారం చేస్తున్నారు. కార్యకర్తల మనోభావాలను పార్టీ అధినాయకత్వం గౌరవించాలి. జగిత్యాలలోనే ఇలా ఉంటే.. పార్టీ మారిన మరో 9 ప్రాంతాల్లో ఎలా ఉందో..అని జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఎంపిక విషయంలో కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అసంతృప్తితో ఉన్నారు. తన ప్రతిపాదనను కాదని, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గానికి అధిష్టానం ప్రాధాన్యత ఇవ్వడంతో ఆయన కలత చెందారు. తన వర్గానికి చెందిన వ్యక్తికి కాకుండా.. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గానికి చెందిన సమిండ్ల వాణిని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఎంపిక చేయడాన్ని ఆయన అవమానంగా భావిస్తున్నారు. 'నా గురించి, పార్టీతో నాకు ఉన్న అనుబంధం గురించి మీకు తెలుసు. పార్టీలో కొనసాగాలనే విషయంపై ఆలోచించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయన ఎవరో వచ్చి మా మీద ఆధిపత్యం చెలాయిస్తున్నారు. మా హక్కులను కాలరాస్తున్నారు. మా కాంగ్రెస్ కార్యకర్తల హక్కులను కాపాడలేకపోతున్నా. ఈ క్షోభ ముగింపు కాదు. ఈ వేధింపులు భరిస్తూ పార్టీలో కొనసాగగలుగుతామా? అన్న ప్రశ్న తలెత్తుతోంది. ఈ వేధింపులు భరించగలుగుతానా? ఎంత కాలం భరించగలుగుతాను? దీనికి పరిష్కారం ఏంటి? అని కూడా ఊహించలేకపోతున్నా' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

# రాష్ట్రవ్యాప్తంగా నేడు కేసీఆర్ జన్మదిన వేడుకలు

**తెలంగాణ భవన్‌లో 72 కిలోల కేక్ కట్ చేస్తాం**

**బిఆర్ఎస్ నేత సాయికిరణ్ వెల్లడి**



**హైదరాబాద్, ఫిబ్రవరి 16:** తెలంగాణ రాష్ట్రం అంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసే రోజు కేసీఆర్ పుట్టిన రోజు అని బీఆర్ఎస్ నేత తలసాని సాయికిరణ్ యాదవ్ అన్నారు. ఆయన గాంధేయ మార్గంలో తెలంగాణ రాష్ట్రాన్ని ధించిన నాయకుడని కొనియాడారు. తెలంగాణభవన్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెచ్చిన తెలంగాణను పదేండ్లలో దేశంలోనే నెంబర్ వన్ స్థాయికి తీసుకెళ్ళిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. తెలంగాణ జాతిపితగా కేసీఆర్‌ను గౌరవిస్తారని, రేపు తెలంగాణ భవన్‌లో కేసీఆర్ పుట్టినరోజు ఘనంగా జరుపుతున్నామని తలసాని సాయికిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కేటీఆర్, హరీష్ రావుతోపాటుగా తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితర సీనియర్ నేతలు అందరూ పాల్గొంటారని చెప్పారు. కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు ఉంటాయన్నారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ 72వ పుట్టినరోజు సందర్భంగా 72 కిలోల కేక్ కటింగ్ ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రావణ కాష్టంగా మారిందని సాయికిరణ్ అన్నారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ కాంగ్రెస్ పార్టీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని ఆరోపించారు. మున్సిపాలిటీ ఎన్నికలకు ఏ ముఖ్యమంత్రి కూడా ప్రచారం చేసిన దాఖలాలు లేవని అన్నారు. ముఖ్యమంత్రి ప్రచారం చేసినా కాంగ్రెస్ పార్టీకి 42 శాతం ఓటు షేర్ వచ్చిందని చెప్పారు. రేవంత్ రెడ్డి ఆయన జీవిత కాలంలో మళ్ళీ ముఖ్యమంత్రి కాలేదని అన్నారు. రౌడీయిజం ఎన్నో ఏండ్లు సాగదని వ్యాఖ్యానించారు. పదేండ్లు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీలా తాము కూడా వ్యవహరిస్తే ఆ పార్టీ ఉండేదే కాదన్నారు. కేసీఆర్‌ను తక్కువ చేసి మాట్లాడినంత మాత్రాన ఆయన పవర్ తగ్గదని, ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉంటారని అన్నారు. గాంధేయ మార్గంలో ఉద్యమం ఎలా చెయ్యాలో కేసీఆర్ తమకు నేర్పించారని చెప్పారు. ఉద్యమాలు తమకు కొత్తకాదని, తమ నాయకులపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ఎదుర్కొంటామని అన్నారు. తెలంగాణ భవన్‌లో డప్పు వాయిద్యాలతో కోలాహలంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు జరుగుతాయని తలసాని సాయికిరణ్ చెప్పారు. బీఆర్ఎస్ శ్రేణులు గ్రేటర్ హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో స్థానికంగా తమ కార్యక్రమాలు ముగించుకొని తెలంగాణ భవన్‌కు రావాలని కోరారు.

# సెంట్రల్ వర్సిటీ ల్యాప్‌టాప్ చోరీ కేసు

**హైదరాబాద్, ఫిబ్రవరి 16:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ల్యాప్‌టాప్‌ల చోరీ కేసును గచ్చిబౌలి పోలీసులు చేధించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. సీఆర్ రావు ఏఐఎమ్‌సీఎస్ విభాగం టార్గెగా చోరీ జరిగినట్లు పోలీసులు తెలిపారు. చోరీలో కూకట్‌పల్లికి చెందిన రేగుల చంద్రశేఖర్‌ని(30) ప్రధాన నిందితుడిగా గుర్తించారు. మిగిలిన ఇద్దరు సాయిచరణ్(19), అశ్విన్ రావు (19)ను అరెస్ట్ చేశారు. వీరిద్దరూ విద్యార్థులే. యూనివర్సిటీ భద్రతా వ్యవస్థ గురించి సరైన అవగాహనతో, అర్ధరాత్రి సమయంలో దుండగులు లోపలికి ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాలతో ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేసి.. నిందితులను గుర్తించి, అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి సుమారు 60 ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే చోరీకి ఉపయోగించిన 2 కార్లు, 3 సెల్ ఫోన్లను కూడా సీజ్ చేశారు. ఈ కేసులో నిందితులను రిమాండ్‌కు తరలించారు గచ్చిబౌలి పోలీసులు. యూనివర్సిటీ క్యాంపస్‌లో భద్రతా లోపాలపై కూడా దృష్టి సారించి తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# న్యాయవాది హత్య కేసు

**డీజీపీని నివేదిక కోరిన మానవ హక్కుల కమిషన్**



**హైదరాబాద్, ఫిబ్రవరి 16:** చేవెళ్ల పరిధిలో జరిగిన భూ వివాద ఘటనలో న్యాయవాది జి. స్వప్న కుమారి దారుణ హత్యను నివారించడంలో మొయినాబాద్ పోలీసులు తీవ్ర నిర్లక్ష్యం వహించారనే ఆరోపణలపై, డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ అధ్యక్షతన న్యాయవాదులు దాఖలు చేసిన ఫిర్యాదు పరిగణనలోకి తీసుకుంది. మృతురాలు తన సోదరుడిని నిందితుడిగా పేర్కొంటూ తన ప్రాణాలకు ముప్పు ఉందని ముందుగా పోలీసులకు హెచ్చరించినప్పటికీ, పోలీసులు సకాలంలో నివారణ చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని, ఇది విధి నిర్వహణలో తీవ్రమైన నిర్లక్ష్యంగా పరిగణించాల్సిన విషయమని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) నుండి సమగ్ర నివేదిక కోరుతూ, కేసును తదుపరి పరిశీలన కోసం మార్చి6కు వాయిదా వేశారు.

# దళితులను రక్షించేందుకు జాతీయ ఎస్సీ కమిషన్ కృషి

- కర్ల రాజేష్ మృతిపై అధికారులతో కమిషన్ సభ్యుడి విచారణ
- 10 రోజుల్లో రీ పోస్టుమార్టం నివేదిక ఇవ్వాలని ఆదేశం



**కోదాడ, ఫిబ్రవరి 16:** దళితులను రక్షించేందుకు జాతీయ ఎస్సీ కమిషన్ నిరంతరం కృషి చేస్తుందని జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచంద్రరావు స్పష్టం చేశారు. కోదాడ పట్టణంలో ఇటీవల పోలీసు లాకప్ డెత్‌కు గురైన కర్ల రాజేష్ కుటుంబాన్ని సోమవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా రాజేష్ తల్లి లలితమ్మను కలిసి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి మంజూరైన పెన్షన్ పత్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, అడిషనల్ డీజీ చౌహాన్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సమక్షంలో ఆమెకు అందజేశారు.

అనంతరం కోదాడ ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషన్ సభ్యుడు మాట్లాడుతూ పత్రికల్లో వచ్చిన వార్తల ఆధారంగా రాజేష్ కేసును కమిషన్ సుమోటోగా స్వీకరించిందని తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటికీ నేటి వరకు చార్జిషీటు ఎందుకు వేయలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే చార్జిషీటు దాఖలు చేయాలని ఆదేశించారు. ఈ కేసులో బాధ్యులైన సీఐపై చర్య తీసుకోవడమే కాకుండా ఎస్సైపై వెంటనే చర్యలు తీసుకోవాలని అడిషనల్ డీజీ, జిల్లా ఎస్పీలను ఆదేశించారు. 10 రోజుల్లో రీ పోస్టుమార్టం పూర్తి చేసి నివేదికను అందించాలని స్పష్టం చేశారు.

1989 జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ సెక్షన్ 4 ప్రకారం కమిషన్ ఆదేశాలను పాటించకపోతే నిర్లక్ష్యపు చట్టం కింద సస్పెన్షన్‌తో పాటు 6 నెలల జైలు శిక్ష ఉంటుందని అధికారులను హెచ్చరించారు. రాజేష్ తల్లికి 3 రోజుల్లో ఉద్యోగం, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లేదా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, వ్యవసాయ భూమి ఇచ్చేందుకు కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీజీ డీఎస్ చౌహాన్, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ నరసింహ, ఆర్డీఓ సూర్యనారాయణ, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి పాల్గొన్నారు.

# సిద్దిపేటలో వైభవంగా మహాశివరాత్రి వేడుకలు



## నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

## కన్నుల పండువగా స్వామివారి పల్లకి ఊరేగింపు




**మనసులో మాట -సిద్దిపేట**

నీలకంఠ సమాజం ఆధ్వర్యంలో గౌరీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనుక భాగంలో ఉన్న నీలకంఠేశ్వర నగర్‌లో జరిగిన ఈ వేడుకలకు భక్తులు భారీ సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఉదయం నుంచే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకాలు, అర్చనలు ముమ్మరంగా నిర్వహించారు. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సేవలు అందించారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసి పోయింది. సాయంత్రం స్వామివారిని పల్లకిపై అలంకరించి రాత్రి సమయంలో పట్టణంలో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. భక్తులు హరహర మహాదేవ శంకర నినాదాలు చేస్తూ ఊరేగింపులో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. రాత్రంతా స్వామివారిని స్మరించుకుంటూ భజన కార్యక్రమాలతో జాగారం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కడవేర్గు నరసింహులు, గుండ్ల యోగేశ్వర్, ప్రధాన కార్యదర్శి అబ్బుతిన్ సురేష్, కోశాధికారి కాల్వ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు గుండ్ల జనార్ధన్, కాల్వ శంకర్, సహాయ కార్యదర్శి కడవేర్గు యాదగిరి, సలహాదారులు గుండ్ల జనార్ధన్, లోక లక్ష్మీ రాజ్యం, కడవేర్గు శ్రీనివాస్, ఆలయ డైరెక్టర్లు రాయిని భాస్కర్, కడవేర్గు రాజు, సభ్యులు నారాయణ, సురేందర్, రాజు, శ్రీనివాస్, సుధాకర్, రామచంద్రన్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది సమన్వయంతో ఈ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు.







# బిచ్కుందలో కొలువుదీరిన మున్సిపల్ పాలకవర్గం

- చైర్మన్‌గా సీమ శెట్కార్, వైస్ చైర్మన్‌గా భాగ్యలక్ష్మి ప్రమాణ స్వీకారం
- హాజరైన జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావ్

**జుక్కల్, ఫిబ్రవరి 16 (మనసులో మాట):**

బిచ్కుంద వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మున్సిపల్ నూతన పాలకవర్గం సోమవారం ఘనంగా కొలువుదీరింది. జరిగిన ఎన్నికల ప్రక్రియలో మున్సిపల్ చైర్మన్‌గా సీమ శెట్కార్, వైస్ చైర్మన్‌గా భాగ్యలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం వారు పదవీ బాధ్యతలు స్వీకరిస్తూ లాంఛనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నూతన పుర పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావ్ హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ సీమ శెట్కార్, వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. బిచ్కుంద పట్టణ అభివృద్ధిలో నూతన పాలకవర్గం చురుకైన పాత్ర పోషించాలని, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

# బిచ్కుంద మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఏకగ్రీవం

## చైర్మన్‌గా సీమ శెట్కార్, వైస్ చైర్మన్‌గా భాగ్యలక్ష్మి

## ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు







**జుక్కల్, ఫిబ్రవరి 16 (మనసులో మాట):**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపల్ నూతన పాలకవర్గ ఎన్నిక సోమవారం పూర్తయింది. బిచ్కుంద మున్సిపాలిటీ మొట్టమొదటి చైర్మన్‌గా సీమ శెట్కార్, వైస్ చైర్మన్‌గా భాగ్యలక్ష్మి ప్రేమ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా ఎన్నికైన వారికి అభినందనలు తెలిపారు. అనంతరం మిగిలిన పది మంది కౌన్సిలర్లతో ఎన్నికల అధికారి చందర్ నాయక్ లాంఛనంగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో గోపాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ హయ్యూం, బిచ్కుంద సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, మున్సిపల్ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కొమురవెల్లిలో వైభవంగా మల్లన్న పెద్దపట్నం

- శరణుఘోషలతో మారుమోగిన శైవక్షేత్రం
- భక్తి పారవశ్యం నడుమ పసుపు బండారితో చతురస్రాకార పట్నం



**మనసులో మాట - సిద్దిపేట**

సిద్దిపేట జిల్లాలోని ప్రసిద్ధ శైవక్షేత్రం కొమురవెల్లిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో అత్యంత వైభవంగా నిర్వహించే పెద్దపట్నం ఘట్టం సోమవారం ఘనంగా జరిగింది. మహాశివరాత్రిని పురస్కరించుకుని సంప్రదాయ పద్ధతిలో ఒగ్గు పూజారులు, శివసత్తుల ఆశీస్సులతో 'మల్లన్న శరణు' ఘోషల మధ్య పసుపు, సున్నం మిశ్రమంతో (బండారి) నేలపై విశాలమైన చతురస్రాకార పెద్దపట్నం గీశారు. ఈ పట్నం మల్లన్నకు అంకితమైన పవిత్ర చిహ్నంగా భక్తులు భావిస్తారు. పసుపు రంగుతో మెరిసిన ఈ పట్నాన్ని దాటితే తమ కోరికలు తీరుతాయని, మల్లన్న కటాక్షంతో కష్టాలు తొలగిపోయి సుభిక్షం కలుగుతుందని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. ఉదయం నుంచే వేలాది మంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు. 'శరణు శరణు మల్లన్న', 'కొమురవెల్లి మల్లన్న శరణు' అంటూ గళమెత్తి నినదిస్తూ పట్నాన్ని భక్తిశ్రద్ధలతో దాటారు. ఈ సందర్భంగా డప్పుల నాదాలు, ఒగ్గు పూజారుల జపాలు, శివసత్తుల ఆశీర్వాదాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మికోత్సాహంతో కళకళలాడింది. సంప్రదాయానికి అనుగుణంగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఒగ్గు పూజారులు మల్లన్న వైభవాన్ని వివరించే ఒగ్గు కథలతో భక్తులను భక్తిరసంలో ముంచెత్తారు. తెలంగాణ నలుమూలలతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భారీగా భక్తులు తరలిరావడంతో కొమురవెల్లి గ్రామం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించారు. పసుపు ప్రాధాన్యంతో, మహాశివరాత్రి వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకువచ్చింది.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

# పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్‌గా నూగిళ్ల మల్లయ్య

**వైస్ చైర్మన్‌గా ముస్కాన్ నబ్ ఏకగ్రీవ ఎన్నిక**

**కౌన్సిలర్లతో ప్రమాణం చేయించిన ఆర్డీఓ గంగయ్య**




**పెద్దపల్లి, ఫిబ్రవరి 16 (మనసులో మాట):**

పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ సోమవారం అధికారికంగా ముగిసింది. ఫిబ్రవరి 13న జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన 36 మంది కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారోత్సవాన్ని పురపాలక సంఘం ఏర్పాటు చేసింది. మున్సిపల్ ఎన్నికల ప్రత్యేక అధికారి, ఆర్డీఓ గంగయ్య నూతన కౌన్సిలర్లతో పదవీ బాధ్యతలు స్వీకరింపజేశారు. మొత్తం 36 స్థానాల్లో కాంగ్రెస్ 27, బీఆర్ఎస్ 1, స్వతంత్ర అభ్యర్థులు 2, బీజేపీ 1, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 5 స్థానాల్లో విజయం సాధించారు. కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం పూర్తయిన వెంటనే పెద్దపల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు నిర్వహించారు. ఈ పదవులకు బరిలో ఎవరూ నిలవకపోవడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చైర్మన్‌గా నూగిళ్ల మల్లయ్య, వైస్ చైర్మన్‌గా ముస్కాన్ నబ్ ఎన్నికైనట్లు ఆర్డీఓ గంగయ్య లాంఛనంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఏఈ సతీష్ తో పాటు పలువురు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వీవీ నగర్‌లో ఘనంగా శివరాత్రి వేడుకలు

**హాజరైన కార్పొరేటర్ ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ప్రవీణ్ కుమార్**

**ఆధ్యాత్మిక వాతావరణంలో మహా శివరాత్రి జాగరణ**

**భక్తులను అలరించిన కళాకారుల నృత్యాలు**



**హైదరాబాద్, ఫిబ్రవరి 16 (మనసులో మాట):**

దిల్‌సుఖ్‌నగర్‌లోని వీవీ నగర్‌లో మహా శివరాత్రి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి గడ్డి అన్నారం కార్పొరేటర్ ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ప్రవీణ్ కుమార్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పండుగ సందర్భంగా రాత్రి ప్రత్యేకంగా జాగరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో భక్తులు, స్థానికులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ వేడుకల్లో భాగంగా కళాకారులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను ఎంతగానో అలరించాయి. రాత్రంతా శివనామస్మరణతో ఆ ప్రాంతమంతా భక్తిభావంతో నిండిపోయింది.

# పుట్టపల్లిలో వైభవంగా శివపార్వతుల కల్యాణం

**కన్నుల పండువగా పల్లకి ఊరేగింపు**

**భక్తులకు అన్నదానం, తీర్థప్రసాదాల వితరణ**



**దేవరకద్ర, ఫిబ్రవరి 16 (మనసులో మాట):**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండలం పుట్టపల్లిలో శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ముందుగా శివాలయంలో పూజారి మఠం సురేష్ స్వామి ఆధ్వర్యంలో శివలింగానికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో సాగాయి. ఈ సందర్భంగా కీర్తిశేషులు పెద్ద కురుమన్న, వెంకటమ్మల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కల్యాణ వేడుకలను శ్రీనివాసులు సువర్ణ, ఆనంద్ శైలజ, నరేష్ వరలక్ష్మి, శ్యామ్ ప్రశాంతి, నాగరాజు అనురాధ దంపతులు భక్తిభావంతో జరిపించారు. కల్యాణ వేడుకల అనంతరం ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచి గ్రామ పురవీధుల గుండా కన్నుల పండువగా ఊరేగించారు. ఈ వేడుకల్లో సర్పంచ్ చెన్నకేశవులు, ఉపసర్పంచ్ కొండన్న, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# దేవరకద్ర మున్సిపాలిటీ కాంగ్రెస్ హస్తగతం

- చైర్మన్‌గా దమయంతి, వైస్ చైర్మన్‌గా యుగంధర్ రెడ్డి ఎన్నిక
- నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జీఎంఆర్



**దేవరకద్ర, ఫిబ్రవరి 16 (మనసులో మాట):**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీ సోమవారం కాంగ్రెస్ హస్తగతమైంది. మున్సిపల్ చైర్మన్‌గా స్థానికురాలైన దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా యుగంధర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జీ. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రసంగించారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన విజయాన్ని అందించిన దేవరకద్ర, కొత్తకోట, భూత్పూర్ మున్సిపాలిటీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల ఫలితాలే రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ పునరావృతం అవుతాయని, రాష్ట్రంలో మరోసారి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తపరిచారు. ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన మున్సిపాలిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, కష్టపడి పని చేసి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండలో 20 నుంచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్

- పోటీల ఏర్పాట్లపై అధికారులతో సమన్వయ సమావేశం
- సమీక్షించిన జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి



**హనుమకొండ, ఫిబ్రవరి 16 (మనసులో మాట):**

సీఎం కప్ రెండో ఎడిషన్ రాష్ట్రస్థాయి పోటీల్లో భాగంగా అథ్లెటిక్స్‌కు సంబంధించిన పోటీలు హనుమకొండ జిల్లాలో ఈ నెల 20 నుంచి 23వ తేదీ వరకు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు వివిధ శాఖల అధికారులతో ఆయన సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ హనుమకొండ జేఎన్ఎస్ మైదానంలో నిర్వహించే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు వివిధ జిల్లాల నుంచి దాదాపుగా పదిహేను వందల మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. భారీ సంఖ్యలో వస్తున్న క్రీడాకారులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా యువజన క్రీడల అధికారి అశోక్ కుమార్, డీఈఓ గిరిరాజ్ గౌడ్, హనుమకొండ ఏసీపీ నరసింహారావు, డీఏఈఓ గోపాల్, డీఎంహెచ్‌ఓ డాక్టర్ అప్పయ్యతో పాటు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

- బంజారాల అభ్యున్నతికి సేవాలాల్ కృషి అమోఘం
- వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 16 (మనసులో మాట):**

తండాల్లో సంచార జాతులుగా జీవిస్తున్న గిరిజనులను, బంజారాలను చైతన్యవంతులను చేసి ఏకతాటిపైకి తెచ్చిన సేవాలాల్ మహారాజ్ గొప్పతనం అనిర్వచనీయమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కైతలాపూర్ రాఘవేంద్ర బస్తీలో సోమవారం కైలా ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు సేవాలాల్ చేసిన సేవలు నిరుపమానమన్నారు. సంచార జాతులుగా ఉన్న నాయక్‌లను అభివృద్ధి బాటలో పయనించేలా చేసిన ఆయన సేవలు ఎప్పటికీ కీర్తించదగినవని కొనియాడారు. బంజారాలకు అన్నివేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్ నాయక్, రతన్ నాయక్, భీమ్లా, హరి, బౌసింగ్, స్వామి గౌడ్, భీమారావు, కిషన్, కృష్ణ, లక్ష్మయ్య, సతీష్ రెడ్డి, కర్కె పెంటయ్య, ప్రతాప్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మొయిజ్, కృష్ణ రాజ్‌పుత్, హుస్సేన్, గాదె శివ చౌదరి, సలీం, హరిప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బంజారా విద్యార్థి సేవా సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



- వీవీ నగర్ నుంచి గడ్డి అన్నారం వరకు విద్యార్థుల ప్రదర్శన
- సెక్రటేరియట్ వద్ద సేవాలాల్ విగ్రహం ఏర్పాటు చేయాలి
- గిరిజన ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 16 (మనసులో మాట):**

సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో బంజారా విద్యార్థి సేవా సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వీవీ నగర్ దిల్ సుఖ్ నగర్ నుంచి గడ్డి అన్నారం వరకు సుమారు 250 మంది విద్యార్థులతో ఈ ప్రదర్శన కొనసాగింది. తలలకు పగిడీలు ధరించి, సేవాలాల్ మహారాజ్ చిత్రపటాలను చేతబూని విద్యార్థులు ఉత్సాహంగా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గడ్డి అన్నారం మాజీ కార్పొరేటర్ భవానీ ప్రవీణ్ కుమార్, సరూర్ నగర్ సీఐ సైదిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బంజారా విద్యార్థి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగ నాయక్, ఉపాధ్యక్షుడు రవి నాయక్, రాష్ట్ర సెక్రటరీ వినోద్ నాయక్, సంయుక్త కార్యదర్శి రంగ నాయక్, ప్రసాద్ నాయక్ తదితరులతో పాటు పలువురు సంఘ నాయకులు, ఆటో యూనియన్ ప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బంజారా సంఘాల ప్రతినిధులు ప్రభుత్వం ముందు ప్రధానంగా మూడు డిమాండ్లను ఉంచారు. సెక్రటేరియట్ వద్ద డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహం పక్కనే సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15న సేవాలాల్ జయంతిని అధికారిక సెలవు దినంగా ప్రకటించాలని, ప్రస్తుతమున్న గిరిజన ఎమ్మెల్యేలలో కనీసం ఒక్కరికైనా మంత్రివర్గంలో చోటు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

# కన్నుల పండువగా సోమేశ్వర స్వామి జాతర

## అంగరంగ వైభవంగా గుమ్మటాల బండ్ల ఊరేగింపు

## ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు



**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 16 (మనసులో మాట):**

దేశంలోనే మూడవ ఏకశిలా సోమేశ్వరాలయం ఎంతో ప్రసిద్ధిగాంచింది. మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం రంగురంగుల వస్త్రాలతో అలంకరణ చేసిన గుమ్మటాల బండ్ల ఊరేగింపు అంగరంగ వైభవంగా సాగింది. గ్రామ సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి లింగార్చన, అభిషేకం, కుంకుమార్చన, రుద్ర హోమం, సోమేశ్వర స్వామి పల్లకి సేవ తదితర పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా కొనసాగాయి. సర్పంచ్ చంద్రశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు బండ్ల ఊరేగింపు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. డప్పు సన్నాయిల మోతలు, శివసత్తుల సిగాలు, పోతురాజుల విన్యాసాలు భక్తులకు కనువిందు చేశాయి. పలువురు ప్రజా ప్రతినిధులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి స్వామివారి కళాక్షేపాలు, సాంస్కృతిక కార్యక్రమాలను కోలాహలంగా నిర్వహించారు.



# మొదటి సెమిస్టర్ ఫలితాల్లో గాయత్రీ కళాశాల ప్రతిభ

- బీకాం, బీఎస్సీ విభాగాల్లో అత్యుత్తమ గ్రేడ్లు
- విద్యార్థులను అభినందించిన కళాశాల యాజమాన్యం

**పెద్దపల్లి, ఫిబ్రవరి 16 (మనసులో మాట):**

శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన మొదటి సెమిస్టర్ ఫలితాల్లో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రీ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. కళాశాలకు చెందిన బీకాం, బీఎస్సీ విభాగాల విద్యార్థులు మెరుగైన ఎస్జీపీఏ సాధించి సత్తా చాటారు. ఈ ఫలితాల్లో పూదరి దుర్గ భవాని 9.16 (బీటీబీసీ), ముత్యాల సౌమ్య 9.12 (బీజెడ్సీ), పుట్ట అక్షయ 9.04 (ఎమ్ఎస్టీడీఎస్), అప్పని లక్ష్మీ ప్రసన్న 9.0 (ఎమ్ఎస్టీడీఎస్), పూదరి హాసిని 8.84 (బీజెడ్సీ), బాతుల సుసన్య 8.72 (బీటీబీసీ), పుట్ట అశ్విత 8.72 (ఎమ్ఎస్టీడీఎస్), సిద్ధ సౌమ్య 8.68 (ఎమ్ఎస్టీడీఎస్), మెరుగు కావ్య శ్రీ 8.64 (బీకాం సీఏ), పొన్నం సాయి లక్ష్మి 8.64 (బీకాం సీఏ), సౌదా బేగం 8.60 (బీకాం సీఏ) ఎస్జీపీఏ సాధించారు. మొత్తంగా 8.0కి పైగా ఎస్జీపీఏను 22 మంది విద్యార్థులు సాధించినట్లు కళాశాల వర్గాలు తెలిపాయి. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నతమైన స్థానంలో నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జే. రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.




# ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు రాష్ట్రస్థాయి క్రీడలు

- విద్యార్థుల బస్సును ప్రారంభించిన కలెక్టర్ రాహుల్ శర్మ
- క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం

**భూపాలపల్లి, ఫిబ్రవరి 16 (మనసులో మాట):**

తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం రాష్ట్రస్థాయి ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా విద్యాశాఖ తరఫున బయలుదేరిన విద్యార్థుల బస్సును సోమవారం ఐడీఓసీ కార్యాలయం వద్ద ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు క్రీడల్లో తమ ప్రతిభను చాటుకుని రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని తెలిపారు. ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా వీరికి అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తోందని వివరించారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు వివిధ మండలాల నుంచి మొత్తం 26 మంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులతో పాటు 7 మంది తల్లిదండ్రులు బయలుదేరారు. జిల్లా తరఫున పాల్గొంటున్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా గౌరవాన్ని నిలబెట్టాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్, జిల్లా సమీకృత విద్య కోఆర్డినేటర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ శ్యామల రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.




# కౌన్సిలర్ మంథని నర్సింగ్‌కు ఘన సన్మానం

## ప్రమాణ స్వీకారం అనంతరం అభినందనల వెల్లువ

## శాలువాలతో సత్కరించిన పలువురు నాయకులు



**పెద్దపల్లి, ఫిబ్రవరి 16 (మనసులో మాట):**

పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున 31వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన మంథని నర్సింగ్ సోమవారం లాంఛనంగా ప్రమాణ స్వీకారం చేశారు. పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయనను పలువురు స్థానిక నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో మారేడుగొండ గ్రామ సర్పంచ్ గుర్రం దేవేంద్ర నాగరాజు, గుర్రంపల్లి గ్రామ సర్పంచ్ తొగరి సంపత్, యువజన కాంగ్రెస్ పెద్దపల్లి మండల ఉపాధ్యక్షులు అరగొండ రాజ్ కుమార్, అంబాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగండ్ల సోమేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా పూజలు

## హాజరైన మాధవానంద సరస్వతి స్వామి

## భక్తుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 16 (మనసులో మాట):**

నల్లగండ్లలోని సోమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి మాధవానంద సరస్వతి స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, భక్తులు ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆయన పర్యవేక్షణలో జరిగిన అభిషేకాలు, ప్రత్యేక పూజల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పండుగను పురస్కరించుకుని అన్నసమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విచ్చేసిన భక్తులకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారగోని అనిల్ కుమార్ యాదవ్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, విజేందర్ రెడ్డి, యాదగిరి, విష్ణువర్ధన్ రెడ్డి, రాజ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, శివ కుమార్ గౌడ్, బాలకృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మదీనాగూడ సమస్యలు పరిష్కరించాలి

## ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకుడు మల్లారెడ్డి

## మియాపూర్ డీసీ శశిరేఖకు వినతిపత్రం అందజేత




**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 16 (మనసులో మాట):**

మదీనాగూడ డివిజన్‌లో నెలకొన్న పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మిద్దెల మల్లారెడ్డి ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం మియాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శశిరేఖను కలిసి వినతిపత్రం అందజేశారు. మదీనాగూడ డివిజన్ ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మంజీరా రోడ్డులోని స్ప్రింగ్ వ్యాలీ స్కూల్ ముందు ఉన్న డ్రైనేజీని కల్వర్టుగా మార్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మైత్రీ నగర్ ఫేజ్–3 లో ఉన్న పార్కును కూడా త్వరగా అభివృద్ధి చేయాలని మల్లారెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రజలకు సేవ చేసే అవకాశం తనకు కల్పిస్తే, మదీనాగూడను గ్రేటర్ హైదరాబాద్‌లోనే అత్యుత్తమ డివిజన్‌గా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు.

# గుంజపడుగులో పగటి పూట దొంగల బీభత్సం

## గుడికి వెళ్లిన సమయంలో దుండగుల చేతివాటం

## నాలుగున్నర తులాల బంగారం అపహరణ

## దర్యాప్తు ప్రారంభించిన ఎస్సై ఎమ్. కృష్ణ సాగర్ రెడ్డి

**గొల్లపల్లి, ఫిబ్రవరి 16 (మనసులో మాట):**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామంలో సోమవారం గుర్తుతెలియని దొంగలు పగటిపూటే చోరీకి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన చుక్క మమత ఉదయం సుమారు 10 గంటల సమయంలో పెంబట్ల దుబ్బరాజేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లిన అదను చూసి ఈ ఘటనకు పాల్పడ్డారు. ఇంటి బయట ఉన్న ప్యాంట్ జేబులో ఆమె ఉంచిన తాళం చెవిని తీసుకున్న దుండగులు తలుపులు తెరిచి లోపలికి ప్రవేశించారు. అనంతరం ఇంట్లో ఉన్న స్క్రూ డ్రైవర్ సాయంతో బీరువాను తెరిచి, అందులో భద్రపరిచిన నాలుగున్నర తులాల బంగారాన్ని అపహరించుకుపోయారు. బాధితురాలు చుక్క మమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు గొల్లపల్లి ఎస్సై ఎమ్. కృష్ణ సాగర్ రెడ్డి వెల్లడించారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# 33వ వార్డు కౌన్సిలర్‌గా రవీందర్ నాయక్ ప్రమాణ స్వీకారం

**కాలనీ అభివృద్ధే ప్రధాన లక్ష్యమని వెల్లడి**

**సంగారెడ్డి మున్సిపాలిటీలో ఘనంగా కార్యక్రమం**



**సంగారెడ్డి, ఫిబ్రవరి 16 (మనసులో మాట):**

సంగారెడ్డి మున్సిపాలిటీలో నూతన పాలకవర్గం ఏర్పడిన నేపథ్యంలో 33వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్‌గా రవీందర్ నాయక్ అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ప్రమాణ స్వీకారం అనంతరం రవీందర్ నాయక్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ వార్డు ప్రజలందరినీ కలుపుకొని మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. వార్డు ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి ఒక్కరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే కౌన్సిలర్‌గా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# రైలు, రోడ్డు ట్రాఫిక్ భద్రతపై ప్రత్యేక దృష్టి

**రైలు పట్టాల వద్ద అతిక్రమణల నివారణకు ఆదేశాలు**

**సమీక్ష నిర్వహించిన దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ**



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 16 (మనసులో మాట):**

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ జోన్‌లో రైలు పట్టాల వద్ద జరుగుతున్న అతిక్రమణ సంఘటనలపై అధికారులను అప్రమత్తం చేశారు. రైళ్ల సురక్షితమైన కార్యకలాపాలతో పాటు రోడ్డు ట్రాఫిక్ భద్రతను పటిష్టపరచడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రత కోసం తీసుకోవలసిన చర్యలపై సోమవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో ఆయన సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, వివిధ శాఖలకు చెందిన అధికారులతో పాటు సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డివిజనల్ రైల్వే మేనేజర్లు (డీఆర్ఎమ్ లు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైళ్లు సజావుగా నడవడానికి, లెవల్ క్రాసింగ్‌ల వద్ద భద్రతను పెంచేందుకు జోన్ వ్యాప్తంగా చేపట్టిన వివిధ భద్రతా డ్రైవ్‌లపై సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ప్రధానంగా దృష్టి సారించారు. నాన్ ఇంటర్ లాకింగ్ లెవల్ క్రాసింగ్‌లను ఆర్ఓబీలు, ఆర్‌యూబీలతో భర్తీ చేయడానికి సంబంధిత విభాగాలతో సమన్వయం చేసుకుని ఖచ్చితమైన ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సరుకు రవాణా లోడింగ్ సమయంలో అవసరమైన అన్ని భద్రతా మార్గదర్శకాలను పాటించేలా చూసుకోవాలని సూచించారు. అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా చూడాలని డివిజన్ల అధికారులను ఆదేశించారు. అధికారులు, పర్యవేక్షకులు భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించేలా ప్రైవేట్ సైడింగ్ అధికారులతో సంప్రదింపులు జరపాలని స్పష్టం చేశారు. కోచ్‌లు, ప్లాట్‌ఫారమ్‌లలో పరిశుభ్రతను నిర్ధారించడంపై కూడా జనరల్ మేనేజర్ సమీక్ష నిర్వహించారు. జోన్‌లో అగ్నిమాపక భద్రత, కేబుల్ నష్టాలు, సిగ్నల్ పరికరాల నిర్వహణ పనులపై ఆయన చర్చించారు. రైల్వే ఆస్తుల భద్రతను పటిష్టపరచడానికి, సమయపాలనను మెరుగుపరచడానికి షెడ్యూల్ ప్రకారం భద్రతా కార్యకలాపాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై దృష్టి సారించండి

**వివిధ విభాగాలకు చెందిన 65 ఫిర్యాదుల స్వీకరణ**

**అధికారులను ఆదేశించిన బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**



**వరంగల్, ఫిబ్రవరి 16 (మనసులో మాట):**

ప్రజావాణి దరఖాస్తుల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకుని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం వాటి సత్వర పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ విభాగాలకు సంబంధించి మొత్తం 65 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో టౌన్ ప్లానింగ్ విభాగానికి 33, ఇంజనీరింగ్ విభాగానికి 22, రెవెన్యూ విభాగానికి 4, హెల్త్, శానిటేషన్ విభాగానికి 2, నీటి సరఫరా విభాగానికి 4 ఫిర్యాదులు అందాయి. వాటన్నింటినీ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం, సీహెచ్ఓ రమేష్, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, సమ్మయ్య, ఎమ్హెచ్ఓ డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

- టీటీయూ డైరీని ఆవిష్కరించిన విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు
- ఉపాధ్యాయుల సేవలను కొనియాడిన టీజీవో నాయకులు



**సంగారెడ్డి, ఫిబ్రవరి 16 (మనసులో మాట):**

నేటి సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, ఉపాధ్యాయులే అసలైన సమాజ నిర్మాతలని సంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో తెలంగాణ టీచర్స్ యూనియన్ (టీటీయూ) డైరీని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి దిక్సూచిగా నిలుస్తూ విలువైన మార్గనిర్దేశం చేస్తున్నారని తెలిపారు. నేటి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర మరింత ప్రాధాన్యత సంతరించుకుందని పేర్కొన్నారు. అనంతరం టీజీవో జిల్లా అధ్యక్షుడు వైద్యనాథ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో తెలంగాణ టీచర్స్ యూనియన్ ముందంజలో ఉందని, ఉపాధ్యాయుల పక్షాన నిలబడే ఇలాంటి సంఘం ఉండటం ఎంతో ఆనందకరమని తెలిపారు. సీఎమ్ఓ వెంకటేశం మాట్లాడుతూ జిల్లాలోని ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించడంలో ముందుండటం గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీటీయూ జిల్లా అధ్యక్షుడు పీ. ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రవికుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు బట్టు నరసింహారాజు, జిల్లా మహిళా కార్యదర్శి సౌజన్య, జిల్లా కార్యదర్శులు రాములు, ఆనంద్ కుమార్, జిన్నారం మండల అధ్యక్షుడు హనుమంతు, సంగారెడ్డి మండల అధ్యక్షుడు గోరక్‌నాథ్, కంది మండల ప్రధాన కార్యదర్శి అరుణ్‌రావు, మహిళా కార్యదర్శి అనురాధ, కిషోర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా సంగారెడ్డి జిల్లా మున్సిపాలిటీల ఎన్నికలు

**9 మున్సిపాలిటీల్లో పూర్తయిన చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక**

**కోరం లేక జహీరాబాద్, ఇంద్రేశం ఎన్నికలు వాయిదా**

**సంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 16 (మనసులో మాట):**

సంగారెడ్డి జిల్లాలోని 11 మున్సిపాలిటీలకు నిర్వహించిన ప్రత్యేక సమావేశాలు ప్రశాంతంగా ముగిశాయి. నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం, అలాగే చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల కోసం ఈ సమావేశాలను నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య మార్గనిర్దేశంలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఉదయం 11 గంటలకు అన్ని మున్సిపాలిటీల్లో ప్రత్యేక సమావేశాలు ప్రారంభమయ్యాయి. సంగారెడ్డి మున్సిపల్ ప్రత్యేక సమావేశం అధీకృత అధికారి జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. తెలుగు అక్షరమాల క్రమంలో నూతనంగా ఎన్నికైన సభ్యులతో ముందుగా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు సరిపడా కోరం ఉందని నిర్ధారించిన తర్వాత ఎన్నికల ప్రక్రియను ప్రారంభించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం నిబంధనల మేరకు, పారదర్శకంగా పూర్తయ్యింది. జిల్లాలోని సంగారెడ్డి, సదాశివపేట, ఆందోల్‌ఉజోగిపేట్, కోహీర్, నారాయణఖేడ్, ఇస్నాపూర్, గుమ్మడిదల గడ్డపోతారం, జిన్నారం మున్సిపాలిటీలలో చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలు సజావుగా పూర్తయ్యాయి. అయితే జహీరాబాద్, ఇంద్రేశం మున్సిపాలిటీల్లో సరిపడా కోరం లేకపోవడంతో ఎన్నికలను మంగళవారం (17-02-2026)కి వాయిదా వేశారు. ఎన్నికల సందర్భంగా అన్ని మున్సిపల్ కార్యాలయాల వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

**ఎన్నికైన చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌ల వివరాలు**

| మున్సిపాలిటీ | చైర్మన్ / చైర్‌పర్సన్ | వైస్ చైర్మన్ / వైస్ చైర్‌పర్సన్ |
|---|---|---|
| ఆందోల్‌ఉజోగిపేట్ | సోమ్మిరెడ్డి కృష్ణారెడ్డి (ఐఎన్సీ) | ఆకుల సత్యనారాయణ (ఐఎన్సీ) |
| గడ్డపోతారం | గద్దె సుష్మ (బీఆర్ఎస్) | లక్ష్మ గోని మహేందర్ గౌడ్ (బీఆర్ఎస్) |
| గుమ్మడిదల | చిన్న పాపాని కుమార్ గౌడ్ (బీఆర్ఎస్) | చిమ్ముల సంధ్య (బీఆర్ఎస్) |
| ఇస్నాపూర్ | మోతే సుమలత (బీఆర్ఎస్) | పట్లోళ్ల మాధవి (ఐఎన్సీ) |
| జిన్నారం | నక్కిర్తి యాట జనార్ధన్ (బీఆర్ఎస్) | వంగెట్టి ప్రతాప్ రెడ్డి (బీజేపీ) |
| కోహీర్ | ఎమ్. అశోక్ (ఐఎన్సీ) | మహమ్మద్ అబ్దుల్ హన్నన్ జావిద్ (ఐఎన్సీ) |
| నారాయణఖేడ్ | నగేష్ కుమార్ షట్కార్ (ఐఎన్సీ) | దారం శంకర్ (ఐఎన్సీ) |
| సదాశివపేట | మునిపల్లి అంజమ్మ (ఐఎన్సీ) | హెచ్. రేణుక (ఐఎన్సీ) |
| సంగారెడ్డి | కూన వనిత (ఐఎన్సీ) | షేక్ షఫీ అహ్మద్ (ఐఎన్సీ) |

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు

- వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్‌ను పరిశీలించిన మేయర్ సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్
- జంక్షన్ విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశంస్వాగతం



**వరంగల్, ఫిబ్రవరి 16 (మనసులో మాట):**

రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగర ప్రజలకు తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్‌తో కలిసి హనుమకొండ పరిధిలోని వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్‌ను మేయర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి శుద్ధి ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని మేయర్ స్పష్టం చేశారు. నీటి శుద్ధి కోసం అవసరమైన రసాయనాలను సమృద్ధిగా నిల్వ ఉంచుకోవడంతో పాటు పైప్‌లైన్లలో లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. నగరానికి ధర్మసాగర్ నుంచి నీటి సరఫరా జరుగుతున్నందున అక్కడి నీటి మట్టాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి లభ్యతపై స్పష్టమైన అవగాహనతో చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అంతకుముందు వడ్డేపల్లి ప్రాంతంలోని జంక్షన్‌ను మేయర్, కమిషనర్‌లు పరిశీలించారు. రహదారి రద్దీ సమస్యలను దృష్టిలో ఉంచుకుని జంక్షన్ విస్తరణకు సంబంధించి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎస్ఈ శ్రీనివాస్ రావు, ఈఈలు రవికుమార్, మాధవి లత, డీఈలు రాజ్‌కుమార్, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో సత్తా చూపాలి

**క్రీడాకారులకు దుస్తులు అందజేసిన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**

**ప్రతిభ కనబరిచిన వారికి శాఖాపరమైన గుర్తింపు**

**హన్మకొండ, ఫిబ్రవరి 16 (మనసులో మాట):**

నాల్గవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ డ్యూటీ మీట్ క్రీడల్లో వరంగల్ కమిషనరేట్ పోలీసులు తమ సత్తా చాటాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. రేపటి నుంచి సైబరాబాద్ కమిషనరేట్‌లో ప్రారంభమయ్యే తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్ పోటీల సందర్భంగా క్రీడా గ్రామంలో ఎగురవేసే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పతాకాన్ని ఆయన ఇతర అధికారులు, క్రీడాకారులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోటీల్లో పాల్గొనే పోలీస్ క్రీడాకారులకు సీపీ చేతుల మీదుగా ట్రాక్ సూట్, స్పోర్ట్స్ షూ, టీ షర్ట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పోలీస్ క్రీడల్లో వరంగల్ క్రీడాకారులు సత్తా చూపాలని, పోలీసులు శాంతి భద్రతల్లోనే కాకుండా క్రీడల్లో కూడా రాణించగలరని నిరూపించాలని కోరారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి శాఖాపరమైన గుర్తింపు ఉంటుందని సీపీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగయ్య, ఆర్ఐ సతీష్, ఆర్ఎస్ఐ శ్రవణ్ కుమార్, క్యాంపు క్లర్క్ వేణుగోపాల్ పాల్గొన్నారు.



# యూఏఈపై ఆఫ్ఘనిస్తాన్ ఉత్కంఠ విజయం

### ఆల్‌రౌండర్ షోతో అదరగొట్టిన అజ్మతుల్లా ఒమర్జాయ్

### సూపర్ 8 ఆశలు సజీవంగా ఉంచుకున్న ఆఫ్ఘనిస్తాన్

టీ20 ప్రపంచ కప్‌లో భాగంగా ఫిబ్రవరి 16న న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన గ్రూప్ డి మ్యాచ్‌లో యూఏఈపై ఆఫ్ఘనిస్తాన్ 5 వికెట్ల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. టాస్ గెలిచి ముందుగా ఫీల్డింగ్ ఎంచుకున్న ఆఫ్ఘనిస్తాన్ జట్టు యూఏఈని 160 పరుగులకే పరిమితం చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో ఇబ్రహీం జద్రాన్, అజ్మతుల్లా ఒమర్జాయ్ అద్భుత ప్రదర్శనతో ఆఫ్ఘనిస్తాన్ 19.2 ఓవర్లలో 5 వికెట్లు మాత్రమే కోల్పోయి 162 పరుగులు చేసి గెలుపొందింది. ఈ విజయంతో ఆఫ్ఘనిస్తాన్ టోర్నీలో తమ తొలి గెలుపును నమోదు చేసుకోవడంతో పాటు సూపర్ 8 ఆశలను సజీవంగా ఉంచుకుంది.

### ఆదుకున్న సోహైబ్ ఖాన్, చెలరేగిన ఒమర్జాయ్



తొలుత బ్యాటింగ్‌కు దిగిన యూఏఈకి ఆదిలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ ఆర్యన్ష్ శర్మ డకౌట్ కాగా, కెప్టెన్ ముహమ్మద్ వసీం 10 పరుగులకే పెవిలియన్ చేరాడు. 13 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన యూఏఈని సోహైబ్ ఖాన్, అలీషాన్ షరఫు ఆదుకున్నారు. వీరిద్దరూ కలిసి 3వ వికెట్‌కు 84 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. సోహైబ్ ఖాన్ 48 బంతుల్లో 68 పరుగులు, అలీషాన్ షరఫు 31 బంతుల్లో 40 పరుగులతో రాణించారు. అయితే ఆఫ్ఘన్ బౌలర్ అజ్మతుల్లా ఒమర్జాయ్ 4 వికెట్లతో చెలరేగడంతో యూఏఈ వరుసగా వికెట్లు కోల్పోయి 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 160 పరుగులు మాత్రమే చేయగలిగింది. ముజీబ్ ఉర్ రెహ్మాన్ 2 వికెట్లు పడగొట్టగా, కెప్టెన్ రషీద్ ఖాన్ 1 వికెట్ తీసి టీ20 క్రికెట్‌లో 700 వికెట్లు పూర్తి చేసుకున్న తొలి బౌలర్‌గా రికార్డు సృష్టించాడు.

### జద్రాన్ అర్ధశతకం, ఒమర్జాయ్ ఫినిషింగ్

161 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆఫ్ఘనిస్తాన్‌కు కూడా తొలి ఓవర్‌లోనే షాక్ తగిలింది. ఇన్‌ఫామ్ బ్యాటర్ రహ్మానుల్లా గుర్బాజ్ డకౌట్‌గా వెనుదిరిగాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన ఇబ్రహీం జద్రాన్ 41 బంతుల్లో 53 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. గుల్బదిన్ నైబ్, సెదికుల్లా అటల్ కాసేపు పోరాడి అవుట్ అయ్యారు. 10వ ఓవర్లో 70 పరుగులకు 3 వికెట్లు కోల్పోయిన దశలో దర్వీష్ రసూలీ, అజ్మతుల్లా ఒమర్జాయ్ అద్భుతమైన పోరాట పటిమను కనబరిచారు. రసూలీ 23 బంతుల్లో 33 పరుగులు చేశాడు. మరోవైపు ఒమర్జాయ్ బ్యాట్‌తో కూడా చెలరేగి కేవలం 21 బంతుల్లోనే 2 ఫోర్లు, 3 సిక్సర్లతో అజేయంగా 40 పరుగులు సాధించి జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. బౌలింగ్, బ్యాటింగ్ రెండు విభాగాల్లోనూ అదరగొట్టి మ్యాచ్ స్వరూపాన్ని మార్చేసిన అజ్మతుల్లా ఒమర్జాయ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ గెలుపుతో ఆఫ్ఘనిస్తాన్ పాయింట్ల పట్టికలో 3వ స్థానానికి చేరుకోగా, యూఏఈ టోర్నీ నుంచి దాదాపుగా నిష్క్రమించింది.





# ఆస్ట్రేలియాపై శ్రీలంక ఘన విజయం

### అద్భుత శతకంతో చెలరేగిన పాతుమ్ నిస్సంక..

### సూపర్ 8కి చేరిన శ్రీలంక, ఆస్ట్రేలియాకు నిరాశ

టీ20 ప్రపంచ కప్‌లో భాగంగా ఫిబ్రవరి 16న పల్లెకెలె అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన గ్రూప్ బి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై శ్రీలంక 8 వికెట్ల తేడాతో అద్భుత విజయం సాధించింది. టాస్ గెలిచి ముందుగా ఫీల్డింగ్ ఎంచుకున్న శ్రీలంక జట్టు ఆస్ట్రేలియాను 181 పరుగులకే పరిమితం చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో పాతుమ్ నిస్సంక సంచలన శతకంతో చెలరేగడంతో శ్రీలంక కేవలం 18 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 184 పరుగులు చేసి ఘన విజయం నమోదు చేసింది. ఈ విజయంతో శ్రీలంక అధికారికంగా సూపర్ 8 దశకు చేరుకోగా, ఆస్ట్రేలియా టోర్నీ నుంచి నిష్క్రమించే ప్రమాదంలో పడింది.

### కుప్పకూలిన ఆస్ట్రేలియా ఇన్నింగ్స్

తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాకు ఓపెనర్లు ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్ అద్భుతమైన శుభారంభం అందించారు. తొలి వికెట్‌కు వీరిద్దరూ కలిసి 104 పరుగులు జోడించారు. ట్రావిస్ హెడ్ 56 పరుగులు, మిచెల్ మార్ష్ 54 పరుగులతో రాణించారు. ఆ తర్వాత శ్రీలంక స్పిన్నర్లు రంగంలోకి దిగడంతో మ్యాచ్ స్వరూపం పూర్తిగా మారిపోయింది. దుషన్ హేమంత 3 వికెట్లతో ఆస్ట్రేలియా పతనాన్ని శాసించాడు. ఇతర బౌలర్లు కూడా రాణించి కీలక వికెట్లు పడగొట్టడంతో ఆస్ట్రేలియా వరుసగా వికెట్లు కోల్పోయి 20 ఓవర్లలో 181 పరుగులకే ఆలౌట్ అయింది.

### నిస్సంక సంచలన ఇన్నింగ్స్

182 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంకకు 2వ ఓవర్‌లోనే ఎదురుదెబ్బ తగిలింది. మార్కస్ స్టోయినిస్ బౌలింగ్‌లో ఓపెనర్ కుశాల్ పెరీరా 1 పరుగుకే పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కుశాల్ మెండిస్‌తో కలిసి పాతుమ్ నిస్సంక ఆస్ట్రేలియా బౌలర్లపై విరుచుకుపడ్డాడు. వీరిద్దరూ కలిసి 2వ వికెట్‌కు 97 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. కుశాల్ మెండిస్ 51 పరుగులు చేసి అవుట్ అయినప్పటికీ, నిస్సంక ఏమాత్రం తగ్గకుండా ఆడుతూ కేవలం 52 బంతుల్లోనే అజేయంగా 100 పరుగులు సాధించాడు. పవన్ రత్నాయకే 15 బంతుల్లో 28 పరుగులతో అజేయంగా నిలిచి నిస్సంకకు చక్కటి సహకారం అందించాడు. ఈ అద్భుత ప్రదర్శనతో పాతుమ్ నిస్సంకకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ ఓటమితో గ్రూప్ బి పాయింట్ల పట్టికలో 3వ స్థానానికి పడిపోయిన ఆస్ట్రేలియా, సూపర్ 8 ఆశలు సజీవంగా ఉండాలంటే తమ తదుపరి మ్యాచ్‌లో గెలవడంతో పాటు ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది.



# ఇంగ్లాండ్ అద్భుత విజయం

### ఇటలీపై 24 పరుగుల తేడాతో గెలుపు.. సూపర్ 8కి దూసుకెళ్లిన ఇంగ్లాండ్ జట్టు

టీ20 ప్రపంచ కప్‌లో భాగంగా ఫిబ్రవరి 16న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన గ్రూప్ సి మ్యాచ్‌లో ఇటలీపై ఇంగ్లాండ్ 24 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 202 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం 203 పరుగుల లక్ష్య ఛేదనలో ఇటలీ జట్టు పోరాడినా ఫలితం దక్కలేదు. 20 ఓవర్లలో 178 పరుగులకు ఇటలీ ఆలౌట్ అయింది. ఈ అద్భుత విజయంతో గ్రూప్ సి నుంచి వెస్టిండీస్‌తో పాటు ఇంగ్లాండ్ కూడా సూపర్ 8 దశకు అధికారికంగా అర్హత సాధించింది.

### విల్ జాక్స్ సంచలన ఇన్నింగ్స్

తొలుత బ్యాటింగ్ చేపట్టిన ఇంగ్లాండ్‌కు ఓపెనర్ ఫిల్ సాల్ట్ 15 బంతుల్లో 28 పరుగులతో శుభారంభం అందించాడు. కెప్టెన్ జోస్ బట్లర్ కేవలం 3 పరుగులకే పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత వచ్చిన జాకబ్ బెథెల్ 23 పరుగులు, టామ్ బాంటన్ 30 పరుగులతో రాణించారు. ఒక దశలో 105 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన ఇంగ్లాండ్‌ను విల్ జాక్స్, సామ్ కర్రన్ ఆదుకున్నారు. సామ్ కర్రన్ 19 బంతుల్లో 25 పరుగులు చేశాడు. విల్ జాక్స్ ఆకాశమే హద్దుగా చెలరేగి కేవలం 22 బంతుల్లోనే 4 సిక్సర్లు, 3 ఫోర్లతో అజేయంగా 53 పరుగులు సాధించాడు. దీనితో ఇంగ్లాండ్ 202 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. ఇటలీ బౌలర్లలో గ్రాంట్ స్టీవర్ట్, క్రిషన్ కలుగమగే చెరో 2 వికెట్లు తీశారు.

### పోరాడిన ఇటలీ బ్యాటర్లు

203 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇటలీకి తొలి ఓవర్‌లోనే జోఫ్రా ఆర్చర్ కోలుకోలేని దెబ్బ తీశాడు. ఆంథోనీ మోస్కా, జేజే స్మట్స్ ఇద్దరినీ డకౌట్‌గా వెనక్కి పంపాడు. 22 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన దశలో బెన్ మనేంటి సంచలన ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. కేవలం 25 బంతుల్లోనే 6 సిక్సర్లు, 4 ఫోర్లతో 60 పరుగులు చేసి ఇటలీ శిబిరంలో ఆశలు రేపాడు. జస్టిన్ మోస్కా 34 బంతుల్లో 43 పరుగులతో అతనికి చక్కటి సహకారం అందించాడు. చివర్లో గ్రాంట్ స్టీవర్ట్ 23 బంతుల్లో 45 పరుగులతో పోరాడినప్పటికీ విజయానికి అది సరిపోలేదు. ఇంగ్లాండ్ బౌలర్లలో సామ్ కర్రన్ 3 వికెట్లు, జేమీ ఓవర్టన్ 3 వికెట్లు తీసి ఇటలీ పతనాన్ని శాసించారు. అద్భుతమైన అర్ధశతకంతో ఇంగ్లాండ్ విజయానికి బాటలు వేసిన విల్ జాక్స్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.



# వ్యూయర్‌షిప్‌లో జియో హాట్‌స్టార్ ఆల్‌టైమ్ రికార్డు

### భారత్, పాక్ మ్యాచ్‌తో సరికొత్త చరిత్ర.. లైవ్ వ్యూయర్‌షిప్‌లో 6 కోట్లకు చేరిన రికార్డు

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్, పాకిస్థాన్ మధ్య జరిగిన హైఓల్టేజ్ మ్యాచ్ వ్యూయర్‌షిప్‌లో సరికొత్త రికార్డులను సృష్టించింది. ఈ మ్యాచ్ అధికారిక ప్రసారకర్త జియో హాట్‌స్టార్‌కు భారీ ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. భారత్ ఆధిపత్యం ప్రదర్శించి మ్యాచ్‌ను ఏకపక్షంగా ముగించినప్పటికీ వ్యూయర్‌షిప్‌లో మాత్రం సరికొత్త చరిత్ర నమోదైంది. ఈ మ్యాచ్‌కు మొత్తం 45.4 కోట్ల వ్యూస్ వచ్చినట్లు జియో హాట్‌స్టార్ అధికారికంగా ప్రకటించింది. క్రికెట్ చరిత్రలోనే ఇది సరికొత్త రికార్డుగా నిలిచింది. గతంలో 2023 వన్డే ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ సమయంలో 5.9 కోట్ల లైవ్ కాన్‌కరెంట్ వ్యూస్ రాగా, తాజాగా జరిగిన భారత్-పాక్ మ్యాచ్‌కు ఈ సంఖ్య 6 కోట్లుగా ఉన్నట్లు సమాచారం.

కొలంబో వేదికగా ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించి 61 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. బ్యాటింగ్‌కు ప్రతికూలంగా ఉన్న వికెట్‌పై భారత్ 176 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించగా, పాకిస్థాన్ కేవలం 114 పరుగులకే కుప్పకూలింది. ఈ విజయంతో గ్రూప్ ఏ నుంచి టీమిండియా సూపర్ 8 బెర్త్ దక్కించుకోగా, పాకిస్థాన్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి. భారీ ఓటమి కారణంగా పాక్ నెట్ రన్ రేట్ కూడా దెబ్బతింది. బంగ్లాదేశ్‌కు సంఘీభావంగా ఈ మ్యాచ్‌ను బహిష్కరిస్తామని పాకిస్థాన్ తొలుత ప్రకటించినప్పటికీ, ఐసీసీ జోక్యంతో తలొగ్గి మ్యాచ్ ఆడింది. ఈ పరిణామాల వల్ల మ్యాచ్‌పై విపరీతమైన క్రేజ్ పెరిగి వ్యూయర్‌షిప్ పెరగడానికి దోహదపడింది.

ఈ మ్యాచ్‌లో మిస్టరీ స్పిన్నర్ ఉస్మాత్ తారిక్ విలక్షణమైన యాక్షన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కొలంబో స్పిన్ పరిస్థితులకు తగ్గట్లు పాక్ జట్టులో 6 మంది స్పిన్నర్లు ఉన్నప్పటికీ భారత్ ధాటి ముందు వారు నిలవలేకపోయారు. ఏ దశలోనూ కనీస పోటీ ఇవ్వలేకపోయిన పాకిస్థాన్ ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఒకవేళ ఈ మ్యాచ్ రద్దయి ఉంటే ప్రసారకర్త జియో హాట్‌స్టార్ భారీగా నష్టపోయేది, కానీ పాక్ ఆడిన బాయ్ కట్ డ్రామా మ్యాచ్‌పై హైప్ క్రియేట్ చేసి ఆ సంస్థకు భారీగా వ్యూయర్‌షిప్ వచ్చేలా కలిసి వచ్చింది.





# ప్రగ్య జైస్వాల్ రెడ్ హాట్ లుక్ వైరల్

ముంబై బ్యూటీ ప్రగ్య జైస్వాల్ నిరంతర సోషల్ మీడియా పోస్టులకు బోలెడంత ఫాలోయింగ్ ఉన్న సంగతి తెలిసిందే. లక్షలాదిగా ఫ్యాన్స్ తనను అనుసరిస్తున్నారు. తాజాగా ఈ బ్యూటీ పోస్ట్ చేసిన ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌ను ఊపేస్తున్నాయి. ప్రగ్య షేర్ చేసిన -సర్వింగ్ సిట్రస్- ఫోటో షూట్ హాట్ టాపిగ్గా మారింది. ప్రగ్య తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఆరెంజ్ కలర్ థై స్లిట్ డ్రెస్ ధరించి సెలయేటి పక్కన దిగిన ఫోటోలను షేర్ చేసింది. ఈ ఫోటోలకు -పుల్లటి పండు అందిస్తున్నాను-- అని రాసింది. ఈ కొత్త లుక్ లో తన అందం, డ్రెస్సింగ్ స్టైల్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రగ్య మునుపటి కంటే ఈ లేటెస్ట్ లుక్ లో హాలిగా ఉందంటూ ప్రశంసలు కురుస్తున్నాయి. కెరీర్ మ్యాటర్ కి వస్తే, ప్రగ్య ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంది. ఈ బ్యూటీ ఇటీవల అఖండ 2తో భారీ విజయం అందుకుంది. బాలయ్య-బోయపాటి కాంబినేషన్‌లో వచ్చిన ఈ భారీ సీక్వెల్‌లో తన నటనకు చక్కని పేరొచ్చింది. తదుపరి బాలీవుడ్ లో సీనియర్ నటుడు సన్నీడియోల్ సరసనా ఓ చిత్రంలో నటిస్తోందని సమాచారం. ప్రగ్య పార్టీ లైఫ్ విషయానికి వస్తే, తనకంటూ మంచి స్నేహితుల బృందం ఉంది. ఇందులో మంచు లక్ష్మి, రకుల్ ప్రీత్ చాలా కాలంగా మంచి స్నేహితులు. ఆ ఇరు కుటుంబాలతో కలిసి ప్రగ్య సెలబ్రేట్ చేసుకున్న ఫోటోలు ఈడియోలు కూడా వైరల్ అయ్యాయి. స్నేహితులు కలిసి పార్టీలు చేసుకోవడం, జిమ్‌లో వర్కవుట్స్ చేయడం, విదేశీ పర్యటనలకు వెళ్లడం రెగ్యులర్ గా చూస్తున్నదే.మొత్తానికి ప్రగ్య తన గ్లామర్‌తో అటు సోషల్ మీడియాను, ఇటు సినిమాలతో బాక్సాఫీస్‌ను బ్యాలెన్స్ చేస్తోంది.

# ప్రమోషన్స్ పూర్తి చేసుకున్నాక టైటిల్ వివాదాలు

సినిమా ప్రమోషన్లన్నీ పూర్తి చేసుకున్నాక, సరిగ్గా సెన్సార్ సర్టిఫికేట్ వచ్చే సమయంలో టైటిల్ మార్చాల్సి రావడం నిర్మాతలకు పెద్ద తలనొప్పిగా మారింది. తాజాగా యంగ్ హీరో సుహాస్ నటించిన సినిమా కూడా ఇదే సమస్యను ఎదుర్కొంది. కేవలం సుహాస్ మాత్రమే కాదు, ఈ మధ్య కాలంలో మరికొన్ని చిన్న సినిమాలు కూడా సెన్సార్ అ÷-జబెక్షన్స్ వల్ల పేర్లు మార్చుకున్నాయి. సుహాస్, శివానీ నగరం జంటగా నటించిన చిత్రం 'హే భగవాన్'. ఈ నెల 20న విడుదలకు సిద్ధమైన ఈ సినిమాపై సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసింది. దేవుడి పేరుతో ఉన్న టైటిల్ వల్ల కొన్ని వర్గాల సెంటిమెంట్స్ దెబ్బతినే అవకాశం ఉందని భావించిన బోర్డు, పేరు మార్చాలని సూచించింది. దీంతో మేకర్స్ చేసేదేమీ లేక చివరి నిమిషంలో టైటిల్‌ను 'హే బలవంత్!' గా మార్చారు. ప్రమోషన్లన్నీ పాత పేరుతోనే జరగడంతో ఈ మార్పు సినిమాపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని చిత్ర యూనిట్ ఆందోళన చెందుతోంది. ఇటీవల విడుదలైన 'వానర' చిత్రానికి కూడా ఇదే పరిస్థితి ఎదురైంది. ఈ చిత్రంలో కుల రాజకీయాలు మరియు సున్నితమైన అంశాలు ఉండటం, టైటిల్ ఏమో హనుమంతుడిని గుర్తు చేసేలా ఉండటంతో సెన్సార్ బోర్డు నో చెప్పింది. దీంతో ఈ సినిమాను 'వనవీర' పేరుతో విడుదల చేయాల్సి వచ్చింది. ప్రమోషన్ల కోసం ఖర్చు పెట్టిన డబ్బు, టైటిల్ రీచ్ అంతా వృథా అయిందని ఆ చిత్ర దర్శకుడు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే శివ కందుకూరి నటించిన 'చాయ్ వాలా' సినిమాకు కూడా సెన్సార్ కష్టాలు తప్పలేదు. ఈ టైటిల్ వాడకూడదని బోర్డు పట్టుబట్టడంతో, చిత్ర యూనిట్ తమ వర్కింగ్ టైటిల్ అయిన 'నవాబ్ కేఫ్'ను ఖరారు చేసింది. తండ్రీ కొడుకుల మధ్య సాగే ఈ ఎమోషనల్ డ్రామా ఫిబ్రవరి 20న కొత్త పేరుతో థియేటర్లలోకి రానుంది. చిన్న సినిమాలకు టైటిల్ అనేది బ్రాండింగ్‌లో కీలక పాత్ర పోషిస్తుంది. ఇలాంటి సమయంలో సెన్సార్ బోర్డు నిబంధనలు చిన్న నిర్మాతలకు భారంగా మారుతున్నాయి.



# ఫౌజీ షూటింగ్‌లో ప్రభాస్‌కు గాయం

ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం ఫౌజీ షూటింగ్‌లో స్వల్ప ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. గుర్రపు స్వారీ సన్నివేశం చిత్రీకరణ సమయంలో ప్రభాస్ కింద పడిపోవడంతో చేతులకు చిన్న గాయాలు అయినట్లు సినీ వర్గాలు వెల్లడించాయి. చిత్ర బృందం వెంటనే స్పందించి ప్రథమ చికిత్స అందించగా, గాయాలు తీవ్రంగా లేవని తెలిసింది. వైద్యులు ఒకటి రెండు రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం ప్రభాస్ సురక్షితంగానే ఉన్నారని, త్వరలోనే మళ్లీ షూటింగ్‌లో పాల్గొననున్నారని యూనిట్ తెలిపింది. ఈ వార్తతో అభిమానులు తొలుత ఆందోళన చెందగా, గాయాలు చిన్నవేనని తెలిసి ఊపిరి పీల్చుకున్నారు. 'ఫౌజీ' చిత్రానికి హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. గతంలో సీతారామంతో ప్రశంసలు అందుకున్న ఆయన, ఈసారి మరింత ఎమోషన్‌తో కూడిన యాక్షన్ డ్రామాను భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారని టాక్. ఈ సినిమాలో ప్రభాస్ బ్రిటిష్ సైనికుడి పాత్రలో కనిపించ నున్నారని సమాచారం. దేశభక్తి, ప్రేమ, త్యాగం వంటి అంశాలతో కథ నడుస్తుందని తెలుస్తోంది. గుర్రపు స్వారీతో కూడిన హై వోల్టేజ్ చేజింగ్ సన్నివేశం సినిమాకే హైలైట్‌గా నిలవనుందని, భారీ సెట్స్ మరియు విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సన్నివేశాలను రూపొందిస్తున్నారని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ చిత్రంలో ఇమాన్వీ ఇస్మాయిల్ హీరోయిన్‌గా నటిస్తోంది.





# 26న ఉదయ్‌పూర్‌లో రష్మిక, విజయ్ పెళ్లి

**మార్చి4న హైదరాబాద్‌లో రిసిప్షన్ అంటూ ప్రచారం**

టాలీవుడ్‌లో హిట్ ఫెయిర్ హీరో విజయ్ దేవరకొండ- హీరోయిన్ రష్మిక మందన్న పెళ్లి వార్తలు ఇప్పుడు మరింత జోరందుకున్నాయి. వీరు వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారనే ప్రచారం సోషల్ మీడియా, సినీ వర్గాల్లో వైరల్ అవుతోంది. ఫిబ్రవరి చివరి వారంలో వీరి పెళ్లి జరగనుందనే టాక్ ఇండస్ట్రీలో సెన్సేషన్ సృష్టిస్తోంది. రాజస్థాన్‌లోని అందమైన నగరం ఉదయ్‌పూర్ లోని ఓ రాయల్ ప్యాలెస్‌లో అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల మధ్య సింపుల్‌గా పెళ్లి వేడుక జరపాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 26 తేదీని ముహూర్తంగా ఖరారు చేసినట్లు ఇండస్ట్రీలో చర్చ నడుస్తోంది. ఈ వేడుకను గోప్యంగా ఉంచేందుకు ఎంత ప్రయత్నించినా సోషల్ మీడియాలో సమాచారం లీక్ అవుతూనే ఉండటం గమనార్హం. పెళ్లి వేడుక ఉదయ్‌పూర్‌లో సాదాసీదాగా జరిగినా, అసలు హంగామా మాత్రం హైదరాబాద్ లోనే ఉండబోతుందని టాక్. మార్చి 4న నగరంలోని ప్రముఖ వేదికలో సినీ, రాజకీయ ప్రముఖుల కోసం భారీ రిసెప్షన్ నిర్వహించనున్నట్లు సమాచారం. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌కు చెందిన పలువురు స్టార్ సెలబ్రిటీలు ఈ వేడుకకు హాజరవుతారని అంచనాలు వ్యక్తమవుతున్నాయి.ఇటీవల విజయ్ దేవరకొండ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఆహ్వాన పత్రిక అందించారనే ప్రచారం ఈ పెళ్లి వార్తలకు మరింత బలం చేకూర్చింది. తాజాగా విజయ్ దేవరకొండ వెడ్డింగ్ కార్డ్ నెట్టింట వైరల్ అవుతుంది. ఇది చాలా సింపుల్‌గా కనిపిస్తుంది. ఈ ఇన్విటేషన్ ప్రకారం వారి వివాహం ఫిబ్రవరి 26న వివాహవం జరగనుందని అర్థమవుతుంది. రష్మిక -విజయ్‌లతో కలిసి పని చేసిన దర్శకులు, టెక్నీషియన్లు, సన్నిహితులు కూడా ఈ వేడుకలో పాల్గొనే అవకాశముందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ సెలబ్రిటీ వెడ్డింగ్ రిసెప్షన్‌కు ప్రముఖ దర్శకులు, నిర్మాతలు, స్టార్ హీరోలు హాజరవుతారనే అంచనాలు ఉన్నాయి.

# మార్చిలో రానున్న ఉస్తాద్ భగత్ సింగ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న భారీ మాస్ ఎంటర్‌టైనర్ ఉస్తాద్ భగత్ సింగ్ విడుదలకు సన్నద్ధమవుతోంది. ఇప్పటికే ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో రాశి ఖన్నా, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తుండగా, మాస్ కమర్షియల్ చిత్రాలకు కేరాఫ్ గా ఉన్న ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. సంగీత బాధ్యతలను రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ చేపట్టారు. మార్చి 26న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. సినిమా విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రమోషన్ కార్యక్రమాలను చిత్రబృందం మరింత వేగవంతం చేసింది. ఇటీవల విడుదలైన 'దేఖ్ లేంగే సాలా' లిరికల్ వీడియో అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. సోషల్ మీడియాలో ఈ పాటకు భారీ స్పందన లభించగా, అనేక మంది అభిమానులు వాట్సాప్ స్టేటస్‌లుగా కూడా పెట్టుకున్నారు. పవన్ కళ్యాణ్ మాస్ స్క్రీన్ ప్రెజెన్స్‌కు దేవిశ్రీప్రసాద్ అందించిన ఎనర్జిటిక్ బీట్‌లు జత కావడంతో ఈ సాంగ్ ట్రెండింగ్‌లో నిలిచింది. మొదటి పాట సూపర్ హిట్ కావడంతో సినిమా మీద హైప్ మరింత పెరిగింది. ఇప్పటికే మొదటి సాంగ్ సక్సెస్ కావడంతో రెండో పాట కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో చిత్రబృందం 'ఆరా ఆఫ్ ఉస్తాద్' అనే రెండో సాంగ్‌ను ఈ నెల 22న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రకటనతో పాటు విడుదల చేసిన పోస్టర్ ప్రత్యేక డిజైన్‌తో ఉండి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పవన్ కళ్యాణ్ స్టైలిష్ లుక్, మాస్ అటిట్యూడ్ పోస్టర్‌లో హైలైట్ కావడంతో అభిమానుల్లో ఉత్సాహం మరింత రెట్టింపైంది. గతంలో పవన్ కళ్యాణ్ ? హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వచ్చిన గబ్బర్ సింగ్ బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధించిన సంగతి తెలిసిందే. ఆ చిత్రం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించి పవన్ కెరీర్‌లో ప్రత్యేక స్థానం సంపాదించింది. అదే కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో 'ఉస్తాద్ భగత్ సింగ్' కూడా మాస్ హిట్ అవుతుందనే నమ్మకం అభిమానుల్లో బలంగా కనిపిస్తోంది.




CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861